Master CVV's Yoga Line

Basic Information

For Private Circulation only

Collected and compiled by: Umakant Akkiraju

All the instructions recorded by Master C.V.V., in His diary and notes, were addressed to the mediums who were admitted in this line by Master. No instructions were given to those who intend to practice after Master left physical. Today's practitioners need to decide themselves which are the general instructions that can be followed today by going through the literature.

This effort is only an attempt to understand Master CVV's Yoga line and share the same.

Information in this booklet is gathered from the Original Literature available in public domain published by various followers of this line. If you find reference in Original Literature contrary to what is mentioned herein, please send your comments to umakant.akkiraju@yahoo.com.

This document will be periodically updated and will be shared to those who received it from us.

మాస్టర్ సి.వి.వి. గారి డైరీ, నోట్స్ లలోని ఆదేశములు, వారు భౌతికముగా ఉండగా ఈ యోగమార్గములో వారు స్వయముగా ఉపదేశము ఇచ్చిన మీడియంలకు ఉద్దేశించినవి మాత్రమే. వారు భౌతికమును విడచిన తరువాత ఈ మార్గములో సాధన చేయగోరు వారికి ఎట్టి ఆదేశములు ఇవ్వబడలేదు. నేటి సాధకులు మాస్టర్ CVV గారి డైరీ, నోట్స్ లను పరిశీలించి, సాధారణముగా అందరకు వర్తించు ఆదేశములేవియో ఎవరికివారే నిర్ణయించుకొని పాటింపవలెను.

ఈ ప్రయత్నము, మాస్టర్ సి.వి.వి. గారి యోగమార్గములో నేను అర్థము చేసికొన్న విషయములను పంచుకొనుట కొరకే.

ఈ పుస్తకములోని విషయములు, మాస్టర్ గారు స్వయముగా వారసిన డైరీ, నోట్స్ ల మరియు MTA లెటర్స్ ఆధారముగా పొందుపరచబడినవి. ఇందలి విషయములు మాస్టర్ గారి రచనలకు అనుగుణముగా లేవని మీకు తోచిన యెడల, అట్టి వివరములతో umakant.akkiraju@yahoo.com నకు ఈ-మెయల్ పంపగలరు.

ఈ డాక్యుమెంట్ నకు అదనపు విషయములు, దిద్దుబాటులు సమయానుకూలముగా చేసి తిరిగి పంపడం జరుగుతుంది.

Contents

INTRODUCTION 4
MASTER CVV's YOGA LINE 6
PRAYER FORMAT 8
ONE POINT 10
M.T.A. 12
PHYSICAL MASTER / MASTER / DIRECT LINE MASTER 14
MULA PRAKRUTHI - BRAHMAM / PARA-BRAHMAM 17
TRANSMEDIUMS 21
SHORT INFORMATION 25
UNIQUENESS OF MASTER CVV IN MTA WORDS 27
IMPORTANT BASICS 33
CHRONOLOGY 36
LINE OF TRUE KNOWLEDGE 40
DIRECT LINE 41
PRELUDE TO BIRTH OF CHANDU 43
BIRTH OF CHANDU 46
PLANES 48
SIX KINDS OF CONTRACTS 51
TRICK 56
PLANETARY 58
PILLAR, PILLAR TEST 60
SCIENTIFIC YOGA 66
INITIATION 74
DEPOSIT 78
PRACTICE MEDIUMS – COACHING & GROUPS 81
INNER OBSERVATION 83
AURA 86
HUMAN FORMAT EVOLUTION & EXPERIMENTS 88
HUMAN FORM CREATION – CONTRIBUTION OF ZODIAC HOUSES 90
ASTRAL - BODY, BREATHING AND FORCES 91
EYE VISION CHANGES 96
KUNDALINI, EVOLUTION & INVOLUTION, CHIEF LIFE & MERRY LIFE 98
STABILITY 106
'K' – ETHERIC BODY 108
HUMAN FORM ETHER BODY 109
SOUL (AATMA) 111
GIDDINESS 113
KARMA 115
PRANA (LIFE-WAVE) 118
MIND 120
THOUGHT / BRAIN WAVES 124
PURUSHAS 126
DATA-INFORMATION-KNOWLEDGE 128
PROPAGATION 131
DISCIPLINE 134
FAITH 136
PLEDGE 137

CONVICTION 138
DEVELOPMENT 140
SEVEN POINTS 144
SPIRITUAL KNOWLEDGE 158
EXPERIENCES 160
COURSES- REGULATIONS-PRACTICE LINKS 162
OLIDERE, OCCIDERE and OLIDERE REGULATION 173
OTHER GODS, RELIGIOUS & OTHER PRACTICES 177
MOST IMPORTANT 186
TEST ON Mr. V. PRABHAKARA SASTRY 189
TREATMENT PROCESS 192
1921 NOTES 195
LINKS 197
JARGON 199
MYTHS AND QUESTIONS 202
TARAKA RAJA YOGA (Old) 216
AN OPINION 218

INTRODUCTION

For understanding the objective of this Yoga, we shall refer to Master's own literature only. Some of the original writings are in the form of Master's diaries, notes and Mahatma Letters. These can be found at www.mastercvv.com

Master's Name sound is the only relevant aspect in this line. Physical form of Master is not referred for any deification though it is natural for us to do so. Master's Name need not be repeated. In our practice, we say Namaskaram and try to be with the thought that Master's objective of establishing eternity be achieved for one and all.

As modern-day education diminishes our ability to believe, we shall at least try to understand the complex system of Human Creation across different planes from Master's literature. Such bookish knowledge is only for knowing how little our intellect can comprehend. We shall wait for the Truth to be revealed to mankind.

Traditional yoga systems are intended for practice and development of individual. For that all the processes were clearly defined therein. For example, Patanjali's Yoga system. But in Master CVV's Yoga Line, the ultimate objective cannot be achieved by any individual. It was meant for changing the human format and the cosmic system.

In this process, the participants, called mediums, improved their systems to some extent but the main experiment was all done Master CVV's physical only. This can be understood by going through the literature. All such experiments and commanding of yoga forces ended on 31.1.1922 as per Master CVV's Diary. For all those who came to the Master to join in this Line after 31.1.1922 or for those who did not have the eligibility to join in this, only Master's Name practice was given. Any practice other than that in the present times is useless. The same can be understood by reading Master CVV's Original Literature.

Master CVV did not give any permission to any of the Direct Mediums of that time to distribute the practice instructions to others. Among the mediums alive at the time of Master CVV leaving physical, except two outer section mediums, no other medium including the inner section mediums did not give out such instructions and did not violate Master's instructions. For the enthusiasts of the present day, authentic information can only be obtained from Master CVV's Original literature. Any other book or preaching by anyone is based on Master's writings or their own concoction.

It is common for the enthusiasts to have doubt as to the purpose of practice today since Master CVV Himself wrote that time of fulfilment of this line objective is not known to Him either. We understand, however little it may be, that by improving thought culture together with practicing Master's Name, the practitioner's karma accumulated as foreign matter in the Astral body gets reduced resulting in better way of living in many aspects.

Ignoring the comments of people who say that they only shall read and tell what is written in Master CVV's Original Literature, enthusiasts shall themselves read the literature and in doing so if Master's personal matters come to the attention ignore such noting and ask for excuse for reading such info and move on referring Yoga related notings. Freestyle Translations for Tamil and English notings provided here are only for those who are not aware of those languages. From thousands of pages of hand written content, we have picked such information intended to be passed on as basic information. Enthusiasts shall read full literature. It will help to understand the creation process to some extent and on top of that it will remind us of our stage and our limitations and will make us humble.

ఉపోద్ఘాతము

మాస్టర్ గారి యోగ మార్గమును గురించి తెలుసుకోవడానికి వారు స్వయముగా వ్రాసి ఉంచిన డైరీ, నోట్స్ మరియు మహాత్మా లేఖలు మాత్రమే పరిశీలనార్హములు. www.mastercvv.com నందు కొన్నింటిని చూడవచ్చు.
మాస్టర్ సి.వి.వి అనే అక్షరముల శబ్దమే ప్రధానము. భౌతిక రూపమును ఆరాధించుట మనకు అలవాటైనప్పటికి, ఈ యోగ మార్గములో వారి రూపమునకు ఎటువంటి ప్రాధాన్యతా లేదు. మాస్టర్ గారి పేరు పారాయణ చేయరాదు. సాధన సమయమున, మాస్టర్ గారి యోగమార్గ లక్ష్యము అగు భౌతిక అమరత్వ సాధన నెరవేరి మానవులందరకు మేలు జరగాలనే సత్సంకల్పము కలిగి ఉండిన చాలు.

ఆధునిక విద్యాపద్ధతులు, మనలో నమ్మకమును కలిగి ఉండే శక్తిని తగ్గించుట వలన, కనీసం మాస్టర్ గారి రచనలను పరిశీలించడము ద్వారా మానవ సృష్టి విధానమును అర్థము చేసుకొనే ప్రయత్నం సాధకులు చేయవలెను. ఆ విధముగా ఒనగూడే సమాచారము, మానవుని మానసిక సామర్థ్యము యొక్క పరిమితులను తెలియజేస్తుంది. సత్యము తెలియజేయబడే వరకు వేచిఉండేలా చేస్తుంది.
ప్రాచీన యోగమార్గములు వ్యక్తిగత మోక్షసాధనకు ఉద్దేశించినవి. అట్టి లక్ష్యమును చేరుటకు వ్యక్తి చేయవలసిన ప్రక్రియలను ఆయా యోగమార్గములలో నిర్దిష్టముగా నిర్వచించినారు. ఉదాహరణకు పతంజలి యోగమార్గము. కానీ, మాస్టర్ CVV గారి యోగమార్గము యొక్క లక్ష్యసాధన, యే ఒక్క వ్యక్తి తనకు తానుగా సాధించుకోగలిగే ప్రక్రియ కాదు. మానవరూప నిర్మాణనమూనాలోనూ, సృష్టి విధానములోనూ మార్పులు చేయుటకు ఉద్దేశించిన యోగమిది.

అట్టి ప్రక్రియలలో ఉపయోగపడిన మీడియంలు కొంత వ్యక్తిగత ఉన్నతిని కూడా సాధించినారు కానీ, ప్రధాన ప్రయోగమంతయు మాస్టర్ CVV గారి దేహము పైనే జరిగినట్లుగా వారి డైరీ, నోట్స్ లను పరిశీలించుట ద్వారా తెలియగలదు. ప్రయోగములు, యోగశక్తుల నిర్దేశనా ప్రక్రియలు అన్నీ 31.1.1922 తో ముగించినట్లుగా మాస్టర్ గారి డైరీ ద్వారా తెలియగలదు. అర్హత లేక కూడా యోగములో చేరుదామని వచ్చిన వారికి గానీ, 31.1.1922 తరువాత చేర్చుకొన్న మీడియంలకు గానీ, మాస్టర్ యొక్క పేరు మాత్రమే సాధనకు ఇచ్చినారు కావున ఔత్సాహికులుకైన నేటి సాధకులు మాస్టర్ యొక్క పేరు మాత్రమే సాధనలో ఉపయోగించుకొనవలెను. అంతకు మించి చేసే సాధన ఏదైనా నిరుపయోగమేనని మాస్టర్ గారి స్వీయ రచనలను పరిశీలించుట ద్వారా తెలిసికొనవచ్చు.

మాస్టర్ గారు తాము ఇచ్చిన సాధన ప్రక్రియలను ఇతరులకు పంచుటకు మీడియంలు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. మాస్టర్ గారు భౌతికమును వదలివేసే సమయానికి జీవించి ఉన్న మీడియంలలో ఇద్దరు తప్ప ఇన్నర్ సెక్షన్ లోని అతి ముఖ్యులతో సహా ఇతర మీడియంలు ఎవరూ తరువాతి కాలములో మాస్టర్ గారు ఇచ్చిన ఆదేశానికి భిన్నముగా ప్రవర్తింపలేదు. మాస్టర్ గారి యోగవిధానము పట్ల ఉత్సుకత కలిగిన వారికి, మాస్టర్ గారు స్వయముగా వ్రాసి ఉంచిన రచనలే ప్రామాణికములు. ఇతరులెవరు చెప్పినా, వ్రాసినా వారందరూ మాస్టర్ గారి రచనలలోని విషయములు గ్రహించి వ్రాసినవే గాని మరికటి కాదు.
సాధన వలన ప్రయోజనమేమిటి? యోగలక్ష్యము సిద్ధించుట ఎప్పటికనేది తెలియదని మాస్టర్ గారే స్వయముగా వ్రాసినారు కదా అనే ప్రశ్నలు బహు సహజం. ***మాస్టర్ గారి స్వీయ రచనలని చదువుట ద్వారా నాకు అర్థమయిన బహు స్వల్పములో తెలిసినదేమనగా మనో ప్రవృత్తిని ఉన్నత పరచుకొనుచూ మాస్టర్ వేరుతో చేసే సాధన వలన, సాధకుని ఆస్ట్రల్ దేహములో అస్వాభావిక పదార్థముగా వేరుకొని ఉన్న దుష్కర్మ ప్రభావము తగ్గి జీవన సౌలభ్యము యేర్పడునని.***

మాస్టర్ గారి రచనలు మేము చదివి చెబితే ఒప్పు ఇతరులు చదివితే తప్పు అనే వారి అభిప్రాయములను పట్టించుకోకుండా, చదివే క్రమములో మాస్టర్ గారి రచనలలోని వ్యక్తిగత విషయములు కూడా చదివేవారి దృష్టికి రావడం సహజం కనుక, అందుకు క్షంతవ్యులమని చెప్పుకుంటూ యోగ సంబంధిత విషయములపై దృష్టి ఉంచి మాస్టర్ CVV గారి స్వీయ రచనలను అందరూ చదవడం, అర్థము చేసుకొనే ప్రయత్నం చేయడం యెంతో అవసరం. ఇక్కడ ఇచ్చిన స్వేచ్ఛానువాదాలు సంబంధిత తమిళ లేదా ఇంగ్లీష్ భాషలలో వ్రాయబడిన వాటిని కొంత సులభముగా అర్థము చేసికొనుటకు మాత్రమే. ఆ భాషలు తెలిసిన వారికి అనువాదములతో పనిలేదు. కొన్ని వేల పేజీలలో ఉన్న మాస్టర్ గారి రచనలలో కొంత అర్థమయే రీతిలో ఉన్నవాటిని, అందరికీ ఉపయోగపడుతాయనుకున్న వాటిని మాత్రమే ఇక్కడ ఉంచడం జరుగుతోంది. ఔత్సాహికులు మాస్టర్ గారి రచనలు పూర్తిగా చదువుట అనేక సృష్టి విధాన విషయములను కొంతైనా తెలిసికొనుటకు దోహదపడటమేగాక మన పరిమితులను మన స్థాయిని మనకు గుర్తు చేస్తుంది. పరిశీలించండి.

MASTER CVV's YOGA LINE

Master named this line as 'Yoga Line'. Because of the word Yoga, people are expecting Master's Line like the other 'Yoga' formats in the market.

There is a qualitative fundamental difference between traditional Yoga practices and Master's Line. Whenever Yoga is mentioned, it refers to Patanjali Yoga. And the ultimate state of 'Samadhi' in Patanjali Yoga is to liberate from the process of birth cycle as it is construed that escaping from the physical plane is the only salvation or the way possible for humans. Whereas, in Master's Line, physical is the ultimate and needs further development and evolution.

We are all convinced that evolution happens all the time, and very slowly. But the process of this evolution and its results are not comprehendible to our physical senses and the results of evolutionary changes are not visible in one's lifetime. Something caused this process to start and to proceed forwards. From this context, Master's Line can be understood better.

Master's Line set in motion the next process of evolution to proceed to higher level of human format which includes attaining physical eternity. In Master's Line, the happenings that trigger actions in the body can be observed depending on one's ability. In a way, it can be considered as observing the speedy evolutionary changes in one's own system.

What Master did when in physical was, to formulate, to structure and to initiate such new evolutionary process for physical eternity and for knowing the deluding one in full consciousness. What we can do now is to align ourselves better into that process.

Traditionally Taraka Raja Yoga methods are secretive. In this traditional line, gods and powers of the cosmos are not conceived or worshiped as human forms. There is no personalization of the divine. With the aide of Will Power, by reaching to and by using the forces inside and outside, spiritual heights are achieved by such yogi.

In South India, traditionally two paths are suggested for realizing the Truth by the elders.

1. Leading moralistic way of life and over a period gradually staying away from material aspects of life and using life wave energy exploring the inner self to gain supreme heights of spirituality. Since this is a safe method and it is the suggested method of the ancients for common people. However reaching the goal in one life span is almost impossible.

2. Practicing Taraka Raja Yoga, which gives sudden uplift of spiritual development by initiation in different stages and attaining immortality in terms of the state of non-duality (advaya). However, this can be practiced only by those who have supreme quality elements like complete unselfishness, ability to self-annihilate for the good of mankind, self-abnegation. This yoga is described in AdvayaTaraka Upanishad of Shukla Yajurveda. This practice, which includes posturing (mudra), must be strictly in the presence of a Guru and is a very dangerous one. In this, the pre-yoga part is called Taraka and the post-yoga part is called Amanaska. Mudras like Sambhavi Mudra are part of this practice.

Since the dangerous and ferocious aspects (Bhrukta) are not present (Rahita) in Master's yoga methodology, it appears some people call this Yoga as 'Bhrikta Rahita Taraka Raja Yoga'. By Initiating the Mediums, Master granted them instant spiritual heights in a safe and easy way for their own development and for utility in this line.

మాస్టర్ CVV గారి యోగ మార్గము

మాస్టర్ గారు తమ మార్గమును "యోగ లైన్" అని పిలచినారు. యోగ అన్న మాటతో, ఈ మార్గము కూడా సాధారణముగా వాడుకలో ఉన్న ఇతర యోగముల వలెనని అనేక మంది భావించుట కలదు.

సంప్రదాయ యోగ పద్ధతులకు, మాస్టర్ గారి యోగ మార్గమునకు, ప్రాధమికమైన మరియు గుణాత్మకమైన భేదము కలదు. సంప్రదాయ యోగ మార్గమంటే, పతంజలి యోగమార్గముగా భావించవచ్చు. పతంజలి యోగ మార్గములోని ఉన్నతమైన సమాధి స్థితి, జీవుడు జన్మపరంపర నుంచి తప్పించుకోవడానికి ఉద్దేశించినది. ఇందుకు కారణము, భౌతిక జన్మము నిష్పలమని, దీని నుండి తప్పించుకొనుటయే మోక్షమార్గమని భావించుటయే. మాస్టర్ గారి యోగ మార్గములో, భౌతిక దేహము అత్యంత ఉన్నతమైనది. దీనికి మరింత పరిణామ అభివృద్ధి కల్పించుటయే ఈ యోగ లక్ష్యము.

umakant.akkiraju@yahoo.com For Private Circulation Only

పరిణామము నెమ్మదిగా జరుగు నిరంతర ప్రక్రియ అను విషయము అందరలకు ఎరుకయే. మానవుని జీవనకాలము చాలా తక్కువ అగుట చేత, సృష్టి పరిణామములోని మార్పులు వ్యక్తి జీవనకాలములో గమనమునకు రావు. ఈ సృష్టి పరిణామము ఈ విధముగా పురోగమించుటకు కారణము ఖచ్చితముగా ఉండే ఉండాలి. ఈ దిశగా ఆలోచించిన యెడల మాస్టర్ గారి మార్గమును అర్థముజేసుకొనుట సులభమగును.
మాస్టర్ CVV గారు ఆవిష్కరించినది, పరిణామ క్రమముగా, భౌతిక అమరత్వముతో కూడిన మానవుని యొక్క ఉన్నత అభివృద్ధి మరియు పూర్తి స్పృహలో సృష్టిలోని మాయా విధానమును గుర్తింప గలుగుట.

సాధకుని ఆధ్యాత్మిక ఉన్నతిని బట్టి, సాధనలో భౌతిక దేహమునందు జరిగే మార్పులని గమనింపవచ్చు. ఒక విధముగా ఇది మానవునిలో జరుగు పరిణామ ప్రక్రియను గమనింపగలుగుటయే.

మాస్టర్ CVV గారు భౌతికముగా ఉన్నప్పుడు వారు సాధించినది, ఈ నూతన మానవ పరిణామక్రమాన్ని నిర్దేశించి, భౌతిక అమరత్వము సాధించు ప్రక్రియను సృష్టిలో ప్రారంభించుటయే. నేడు సాధకులు చేయగలిగినది, అట్టి ప్రక్రియకు తమని తాము అనుసంధానించుకొనగలుగుట మాత్రమే.

ప్రాచీనముగా తారక రాజయోగ మార్గము గుప్తము. ఈ ప్రాచీన మార్గములో సృష్టిలోని శక్తులను మానవ రూపములుగా భావించుట, పూజించుట ఉండదు. సంకల్ప శక్తితో (విల్ పవర్) సాధకులు తమలోనూ, సృష్టిలోను గల శక్తుల ఆధారముగా ఉన్నతిని సాధించెదరు.

దక్షిణాపథములో, సత్యమును తెలిసికొనుటకు రెండు మార్గములను ప్రధానముగా పూర్వీకులు సూచించినారు.

1. ఉన్నత విలువలతో సాధారణ జీవనము గడుపుచూ, కాలక్రమములో క్రమేపీ ఐహికవాంఛల నుండి విముక్తులై, అంతర్ముఖులుగా ఉంటూ ఆధ్యాత్మిక తేజో దర్శనము పొందుట ద్వారా నిర్వాణమును సాధించుట. ఇది సురక్షితమైన మార్గము కావున దీనిని పాటించవలసినదిగా పూర్వీకులు చెప్పియున్నారు. అయితే ఒక జీవన కాలములో ఇది దాదాపు అసాధ్యమనే చెప్పవలెను.
2. తంత్ర సంబంధ విధముగా ఆకస్మికముగా వివిధ దశలలో ఆధ్యాత్మిక ఉన్నతికి ఉపదేశములు పొందుట ద్వారా అద్వయ అమరత్వ స్థితిని సాధించుట. ఇది ప్రాచీన తారక రాజయోగ మార్గము. పూర్తి నిస్వార్థత, మానవాళి కొఱకు తమను తాము అర్పించుకొనగలుగుట, తమ సొంత ఉనికిని కూడా త్యజించగలిగెడి సంకల్పబలము వంటి లక్షణములు రక్షణగా కలవారు మాత్రమే ఇట్టి సాధన చేయగలరు. అట్టి ఘనమైన మూలకములు కలవారు మాత్రమే సాధించగలిగిన యోగమది. శుక్ల యజుర్వేదమునందలి అద్వయతారకోపనిషత్తు నందు వివరణలు చూడవచ్చు. గురు సమక్షములో చేయవలసిన ముద్రలతో కూడిన అత్యంత ప్రమాదకరమైన మార్గమిది. ఇందు పూర్వ యోగ భాగమును తారకమని, ఉత్తర భాగమును అమనస్కమని ప్రాచీనులు చెప్పివారు. శాంభవీ ముద్ర వంటివి దీనిలో భాగమే.

పైన చెప్పినటువంటి తారక రాజ యోగ మార్గములోని, సాధకుని దహించేటి (భృక్త) ప్రక్రియలు లేనిది (రహిత) కనుకనే, మాస్టర్ గారి మార్గమును 'భృక్త రహిత తారకరాజ యోగము' అనే పేరుతో కొందరు పిలచుట జరుగుచున్నది. ఉపదేశము ఇచ్చుట ద్వారా మీడియంలకు, తక్షణ ఉన్నతిని కల్పించి, ఈ మార్గములో సురక్షితమైన విధముగా సులభరీతిలో యోగ విధాన నిర్మాణ ప్రక్రియల కొరకు, స్వీయ అభివృద్ధి కొరకు సాధన చేయించినారు.

PRAYER FORMAT

At the time of admission of Mediums, below mentioned card was given. Prayer format shall be exactly as mentioned therein for all the present day practitioners.

Master CVV
Namaskaram
Please rectify and develop my system

On 4.2.1915 Master gave the below on practice observation to the mediums.

"Instructions: To all. As a rule, the process while practicing should commence from penetration point and pass below. Upward passing from legs denote K action undoing and obstructing regular working as per direct principles. Such process should be avoided."

Extract of letter written by Master C.V.V. to Mr. Kappaganthula Satyanarayana Murthy, Medium No.627 on 24.2.1922

My dear K.S.,

Meet everyday morning and evening for purpose of the practice. You must keep up attendance register. You will be supplied with a list of mediums living near the locality. Care must be taken to use the room as a sacred place of meeting, where all meet for practice and silent prayer. They should not enter in to any useless talk or discussion, personal, political or social. You may have my picture in the room, but no bhajana or any such ritualistic prayer or worship should be done. You must know that ours is the line of true knowledge. You must use the room somewhat like the 'shrine' of the esoteric section of the theosophists and must behave towards another like the brother hood of masons.

With best wishes
C.V.V.

నేటి సాధకులు, మీడియంలు చేరినప్పుడు మాస్టర్ గారిచే ఇవ్వబడిన కార్డు పై ఉన్నట్లుగానే సాధన చేయవలెను. ఇది మాత్రమే మాస్టర్ గారు ఇచ్చిన కనీస సాధన. ప్రచారములో ఉన్న ఇతర విధానములన్నీ మాస్టర్ గారి ఆదేశములకు విరుద్ధమైనవే.

"మాస్టర్ సి.వి.వి."
నమస్కారం. నా శరీర ప్రకృతిని స్వస్థత చేసి ఉద్ధరింప వేడుచున్నాను."

4.2.1915 న సాధనా క్రమము గురించి మీడియంలకు ఇలా తెలిపినారు.
"ఆదేశములు: అందరికి. సాధన ప్రక్రియ, పైన ఉన్న ప్రవేశరంధ్రము నుంచి కిందకు ప్రసరించవలెను. కాళ్ళ నుంచి పైకి ప్రసరించుట సాధన నిరోధ ప్రయత్నముగా గమనించవలెను. అట్టి చర్యను తప్పించవలెను."

మాస్టర్ సి.వి.వి. గారిచే, శ్రీ కప్పగంతుల సత్యనారాయణ మూర్తి, మీడియం నెం. **627** గారికి **24.2.1922** న ఆంగ్లములో వ్రాయబడిన లేఖ భాగము.

ప్రియమైన కె.ఎస్.,
ప్రతి ఉదయము, సాయంత్రము ప్రార్థన కొఱకు కలువండి. హాజరుపట్టి వ్రాయండి. దగ్గరలో ఉన్న మీడియంల వివరములు మీకు పంపబడుతాయి. అందరూ కలసి నిశ్శబ్దముగా సాధన చేసికొనే గదిని పవిత్ర ప్రదేశముగా భావింపవలెను. సాధకులు, వ్యక్తిగతమైన, రాజకీయపరమైన లేదా సామాజికపరమైన విషయముల గురించిగాని, ఇతరత్రా వ్యర్థమైన మాటలు, చర్చలు చేయరాదు. అంతగా కావాలనుకుంటే నా ఫోటో పెట్టుకొనవచ్చు. కానీ, భజనలు లేదా ప్రార్థనా క్రతువులు లేదా పూజా పద్ధతులలో ఆరాధన చేయరాదు. మన మార్గము సత్యజ్ఞాన మార్గమని తెలిసికొనవలెను. ప్రార్థనా గదిని, థియోసఫీ లోని ఎసోటెరిక్ సెక్షన్ లోని వారి ఆలయము మాదిరి చూడవలెను. అంతేకాక బ్రదర్ హుడ్ ఆఫ్ మాసన్ లోని వారి వలె సోదర భావము కలిగి ఉండవలెను.

బెస్ట్ విషెస్,
సి.వి.వి


MASTER C. V. VENCASAMI RAO
YOGA SCHOOL
Kumbakonam
PRARTHANA
MASTER C. V. V.
NAMASKARAM
Please Rectify
and develop
my system.
Back side of the card
Name. V. Radhapathi, Pillai
Date 30-3-20
5-35 PM.

ONE POINT

In this Yoga Line, the hierarchy is, Master CVV – MTA – One Point, as written in the literature. Nothing else is mentioned.

From Master's notes for 20.12.1921 to 16.1.1922, we can vaguely understand 'One Point'. For this we shall not think in philosophical terms of old schools of thought. At physical level, we understand the physical concept as having mechanical aspects. Master gave descriptions for the mechanical aspects of the non-physical spiritual aspects in terms that can be grasped in physical world. With such a mindset we can attempt to understand 'One Point'.

One Point is the minutest possible space containing enormous energy in its inner.

Master recorded on 20.12.1921 –

"It will maintain a globular space like mercury."

Master described this as 'Decimal One' and called its state as 'Truth Mercury' and mentioned that-

"Any kind of conception should not be given to this Decimal One. This thinks to act as once without any change to it and to act forever as 'One' as remaining as a 'decimal one' without becoming a 'O'."

The state of remaining same while acting to become something else as 'O' is not comprehendable to our intellect as we consciously stay in one state only.

This Decimal One trying to become 'O' is given symbolically as ϕ.

In this try, the speed taken to try by the 'One' is shows as '1'.

Master also mentioned that to this date this try of becoming 'O' has not yet succeeded.

Master also gave further definitions of different 'One' terms and 'One Level' terms – Pure One, Stagnant One, Seconds One, Energitic One, Attempt One and High Lobes One. Aspects of each of these level were also described.

It is important to have a clear understanding of the hierarchy that was mentioned in this line. Please refer to Master's Notes in the above mentioned dates.

వన్ పాయింట్

ఈ యోగ మార్గములో చెప్పబడిన పరంపర, **మాస్టర్ సి.వి.వి - M.T.A – వన్ పాయింట్** మాత్రమే. మరే ఇతరులను చెప్పలేదు.

20.12.1921 నుంచి 16.1.1922 తేదిలలో మాస్టర్ గారి నోట్స్ నందు వన్ పాయింట్ యొక్క వివరణలు చూడవచ్చును. అయితే, ఇది అర్ధము చేసుకొనే క్రమములో, ప్రాచీన తత్వ సిద్ధాంత ప్రాతిపదికలను, అందులో ఉపయోగింపబడిన పదజాలములను వదలివేయుట మంచిది. భౌతికస్థితిలోని మనము, భౌతికదేహమును, స్థితిని అర్ధము చేసుకొనుటకు ఏవిధముగానైతే దేహమునకు గల యాంత్రిక లక్షణములను నిర్వచించగలుగుతున్నామో, అదే విధముగా పారభౌతిక స్థితుల యాంత్రిక లక్షణములను, భౌతికస్థితికి అర్ధమగు విధముగా మాస్టర్ గారు వివరించినారు. ఈ దృక్పధం కలిగి ఉండటము మాస్టర్ గారి వివరణలను అర్ధము చేసికొనుటకు ఉపకరిస్తుంది.

'వన్ పాయింట్' అనగా ఎంతో శక్తితో నిండి ఉన్న అత్యంత సూక్ష్మ ప్రదేశము.

20.12.1921 మాస్టర్ గారు ఇలా వ్రాసినారు.
"అది పాదరసమువలె గోళాకారమును కలిగి ఉండును." అని.

మాస్టర్ గారు దీనిని 'డెసిమల్ వన్' అని కూడా పిలచినారు. దీని స్థితిని Truth మెర్క్యూరీ' గా చెప్పుచూ ఇంకా ఇలా వ్రాసినారు.

"ఈ డెసిమల్ వన్ నకు ఎటువంటి భావనలను ఆపాదింపరాదు. ఇది 'వన్' గా నిరంతరమూ ఉండుటకు మారేప్రయత్నమూ చేయుచూ, 'O' గా మారకుండా 'డెసిమల్ వన్' గానే ఉండే విధముగా ప్రవర్తించే ఆలోచన చేస్తుంది."

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

సాధారణ మానవుడు స్పృహలో ఒక స్థితిలో మాత్రమే ఉండగలుగుటవలన, ఒక స్థితిలో ఉంటూనే వేరే స్థితిగా చెప్పబడిన O' స్థితిగా మారటమనేది మన బుద్ధికి అందని విషయము.

ఈ 'డెసిమల్ వన్', O' గా మారే ప్రయత్న స్థితిని మాస్టర్ గారు ϯ అనే చిహ్నమును ఉదహరించినారు.

ఈ ప్రయత్నములో పొందిన వేగమును '1' గా ఉదహరించినారు.

ఇప్పటివరకూ ఈ 'O' గా మారే ప్రయత్నము సఫలమవలేదని వ్రాసినారు.

'వన్' కు సంబంధించి, మరియు 'వన్ లెవెల్' కు సంబంధించిన – ప్యూర్ వన్, స్టాగ్నంట్ వన్, సెకండ్స్ వన్, ఎనర్జేటిక్ వన్, అట్టెంప్ట్ వన్ మరియు హై లోబ్స్ వన్ – పదములకు మాస్టర్ గారు నిర్వచనములను వ్రాసినారు.

ఈ యోగ మార్గములో చెప్పబడిన పరంపరను తెలిసికొని అవగాహన కలిగి ఉండుట ఎంతో అవసరము. పైన చెప్పిన తేదిలలో మాస్టర్ గారి నోట్స్ ను సాధకులు పరిశీలించవలెను.

M.T.A.

1. Signature as M.T.A in Diary / Notes - Represents various sages and developed souls who delivered information at the behest of the Evolving Origin. A discussion between these Sages and Master CVV about whether the signature was to be changed was also recorded and it was concluded that same letters shall be used. Some of these sages appeared to some mediums in physical form as recorded in Notes.

2. MTA is the Underlying structure of Creation and the Creation itself. Applying this meaning makes it easier to understand some parts of Master's Notes. If forms are evolving into finer formats, it also means the evolution of the creation. Individual's development cannot be higher than the development of Creation itself.

3. M.T.A is the human format in geometric representation. It resembles these letters. Master also mentioned that Man form is the highest form of creation. Human format represents the creation itself. Master recorded that changes to human format causes changes to cosmos as well.
4. MTA Level - As per Master C.V.V's Memory Memorandum Notes dated 16.1.1921, Mr. S. Sundaram (Medium No.2 and Trans Medium) first started to mention M.T.A in writing portion during May 1910 when commissioned to search for source of Plenty of Prana (Life Wave). In fact, alphabet M is only used for writing convenience. The level formation was recorded by Master C.V.V as ∑.

   In fact, Master C.V.V also recorded that Mr.SS was in touch of M & M.T.A Levels on 28.5.1910. And to receive the information from those levels Mr. S. Sundaram's system was developed to the level of 1000 & crores grade to reach Diploma point level on that night

   Another mention in Master's diary on 30.1.1921 that – "C.V. has committed a mistake in 100 divisions of M.T.A in Fourth Round".

నోట్స్ డైరీలలో **M.T.A** సంతకం – సృష్టిలో అభివృద్ధి చెంది ఉన్నత స్థితిని పొందిన మునులు, ఋషులు, మహానుభావులు. సృష్టిలో మాస్టర్ గారి ద్వారా, సృష్టి యొక్క సమ్మతితో జరుగుచున్న పరిణామ ప్రక్రియకు దోహదపడుతున్నందువలన, వారందరు సృష్టికి ప్రతీకగా **M.T.A** అనే అక్షరములనే ఉపయోగించిరి. ఒక సందర్భములో మాస్టర్ గారికి వీరికి మధ్య సంతకము మార్చవలెనా అనే చర్చకూడా జరిగినట్టు నోట్సులో చూడవచ్చు. **M.T.A** అనే అక్షరములనే ఉపయోగించవలెనని నిర్ణయించినారు. వీరు, కొందరు మీడియంలకు భౌతికరూపములో కనుపించినటుల నోట్స్ లొ వ్రాయబడి ఉన్నది.

M.T.A అనేది సృష్టిలొ అంతర్లీనముగా గల పద్ధతికి మరియు సృష్టికి గుర్తుగా భావించవలెను. ఆ విధముగా అన్వయించుకొనిన యెడల మాస్టర్ గారి నోట్సులో కొన్ని భాగములు అర్థమగును. జీవులు అత్యున్నతమైన స్థితిని పొందుట సృష్టి యొక్క పరిణామమే. సృష్టి యొక్క అభివృద్ధి జీవుల అభివృద్ధికి మించి ఉండజాలదు.

M.T.A - మానవ రూప నిర్మాణ అంతః రూపము, ఈ అక్షరములవలెనే ఉన్నట్టుగా మాస్టర్ బొమ్మ వేసి ఉన్నారు. మానవ రూపమే సృష్టిలో అత్యున్నత స్థితి అని మాస్టర్ వ్రాసియున్నారు. మానవ రూపము సృష్టికి ప్రతీకయే. మానవ దేహనిర్మాణములో చేయు మార్పు సృష్టిలో ప్రతిబింబించునని మాస్టర్ వ్రాసినారు.

M.T.A లెవెల్ - 15.1.1921 నాడు మెమరీ మెమొరాండం నోట్స్ నందు మాస్టర్ సి.వి.వి గారు, ఎస్. సుందరం గారిచే అందుకొనబడిన నోట్స్ లలో యం. టి.ఏ. అని సంతకము చేయుటకు గల కారణమును వివరించినారు. ఈ యోగ మార్గము యం. టి.ఏ. లెవెల్ ను దాటి మరింత ఉన్నత స్థాయిలో పనిచేసినదని మాస్టర్ గారు వ్రాసినారు.

30.1.1921 న ఇలా వ్రాసినారు. "M.T.A లోని మూరవ డివిజన్ లో, నాలుగవ రౌండ్ లో సి.వి. తప్పిదము చేసినది" అని.

umakant.akkiraju@yahoo.com For Private Circulation Only

28.11.1920 **మాస్టర్ గారు నోట్స్ లో వేసిన చిత్రము.**



21.9.1921 నోట్స్ నందలి చిత్రము.

MTA అని వ్రాయుటను, మొదటగా శ్రీ **S.**సుందరం (మీడియం నెం.**2** మరియు ట్రాన్స్ మీడియం) మే, **1910** లో అనంత ప్రాణశక్తి మూలమును కనుగొను సందర్భములో ప్రారంభించినట్లుగా **16.1.1921** నాటి మెమొరీ మెమోరాండం నోట్స్ నందు మాస్టర్ **C.V.V** గారు తెల్పినారు. అయితే, **M** అను ఇంగ్లీష్ అక్షరమును కేవలం వ్రాయుటలో సౌలభ్యత కొరకు మాత్రమే వాడినారు. ఈ లెవెల్ నకు గుర్తుగా మాస్టర్ **C.V.V** గారు వ్రాసిన చిహ్నం సిగ్మా Σ.

శ్రీ **S.**సుందరం, **28.5.1910** న **M** మరియు **M.T.A** లెవెల్స్ లను చేరినట్లుగా మాస్టర్ **C.V.V** గారు వ్రాసినారు. అట్టి అత్యున్నత లెవెల్స్ నుండి సమాచారము అందుకొనుటకు వీలుగా సుందరం గారి సిస్టమ్ **1000 &** కోట్ల గ్రేడ్ నకు అభివృద్ధి పరచబడినది అని, దరిమిలా ఆనాటి రాత్రి శ్రీ సుందరం డిప్లొమా పాయింట్ చేరినారని కూడా వ్రాసినారు.





umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

PHYSICAL MASTER / MASTER / DIRECT LINE MASTER

In this Yoga, for the practitioners and for the public only One Master, that is Physcial Master CVV. If any other person is called Master, that is incorrect and due to ignorance. Hope they realize it someday.

Only Master's Name is needed. Courses are not needed for today's practitioners. If anyone is doing or encouraging others to do courses, that is incorrect as it is not advised by Master.

Mediums deviated even when Master was in physical. Some are expelled. Free will of the individuals make them decide one way or the other. This is not controllable. Only self-realization can change individuals. Master's Yoga and the Cosmic changes put in place are due to the will of the Origin. Hence the freewill actions of some of the 'created' forms will not have any impact on this Cosmic Change phenomena. We can only pray they go in Master's direction.

Some of Master's literature may be not available. Even the available ones are highly technical. Some are supposed to remain secret. We can only get peripheral knowledge of the system that was put in place by Master. Master worked with an army of contributors some of whom were not physically aware of their involvement.

Yoga is completed as per Master. The View will reveal itself. Human forms and Cosmic bodies that exert influence on the forms are set to change over a period of time. We need to wait. Yoga practitioners' objective is to prepare to align themselves to the changes initiated by this line.

Master's word is Final as available in written form. What is not mentioned by Master need not be considered.

As per Physcial Master CVV's writings, the concept of Master is very complex to understand and not perceivable with intellect.

The representation and the guidance of this line in higher stages was done by different Master figure forms which were not identified with any physical form. This can be understood more clearly from Master CVV's diary dated 6.12.1917 to 9.12.1917. During these days, transmedium Mrs.C.V was explaining her touch in different stages of trance.

1st Stage – Master figure shall appear at earth maha para nirvana touch. Due to the wandering state of Mrs.CV, mere phenomenal appearance only happened.

2nd Stage – Master's figure appeared on a Pedestal in different dresses in an ordinary chair. As Master talked to Mrs.CV, Physical Master's figure appears in white bulky form and in gold color. Master explained to Mrs.CV and some explanation was given to the Physical Master.

After some time, that Master instructed Mrs.CV to contact another figure who alone will reveal the secrets and disappeared. That another figure was mentioned as Direct Line Master, who gave instructions to Mrs.CV in a very kind and pleasant manner. At this point, the interaction was between Direct Line Master and Mrs.CV only. No reference on the presence of Physical Master's figure either.

3rd Stage – In a vast field, Etheric shadow reflected on a screen and Master gives instructions to CV.

4th Stage – This is a higher stage where at the end of the top of the vertical, M.T.A in letter form appears and then the vertical and M.T.A vanishes. Here MTA was not in human format. While penetrating the vertical for higher fields, it was realized that the fitting in higher is not in proper order and gives much difficulty to traverse those regions.

Any human form appearing in physical form is commonly with memory, etheric body, stability, conscience etc. The physical form of Master C.V:V as appeared to the public was not having all the structural elements essential to a human format. His physical body was only an experimental tool. To keep this simple to mediums, the hierarchy in this line was mentioned as – One Point, MTA and Physical Master CVV.

These days, disrespecting Master CVV, the title master has been made so cheap by several followers who call themselves or their gurus or mediums, dead or alive, as masters in this line.

మాస్టర్ ఒక్కరే

ఈ యోగ మార్గములో, సాధకుల కొఱకు, బయటికి చెప్పబడినది ఒకే ఒక మాస్టర్. వారు ఫిజికల్ మాస్టర్ సి.వి.వి. వేరేవ్వరిని మాస్టర్లుగా పిలవరాదు. అలా వేరే ఎవరిని పేర్కొన్నా అది అజ్ఞానముతో కూడిన పొరపాటు అవుతుంది.

మాస్టర్ గారు, వారి పేరు మాత్రమే సాధన చేయవలెనని చెప్పినారు. నేటి సాధకులు కోర్సులు చేయరాదు. కోర్సులు చేసినా చేయమని ప్రోత్సహించినా అది మాస్టర్ గారి ఆదేశములకు విరుద్ధముగా చేసినట్లే. మాస్టర్ గారు భౌతికముగా ఉన్న సమయములో కూడా మీడియంలు తప్పుదారి పట్టినారు. కొంత మందిని బహిష్కరించినారు. మానవుని మనో స్వేచ్ఛను ఎవ్వరూ నియంత్రించలేరు. ఎవరికీ వారే తమ గతిని సరిచేసుకోవలెను. మాస్టర్ గారి యోగ ప్రక్రియ ద్వారా సృష్టిలో జరుగు మార్పులు 'ఆరిజిన్' యొక్క అభీష్టముగా జరుగుచున్నవని వ్రాసినారు. కొంతమంది వ్యక్తుల చర్యలు ఈ ప్రక్రియను ప్రభావితము చేయలేవు. అట్టి వారలందరూ మాస్టర్ గారి నిర్దేశించిన మార్గములో యోచిస్తారని ఆశిద్దాం.

మాస్టర్ గారి సాహిత్యం పూర్తిగా భద్రపరచలేదు. లభ్యమయిన వాటిలో కొంతమేర సాంకేతిక వర్ణనలుగా చెప్పబడినవి. కొన్ని రహస్యముగా ఉంచబడినవి. అందుబాటులో ఉన్న వాటితో, మాస్టర్ ఏర్పరచిన నిర్మాణమును లేశమాత్రముగానైనా అర్థము చేసుకొనే ప్రయత్నం అందరమూ చేయాలి. భౌతిక స్పృహకు తెలిసి కొందరు, తెలియక కొందరు మాస్టర్ గారి ఈ మహా నిర్మాణములో భాగస్వామ్యులయినారు.
యోగ ప్రక్రియ పూర్తి అయినదని మాస్టర్ వ్రాసినారు. అది ప్రదర్శితమగు సమయము కొరకు వేచి ఉండవలెనని చెప్పినారు. మానవ రూపములు, ఖగోళ రూపములు ఈ క్రమములో మార్పు చెందును. యోగ సాధన వలన అట్టి మార్పులకు మనము సంసిద్ధముగా ఉండగలుగుతాము.

మాస్టర్ వ్రాసి ఉంచిన సాహిత్యమే ప్రామాణికము. మాస్టర్ వ్రాయని పద్ధతులకు ప్రామాణికత లేదు. ఉపయోగమూ లేదు. మాస్టర్ గారు వ్రాసిన వివిధ మాస్టర్ కాన్సెప్ట్స్ బుద్ధికి అందేవి కావు. అనుభవముతో నేడు తెలిసికొనలేరు.

ఉన్నత స్థాయిలలో ఈ యోగమార్గ నిర్దేశనము వివిధ మాస్టర్ రూపములచే చేయబడినది. అన్ని మాస్టర్ రూపములకు భౌతికరూప గుర్తింపు చూపబడలేదు. **6.12.1917** నుంచి **9.12.1917** వరకు, మాస్టర్ **CVV** గారి డైరీలో, ట్రాన్స్ మీడియం వెంకమ్మ గారి ఈథరిక్, ట్రాన్స్ స్థితిలోనికి వెళ్ళినపుడు జరిగిన విషయములకు ఇచ్చిన వివరణలో ఈ వివిధ మాస్టర్ రూపముల ప్రస్తావన చూడవచ్చు. వివిధ ట్రాన్స్ స్థాయిలలో జరిగిన విషయముల సారాంశము ఇలా ఉన్నది.

1వ స్థాయి – భూమి యొక్క మహా పర నిర్వాణ స్థితిలో సచేతన మాస్టర్ రూపము ఆవిష్కరింపబడవలెను. కానీ, శ్రీమతి వెంకమ్మ గారి భౌతిక స్థితిలో కొరవడిన నిశ్చయత వలన, మాస్టర్ యొక్క సచేతన రూపము వెంకమ్మ గారి ఈథరిక్ నకు ఆవిష్కరింపబడలేదు.

2వ స్థాయి – ఒక పీఠము పై సాధారణ కుర్చీ లో కూర్చున్న సచేతన మాస్టర్ రూపము ఆవిష్కరింపబడినది. ఆ మాస్టర్, వెంకమ్మ గారితో సంభాషించుచున్న సమయములో, కాంతివంతమైన బంగారు ఛాయలోనున్న ఫిజికల్ మాస్టర్ రూపము ఆవిష్కరింపబడినది. ఆ మాస్టర్ రూపము కొన్ని విషయములను వెంకమ్మగారికి, మరికొన్ని విషయములు ఫిజికల్ మాస్టర్ నకు వివరించెను.
ఈ రెండవ స్థాయిలో కొంత సమయము గడచిన తరువాత ఆ మాస్టర్ రూపము, కొన్ని రహస్య విషయములను తెలిసికొనుటకు, అవి చెప్పగలిగిన మరొక మాస్టర్ రూపమును సంప్రదించమని వెంకమ్మ గారికి తెలిపి అదృశ్యమయినది. ఆ మరొక రూపమును 'డైరెక్ట్ లైన్ మాస్టర్' గా చెప్పినారు. 'డైరెక్ట్ లైన్ మాస్టర్' రహస్య విషయములను ప్రశాంతమగు విధానములో వెంకమ్మ గారికి తెలిపెను. 'డైరెక్ట్ లైన్ మాస్టర్' తెలుపునప్పుడు ఫిజికల్ మాస్టర్ అచటనే ఉన్న ప్రస్తావన లేదు.

3వ స్థాయి – ఎంతో విశాలమైన ఫీల్డ్ నందు ఒక స్క్రీన్ పై వెంకమ్మ గారి ఈథరిక్ ప్రతిబింబించిన పిదప మాస్టర్ చే నిర్దేశములు ఇవ్వబడినవి

4వ స్థాయి – ఎంతో ఉన్నతమైన ఈ స్థాయిలో నిటారు వ్యవస్థ పైభాగమున **MTA** అక్షరముల మాదిరి రూపము ఆవిష్కరింపబడి అదృశ్యమయినవి. ఇక్కడ **MTA** అనునది మానవ రూపము కాదు.

భౌతిక స్థితిలో కనుపించే మానవ రూపములలో, మెమరీ, ఈథరిక్ దేహము, స్టెబిలిటీ, కంసైన్స్ మొదలగునవి ఉండుట సాధారణము. అందరకు కనుపించే మాస్టర్ CVV గారి భౌతిక దేహములో వీటిలో కొన్ని లేవు. వారి భౌతిక దేహము ఒక ప్రయోగశాల.
యోగ విధానమును నిర్దిష్టముగా అనుభవపూర్వకముగా ఇతరులు అర్థము చేసికొనలేరు కావున, సులభముగా ఉండుటకు ఈ మార్గములోని పరంపరను - వన్ పాయింట్, MTA మఱియు ఫిజికల్ మాస్టర్ CVV, అని తెలిపినట్టున్నారు.

'మాస్టర్' అని పిలువబడేవారి స్థాయి ఏమిటో పై తేదీలలో వారి డైరీ చూస్తే అర్థమవగలదు. ఈనాడు మాస్టర్ అనే పదము హాస్యాస్పదమయి పోయినది. మీడియంలకు, వారి శిష్యులకు, ఇంకా శిష్యుల శిష్యులకు - చనిపోయిన వారికి, బ్రతికి ఉన్నవారికి - మాస్టర్ అని తగిలించుట మాస్టర్ CVV గారి యెడల అమర్యాదపూర్వక ప్రవర్తనే.

MULA PRAKRUTHI - BRAHMAM / PARA-BRAHMAM

On 14-11-1912 Master recorded in the Diary as below in tamil.

Muulaprakritiai patriyum, brahmavai patriyum inda prasannangal muluvadum tiirmaanikka pattadu.

Questions related to MuulaPrakriti and Brahman are completely clarified.



As we do not have details of such expalation, we can look in traditional literature the unclear parts for now. As we know, from traditional schools of thought, that Purusha means Universal Principle and Prakriti means matter or force. We can observe two kinds of Prakriti mentioned in traditional literature.

- Muula Prakriti or Undifferentiated cosmic matter. This called as 'Pradhaana' in Sankhya school of philosophy. This is concerning the entrie creation.
- Prakriti or differentiated matter. This is individual specific. This is influenced by illusion (Maya) and ignorance (Avidya).

Purusha can act through Prakriti only. Electriciy and bulb can be considered as an example. Muula Prakriti is eternal. But Prakriti is not. Taittariya and Swetasvatara Upanishads mention these aspects. Different schools of thought interpret the contents differently, though agreeing in general aspects.

Master mentioned on 15.9.1921 in Memory, Memorandum notes as below.

"According to K Key and then 100 squares, work is to take one Purusha, Prakriti in one square. This square will reveal only of the present working evolution and not all."


According to K. Key and in 100 Squares
work is to take one Purusha, Prakriti
in one Squares.
This Square will reveal only of the
present working evolution and not of
all.

Based on the above we can understand Prakrithi in three varieties.

- Muula prakriti (Undifferentiated cosmic matter)
- Prakriti in Evolution square. This is the one belonging to one square relevant for one evolution cycle
- Individual specific Prakriti.

Since Master C.V.V had the knowledge of the complete evolution from the very origin in conscious state, mention of this information of 100 squares and the Prakriti in one square was done by Him only. That is the reason why He only is called 'Master'. That is the height required to be called a Master.

We also understand from Master's literature that the construction of human form in the womb is carried out by Kundalini, Memory and Stability which is waiting outside. Naturally we get the doubt wherein Purusha reside, in Kundalini or in Memory. Since it is the Memory which first transits into

zodiac for birth process and Kundalini features are added in the planetary, we can understand Purusha resides in the Memory.

Many people are calling Master as Brahman, Para Brahman etc. This is grossly incorrect. In Master's Diaries or Notes, we never come across this statement of HIM being Brahman or Para Brahman. This interpretation is from the Vedic philosophical connotations. In this is line, only one hierarchy is mentioned – Master CVV, M.T.A and One Point. Nothing else.

Master hinted what Brahmam means in Memory, Memorandum notes on 17.10.1920 as below.

"In consolation level there are many spirits. In the Earth, the conception of Brahmam is a higher level to this in one sense."

"Even to this level a higher grade has been worked in the deep level as a Consolation Spirit wantingless state, independent."


Oct 17th 20. Sunday
5.30.P.M. 'Spirit.'
In Consolation level there are many spirits. In the Earth the conception of Brahmam is a higher level to this in one sense.
Even to this level a higher grade has been worked in the deep level as a 'Consolation Spirit.' wantingless state, Independent.

As per Notes and Diaries, we can see that Master had knowledge and worked at even higher levels to Brahmam level.

About addressing Master C.V.V as Para Brahmam. There is no description of this word in Master's literature. It is not necessary to think that we are seeing Master at the highest level by addressing him as Para Brahamam.

In tradition philosophical meaning Para Brahman is considered as First Cause, that which remains inactive during cosmic pralaya (destruction), that which is active during evolution, that it cannot be understood by the intellect, that it cannot be matter, that it cannot be consciousness since we understand that consciousness must be with reference to a definite organism, that it cannot be such a consciousness without Upadhi since such an existence cannot be conceived. In short, Para Brahmam is thought to be the cause for the categorizations of gnata, gnana and gnayam into which entire creation fits in. This is a word used to describe undefinable state in philosophical terms. A lot of discussion on this can be trace in Advaita and Sankhya schools of thought. Using that word is only to give grandeur status to Master in our minds. By using traditional jargon, over a period, practitioners may lose focus on the aspect of true line of knowledge of this line.

By reading Master's literature, practitioners can understand that traditional practices and usage of such jargon is not relevant in this line.

We need to address Master in the same way that was written by Him and not attribute figurative names like Brahmam to Him.

మూలప్రకృతి - బ్రహ్మం / పరబ్రహ్మం

14-11-1912 నాటి డైరీలో తమిళంలో ఇలా వ్రాసినారు.

Muulaprakritiai patriyum, brahmavai patriyum inda prasannangal muluvadum tiirmaanikka pattadu.
మూలప్రకృతి గురించి, బ్రహ్మన్ గురించి వేసిన ప్రశ్నలకు పూర్తిగా వివరణ ఇవ్వడమైనది.

అయితే అట్టి వివరణలు లభ్యము కాని కారణముగా ఇతరత్రా కొంత సేకరించి ఇలా అర్థము చేసికొనవచ్చు.
ప్రాచీన వాఙ్మయములో రెండు విధములైన ప్రకృతిని చూడవచ్చు.

- మూల ప్రకృతి. దీనినే సాంఖ్య దర్శనములో ప్రధాన అని చెప్పినారు. ఇది సమస్త సృష్టికి సంబంధించినది.
- ప్రకృతి. ఇది వ్యక్తిగతమైనది. మాయ, అవిద్యల ప్రభావము దీని మీదనే.

పురుష అనగా సమస్త సృష్టిలోను అంతర్లీనముగా గల సిద్ధాంతము. ప్రకృతి అనగా పదార్థము లేదా శక్తి. ప్రకృతి ద్వారా మాత్రమే పురుష వ్యక్తమవగలదు. ఉదాహరణకు, కరెంట్ మరియు బల్బ్ వలె. మూలప్రకృతి శాశ్వతము, కానీ ప్రకృతి శాశ్వతము కాదు. తైత్తరీయ, శ్వేతాశ్వతార ఉపనిషత్తులలో వీటి వివరణలు చూడవచ్చు. వివిధ దర్శనముల అన్వయములలో తేడాలు ఉన్నప్పటికీ స్థూలముగా చెప్పబడినవి ఇవే.

ఇక మాస్టర్ గారు 15.9.1921 నాటి మెమరీ మెమొరాండం నోట్స్ లో ఇలా వ్రాసినారు.
"K కీ ప్రకారము, 100 స్క్వేర్ లలో, ఒక పురుష, ప్రకృతి చర్యలు ఒక స్క్వేర్ నందు జరుగును.అట్టి ఒక స్క్వేర్ లో జరుగు పరిశీలన కేవలము ప్రస్తుత పరిణామ విషయము మాత్రమే తెలుపును."

పై వాక్యములను బట్టి, ప్రకృతిని మూడు విధములుగా చూడవలెను.

- మూల ప్రకృతి
- పరిణామ ప్రకృతి. ఇది ఒక పరిణామము మొత్తమునకు సంబంధించిన స్క్వేర్ లోని ప్రకృతి
- వ్యక్తిగతమైన ప్రకృతి

సృష్ట్యాదిక్రమముల జ్ఞానము పూర్తిగా భౌతిక స్పృహలో కల వారు కావున మాస్టర్ గారు మాత్రమే పరిణామ ప్రకృతిని ప్రస్తావించినారు. అంతటి మహోన్నతులు కావుననే సి.వి.వి గారు మాత్రమే మాస్టర్ అయినారు. ఆ మాటకు గల అత్యున్నత స్థాయి అది.

ఇక గర్భములో దేహ నిర్మాణము చేసేవి, కుండలిని, మెమరీ మరియు వెలుపల ఉన్న స్టెబిలిటీ అని సాధకులకు తెలిసినదే. మరి పురుష అనేది కుండలినిలో ఉండునా, లేక మెమరీలో ఉండునా అనే సందేహము కలుగవచ్చు. రాశి మండలములోనికి వెలుపల నుంచి తొలుత ప్రవేశించునది మెమరీ కావున, కుండలిని లక్షణములు రాశి మండలముచే ఇవ్వబడును కావున, పురుష సిద్ధాంతము మెమరీ లోనే ఉండునని భావింపవచ్చు.

అనేక మంది మాస్టర్ గారిని బ్రహ్మం అని, పరబ్రహ్మ అని వేద పరిభాషలోని పదములను ఉదాహరిస్తూ వ్రాయుచున్నారు. అవి అన్నియు సత్యదూరములే. మాస్టర్ గారే బ్రహ్మము లేదా పర బ్రహ్మము అనేది అసంబద్ధమైన మాట. మాస్టర్ గారి డైరీలొ గాని నోట్స్ లో గాని వారే బ్రహ్మము, పరబ్రహ్మము అనే ప్రస్తావనే లేదు. మాస్టర్ గారి గురించే మనకు పూర్తి అవగాహన లేదు, ఇక వేదపరిభాషలో చెప్పిన బ్రహ్మము, పరబ్రహ్మము అనే పదములే మనకు తెలిసినది. ఏవైనా రెండిటి గురించి పూర్తిగా తెలిస్తేనే గదా రెండూ ఒకటో కాదో చెప్పగలిగేది. ఈ యోగమార్గములో ఎం.టి.ఏ. చెప్పిన వారు ముగ్గురే. మాస్టర్ సి.వి.వి., ఎం.టి.ఏ. మరియు వన్ పాయింట్.

బ్రహ్మం అంటే ఏమిటో మాస్టర్ గారు మెమరీ, మెమొరాండం నోట్స్ నందు 17.10.1920 న క్రింది విధముగా వ్రాసినారు.

"కన్సోలేషన్ లెవెల్ నందు అనేక స్పిరిట్స్ కలవు. ఒక రకముగా చెప్పవలెనంటే, భూమిపై బ్రహ్మం గా చెప్పబడేది దీని పై స్థితి."
"ఈ స్థితికి పైన, డీప్ లెవెల్ నందు, కన్సోలేషన్ స్పిరిట్ తో సంబంధము లేని, స్వతంత్రమైన స్థితిలో ఒక ఉన్నత స్థితి పని చేయడం జరిగినది."

పైన చెప్పిన దాన్ని బట్టి, ప్రాచీన పద్ధతులలో చెప్పబడిన బ్రహ్మం స్థితి కంటే ఉన్నత స్థితిలో ఈ మార్గము పని చేసినట్లు తెలుస్తుంది.

ఇక మాస్టర్ సి.వి.వి గారిని పరబ్రహ్మముగా చెప్పుట గురించి. ఈ పదము యొక్క నిర్వచనము మాస్టర్ గారి రచనలో గోచరించదు. పరబ్రహ్మముగా చెప్పుట వలన వారికి అత్యంత ఉన్నత స్థితిలో చూచుచున్నామని చెప్పుట సరి కాదు.

ప్రాచీన తత్వపరిభాషలో పరబ్రహ్మఅనగా – మూల కారణము అని, సృష్టి ప్రళయ కాలములో క్రియారహితముగాను, పరిణామక్రమములో క్రియాశీలముగా ఉండునదియని, అది మానవుని బుద్ధికి అందని స్థితి అని, అది పదార్థము కాజాలదని, బుద్ధికి అందెడి స్పృహ కూడా కాజాలదని, ఉపాధితో నిమిత్తములేని స్పృహను ఊహించలేని కారణముగా అట్టి స్పృహ కూడా కాజాలదని, నిశ్చయమగు ఉనికికి సంబంధముగల బుద్ధికి అందదని ప్రాచీనులు నిర్వచించినారు. క్లుప్తముగా చెప్పవలెనంటే, సృష్టిలోని సమస్తము వర్గీకరింపబడు, జ్ఞాత కానీ, జ్ఞానము కానీ, జ్ఞాయము కానీ కాజాలదని, అట్టి వర్గీకరణ లక్షణమునకు మూల కారణముగా భావించవలెనని సూత్రీకరించినారు. ఇది ఒక అనిర్వచనీయ స్థితిని వ్యక్తీకరించెడి తత్వపదము. అద్వైత పరంగా, సాంఖ్యమార్గ పరంగా ఈ పదము గురించి ఎంతో చర్చలు చేసి ఉన్నారు. మాస్టర్ గారే పరబ్రహ్మము అని ఎవరైనా చెప్పడము పదాడంబరము కొఱకు మాత్రమే. ప్రాచీన పరిభాష అన్వయము వలన కాలక్రమేణా, మాస్టర్ గారి మార్గములోని సత్యజ్ఞాన మార్గముపై సాధకులు దృష్టి కోల్పోయే అవకాశము గలదు. ప్రాచీన సంప్రదాయములు, అందలి తత్వపదజాలములు ఈ మార్గమునందు అప్రస్తుతములని గమనింపవలెను.

మాస్టర్ సి.వి.వి గారిని మాస్టర్ గానే సంబోధించాలి గాని, అన్యధా అలంకారికముగా బ్రహ్మం అనో, పరబ్రహ్మం అనో, మరో విధముగానో సంబోధించరాదు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

TRANSMEDIUMS

Transmediums were those whose physical and non-physical bodies were put in service by the Master for communication with the universe and for some very high-level experiments.

యూనివర్స్ నుంచి వచ్చు సమాచారమును అందుకొనుటకు, అతి ఉన్నతమైన ప్రయోగములలో మాస్టర్ CVV గారికి తమ భౌతిక, పారా భౌతిక దేహములను సంపూర్ణముగా వినియోగించి సాధన చేసిన మీడియం లను ట్రాన్స్ మీడియం అని చెప్పినారు.

Mr. SUNDARESA SARMA (Medium No.2)

Referred as SS or Sundaram or Pupil in the literature, he was a friend of Master C.V.V. and was instrumental to caryout several spiritual tasks as instructed by Master C.V.V, before and after the start of the Yoga line.

His Stability was instrumental in transiting to M and MTA levels in search of life wave for Chandu at the instance of Master. All this happened before starting this line in 1910. Subsequently, after the start of Yoga line, information from M.T.A was transmitted to Master through him. He acted not only as a Trans Medium but also as an intermediary between Master C.V.V and Mediums.

Very high level of working was carried out in him. However due to the limitation of his memorandum, it seems he left physical before Master left physical.

On 1.4.1921, while commenting on the progress, M.T.A mentioned as below and it indicates his importance in this line.

"..This is a symbol of high working speed. It has not placed you in such a state to keep S.S. with you. The level acted in him will not go in vain."

శ్రీ ఎస్.సుందర శర్మ(మీడియం నెం.2)

మాస్టర్ గారి యోగ సాహిత్యములో SS అని, ప్యూపిల్ అని, సుందరం అని పేర్కొనబడిన వీరు, మాస్టర్ సి.వి.వి గారి స్నేహితులు. యోగ మార్గ ప్రారంభమునకు ముందు మరియు తరువాత మాస్టర్ గారు నిర్దేశించిన అనేక ఆధ్యాత్మిక కార్యక్రమములను, తన పారభౌతిక స్థితిలో ఈయన సాధించినారు.

సుందరంగారి ప్లెబిలిటీ, మాస్టర్ గారి నిర్దేశానుసారం, చందుకు ప్రాణము అందించుట కొఱకు, M మరియు MTA లెవెల్స్ ను చేరి, ప్రాణ ప్రసరణను సాధించెను. ఇది ఈ యోగమార్గము ప్రారంభమునకు ముందు 1910లో జరిగిన విషయము. యోగమార్గ ప్రారంభము తరువాత, M.T.A ద్వారా పంపబడు సమాచారమును నిరంతరమూ మాస్టర్ గారికి చేరవేయుచుండెను. వీరు ట్రాన్స్ మీడియంగానే కాక, మాస్టర్ గారికి, మీడియంలకు మధ్య అనుసంధానకర్తగా కూడా వ్యవహరించిరి.

సుందరం గారిలో అత్యంత ఉన్నత స్థితి పని చేసినట్లుగా డైరీ లో చూడవచ్చు. బహుశా వారి మెమొరాండం యొక్క పరిమిత జీవన కాలము వలన కావచ్చు, మాస్టర్ గారికంటే ముందే భౌతికమును విడచినట్లున్నారు.

1.4.1921 న, యోగ పురోగతి గురించి చెప్పుచూ, M.T.A క్రింది విధముగా చెప్పిన దానిని బట్టి సుందరం గారి ప్రాధాన్యతను అర్థము చేసికొనవచ్చు.
"..ఇది అత్యంత వేగముగా జరుగుచున్న యోగ చర్యలకు గుర్తు. ఇది, ఎస్.ఎస్ ను నీతో ఉండుటకు అవకాశమివ్వలేదు. అతనిలో పనిచేసిన స్థితి వృధా అవదు."

Mrs. C. VENKAMMA (Medium No.3)

Mrs CV as referred in Master CVV's writing was the second wife of Master CVV. After the first wife Mrs. Rukmini Ammal's untimely death due to the several inflow of views into Master CVV's physical, He married Mrs.Venkamma. To construct a human format different from the normal way was the plan of Master's view before coming to take birth as Master C.V.V. That could only happen after all the creation process information was passed on to Master's physical conscience. During this process Master's first wife died. As a child is to be brought to life as an experiment, Master CVV married Mrs.CV. As she was the person who can be at his bidding all the time without any disturbance, Master CVV developed and entrusted her the role a transmedium.

Though several shortcomings in her were noted by MTA and at times cooperation was not upto expectations, Mrs CV's etheric body was bidding the tasks assigned by Master CVV. Her etheric was interacting with Direct Line Master as well, unlike other two trasnmediums

If fact, Mrs. CV's physical was used to store Master CVV's 8th house stability view as there was no space left in His physical.

Though transmediums immensely contributed to the yoga development process, there are never to be equated with Master CVV.

శ్రీమతి C. వెంకమ్మాళ్ (మీడియం నెం.3)

మాస్టర్ CVV గారిచే వారి రచనలలో CV గా పేర్కొనబడిన వారు, వారి రెండవ భార్య శ్రీమతి C. వెంకమ్మాళ్. మాస్టర్ CVV గారిలో జరుగుచున్న అసాధారణ చర్యల పర్యవసానముగా వారి మెదటి భార్య శ్రీమతి రుక్మిణి అమ్మాళ్ గారు మరణించిన కారణముగా వారు శ్రీమతి C. వెంకమ్మాళ్ గారిని వివాహమాడినారు. మాస్టర్ గారు CVV గా జన్మ తీసికొనటకు పూర్వమే, సృష్టి విధానమునకు భిన్నమైన ప్రక్రియలో ఒక శిశు నిర్మాణము చేయవలెనని నిర్ణయింపబడినది. ఇది మాస్టర్ గారి భౌతిక స్థితికి సృష్ట్యాది సమచారమంతయు వెల్లడింపబడిన తరువాత జరుగవలసి ఉన్నది. అట్టి ప్రక్రియలోనే వారి మొదటి భార్య మరణించినారు. శిశువును జన్మమునకు తెచ్చుటకు వారు వివాహమాడవలసి ఉన్నది కనుక శ్రీమతి వెంకమ్మాళ్ గారిని వివాహమాడినారు. ఎల్లవేళలా, ఎటువంటి ప్రతిబంధకములు లేకుండా మాస్టర్ CVV గారి ప్రయోగమునకు తగిన విధముగా శ్రీమతి వెంకమ్మాళ్ గారిని అభివృద్ధి పరచి వారికి ట్రాన్స్ మీడియం పాత్ర ఇచ్చినారు.

మానవ దేహ స్థితుల నిర్మాణములో, ఒక్క మహా పర నిర్వానిక్ తప్ప మరే ఇతర స్థాయి నుంచైనా అంతకు దిగువన ఉన్న ఒక స్థాయికి మాత్రమే ప్రసరించే అవకాశముంటుంది. మహా పరనిర్వానిక్ నుంచి మటుకు అన్ని దిగువ స్థాయిలకు ప్రసరించే అవకాశముకలదు.

ఈ యోగ మార్గము యొక్క డైరెక్ట్ లైన్ పని చేయు విధానము, మహాపర నిర్వానిక్ అన్ని దిగువ స్థాయిలకు ప్రసరించగలిగే శక్తి ఆధారముగా నిర్వచించబడినది.

పతంజలి చెప్పిన అష్టాంగ యోగ మార్గములో, కుండలినిని ఊర్ధ్వముగా సహస్రారము వరకు పయనింపజేసి, బ్రహ్మ రంధ్రము ద్వారా జీవుడు దేహమును విడచి, దేహమును ఆవరించి ఉన్న ఏడు పొరలను ఏకకాలములో విచ్ఛిన్నం చేసుకొనగలిగితే, జన్మ పరంపర నుంచి తప్పించుకోగలుగుతాడు. ఈ ప్రక్రియ ఎంచుకొనుటకు, భౌతిక దేహము నిష్ఫలముగా భావించడమే కారణము.

మాస్టర్ గారి డైరెక్ట్ లైన్ మార్గములో, బ్రహ్మ రంధ్రమును, అనంత ప్రాణ శక్తి దేహములో ప్రవేశించు ప్రదేశముగా ఏర్పరచి, మహా పరనిర్వానిక్ ద్వారా, డైరెక్ట్ గా కుండలినికి ప్రాణ శక్తి చేరవేయబడు మార్గము మానవరూప నిర్మాణ ప్రక్రియలో ఏర్పరచబడినది.

అందువలననే, ఈ యోగ మార్గములో కుండలినిని ఊర్ధ్వముగా ప్రయాణింపజేయరాదు. కేవలం కొందరు మీడియంలకు, ప్రయోగావసరము కొఱకు మాస్టర్ గారు అట్టి మీడియంల కుండలినిని ప్రేరేపింపజేసినారు. ఇప్పటివారలకు అట్టి అవసరములేదు.

సాధకుడు తన దేహములో, సాధనా సమయములో జరుగు తరంగ ప్రవాహమును గమనింపగల శక్తిని పెంపొందించుకొనవలెను.

PRELUDE TO BIRTH OF CHANDU

Chandu is the name given to the child brought to birth by Master CVV as an experiment. Master recorded all the process leading to this child birth.

Caution – Those who are not aware of details of this topic or new to this line, please try to refer to Master's Notes and read as many times till it is understood. Do not try to judge Master.

Below terms used by Master CVV are relevant for further reading.(These are as per my understanding).

Memory – Bounded Pure-Memory transiting Zodiac Houses for birth cycles. Also referred as Intelligent Memory.

House Stability – Zodiac House quality binding assigned to Memory. For each Zodiac House one house stability is formed. When the stability completes the birth cycle in that Zodiac House, such completed zodiac house stability is called House Stability.

Stability – Present birth's Zodiac House's quality binding is referred as Stability. This resides in heart portion. Enters the body on birth with first breathing. Till such time stays on the head of the father. Facilitates the life wave, coming from Kundalini, to spread all over the body in stable manner. (In traditional terms this is referred as 'Jeeva Pragna'. But such reference cannot be found in Master's literature.)

Memorandum – Physical body.

Etheric body – Formed after birth of child due to life wave flow radiating from Kundalini. Exists both inside and outside of the body.

Astral body – Figure form assigned to Memory before start of birth cycles. This will continue to accumulate the qualities from each birth.

Mental Rupa and Arupa Forms – Not much details described on these. It can be understood that these are formations once Etheric is formed and Intellect is able to transit to Mental Plane, with or without knowing to physical consciousness. Master has written that these bodies are also influenced by Karma.

M.T.A. gave below details about Master CVV at different places in Diaries and Notes.

For all humans, at the time of change of cage, a point of reduction happens in the determination accumulated in Astral body. But Master CVV's Astral did not show any such reduction. Even M.T.A. was not clear why it was so. But His physical was not made aware of the powers of Astral till this birth. In the present birth, Master's Physical connected with Astral. All this was recorded by Master and M.T.A.

Below information is based on Master's Memory Memorandum Notes of September 25, 1921.

The accumulated View of the entire rotation of births of Master CVV's Memory was given to the physical in this birth.

As the body was in growth mode, giving of accumulated views to physical started when He was 15 years old and completed by 40 years of age, i.e, by 1908.

In this process, the views accumulated in all the 11 House Stabilities were dragged to fill Master's physical conscience.

1st to 5th House Stabilities filled up. 6th House Stability went in vapor without filling up. At this point, to prevent such evaporation, the dragging of 7th House Stability was carried at double the speed. This dragged the Memorandum linked to 8th House, which happened to be mother Lagna for Master's child growing in first wife. As a result, death occurred to Master's first wife while giving birth to a child. This happened in 1904. However, the Stability of first wife continued to be with Master.

Master married Mrs. C. Venkammal (CV) in 1906. After the view of 7th House Stability was filled up, there was no space left in Master's physical conscience for further fill up. Then the 8th House Stability view pervaded and filled Master's second wife CV's system in one year's time. CV's Stability was kept outside.

At this time, Master conducted an experiment to check whether, a House Stability can work in a form not having any relation to Him. For this Master's 6th House Stability was fixed to His friend Mr.S. Sundaram (SS) to work as per Master's View. It worked and SS's Stability was under Master's control. SS's physical form was working with Master's 6th House Stability.

At this stage 11 Stabilities' work was commanded by Master.

1st to 5th and 7th House Stabilities in Master

Master's 6th House Stability in SS

Master's 8th House Stability in CV

Master's First Wife's Stability

CV's Stability

SS's Stability

At this height of spiritual development and experimentation, Master brought Chandu to birth.

చందు జన్మమునకు ముందు విషయములు

చందు అనేది మాస్టర్ గారు ఒక ప్రయోగముగా జన్మమునకు తీసుకొనివచ్చిన శిశువు యొక్క పేరు. అట్టి ప్రయోగము యొక్క వివరములు మాస్టర్ వ్రాసి ఉంచినారు.

గమనిక – ఈ క్రింది విషయములు తెలియని వారు, ఈ మార్గము గురించి క్రొత్తగా తెలుసుకొనుచున్న వారు, మాస్టర్ గారి నోట్స్ అర్థమగునంతవరకు మరల మరల చదువవలెను. మాస్టర్ గారిపై తప్పొప్పులను ఎంచరాదు. మాస్టర్ గారి నోట్స్ నందలి ఈ క్రింది పదజాలములను తెలుసుకొనవలెను.

మెమరీ – జన్మపరంపర కొరకై రాశిమండలములో ప్రవేశించి నిర్దేశింబడినది. నిర్దేశింపబడిన మెమరీ, ఇంటెలిజెంట్ మెమరీగా మాస్టర్ వ్రాసినారు.

హౌస్ స్టెబిలిటీ – రాశి గృహముచే మెమరీకి ఇవ్వబడిన లక్షణ స్వరూపము. ప్రతి రాశిచేత ఒక లక్షణ రూపము ఇవ్వబడుతుంది. ఒక రాశిలో తీసుకోనవలసిన జన్మలు పూర్తయినచొ, ఆ రాశిచే ఏర్పరచబడిన లక్షణ స్వరూపమే హౌస్ స్టెబిలిటీ.

స్టెబిలిటీ - జన్మలు కొనసాగించుచున్న రాశికి చెందిన లక్షణ స్వరూపము. ఇది మానవ దేహములో హృదయస్థానమందు ఉండును. శిశువు గర్భమునుంచి వెలుపలకు వచ్చిన పిదప మొదటి శ్వాస ద్వారా దేహములోనికి ప్రవేశించును. అంతవరకూ తండ్రి శిరస్సుపై ఉండును. కుండలినిచే చిమ్మబడు ప్రాణశక్తిని స్థిరీకరించి దేహమంతట ప్రసరింపచేయును.(దీనినే జీవ ప్రజ్ఞ అని కొందరు చెప్పుచుందురు. ప్రజ్ఞ అని మాస్టర్ చెప్పినట్లుగా నోట్స్ లొ కనుపించదు. ఇది వాడుకలొ ఉన్న మాట మాత్రమే.)

మెమొరాండం – దేహము

యాథరిక్ బాడి – కుండలినిచే చిమ్మబడుచున్న ప్రాణము వలన ఏర్పడిన దేహము.

ఆస్ట్రల్ బాడి – జన్మపరంపర ప్రారంభము అగుటకు ముందు ఏర్పరచబడి జతపరచబడిన రూపచిహ్నము. ప్రతి జన్మనందలి ప్రవృత్తి లక్షణములచే ఈ దేహము ప్రభావితమగును.

మెంటల్ రూప, అరూప దేహములు – వీటి గురించిన వివరణలు అందుబాటులో లేవు. ఈథరిక్ దేహ నిర్మాణానంతరము, భౌతిక స్పృహకు తెలిసి లేదా తెలియకనే మెంటల్ ప్లేన్ నకు బుద్ధి యొక్క ప్రయాణ కారణముగా ఈ దేహములు ఏర్పడునని భావింపవచ్చు. కర్మ ప్రభావము వీటిపై కూడా ఉండునని మాస్టర్ చెప్పినారు.

పైన చెప్పబడినవి నా అన్వయములు మాత్రమే. సాధకులు మాస్టర్ నోట్స్ ఆధారముగా సరిచూచుకోనవలసినది.

మాస్టర్ గురించి ఎం.టి.ఏ ఒక సందర్భములో క్రింది విధముగా చెప్పినారు.
"మానవుడు మరుజన్మకు పోవునపుడు, ఆస్ట్రల్ బాడి నందలి నిశ్చయములో కొంత క్షీణత యేర్పడును. మాస్టర్ యొక్క ఆస్ట్రల్ నందు ఈ విధముగా జరుగలేదు. కారణము ఎం.టి.ఏ కు కూడా తెలియలేదు. మాస్టర్ యొక్క ఆస్ట్రల్ అత్యంత ధృడ నిశ్చయము కలిగియుండెను. కాని మాస్టర్ జన్మపరంపరలో భౌతిక స్పృహకు ఈ విషయము తెలియపరచబడలేదు. ఈ జన్మలో మాత్రమే తెలియపరచడమైనది."

25.9.1921 నాటి మాస్టర్ నోట్స్ ఆధారముగా ఈ క్రింది విషయములని గమనింప వచ్చును.

మాస్టర్ గారి మెమరీ యొక్క జన్మపరంపర క్రమములో ఇప్పటివరకు అన్ని రాశులలో గత జన్మలలో జమకూడిన వ్యూ, ఈ జన్మలో మాస్టర్ భౌతిక స్పృహకు తెలియపరచడమైనది.

మాస్టర్ దేహము పెరుగుతున్న వయసు వలన, 15 వ సంవత్సరముల వయసు నుంచి, వ్యూ భౌతికమునకు తెలియపరచబడుతూ, 40 సంవత్సరముల వయసుకు పూర్తియైనది. అనగా 1908 నాటికి.

ఈ ప్రక్రియలో 11 హౌస్ స్టెబిలిటీల వ్యూ భౌతికమునకు నింపబడినవి. 1 నుంచి 5 హౌస్ స్టెబిలిటిలతో దేహము నింపబడినది. 6వది ఆవిరి రూపముగా ఉండి నింపబడలేదు. మరల ఆవిధముగా జరుగకుండుటకు, 7వది రెట్టింపు వేగముతో లాగబడినది. దీని ప్రభావము 8 వ రాశి మాతృ స్థానముగా ఉన్న మాస్టర్ మొదటి భార్యయగు రుక్మిణమ్మ గారి పై పడినది. ఆ సమయములో వారు గర్భవతి, శిశువు 7వ రాశి జన్మ రాశిగా కలిగిఉండెను. పర్యవసానముగా ప్రసూతి సమయములో వారు మరణించిరి. కాని వారి స్టెబిలిటీ మాస్టర్ వద్దనే ఉండెను. ఇది 1904 లొ జరిగినది.

మాస్టర్ 1906 లొ శ్రీమతి వెంకమ్మ గారిని (సి.వి) వివాహమాడినారు. తదనంతరము, 8వ హౌస్ స్టెబిలిటీ, మాస్టర్ గారిలో స్పేస్ లేని కారణముగా వెంకమ్మ గారి భౌతికములో నింపసాగినది. ఒక సంవత్సర కాలములో వెంకమ్మగారి భౌతిక స్పృహలో మాస్టర్ గారి 8 వ హౌస్ స్టెబిలిటీ పూర్తిగా ఆవరించినది. వెంకమ్మ గారి స్టెబిలిటీ, దేహమునకి వెలుపల ఉండచబడినది.

ఈ సమయములో మాస్టర్ మరియొక ప్రయోగము చేసినారు. సంబంధీకులు కాని వారి హౌస్ స్టెబిలిటీని, ఒక దేహములో ప్రవేశపెట్టి దేహమును నడుపవచ్చునా అని. ఇందుకొరకు, ఆవిరి రూపములో ఉండిపోయిన మాస్టర్ గారి 6 వ హౌస్ స్టెబిలిటీని తమ స్నేహితుడైన ఎస్.సుందరం గారికి అనుసంధానించిరి. సుందరం గారి స్టెబిలిటీ దేహమునకు బయటనే ఉంచి, తన 6వ హౌస్ స్టెబిలిటీతో సుందరం గారి దేహమును నడిపిరి. ప్రయోగము సఫలమాయెను. తదుపరి కాలములో సుందరముగారి స్టెబిలిటీ, యోగ మార్గములో మాస్టర్ నకు ఉపకరించెను. దేహము మాత్రము 6 వ హౌస్ స్టెబిలిటీతోనె నడిచెను.

ఈ దశలో 11 స్టెబిలిటీలు మాస్టర్ గారిలొ, మరియు వారి భౌతిక స్పృహ ఆజ్ఞానుగుణముగా ఇతర దేహములలో నడుచుచుండినవి.

1 నుంచి 5 వరకు, మరియు 7వ హౌస్ స్టెబిలిటీలు మాస్టర్ నందు.
మాస్టర్ గారి 6 వ హౌస్ స్టెబిలిటీ సుందరంగారి నందు
మాస్టర్ గారి 8 వ హౌస్ స్టెబిలిటీ వెంకమ్మగారి నందు
మొదటి భార్యయగు రుక్మిణమ్మ గారి స్టెబిలిటీ
వెంకమ్మగారి స్టెబిలిటీ
సుందరంగారి స్టెబిలిటీ

ఇంతటి అత్యున్నత స్థితిలో మాస్టర్ గారు చందును జన్మకు తీసుకొని వచ్చు ప్రయత్నమును ప్రారంభించినారు.

BIRTH OF CHANDU

Chandu is the name given to the child brought to birth by Master CVV for His experimentation.

On 2.1.1921 and 27.2.1921, Master gave details of the happenings leading to the birth of Chandu in His notes. We can understand as below.

1. As per the view of Master's stability, Chandu's stability selected and absorbed a molecule of a sage by name Navathreya Rishi.

2. This molecule was to act as Intelligence Memory after birth of Chandu.

3. Chandu's memorandum (body) in Master's wife Mrs.CV's womb was built by Master's Kundalini and View. Unlike regular process, there was no separate intelligence memory and kundalini to build the body in the womb. In normal creation process, while the stability waits with father, its intelligence memory and kundalini enters the womb and builds the cage.

4. In normal creation, stability enters the child with first breath and stays in heart. But Chandu's stability stayed outside. Due to absence of stability in the body, no etheric body formed for Chandu. Body was surviving in coordination with Mother's etheric.

5. Chandu's organs started to fail after about a year and death state occurring. Master attempted to make Chandu live even at the expense of His own continuation. But this could not happen as Master's Kundalini had 70 years' view for this birth. However Master was able to restore the child to life temporarily.

6. Master realized that Chandu can survive if life wave (prana) was supplied to him. Life wave source was traced, and supply was restored to Chandu. Child came back to life but could not sustain the pressure. Death was occurring to the child repeatedly. And every time life was restored. This was happening in May – June 1910.

7. At this point, Master identified –

    - That human structure cannot sustain unlimited life wave and changes are needed
    - That Earth and Cosmic structures also need changes to sustain eternal supply of life wave in humans.

8. To overcome these shortcomings, with the consent of Creation, Master put in place the correction path and services of various mediums were utilized in achieving this.

    Many writers mentioned Chandu as Manifested Absolute, Vishnu, Virat etc. Those are all incorrect and cooked up stories only. It is not important for us to know who Chandu is. Chandu's Intelligence is that of Navathreya Rishi, who escaped birth cycle and stayed as spirit form in consolation level as per Master's notes. Beyond this we need not assume anything.

    From Master's notes on Chandu, we can have a sense of the way a human comes to creation and how the Supremely powerful Master CVV was able to bring to life a human format in a completely different way.

    As Master CVV instructed, it is essential for all of us to try to understand His Records.

చందు జననం

చందు మాస్టర్ గారిచే ప్రయోగాత్మకముగా జన్మమునకు తీసుకునిరాబడిన శిశువు.
2.1.1921, 3.1.1921 మరియు 27.2.1921 తేదీలలొ మాస్టర్ తమ నోట్స్ నందు ఈ విషయములు వివరించినారు. క్రింది విధముగా మనము అర్ధము చేసుకొనవచ్చును.

1. మాస్టర్ గారి స్టెబిలిటి యొక్క వ్యూ కు అనుగుణముగా, చందు యొక్క స్టెబిలిటి , నవత్రేయ ఋషి యొక్క సూక్ష్మాణువును తన ఇంటలిజెన్స్ మెమరీ లో నింపుకొనెను.

2. ఈ నవత్రేయ ఋషి యొక్క ఇంటలిజెన్స్ చందు జన్మము తరువాత చందు ఇంటలిజెన్స్ గా పనిచేయును.

3. శిశువు యొక్క నిర్మాణము తల్లి వెంకమ్మగారి గర్భములో మాస్టర్ గారి కుండలిని మరియు వ్యూ చే జరుపబడినది. సాధారణముగా, జన్మమునకు వచ్చువారి స్టెబిలిటి తండ్రిని ఆవరించి ఉండగా, వారి ఇంటలిజెన్స్ మెమరీ శిశువు యొక్క నిర్మాణమును చేయును. కాని చందు విషయములో, దేహ నిర్మాణము ఇంటలిజెన్స్ మెమరీ ప్రమేయము లేకనే జరుపబడెను.

4. మానవులలో, మొదటి శ్వాస ద్వారా స్టెబిలిటిలోనికి ప్రవేశించి హృదయంలో ఉండును. కాని చందు యొక్క స్టెబిలిటి దేహములో ప్రవేశించలేదు. వెలుపలనే ఉండెను. స్టెబిలిటి లేని కారణముగా చందు దేహమునకు ఈథెరిక్ దేహము ఏర్పడలేదు. తల్లి యొక్క ఈథెరిక్ సహకారముతో శిశువు జీవించెను.

5. ఒక సంవత్సర కాలము పిదప చందు దేహభాగములలో క్షీణత ఏర్పడి, మృత్యు స్థితి ఏర్పడెను. ఈ సమయములో, మాస్టర్ గారు తన దేహ జీవన కాలమును పరిమితము చేసికొని శిశువును జీవింపచేయవలెనని భావించిరి. కాని మాస్టర్ గారి కుండలిని 70 సంవత్సరముల వ్యూ తో జన్మ తీసుకొనినందువలన, అది సాధ్యపడలేదు. తాత్కాలికముగా చందు ప్రాణమును నిలుపగలిగినారు.

6. ప్రాణమును నిరంతరముగా అందించిన శిశువు జీవించును గనుక, అనంత ప్రాణశక్తి స్థానమును గుర్తించి, ప్రాణమును శిశువునకు అందించిరి. చందు సజీవుడాయెను. కాని చందు దేహము ఆ అనంత ప్రాణమును తట్టుకొనలేకపోయెను. మరల మరల దేహమునకు మృత్యు స్థితి సంభవింపసాగెను, పునర్జీవితుడవసాగెను. ఇది అంతయు మే – జూన్ 1910 మాసములలో జరిగెను.

7. ఈ క్రమములో మాస్టర్ సి.వి.వి. గారు క్రింది విషయములపై నిర్ధారణకు వచ్చిరి.
   - అనంత ప్రాణ శక్తి ని నిలుపుకొనుటకు మానవ దేహ నిర్మాణములో మార్పులు చేయవలెను.
   - అట్టి అనంత ప్రాణముతో నిలుచు మానవ సృష్టికి అనుగుణముగా భూమి మరియు గ్రహములందు కూడా మార్పులు చేయవలెను.

8. ఈ మార్పును సాధించుటకు, సృష్టి యొక్క అంగీకారముతో, మాస్టర్ సి.వి.వి. గారు కావలసిన ప్రక్రియను ప్రారంభించి, మీడియంల సేవలు వినియోగించుకొని, పూర్తి చేసిరి.

పలువురు రచయితలు, చందుయే సగుణ బ్రహ్మమని, విష్ణువు అని, విరాట్ స్వరూపమని, పలువిధాలుగా వ్రాసినారు. అవి అన్నీ అసత్యములు మరియు ఊహాజనితములే. చందు ఎవరు అను విషయము సాధకులకు ప్రధానము కాజాలదు. చందు నందలి ఇంటలిజెన్స్ మెమరీ నవత్రేయ ఋషికి చెందినది. ఈయన జన్మపరంపరనుండి విముక్తుడై, స్పిరిట్ రూపములో కన్సలేషన్ లెవెల్ నందు ఉన్నట్లుగా మాస్టర్ గారు వ్రాసి ఉన్నారు. అంతకుమించి వ్యాఖ్యానింపరాదు.

చందు విషయముగా మాస్టర్ గారి నోట్స్ ద్వారా, సృష్టి సాధారణముగా జరుగు విధానము, అత్యంత ఉన్నతముగా మాస్టర్ గారు మానవ రూపమును వినూత్నముగా సృష్టించిన విధానమును సాధకులు అవగాహన చేసికొనవలెను.

PLANES

Most of the practitioners use this word 'PLANES.' very commonly. Starting from Budhic plane, Mental plane to Maha Para Nirvanic Plane. MTA gave the precise definition of this 'Plane' on 8.2.1912 as below.

Extracts of MTA message dated 8.2.1912

"The estuary of each thought permits to mark as seed for growth. The growth gains the fruit for sensation. So, this subject agrees to all stages of working out problems, by which we aim to note by thought force action, whereby each can help for manifestation of something. So, the forces of such points, which limits by the force of each and every injection of thought force is called a plane."

Above extract can be understood as below for clarity.

The thought force released by the practitioner enters the universally present thought force system and will help in development of the practitioner. Such development can be observed as sensation in the body. With such a system, the transmission of thought force by the practitioner helped in overcoming the problems in the yoga system establishment. The frequency limits of such thought forces are classified as different planes.

We can understand from Master CVV's literature that while He was in physical, the thought quality of each of the Mediums was observed in terms of the Plane / Sub-Plane level reached and accordingly the needed practices were given to them as courses. These course practices are limited to those Mediums only.

Between 16.6.1910 and 20.6.1910, M.T.A described the functions in different PLANES.
Gist of the same is thus.

1. Budhic Plane – Due to links attached to the system, bodily functions improvements happen upon self-suggestions.

2. Mental Plane – Mind gets altered to be able to understand that intellect is working with the most congenial object. Scales attached into the inner ocean current enable to reach Sahasraara and phono sounds, or feelings reach to the head. These scales remain permanent and work in the way a watch works in this line.

3. Astral Plane – Before transiting to Astral body, one must be able to establish routine functioning of the physical in the above planes. With strong determination, practitioner will be able to penetrate others' bodies or matter and have a transparent glass telescope like astral vision into those bodies or matter to particle formation level, in the first stage. Astral vision conversations can be carried out with thought power during the next Will Culturing stage to communicate with others in Astral plane.

   Retina undergoes change and colors not seen by ordinary people will be visible to eye.

4. Spiritual Plane – Person with enormous concentration, sympathetic heart, fine obligation of thought, punctual character, calm motions and a will of intuition, will get ability to control other bodies, to give them dream state or sleeping state and to produce curtain like picturesque phenomenon. Many mediums failed to reach this plane.

5. Nirvanic Plane – This is the plane which gives perfect and satisfactory development which can be used for unknown unidiomatic postures.

6. Para Nirvanic Plane – The most powerful plane turning out the limits and the cause of enquiry, gives evolving power for evolution and involving power for involution. Reaching this plane is rare for human beings. Extremely determined and benevolent humans who have completely left worldly pleasures can reach this plane. However, in this plane humans cannot decide or commensurate actions as per their own views. This is plane for divine notions.

The Mahatma who described the above as M.T.A., asked Master to stop at Nirvanic plane for the subjects. However, we can see on 15.3.1911 and other dates, that Master lead some of the mediums into Maha Para Nirvanic as well. Each of these planes have different stages and for the select group of mediums Master recorded their progress to such intra-plane stages.

When developing in this line, it is possible for the practitioner to be swayed by the dream state visions and temporary phenomena in conscious state, of places / dead people / living people etc. These shall be treated as trick work and shall be ignored. Experience, definable methodically to practitioners themselves shall be considered real and its utility for higher development shall be understandable. Anything contrary to that shall be ignored as understood from Master's literature.

Please see Master's own literature.

ప్లేన్

సాధారణముగా సాధకులు అందరూ తెలిసినట్టుగా చెప్పే మాట ఇది. బుద్ధిక్ ప్లేన్, మెంటల్ ప్లేన్ మొదలుకొని మహా పర నిర్వానిక్ ప్లేన్ వరకు. అయితే ఈ ప్లేన్ అనే దానికి నిర్దిష్టమయిన నిర్వచనముగా 8.2.1912 నాడు MTA చెప్పినదానికి స్వేచ్ఛానువాదమును క్రింద గమనించండి. (ఇంగ్లీష్ లో యధాతధముగా.)

"యోగ ప్రక్రియలో సాధకులు చేసే ప్రతి ఆలోచన, సర్వ వ్యాపితముగా గల ఆలోచనా తరంగ వ్యవస్థలో ప్రవేశించి వ్యక్తి అభివృద్ధికి బీజం వేస్తుంది. అట్టి అభివృద్ధి యొక్క ఫలము దేహ స్పందనలుగా ప్రకటితమగును. ఇట్టి వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్క సాధకుని ఆలోచనా శక్తి, యోగ ఫలమును సాధించుటలో గల సమస్యలను అధిగమించుటకు, నిర్మాణ ప్రక్రియలోనూ దోహదపడుతుంది. ఆ విధముగా సాధకునిచే ప్రవేశపెట్టబడిన ఆలోచన యొక్క తరంగదైర్ఘ్య (ఫ్రీక్వెన్సీ) పరిమితులనే ప్లేన్ లుగా చెప్పబడుచున్నవి."

మాస్టర్ CVV గారు భౌతికముగా ఉన్న కాలములో, వారిచే ఇనీషియేషన్ ఇవ్వబడిన మీడియంలు ఏయే ప్లేన్ ల ఫ్రీక్వెన్సీ వరకు ఆలోచన నాణ్యత పెంపొందించుకొనగలిగినారో గమనించి, వారి వారి స్థాయిలను బట్టి అవసరమైన నిర్దిష్ట యోగ ప్రక్రియలు (కోర్సులు) సాధన చేయించినారని వారి సాహిత్యంలో చూడవచ్చు. ఆ కోర్సుల విధానము ఆ నాటి మీడియంలకు మాత్రమే పరిమితము.

వివిధ ప్లేన్ స్థితుల గురించి, వాటిలో జరుగు చర్యల గురించి 16.6.1910 నుంచి 20.6.1910 మధ్య M.T.A. చెప్పిన విషయములు సంక్షిప్తముగా –

1. **బుద్ధిక్ ప్లేన్** – ఈ మార్గముద్వారా దేహమునకు అమర్చబడిన లింకుల వలన, దేహచర్యలను స్వయముగా మెరుగుపరచుకొనవచ్చు
2. **మెంటల్ ప్లేన్** – ఆలోచనా శక్తి ఒక ఉదాత్తమైన విషయపరిశీలన చేస్తున్నదనే స్పృహని మైండ్ కలిగిఉండేలా చేయబడుతుంది. అంతః తరంగ వ్యవస్థకు అనుసంధింపబడిన స్కేల్స్ (పొలుసులు) ద్వారా ఫోన్ లో మాట్లాడే మాటలు బయటివారికి తెలియక, మన చెవిలోనే ఏవిధముగా వినబడునో, ఆ విధముగా శబ్దములను వినగల శక్తి యేర్పడును. ఎదుటి వారి భావనలు అర్థముచేసుకోగలుగుతారు.
3. **ఆస్ట్రల్ ప్లేన్** – ఈ స్థితికి చేరుటకు ముందు, భౌతిక దేహము దేహచర్యలను సాధారణముగా, బుద్ధిక్, మెంటల్ స్థితులలో నిర్వర్తించు విధముగా నిర్దేశించుకొనవలెను. ఆవిధముగా కాని యెడల దేహము స్పృహ కోల్పోవుటగాని, ప్రమాదముగానీ సంభవించును. అత్యంత ధృఢ మనోనిశ్చయముతో ఈ స్థితిని చేరిన వారు, మొదట ఇతరుల దేహములలోనికి, పదార్థములలోనికి పరమాణుస్థాయిలో టెలీస్కోప్ తో చూచినటుల గమనింపగలుగుతారు. తరువాతి స్థాయిలో, సుధృఢ చిత్తము, ఉన్నత మనోప్రవృత్తి వలన ఇతరులతో ఆస్ట్రల్ దృష్టి సంభాషణలు చేయగలుగుతారు. కంటి రెటీనాలో మార్పులు జరిగి, సాధారణ మానవులు చూడలేని రంగులతో ప్రపంచాన్ని చూడగలుగుతారు.
4. **స్పిరిట్యువల్ ప్లేన్** – అత్యంత ఏకాగ్రత, కారుణ్య హృదయము, ఖచ్చితమైన ఆలోచనా శక్తి, సుశీలత, ప్రశాంతత, సంకల్పబలము కలవారు, ఈ స్థితిని చేరి ఇతరులను శాసింపగలుగుతారు. ఇతరులకు స్వాప్నిక స్థితిని, నిద్రాస్థితిని కల్పించి అద్భుత దృశ్యములను ఆవిష్కరింపగలుగుతారు. అనేక మంది మీడియంలు ఈ స్థితిని చేరలేకపోయినారు.
5. **నిర్వానిక్ ప్లేన్** – పరిపూర్ణమైన అభివృద్ధి కలిగి, వ్యక్తీకరింపనలవిగాని ఆవిష్కరణలకు అవకాశమేర్పడుతుంది.

6. **పరనిర్వానిక్ ప్లేన్** – అత్యంత శక్తివంతమైన స్థితి ఇది. జిజ్ఞాస పరిధిని చెరిపివేసి, అంతః, బాహ్య పరిణామములను నిర్దేశించగల శక్తిని కలుగజేస్తుంది. మానవులకు ఇది దుర్లభమని చెప్పవచ్చు. ఎంతో ధృఢ చిత్తము, అసాధారణ కరుణా స్వభావము కలిగి, ఐచ్చిక వాంఛలు లేని వారలకు ఇది సాధ్యము. అయితే, ఈ స్థితిలో, మానవులు తమ స్వీయ నిర్ణయ విషయములను ప్రతిపాదింపలేరు. పూర్తిగా దైవిక భావనల స్థితి.

ఒక్కొక్క స్థితిలో ఉపస్థితులు కూడా కలవు. పైన వివరణలను M.T.A. అను సంతకముతో ఇచ్చిన మహాత్మా, మాస్టర్ గారిని నిర్వానిక్ ప్లేన్ వద్దకు అభివృద్ధిని పరిమితము చేయమని చెప్పినారు. కానీ, 15.3.1911 నాడు, మరియు ఇతరత్రా తేదీలలో, అతి ముఖ్యమైన కొందరు మీడియంలను ఇంకా పై స్థితులకు అభివృద్ధి పరచినట్లు చూడవచ్చు.

ఈ మార్గములో సాధన చేయువారలకు - స్వప్నములోగాని, స్పృహలోగాని - దృశ్యములు, చనిపోయిన లేదా జీవించివున్న వ్యక్తులు, క్షణికముగా తాత్కాలికముగా కనుపించిన యెడల వాటిని ట్రిక్ యొక్క ప్రభావముగా పరిగణించి, తృణీకరింపవలెను. తమకు తాముగా, నిర్దిష్టముగా నిర్వచింపగలిగిన అనుభవములను మాత్రమే సాధకులు పరిగణింపవలెను. అట్టి అనుభవము, తదుపరి అభివృద్ధికి ఉపయుక్తమగునదిగా తోచవలెను. తద్విరుద్ధముగా ఉన్న అనుభవములను పరిగణన చేయరాదు.

మాస్టర్ గారి స్వీయ రచనలను పరిశీలించండి.

SIX KINDS OF CONTRACTS

Extract from Master CVV's Diary dt. 30.11.1920

8:30 a.m.
"Six kinds of contracts" are working in this line.

1. Plenty of Life
2. Plenty of Life in conscious state in the present life
3. The Present Body without decay
4. Without figure change
5. Recalling the dead
6. With all conscience reaching the deluding.

9:48a.m.
These six are the properties in the contract involved.
ಿ (down)
Derection
The remaining 3 should be shown in action
1,2,3 not worked yet.
3 should act suddenly
1& 2 in one sense it has acted in K in the beginning.

ೊ (going)
Direction
up to this acted 3
6, 5 & 4 – in the beginning acted

Above contracts are between Mater CVV and MTA. Master clearly mentioned the purpose of this Yoga in the above. Beyond this we need not try to explain or understand in any other way / words. Many people use the words attainment, realization of Brahman, Bliss etc. All these words give scope of misrepresentation of facts.

We shall avoid interpreting as per one instruction written in tamil in Master's diary dated 10.12.1912.

Sabdattin taatparyangalayum, yaavatravargalin bhaavamgalum puurtiyaana tathwa gnanam erpadaada nilayil, sila vaartagalakku idarkku mel patta taatparyam illai endru niingal tiirmaanikka vendaam.
"Without having complete Tathwa Gnanam about the practice sounds and the concepts given, by knowing certain words, thinking that there is no meaning further, you shall not arrive to conclusions."

Saadagattil en taatparyam vendume odiya ungal taatparyam enakku vendiyadillai.
"n this practice line, my opinion is final. Your opinion is not needed."

It is also clear that deathless state is to the present physical structure with flesh and blood and not to any other body. At several places in Master's literature we can see references to capillaries, Lymphatic vessels, ganglion caps, epidermis etc. All these terms refer to present body with flesh, blood and bones.

For an Immortal Physical body, there is no need of Etheric body and Stability outside the physical. Stability comprises of aspects given by the zodiac house, in which memory transits to take birth. Stability controls and distributes the Limited Life Wave coming from Kundalini. During such distribution, in the first year of birth, Etheric body is formed. In the present human format, Pure Memory is not radiating in 360 degrees. Its speed is only moving like a hand in clock from one position to another. We can understand that Life Wave transmission is tagged to this speed of Pure Memory radiance.

In the Immortal Physical body, Pure Memory will radiate in 360 degrees always. Tagged to the speed of such radiance, uninterrupted Life Wave supply from Kundalini will be received by the body. Through the hole on top of the head, known as Brahma Randhra, from Maha Para Nirvanic state, Unlimited Life Wave will be directly supplied to Kundalini. Master wrote that this process was experimented successfully in His Physical.

When the epithelial tissue on outer surface of His Physical underwent change and Unlimited Life Wave radiated, due to the state of Earth, the Physical could not recoup itself as expected from the induced death like state. Master recorded this as a failure and M.T.A. advised to keep subsequent corrective actions as secret.

When final-result of this line is revealed, Master will be in a physical body born normally in a womb and will establish that body as Immortal Physical as a proof of this line to the humanity.

Immortality is to the physical body built with blood and flesh and not to Etheric as is commonly propagated by some practitioners. Due to Pure Memory radiance, Etheric is not needed. Master recorded on 19.2.1921 that innter moulding work was done to mix Etheric with Physical. Since there is no need to take re-birth, no need to go to zodiac and hence stability's work will be inside the physical only.

By referring to Master's Own literature practitioners can confirm the above aspects.

ఆరు కాంట్రాక్ట్స్

మాస్టర్ గారి డైరీ నందు 30.11.1920 న ఈ విధముగా కలదు.

8.30 ఉదయం

ఈ మార్గములో ఆరు కాంట్రాక్ట్స్ నడచుచున్నవి

1. **అనంత ప్రాణ శక్తి**
2. **ఈ జన్మలోనే, పూర్తి స్పృహలో అనంత ప్రాణ శక్తి ప్రసరణ**
3. **ప్రస్తుత దేహమునకు క్షీణతలేని స్థితి**
4. **రూపమునందు మార్పులేకుండుట**
5. **చనిపోయిన వారిని సజీవులుగా రప్పించుట**
6. **పూర్తి స్పృహలో డేల్యూడింగ్ (మాయ) ను చేరి తెలిసికొనుట**

9.48 ఉదయం

డి (క్రిందకు)

డిరెక్షన్

మిగిలిన మూడు ప్రకటితమవవలెను

1,2,3 ఇంకను పని చేయుటలేదు

డై (ప్రసరణ)

డైరెక్షన్

ఇంతవరకు 3 పనిచేసినవి

6,5, & 4 – ప్రారంభములో పనిచేసినవి



Nov 30° 20. Tues.

8.30 A.M.

Consulted. advised as follows.
answer

I'll now no proper question was given.
To be calm in receiving. Further
advices will follow.
As the throw is from human to epidermis
will not be in healing state.
From 2 subconscious it should
come down to physical consciousness.
"Six kinds of Contracts" are working
in this line.

1. Duality of Life
2. Be in Conscious state in the present-
Life.
3. The present body without decay, ~~change~~
of figure.
4. Without figure change.
5. Re-calling the dead.
6. With all consciousness reaching
the Beloved.

88



Nov 30° 20. Tues.

9.48 A.M. advices.

There six are the properties in the
Contract is involved.

1. Direction (Form) (8)
The remaining 3
should be shown
in action.
1.2+3 not worked yet.

2. Direction (8) (going)
up to this acted 3.
6+3 in the beginning acted.
4

3. Should act suddenly.
1+2. due over nurse it has acted in it
in the beginning.
The working is still in dwindling
between Creation & Direction.

పైన పేర్కొన్న కాంట్రాక్ట్స్, మాస్టర్ సి.వి.వి గారికి MTA కి మధ్యన మాత్రమే. అంతేకాని, మాస్టర్ గారికి మీడియంలకు, మాస్టర్ గారికి నేటి సాధకులకు మధ్యన కావు.

మాస్టర్ గారు ఈ యోగ లక్ష్యమును పైన ఉదాహరించిన విధముగా ప్రస్ఫుటముగా తెలిపినారు. ఇంతకు మించి మరో విధముగా యోగలక్ష్యమును ఎవ్వరూ వ్యాఖ్యానింపరాదు. అనేకమంది, ఈ యోగలక్ష్యం సిద్ధి అని, బ్రహ్మత్వమని, ఆనందమని తెలుపుచున్నారు. అట్టి పదములన్ని వక్రీకరణములే. మృత్యురహిత స్థితి ప్రస్తుతమున్న రక్త, మాంసాదులతో కూడిన భౌతిక దేహమునకేనని, వేరే దేహములకు దేనికీ కాదని అవగతమవుతుంది. కావున పైన చెప్పిన దానికి విరుద్ధముగా, మృత్యురహిత స్థితి భౌతిక దేహమునకు కాదని, వేరే దేహములకని చెప్పుట మాస్టర్ గారి యోగ మార్గానుగుణముగా మాత్రము కాదు.

మాస్టర్ గారు 10.12.1912 నాటి డైరీలో తమిళంలో వ్రాసిన ఆదేశానుగుణముగా, ఈ మార్గమును, ఇందలి విధానములను మనకు తోచిన విధముగా అన్వయము చేయకుండుట మంచిది.
"ఇక్కడ ఇవ్వబడుచున్న సాధన శబ్దములు, విషయముల పై పూర్తి సిద్ధాంత జ్ఞానము లేకుండా, ఏవో కొన్ని పదములను మాత్రమే తెలిసికొని, అంతకు మించి వేరే ఇంకేమీ లేదని భావిస్తూ తీర్మానించుకోరాదు."
"ఈ సాధన మార్గములో నేను చెప్పేదే తప్ప, మీ అన్వయములు అవసరము లేదు."



మృత్యువు లేని భౌతిక దేహమునకు ఈథరిక్, స్టెబిలిటీల అవసరము దేహమునందే కాని, వెలుపల ఉండదు. స్టెబిలిటీ అనగా రాశిగృహముచే మెమరీకి జతపరచబడిన లక్షణ స్వరూపము. కుండలిని నందలి పరిమిత ప్రాణశక్తి ప్రసరణను భౌతిక దేహములో నియంత్రించునది స్టెబిలిటీయే. అట్టి ప్రక్రియలో భాగముగా, జన్మ తీసుకొనిన సంవత్సర కాలములో ఈథరిక్ దేహము యేర్పడును. ఇక, ప్రస్తుత రూప నిర్మాణములో ప్యూర్ మెమరీ 360 డిగ్రీలలో ప్రసరించుట లేదని, గడియారములోని ముల్లు వలె దేహములో ప్యూర్ మెమరీ వేగము ప్రసరించుచున్నదని మాస్టర్ గారు వ్రాసినారు. ప్రాణశక్తి ప్రసరణ ఈ వేగ ఆధారముగా జరుగునని తెలియుచున్నది.

అమర్త్య భౌతికదేహములో ప్యూర్ మెమరీ 360 డిగ్రీలలో ఎల్లవేళలా ప్రసరించును. ప్యూర్ మెమరీ వేగ ఆధారముగా నిరంతరాయముగా దేహమునందు కుండలిని నుండి ప్రాణశక్తి ప్రసరణ జరుగును. బ్రహ్మరంధ్రము ద్వారా, మహాపరనిర్వాణిక్ స్థాయి నుంచి సరాసరి

కుండలినిలోనికి అనంత ప్రాణశక్తి నిరంతరమూ ప్రసరించును. ఈ ప్రక్రియ ప్రయోగము మాస్టర్ గారు తమ దేహములో పరీక్షించి సఫలమయినట్లు వ్రాసినారు.

అయితే, వారి దేహపు బాహ్యపు పొరగా ఉన్న ఎపిథలియల్ కణములు మార్పు చెంది అనంత ప్రాణశక్తి భూమిపైకి ప్రసరించుట వలన, భూమి స్థితి కారణముగా మృత్యుసమానస్థితి నుంచి దేహము ఆశించిన విధముగా పునః చైతన్యమవలేదని అట్టి ప్రయోగము విఫలమయినదని వ్రాసినారు. తదుపరి ప్రక్రియ రహస్యముగా ఉంచవలెనని M.T.A తెలిపినారు.

యోగ సిద్ధి జరుగు సమయములో, మాస్టర్ గారు మాతృగర్భము ద్వారా పొందిన యేదేని భౌతిక దేహములో ఉండి ఆ దేహమును అమర్త్యముగా నిలుపుట ద్వారా మానవాళికి రుజువును ప్రసాదించెదరు.

అమరత్వ స్థితి రక్త మాంసాదులతో కూడిన భౌతిక దేహమునకే గాని, ప్రచారములో వున్నట్లు ఈథరిక్ దేహమునకు కాదు. ప్యూర్ మెమరీ ప్రసరణ కారణముగా ఈథరిక్ అవసరముండదు. ఈథరిక్ ను భౌతిక దేహములో కలిపి వేసెడి ఇన్నర్ మౌల్డింగ్ జరిపినటుల మాస్టర్ గారు 19.2.1921 నాడు వ్రాసినారు. తిరిగి జన్మ తీసికొనుటకు రాశిమండలమునకు వెళ్ళవలసిన అవసరము లేని కారణముగా, స్టెబిలిటీ యొక్క అవసరము దేహమునందే.

సాధకులు మాస్టర్ గారి స్వీయ రచనలను మాత్రమే పరిశీలించుట ద్వారా పై విషయములను నిర్ధారించుకొనవచ్చు.

TRICK

Trick is also referred as 'Deluding' or 'Deluding One'. This is a level and is also a function. The primary area where it acts is considered Trick Level. However, trick function happens in other levels as well.

The function of Trick is two fold –

- To push the Pure Memory to sideways and insert Trick Memory to act in Stability center. At this stage the stability is called 'Hangers Stability'
- To convert Pure Memory to Trick Memory

In this context, we need to know about routes mentioned by Master on 17.1.1921.

- Cosmic Route. Master recorded as, "The cosmic route is northwards towards the poles and hence the old expression 'Mahatmas are in the Himalayas, go to them' told to CV and SS".

  As can be seen Himalayas are only used as old saying by Master. However, some people have misinterpreted this as Mahatma in Himalayas.

- Independent Route. This is the Original Direct Route without touching the cosmic levels. Master's stability used this route by a vertical path as recorded on 17.1.1921.

All transits of Stability and Memory upto human formation take Cosmic Route. This route is from MTA level to Zodiac to physical level. In the opening shown in the picture drawn by Master on 13.1.1921, after 3 quarters work is finished, in formation of Hangers Stability, Trick covers it and absorbs. And Pure Memory is thrown to sideways. Trick takes the center space in Hangers Stability.

Master recorded on 16.1.1921 as below in describing the happenings on 28.5.1910.

"By the above experience the Etheric came to know that it has completed from 3rd division, 3 divisions within it, the 7th is the Trick, 8th is Hanger's Stability. T is the 9th division and the triangle form in A is the 10th division in all."

Master's experiment went beyond these levels and recorded as below.

"Then reached the limit and when bored came to know that there was a space filled with Pure Memory and Trick in amalgamated state. There the Trick was trying to convert the Pure Memory everywhere."

Trick is to be understood as prevention of radiation of Pure Memory from center. As a result, Truth, which acts in Pure Memory, is not revealed to physical.

ట్రిక్

దీనిని 'డేల్యూడింగ్' లేదా 'డేల్యూడింగ్ వన్' అని కూడా పిలచినారు. ఇది ఒక లెవెల్ మరియు ఒక చర్య. ప్రధానముగా ట్రిక్ యొక్క చర్యలు జరుగు లెవెల్ ను ట్రిక్ లెవెల్ గా భావింపవలెను. అయితే, ఇది ఇతర లెవెల్స్ నందు కూడా పనిచేయుచుండును.

ట్రిక్ యొక్క చర్యలను రెండు విభాగములుగా అర్ధము చేసికొనవచ్చును.

- ఒకటి, స్టెబిలిటీ ఏర్పడిన స్థితి అయిన హేంగర్స్ స్టెబిలిటీ యొక్క కేంద్రస్థానము నుంచి ప్యూర్ మెమరీని ప్రక్కలకు తప్పించి కేంద్రస్థానములో చేరడం.
- రెండవది, ఉన్నత స్థాయిలలో ప్యూర్ మెమరీని ట్రిక్ మెమరీగా మార్చడం.

ఈ సందర్భములో, మాస్టర్ గారు 17.1.1921 న చెప్పిన రూట్స్, అనగా ప్రయాణ మార్గముల గురించి తెలిసికొనవలెను.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

- మొదటిది కాస్మిక్ రూట్. దీని గురించి మాస్టర్ గారు ఇలా వ్రాసినారు. "కాస్మిక్ రూట్ అనేది ఉత్తర దిక్కుగా ధృవముల వైపుగా ఉన్నది. అందువలననే వాడుకలో చెప్పినటుల, మహాత్ములు హిమాలయాలలో ఉన్నారు, వారి వద్దకు వెళ్ళమని సి.వి. మరియు ఎస్.ఎస్. లకు చెప్పిన ఉద్దేశ్యము."

  హిమాలయాలు అని చెప్పినది ఉత్తర దిక్కును సూచించుటకు అని పైన చెప్పిన దాన్ని బట్టి అర్థము చేసికొనవచ్చు. అయితే దీనిని కొందరు పొరపాటుగా మహాత్మా హిమాలయాలలో ఉన్నట్టుగా వ్రాయడం జరిగినది.

- రెండవది ఇండిపెండెంట్ రూట్. కాస్మిక్ లెవెల్స్ ను స్పృశించకుండా ఉన్నత స్థాయిలకు చేరు అసలైన డైరెక్ట్ రూట్ గా, భూమికి నిట్టనిలువుగా ఉండెడిదిగా, మాస్టర్ గారు వ్రాసినారు.

సృష్టి క్రమములో స్టెబిలిటీ, మెమరీల ప్రయాణము కాస్మిక్ రూట్ లోనే జరుగును. ఇది MTA లెవెల్ నుంచి, రాశిమండలమునకు, పిదప అంతిమముగా భౌతిక స్థితికి చేర్చును. మాస్టర్ గారి 13.1.1921 నాటి నోట్స్ నందలి చిత్రములో చూపినట్లు, మూడు భాగముల చర్య పూర్తి అయిన పిదప హేన్గర్స్ స్టెబిలిటీని ట్రిక్ పొరవేసి, అందలి ప్యూర్ మెమరీని ప్రక్కలకు నెట్టివేసి కేంద్రస్థానములో చేరును.

28.5.1910 న జరిగిన క్రమమును మాస్టర్ గారు 16.1.1921 న నోట్స్ లో ఇలా వ్రాసినారు.
"ఈ అనుభవము వలన, ఈథరిక్ తను 3 డివిజన్ల పని పూర్తీ చేసినదని, 3వ దానిలో 7వది ట్రిక్ అని, 8వది హేన్గర్స్ స్టెబిలిటీ అని తెలిసికొనెను. T 9వది, A నందలి త్రికోణ రూపభాగము 10వది అని తెలిసికొనెను."

మాస్టర్ గారి ప్రయోగములు ఇంకనూ ఉన్నత స్థానములకు చేరి క్రింది విషయమును గమనించినట్లుగా వ్రాసినారు.
"ఆపై, పరిధిని చేరి పరిశోధించిన తెలిసినదేమనగా, అక్కడ ప్యూర్ మెమరీ, ట్రిక్ కలగలిసిపోయిన స్థితి ఉన్నదని. ట్రిక్, ప్యూర్ మెమరీని ఆ స్థానములో అంతటా మార్చివేయుటకు ప్రయత్నించుచున్నది."

ట్రిక్ ను, కేంద్ర స్థానము నుంచి ప్యూర్ మెమరీ ప్రసరణను నిరోధించునదిగా అర్థము చేసికొనవచ్చును. ఆ కారణముగా, ప్యూర్ మెమరీ ప్రసరణలో తెలియజేయబడు సత్యజ్ఞానము భౌతికమునకు తెలియజేయబడుటలేదు.



PLANETARY

The seven planets controlling the 12 zodiac houses can be understood as Planetary. Humans and Earth are under its influence. Master CVV assigned new names while giving regulations for these as seen below.

Extract from 22.3.1920 Notes

"Planetary
1. Sukra 12 Main rings
2. Budha 60 "
3. Sun 112 "
4. Moon 74 "
5. Mars 39 "
6. Guru 54 "
7. Saturn 84 "
8. Neptune 2044 Beats per second
9. Uranus 6000 Beats per second"

Extract from 10.7.1920 Notes
"In 27 constellations seven as Planetary and 20 as cells are in daily moulding work to the human body."

ప్లానెటరీ

12 రాశి గృహములను నియంత్రించు 7 గ్రహములను ప్లానెటరీగా మాస్టర్ సి.వి.వి గారు వ్రాసినారు. మానవులు, భూమి వీటి ప్రభావములో నిరంతరం ఉందురని తెలిసినదే. ఈ 7 గ్రహముల నియంత్రణకు చేయించిన రేగ్యులషన్లలో వాటికి ఇచ్చిన క్రొత్త కోడ్ లను చూడవచ్చు.

22.3.1920 నాటి నోట్స్ నుండి

"ప్లానెటరీ
1. శుక్ర 12 మెయిన్ రింగ్స్
2. బుధ 60 "
3. సన్ 112 "
4. మూన్ 74 "
5. మార్స్ 39 "
6. గురు 54 "
7. సాటర్న్ 84 "
8. నెప్ట్యూన్ 2044 బీట్స్ సెకనుకు
9. యురేనస్ 6000 బీట్స్ సెకనుకు"

10.7.1920 నాటి నోట్స్ నుండి
"27 నక్షత్ర మండలములలో 7 ప్లానెటరీగానూ, 20 కణములుగానూ నిత్యమూ మానవుని దేహనిర్మాణ ప్రక్రియను సాగించును."

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

12 **WARDER** (మీన / Pisces) **JUPITER**	1 **BEATER** (మేష / Aries) **MARS**	2 **WAITER** (వృషభ / Taurus) **VENUS**	3 **TUTOR** (మిథునం / Gemini) **MERCURY**
11 **BRICKSER** (కుంభ / Aquarius) **SATURN**	**ZODIAC CODES BY MASTER** (రాశి చక్రం /Horoscope) **PLANETARY RULER**		4 **VENDER** (కర్కాటకం / Cancer) **MOON**
10 **HALLER** (మకర / Capricorn) **SATURN**			5 **CALLER** (సింహ / Leo) **SUN**
9 **HUSBER** (ధనస్సు / Sagittarius) **JUPITER**	8 **SIMPLE** (వృచ్చిక / Scorpio) **MARS**	7 **SIGNOR** (తుల / Libra) **VENUS**	6 **ORDER** (కన్య / Virgo) **MERCURY**

PILLAR, PILLAR TEST

PILLAR

In Master CVV's Yoga line this word can be understood thus.

1. The metaphysical support structure for the Globe. In Memory, Memorandum Notes, Master CVV mentioned this as World Pituitary also. It was also mentioned that the 13 stages in the formation of this Pillar were not told by any others. These 13 stages were mentioned as the result of the actions of cosmic kundalini featers.

2. The structural detail of this Pillar also reflects in the human format creation, and it changes into the gaseous form (Astral body) needed for the human format development. This can be understood from the MTA Letter dated 16.1.1912. Pillar, in the context of an individual, is nothing but the structural design aspects of the individual's Astral.

We can see from Master CVV's diary dt. 18,19.12.1915 that two mediums CR (C.Radhakrishnan Pillai) and VR (V.Ramachandra Iyer) were appointed to test such pillars of other mediums. The Pillar Test speech, famous in this line, seems to be a consequence of such testing of the mediums. Such testing was given as part of the treatment process as can be seen in Master CVV's diary dt. 19.12.1918. Structural deficiencies in the individual's Astral reflect as some diseases in the physical body. Such disturbances were noted as 'Pillar Complaint'.

Extracts from Master CVV's literature on the dates mentioned above.

5.12.1918 (Memory, Memorandum Notes)

"These 13 names are acted in keeping the Globe on a Pillar.

The stoodup Pillar is called the World Pituitary.

The World Pituitary is divided into 13 and it is described by our line only and it is not described by any.

The Pillar is acted from Kundalini featers (13) is raised in 13 stages.

In each rising it forms a cover as tent. In this raising the cover is swelling up to 13 stages.

This pillar acts in all sides conscience and all sides radiating (as Pituitary)."

16.1.1912 (MTA Letter recorded by Transmedium SS)

The storer of the root gives its firm trunk to the support of pillar balance whether (pillar symbol) pillar can be sufficiently changed into Gaseous. This Adhi theory can be called Recouping Sufiicient Gaseous form for the figure formation, construction of a figure & bringing adequate force for the structure of the Building. – MTA

18.12.1915 (Master CVV's diary)

"7.45 PM - Selected. C.R and V.R – to diagnose and test the Pillar.

To begin from tomorrow for testing the Pillar complaint."

19.12.1918 (Master CVV's diary)

"8.45 PM – Advice

To instruct C.R & V.R in testing the Pillar."

PILLAR TEST

(English translation to Telugu version published by Mr. D. Narayana Rao. Original is said to be in Tamil and not available with me. Telugu version is already posted in earlier posts)

This speech was given by Master C.V.V on 20.8.1917.

"Many people are coming to join this Yoga line for the simple reason that their relatives or friends have joined this society. Only those who practice for ten years sincerely without break can become eligible for physical eternity. The kind of attainment to be gained in this line was not told before in any other line. By mere signing the admission form or by moving around in this premises, yoga development cannot be achieved. All the spiritual heights and developments are to be achieved while in physical state only. Not otherwise. And that too in Conscious state only, but not in Samadhi state. Practice and experienced knowledge (gnana) shall progress together.

All of you shall think about - what this yoga line is, what for you have come here, what your need here is, what your responsibility shall be. You shall not have the notion that you will think of the yoga line after your family issues are resolved. Everyone is having issues. Those will never be finally over. What we shall do in this line, how shall we do it, what will we gain by doing it – these questions you shall think over. Without any benefit, no one will do anything. Understanding the benefit will give you satisfaction. I have your signed oath that you will practice without deviation.

What we shall know is that illiterates are practicing faithfully than the literates. Illiterates are gaining spiritual heights faster than the educated people. I have waited till this evening to see whether any of you will come forward to propose corrections for the deficiencies in the practice or to know the objective of this yoga line or to learn this yoga methods. No one came forward. You have only come to get your diseases cured or to gain spiritual sights. Not for any other reason. Make a promise that you will practice with all sincerity for ten years in this line.

You must withstand the adverse influences of planets, rectify and develop yourself on your own.

Thinking that you will conquer death and will become eternal by entering this premises is foolishness. Your development is in your hands. You must develop your physical to such a stage that it cannot be damaged by hits and cuts. Four mean four. Four plus four means eight. This is the truth. Development in you shall be as truthful as that. Having the goal is not enough. Achieving is important.

Some of you have knowledge in Nadi books and astrology. You have traced your greatness from those. Why do you boost about yourself? Being a Master, when I have not said that my body can withstand fire and damage, how can you say that you have already achieved everything? This is not correct. You must give away such notions. Practice with full faith and discipline.

If a medicine is ordered to be prepared for a patient as per symbols 5, 9 and 7, will it be enough to write those numbers on half a glass of water? Will it become medicine and cure patient? In the same manner when I gave the path and the symbolic information, you must understand it in context. If anything is not clear to you, why you are not coming forward to clarify? You must develop step by step with practice and experience.

Some of you are practicing in a structured manner. They should have gained a lot of powers by this time. I have prevented such powers to them. These powers could also hinder your progress. You should also know this - the real key is with me. You will see me suddenly. Sometimes even if you make huge effort, you cannot see me. Unless I agree you cannot see anything. You may ask – how long like this? Only after I am convinced about you, these powers will be made available to you. It is easy to

squander these powers. If such powers are not made available, then yoga development will progress well.

Note this important information. Do not link this line with traditional old schools or practices. Whatever they said was said in the past. Those things are from and Samadhi state and about happenings in Samadhi state. What I am telling is not like those. I am telling things that will happen in physical state and in full conscious state. Our ancients told that physical body is perishable. That it must go away. That it is a hindrance to ultimate attainment. I am telling about a physical without decay and death. I am telling to bring to outer, the inwardly active pure memory in physical state itself.

For whom is all this explanation? Not only for the illiterates, but also for who think that they are somewhat educated and for those who think that they know everything. It was told that Dasaratha lived for sixty thousand years. We must know the timescale in those times. We must be aware of the number of years that a common man lived in those days. By vedic period, the length of the common man is 100 years. However knowledgeable a person is, all that knowledge goes away when body is left. In the new birth a fresh start is made but not a continuation. It means, as body goes, knowledge also goes away. Everything is new with new birth. Yoga development also follows the same way. In every new birth, it is a fresh start. If a yoga practitioner dies at the age of 32 and takes re-birth, he cannot carryforward the previous birth's 32 years of yoga development. That is the reason why we must complete yoga practice while in this physical. It needs ten years' practice. And the physical must survive at least ten years.

Fully developed backbone, its components, sushumna, glads as per T and TS Regulations have not formed yet in any of you. By doing the practice given, backbone is bored for refinement. Re-construction of the physical as needed in this yoga line will start. For that, the body shall at least stand for ten years. So many valves and fittings are to be formed from physical to astral in twelve sections. Between physical and astral there are twelve sections, not seven as mentioned by theosophical society people.

I have prepared records as per my experience. If you are not even practicing, when will you read my records? If you think all will attain physical eternity at the same time, then you are mistaken. The same medicine will not work in the exact way in two individuals. No two bodies are alike in this creation.

Now listen to the most important points

1. I never promised to anybody that I will cure all diseases.
2. Planetary affects are not only to physical, but also to astral and mental forms.

Ten years is needed for development in this line. If you want to know what is the authority for this, then I am the authority.

About the experiments done in this line – those are for myself and not for you. You need not make such tests for yourself. Development of spiritual sights will be considered later

పిల్లర్

మాస్టర్ CVV గారి యోగ పద్ధతిలో ఈ పదమును క్రింది విధములుగా అర్థము చేసుకోవచ్చు.

1. భూమికి ఆధారముగా ఏర్పడి ఉన్న పారభౌతిక స్థితి నిర్మాణము. దీనిని వరల్డ్ పిట్యుటరీగా మెమరీ మెమొరాండం నోట్స్ నందు 5.12.1918 నాడు వ్రాసినారు. 13 భాగములుగా వికసితమయిన ఈ పిల్లర్, (విశ్వ) కుండలిని యొక్క ప్రభావచర్యగా చెప్పినారు. ఈ వివరం మరే ఇతర మార్గములలో చెప్పబడలేదని కూడా వ్రాసినారు.

2. సృష్టిలోని ఇట్టి పిల్లర్ యొక్క నిర్మాణ స్వభావమే, మానవరూప నిర్మాణ విధానములోనూ ప్రకటితమగుచూ మానవరూప సృష్టికి ఆధారమగు గాసియస్ ఆస్ట్రల్ గా పరివర్తన చెందును. ప్రతి మానవరూపమునకు గల ఆస్ట్రల్ ను వ్యక్తికి సంబంధించిన పిల్లర్ గా

16.1.1912 నాటి MTA లెటర్ ద్వారా అర్థము చేసికొనవచ్చు. వ్యక్తికి సంబంధించిన పిల్లర్ అనగా ఆస్ట్రల్ యొక్క స్వభావలక్షణమే.

ఇతర మీడియంలకు చెందిన అట్టి పిల్లర్ (అనగా ఆస్ట్రల్ నిర్మాణస్థితి) ను మాస్టర్ CVV గారు CR (C రాధాకృష్ణన్ పిళ్ళై) మరియు VR (V రామచంద్ర అయ్యర్) అను ఇద్దరు మీడియంలచే పరీక్షింప చేసెడివారని 18, 19.12.1915 నాటి మాస్టర్ CVV గారి డైరీలో చూడవచ్చు. అట్టి టెస్టుల దరిమిలా, మీడియంలకు ఇచ్చిన ఉపన్యాసమే ఇప్పుడు పిల్లర్ టెస్ట్ గా ప్రచారములో ఉన్నది. ఈ పిల్లర్ టెస్ట్ ను ఏ విధముగా చేయవలెనను ప్రక్రియను మాస్టర్ CVV గారు ట్రీట్మెంట్ ప్రక్రియలో భాగముగా 19.12.1918 నాటి డైరీలో వ్రాసినారు. ఆస్ట్రల్ లక్షణములలో గల తేడాలు కొన్ని దేహరుగ్మతలుగా ప్రకటితమవును కనుక అట్టి పిల్లర్ పరిశీలన ట్రీట్మెంట్ లో భాగమయినది. అట్టి సమస్యలను 'పిల్లర్ కంప్లైంట్' గా వ్రాసినారు.

ఆయా తేదీలలోని మాస్టర్ CVV గారి రచనల భాగముల స్వేచ్ఛానువాదము గమనించండి. ఇంగ్లీష్ లో యథాతథముగా.

5.12.1918 (మెమరీ మెమొరాండం నోట్స్)

"13 పేర్లతో పిలవబడుచున్న వాటి స్థితి.

ఈ ప్రపంచమనే గ్లోబ్ ఒక పిల్లర్ ఆధారముగా నిలిపి ఉంచుటకు ఈ 13 యొక్క చర్యలు కారణము.

ఆ విధముగా నిలచిన పిల్లర్, వరల్డ్ పిట్యూటరీ గా పిలువబడినది.

ఈ వరల్డ్ పిట్యూటరీ 13 భాగములుగా ఉన్నదని మన మార్గములో మాత్రమే చెప్పబడినది కానీ, మరే ఇతర మార్గములచేత కాదు.

(విశ్వ) కుండలిని యొక్క ప్రభావ చర్యలుగా ఈ 13 ఏర్పడినవి.

ఒక్కొకటి ఏర్పడునపుడు ఒక టెంట్ వలే తొడుగు ఏర్పడుచూ 13 స్థాయిలు వికసించినవి.

ఈ పిల్లర్ , తనదైన విచక్షణ కలిగి ఉండి పిట్యూటరీ వలే అన్ని దిక్కులకూ ప్రభావ ప్రసరణ చేస్తూ ఉంటుంది."

16.1.1912 (ట్రాన్స్ మీడియం SS చే వ్రాయబడిన MTA లెటర్)

"పిల్లర్ గా ఉన్నది గాసియస్ రూపముగా మారుటకు మరియు సమతుల్యత కలిగి ఉండుటకూ కావలసిన సహకారము మూలసిద్ధాంతము యొక్క ప్రధాన అమరిక నుండి కలిగినది.

రూపమునకు కావలసిన విధానము, నిర్మాణము మరియు అట్టి నిర్మాణమునకు కావలసిన శక్తి, గాసియస్ రూపము నుంచి వచ్చును.

అట్టి గాసియస్ రూపమునకు కావలసిన శక్తి, మూలసిద్ధాంతము నుంచి సేకరించుటను 'ఆది' థియరీ గా చెప్పవలెను."

18.12.1915 మాస్టర్ CVV గారి డైరీ భాగము

ఇడ, పింగళ ఒక దాని తరువాత రెండవది పనిచేయునని ప్రాచీన రాజయోగములో కూడా వివరింపబడిన విషయమే. ఈ రెండిటి చర్యలను స్తంభింప చేసినచో, కుండలిని శక్తి ప్రవాహము సుషుమ్న ద్వారా ప్రసరించును. ప్రాణాయామములోని కుంభక ప్రక్రియను సరిగా చేయుట ద్వారా కూడా సుషుమ్నలో శక్తి ప్రసరణ సంభవమే. కానీ, ప్రాచీన రాజయోగులకు ఇటువంటి సాధనలు అవసరము లేదని పూర్వీకులు చెప్పియున్నారు. ఇచ్ఛామాత్రముగా వారు అట్టి ప్రసరణను సాధింపగలరు. ప్రాచీన రాజయోగములో ఇది ఇప్పటికీ రహస్యమే. ప్రతి మీడియంను పరీక్షించి, ఇనీషియేషన్ లో భాగముగా కుండలినిని ఇచ్ఛామాత్రముగా ఉన్నత పరచు ప్రక్రియను మాస్టర్ సి.వి.వి గారు, MTA చేపట్టినారని పై వాక్యములను బట్టి తెలిసికొనవచ్చు.

ఇన్నర్ సెక్షన్ మీడియంలు ఎట్టి ఆర్భాటపు మాటలు లేకుండా యోగాభివృద్ధికి దోహదపడినారు. ఔటర్ సెక్షన్ మీడియంలకు అన్ని విషయములు తెలియవు. ఇన్నర్ సెక్షన్ మీడియంలు, మాస్టర్ సి.వి.వి గారు భౌతికమును వీడిన పిదప ఈ మార్గమును ప్రచారము చేయబూనలేదు తమని తాము మాస్టర్లుగా చెప్పుకొనలేదు. పరిశీలించండి.

ఇవల్యూషన్ మరియు ఇన్వల్యూషన్

MTA చెప్పిన దానిని బట్టి ఈ పదములను వ్యావహారిక అర్ధములో కాక భిన్నముగా తెలిసికొనవచ్చు. ఎంతో విస్తారముగా MTA ఈ విషయము పై చెప్పినదానిలో ఒక భాగము 11.2.1912 నాటి లెటర్ లో ఇలా ఉన్నది. (ఇంగ్లీష్ లో యధాతధముగా)

"ఇన్వల్యూషన్ యొక్క ప్రసరణతో ఇవల్యూషన్ అనేది ప్రారంభమగును. కానీ, ఇన్వల్యూషన్ యొక్క ప్రారంభము తనలో అంతర్లీనముగా గల శక్తి చేతనే. ఇన్వల్యూషన్ యొక్క సిద్ధాంత ప్రాతిపదిక యొక్క అమలు వలన ప్రభవించునదే ఇవల్యూషన్. ఇన్వల్యూషన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యము తత్సంబంధిత జ్ఞానమును సాకార పరచుటయే. ఇది మాత్రమే పరమాది స్థితి సంపర్కము కలిగి ఉండునది. ఇవల్యూషన్ లో అమలు అగుచున్న ప్రాతిపదికలను మార్పు చేయగలిగినది ఇన్వల్యూషన్ మాత్రమే. ఇన్వల్యూషన్ నకు భౌతికి స్థితి సంబంధిత పరిమితులను సమాధాన పరచుకొనవలసిన అవసరము లేని కారణముగా, పరమాది స్థితి నుంచి చేయవలసిన మార్పులు చేయగలదు." వివిధ తేదీలలో MTA చెప్పిన విస్తార వివరణలను ఇలా అర్థము చేసికొనవచ్చు.

ఇవల్యూషన్

- బాహ్యముగా వ్యక్తమగుచూ పరిణమించుచున్నది
- జ్ఞాన విస్తరణ చేయునది
- ఉన్నత స్థితులకి చేరుట అనునది, ఇవల్యూషన్ లో అంతర్లీనముగా గల ఇన్వల్యూషన్ లోగల విజ్ఞానకారకమే

ఇన్వల్యూషన్

- ఇవల్యూషన్ లో అంతర్లీనముగా గల సిద్ధాంతము
- సృష్టి విధాన వ్యక్తీకరణము దైవిక జ్ఞానముతో మాత్రమే అందజేయునది
- వన్ పాయింట్ యొక్క ప్రతిజ్ఞా స్వరూపము
- పరిణామ నిర్దేశనము కొఱకు భౌతిక స్థితిలో ఉండునది

ఈ రెండు పదములు స్థూలముగా ప్రకృతి (ఇవల్యూషన్) మరియు పురుష (ఇన్వల్యూషన్) గా తోచుచున్నది.

మెమరీ, మెమొరాండం నోట్స్ నందు 15.9.1921 నాడు మాస్టర్ గారు వ్రాసినదానిని బట్టి, ప్రకృతి మరియు పురుష రెండూ వేరు వేరు అనీ, వ్యాస మహర్షి వ్యాఖ్యానించినట్లుగా రెండూ ఒకటే కాదని తెలుస్తూంది.

"ఆ సమయములో, వ్యూ, గర్భములో నిర్మాణములోనున్నచందు యొక్క ప్రకృతికి జతకూడి ఉన్న పురుషను విడదీసి, కంసైన్సు (మాస్టర్ గారి) నకు జతపరచుట ద్వారా, అన్ని స్క్వేర్ లలో జరిగిన విషయములను చందు స్టెబిలిటీనకు మరియు తల్లి అయిన శ్రీమతి వెంకమ్మాళ్ గారి ఈథరిక్ లకు సమస్త పురుష ప్రక్రియలను తెలియజేసినది."

మాస్టర్ గారి వర్ణనకు, సాంఖ్య సిద్ధాంతము దగ్గరగా తోచుచున్నది. బ్రహ్మ సూత్రములకు వ్యాఖ్యానము వ్రాయుటలో, సాంఖ్య సిద్ధాంత ప్రతిపాదన అయిన ప్రకృతి స్వతహాగా అచేతనమనిన దానిని వ్యాస మహర్షి అంగీకరింపలేదు. బ్రాహ్మణాలలో చెప్పబడిన పురుషయే సర్వము (పురుష యవేదం సర్వం), పురుష, ప్రకృతి, వికృతి మరియు విశ్వము అనే నాలుగు కలిసినదే ప్రజాపతి (చతుష్టయం వా ఇదం సర్వం) మొదలగు వాక్యముల ఆధారముగా ఉపనిషద్ దర్శనములలో ఇలా సూత్రీకరించినారు.

- పురుషయే ప్రకృతిగా మారును
- అట్టి మార్పునకు దోహదకారి మాయ
- ప్రకృతియే, విశ్వనిర్మాణమునకు అవసరమయిన వికృతి, అనగా పదార్థముగా మారునది
- విశ్వము ఈ మార్పుల ఫలితమే

మాస్టర్ సి.వి.వి గారు ప్రకృతి, పురుషల మధ్య ఖచ్చితమైన భేదమును, ఉనికిని వ్రాసి ఉండుటచేత, ఉపనిషద్ లేదా వేదాంత సూత్రములకు అనుగుణముగా మాస్టర్ గారి మార్గమును అన్వయించుట సరి కాజాలదు.

నమస్కారం సింబల్

మాస్టర్ CVV గారిచే ఇనీషియేషన్ ఇవ్వబడిన మీడియంలు తమ సాధన సమయములో 45 నిమిషములలో అసంకల్పితముగా నమస్కారముద్రలోకి వచ్చుట తప్పనిసరి. మాస్టర్ గారు ఈ విషయముపై 17.12.1914 నాడు మీడియంలకు ఇచ్చిన సూచనలు ఈ విధముగా ఉన్నవి. (మూల ప్రతి తమిళములో)

"3. ముప్పావుగంటకు మించి సాధనలో కూర్చున్నచో, నమస్కారం సింబల్ వచ్చు వరకు సాధనలో ఉండవలెను."
"4. సాధకునికి ముప్పావుగంటలోపు నమస్కారం సింబల్ రానిచో, ముప్పావుగంట అయిన తరువాత సాధన ఆపివేయవలెను."

ఈ సందర్భముగా ఒక చిన్న విషయము గమనించవలెను. మొదటి 5 నెలల వరకు మీడియంలకు ఇచ్చిన సాధన మాస్టర్ గారి పేరు మాత్రమే, అనగా "మాస్టర్ C.V.V." అను శబ్ద ఉచ్చారణ మాత్రమే. దీనికి ఆధారమగు మాస్టర్ గారి 7.1.1915 నాటి డైరీ భాగమును గమనించండి.

"9. మొదటి 5 నెలల వరకు మొదటి సాధనగా మాస్టర్ యొక్క పేరు సాధనకు ఇవ్వవలెను. అనగా – 'మాస్టర్ C.V.V.' "

సాధారణముగా "మాస్టర్ C.V.V.నమస్కారం" అనేది సాధన మంత్రముగా భావించడము కలదు. "నమస్కారం. నా శరీర ప్రకృతిని స్వస్థత చేసి ఉద్ధరింప వేడుచున్నాను." అనేది సాధకుని సంకల్పము. శబ్ద ఉచ్చారణ ప్రయోజనము "మాస్టర్ C.V.V." అను ఉచ్చారణతో మాత్రమే.

ఇక నమస్కారం సింబల్ దేనికి సంబంధించినదో మాస్టర్ C.V.V గారి స్వదస్తూరితో ఉన్న 25.7.1918 నాటి నోట్స్ బట్టి తెలిసికొనవచ్చు.

"ఇట్టి సాధన వలన మెర్రీ లైఫ్, చీఫ్ లైఫ్ ను కుండలిని పరిధి వద్ద ప్రభావిత పరచి ఆ పరిధి వద్దనుంచి ప్రభావమును చూపును.
మెర్రీ లైఫ్ కుండలిని కప్ లో మాత్రమే పనిచేయుచుండును.
మొదట ఉన్న విధానము – డైరెక్ట్ గా పనిచేయుట మరియు వెంకమ్మాళ్ చే చూపబడిన వెల్లకిలా పరుండిన ముద్ర.
చీఫ్ లైఫ్ – అద్భుత సన్నివేశ ఆవిష్కరణగా చూపబడిన నమస్కారం సింబల్ ముద్ర."

గోళాకారముగా ఉండు కుండలినిలోని దిగువ అర్ధభాగములో మాత్రమే ప్రసరించుచుండు మెర్రి లైఫ్ వేవ్ యొక్క ప్రభావము, సాధన దరిమిలా పై అర్ధభాగములో పనిచెయు చీఫ్ లైఫ్ వేవ్ పై ఉన్నదనుటకు గుర్తుగా నమస్కారం సింబల్ చెప్పబడినది. ఆ విధముగా ఉండని సాధారణ స్థితికి గుర్తుగా వెల్లకిలా పడుకొని ఉండు ముద్రను ఉదహరించినారు. పరిశీలించండి.

STABILITY

In Master's literature Stability is to be understood in context. Considering the stage of human form, several terms are mentioned.

Master's recordings on 2.1.1921 and 3.1.1921 give the below info.

House Stability

Each zodiac housing will have intelligence quills. On touching the quill Stability is given the 'past, present and future state to the Stability to continue to next birth. Aspects of Stability received from a Zodiac house can be understood as House Stability.

Stability

House stability under which birth cycle happening is called Stability.

It enters the child with first breath and stays in Heart portion.

Transmits the quality of thoughts to Astral.

Master recorded on 3.1.1921 that Stability will absorb what is given by the Intelligence quill of the past, present and future to act.

As per Master's recording of 2.1.1921 Stability is also called Physical Memory.

Stability Etheric Body

2.1.1921

"To the initiated of 5 years standing id death is occurred, the Stability and the Etheric remain in the body. After burning of the body it is separated. Then there is no cover to the Stability. So it stands as 'Stability Etheric Body'….So these Etherics having no Stability to act will be in uncontrollable dwindling running after separation from body"

Covered Stability Etheric Body

2.1.1921

"To the Non-Initiate the 'K' retorts the breathing pressure in spring like form at the parting time to the Stability portion. It becomes a covered form within the Etheric and is separated from the physical body as 'Primus Stove'. This is 'Covered Stability Etheric'.

Stability Memory

2.1.1921

"The Memory that went in boring work is to take as 'Stability Memory'". Boring work symbolized the exploration of higher levels and that part of Stability used for this is name as Stability Memory.

Organs' Stability

3.1.1921

"The Stability will be standing above the human form where it is going to act the future and then it will act to the form which is in the womb in moulidng work and after the birth it will enter the form to further moulding work by the very first breathing. After this is entered, the Organs Stability begins to act." Thus, Organs Stability can be understood as that part of Stability which acts to develop organs after birth. That which moulds the body inside womb is Kundalini.

It is necessary to have some grasp of these terms used by Master for better understanding of the human format.

స్టెబిలిటీ

అనేది, మెమరీ రాశి గృహములో జన్మపరంపర ప్రారంభము నుండి జరుగు సమస్త విషయముల వ్యూ తో కూడి ఉండును. ఇది హృదయంలొ ఉండునని మాస్టర్ వ్రాసినారు.

మాస్టర్ గారి నోట్స్ లలో స్టెబిలిటీ అనే మాటని సందర్భోచితముగా అన్వయించుకొనవలెను. మానవ రూపము నిర్మాణ స్థితిని బట్టి స్టెబిలిటీ చర్యల ఆధారముగా వివిధ పేర్లతో చెప్పినారు.

2.1.1921 మరియు 3.1.1921 లలో వ్రాసిన నోట్స్ లో క్రింది వివరములు చూడవచ్చు.

హౌస్ స్టెబిలిటీ

ప్రతి రాశి గృహమునందు ఇంటలిజెన్స్ క్విల్స్ ఉండును. జన్మ తీసుకొనుటకు స్టెబిలిటీ ఒక్కో క్విల్ ను స్పృశించవలెను. అప్పుడు జన్మకు కావలసిన కాలప్రమాణము స్టెబిలిటీ లో నిక్షిప్త పరచబడును. ఈ విధముగా ఒక రాశి గృహములో ఏర్పరచబడిన లక్షణ స్వరూపమే హౌస్ స్టెబిలిటీ గా భావింపవచ్చు.

స్టెబిలిటీ

ఏ రాశి గృహములో జన్మ పరంపర కొనసాగుచున్నదో అట్టి రాశి గృహము చే ఇవ్వబడిన హౌస్ స్టెబిలిటీని దేహములోని స్టెబిలిటీ గా చెప్పబడినది.

ఇది శిశువు మొదటి శ్వాస ద్వారా దేహములోనికి ప్రవేశించి హృదయ స్థానమున ఉండును.

మానవుని ఆలోచనల నాణ్యతను నిరంతరమూ ఆస్ట్రల్ దేహమునకు చేరవేయుచుండును.

3.1.1921 న వ్రాసిన ప్రకారము, రాశి గృహము నందలి ఇంటలిజెన్స్ క్విల్ చేత ఇవ్వబడిన, భూత, వర్తమాన, భవిష్యత్ కాల ప్రమాణములు స్టెబిలిటీ తనలో నిక్షిప్తపరచుకొనును.

2.1.1921 వ్రాసిన ప్రకారము స్టెబిలిటీని ఫిసికల్ మెమరీ గా కూడా చెప్పినారు.

స్టెబిలిటీ ఈథరిక్ బాడీ

2.1.1921

"ఉపదేశము ఇవ్వబడి, 5 సంవత్సరములకు పై బడి సాధన చేయు వారికి మృత్యువు సంభవించిన యెడల, వారి స్టెబిలిటీ మరియు ఈథరిక్ దేహమునందే ఉండును. దహనము చేసిన తరువాత మాత్రమే అవి విడివడును. అప్పుడు స్టెబిలిటీకి తొడుగు ఉండదు. స్టెబిలిటీయే, స్టెబిలిటీ ఈథరిక్ బాడీగా ఉండును....ఇక స్టెబిలిటీ లేని ఈథరిక్ బాడీలు, దేహమునుంచి విడివడిన పిదప నియంత్రణ లేని విధముగా ప్రయాణిస్తూ క్షీణించి పోవును."

కవర్డ్ స్టెబిలిటీ ఈథరిక్ బాడీ

2.1.1921

"ఉపదేశము ఇవ్వబడని వారలకు, మృత్యు సమయములో 'K' చే ప్రసరించబడి ఇవ్వబడిన బ్రీతింగ్ వత్తిడి స్ప్రింగ్ వలె స్టెబిలిటీని చేరును. ఈథరిక్ స్టెబిలిటీను ఆవరించుకొని ఉండి, వత్తుల స్టవ్ వెలుగు వలె దేహమును విడచి వెళ్ళును. ఇది కవర్డ్ స్టెబిలిటీ ఈథరిక్."

స్టెబిలిటీ మెమరీ

2.1.1921

"బోరింగ్ కార్యక్రమమునకు వెడలిన స్టెబిలిటీయే, స్టెబిలిటీ మెమరీ." బోరింగ్ అనగా ఉన్నతమైన ఆధ్యాత్మిక స్థితులను తొలచుకుంటూ చేరు ప్రక్రియ. అట్టి ప్రక్రియలకు ఉపయోగింపబడిన స్టెబిలిటీయే స్టెబిలిటీ మెమరీ.

ఆర్గాన్స్ స్టెబిలిటీ

2.1.1921

"జన్మను ప్రారంభించవలసిన మానవరూపము పైన, స్టెబిలిటీ చేరి ఉండును. పిదప మాతృ గర్భములో దేహనిర్మాణకార్యమును పర్యవేక్షించుచుండును. శిశువు జన్మము తరువాత మొదటి శ్వాస ద్వారా దేహములో ప్రవేశించును. ఆ విధముగా ప్రవేశించిన తరువాత 'ఆర్గాన్స్ స్టెబిలిటీ' పని చేయుట ప్రారంభమవును."

జన్మము తరువాత దేహభాగములను చైతన్యము కావించు దానిని 'ఆర్గాన్స్ స్టెబిలిటీ' గా అర్ధము చేసుకొనవలెను. గర్భము నందు దేహనిర్మాణము కావించునది కుండలిని.

మాస్టర్ గారు వాడిన ఈ పదముల గురించిన అవగాహన, మానవ రూప నిర్మాణమును అర్ధము చేసికొనుటకు ఉపయోగిస్తుంది.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

'K' – ETHERIC BODY

In Master's own recordings, 'K' is used for Etheric Body and for Kundalini at some places. Depending on the context it is to be understood suitably.

2.1.1921

"By 'K' which is in active state within the physical body is called Etheric body, because it is in penetration in all the organs and in every part and so it is called like that."

Master also recorded that Etheric is formed in the first year after birth of child.

Etheric's actions together with Stability at the time of death can be seem under Stability section above.

At the highest level of achievement in this Yoga line, Etheric will also undergo changes. This was only tested in Master's body. It was not the same for Mediums nor will it be same for present day practitioners as described in previous section.

Due to incorrect propagation by some mediums, it has been wrongly spread that this Etheric body will become eternal and not the physical. It is grossly incorrect.

'K' ఈథరిక్ దేహము

మాస్టర్ సి.వి.వి. వారి రచనలలో, ఈథరిక్ దేహమును లేదా కుండలినిని సూచించుటకు 'K' అని వ్రాసినారు. సందర్భోచితముగా అన్వయించుకొనవలెను.

2.1.1921

"దేహమునందు క్రియాశీలముగా ఉన్నటువంటి 'K' ను ఈథరిక్ బాడీగా పిలువబడినది. ఎందువలననంటే ఇది దేహమునందలి అన్ని అంగములు, కణములకు అనుసంధానింపబడి ఉండుట వలన."

ఈ ఈథరిక్ దేహము శిశువు జన్మానంతరము ఒక సంవత్సర కాలములో యేర్పడునని మాస్టర్ వ్రాసినారు.

మృత్యువు సంభవించినపుడు, 'K' మరియు స్టెబిలిటీ యొక్క చర్యలు. ఉపదేశము పొందిన / పొందని వారలలో ఏవిధముగా ఉండునో మాస్టర్ గారు వ్రాసినారు. స్టెబిలిటీ భాగములో చూడవచ్చును.

మాస్టర్ గారు తలపెట్టిన మానవ దేహ పునర్నిర్మాణ ప్రక్రియలో ఈథరిక్ దేహములో కూడా మార్పులు సంభవించును. అయితే అది అత్యంత ఉన్నత స్థితిని పొందిన మాస్టర్ గారి దేహములో మాత్రమే సంభవించెను. మీడియంలకు అటువంటి స్థితి కలుగలేదు. నేటి సాధకులకు కూడా అంతే. యోగ ఫలితము ప్రదర్శితమయ్యే సమయములో అర్హులైన వారలకు ఈథరిక్ పరివర్తన జరుగునే గాని ఇప్పుడు కాదు.

మాస్టర్ గారు, రక్త మాంసాదులతో కూడిన దేహమునకు శాశ్వతత్వము అని స్పష్టముగా చెప్పినా కూడా, కొందరు మీడియంలు, సాధకులు తద్విరుద్ధముగా ఈథరిక్ దేహమునకు శాశ్వతత్వము అని అసత్య ప్రచారము చేసినారు, చేయుచున్నారు. మాస్టర్ గారి నోట్స్ పరిశీలించండి.

HUMAN FORM ETHER BODY

Extract and Picture from Master CVV's Notes dated 28.7.1919

5.45 p.m. *HUMAN FORM ETHER BODY*

"Above the physical coating twin bigger an Etheric man form stands touching the top of the head; without any organs inside but receives outer air and gives pressure to the physical system.

In the top as in diagram a piston is working.

It has marked out an oval form over the physical body and above it this Etheric stands and that too has oval form.

6.35 p.m. Same subject

This Etheric form gives pressure, except its head the rest of the body shrinks like a skin blower (Turuitti) above the head of the physical body.

At the base it will be like a pan, below the foot, formed by the pressure of the oval.

Each pressure is given in a second's rate. The air absorbed by the Ether is distributed as follows:

1. *The head and the legs air is absorbed in inner portion.*
2. *The trunk air of its is absorbed by the oval.*

These absorptions causes the Etheric vacant and thus shrinks. Further recouping the swelling begins. This is done in one second the recouping and distributing.

7.45 p.m.

The head piston working in the body.

On two sides of the piston bottom there are 3 routes and by that the absorbed air are distributed to the body over the bone, there kinds of covers.



మానవరూప ఈథర్ బాడి

28.7.1919 నాటి మాస్టర్ C.V.V గారి నోట్స్ నందు ఈ విధముగా వ్రాసినారు. (స్వేచ్ఛానువాదము, ఆంగ్లములో యధాతధముగా)

సా. 5.45 మానవరూప ఈథర్ బాడి

మానవుని భౌతిక దేహపరిధి పైన అంతకు రెండింతల పెద్దదైన ఈథరిక్ దేహము తల పై భాగములో ఉండును. ఈ దేహములో ఎట్టి అవయవములూ ఉండవు. ఇది బాహ్యములో గల వాయువును అందుకొని భౌతిక దేహమునకు కావలసిన ఒత్తిడిని ఇచ్చును. చిత్రములో చూపబడిన విధముగా ఒక పిస్టన్ వలె పనిచేయుచుండును.

ఇది భౌతికమునకు ఓవల్ (కోడి గుడ్డు ఆకారము) ఆకారములో ఒక తొడుగును యేర్పరచును. ఈ ఈథరిక్ కూడా అట్టి ఓవల్ ఆకారములోనే ఉండును.

సా. 6.35 అదే విషయము

ఈ ఈథరిక్ దేహము భౌతికశిరస్సుపై ఒత్తిడిని ఇచ్చుటలో, ఈథరిక్ తలభాగము తప్ప మిగిలిన భాగమంతయు కమ్మరి తోలుతిత్తి వలె కుంచించుకొనిపోవును.

తలపైన ఆని ఉన్న ఈథరిక్ యొక్క బేస్, పదముతో ఒత్తబడి ఉన్న పేన్ (పళ్లేము) వలె ఉండును.

ఈథరిక్ భౌతికమునకు ఇచ్చు ప్రెషర్, సెకన్ల వ్యవధిలో జరుగుచుండును. బాహ్యమునుంచి ఈథరిక్ అందుకున్న వాయువు ఈ విధముగా ప్రసరింపజేయబడును.

1. ఈథరిక్ తల మరియు కాళ్ళ వద్ద నుంచి వచ్చిన వాయువు భౌతిక అంతర్భాగములకు అందును
2. మధ్య భాగము వద్దనుంచి వచ్చిన వాయువు బాహ్యపు ఓవల్ పరిధినకు అందును

ఈ విధమయిన ప్రసరణ కారణముగా ఈథరిక్ లో ఖాళీ యేర్పడి కుంచించుకొని పోవును. తిరిగి వాయువుతో నిండి ఉబ్బును. ఈ ప్రక్రియకు ఒక సెకను కాలము పట్టును.

సా. 7:45

భౌతిక దేహములో తలపై గల పిస్టన్ యొక్క చర్యలు

ఈ పిస్టన్ యొక్క అడుగు భాగములో రెండు ప్రక్కల, మూడు మార్గములు ఉన్నవి. వాటి ద్వారానే ఈథరిక్ నుంచి అందించబడిన వాయువు, దేహములోని యెముకలు పై మూడు పొరలుగా ప్రసరించును.

SOUL (AATMA)

One of the fascinating aspects we can observe in Master C.V.V's literature is that there is no mention of 'Soul' (Atma) in the human format structurual descriptions. It seems Master used the word 'Memory' instead as Master was consciously aware of the precise structural parts of human format.

This helps us avoid the complex definitions around the word Soul (Atma) in different schools of thought.

For example, as per upanishadic school of thought, though only one, Atman consists of several components. A group of Atmas function both in Ishwara Prajapati and Jeeva Prajapati. In both cases this happens with the support of one supreme Atma called Chidatma. Among these Atmas, three are considered as principle Atmas.

- Amrutaatma or Kshetrajna Atma or Sauraatma
- Brahmaatma or Antaraatma or Jeevaatma or Chandra Mahaanaatma
- Sukraatma or Bhutaatma

Chidatma or Avyayaatma is the Chief Atma. This is known as originally all pervasive Niskaama Atma.

Chandra Mahaanaatma has 3 parts

- Akruti Mahaan – 84 lakh kinds
- Prakruti Mahaan
- Ahankruti Mahaan.

Similarly, other Atmas like Vijnaanaatma and Prajnaanaatma.

Master's description of Human Format strcturals parts are more easily understandable.

- Memory
- Stablity
- Astral
- Mental Arupa
- Mental Rupa
- Conscience
- Etheric
- Kundalini with prana
- Physical

Please refer to Master CVV's original literature. Stick to His jargon.

ఆత్మ

మాస్టర్ సి.వి.వి. గారి యోగ వాఙ్మయములో అబ్బురపరచే విషయమేమంటే, మానవ రూపనిర్మాణ భాగముల పట్టికలో ఆత్మ (సోల్) అనే మాట వాడలేదు. దీని బదులుగా 'మెమరీ' అని వ్రాసినారని భావించవచ్చు. మానవుని భౌతిక మరియు పార భౌతిక దేహ నిర్మాణముల నిర్దిష్ట సమాచారము వారు భౌతిక స్పృహలో కలిగి ఉండుటయే దీనికి కారణము కావచ్చు.

ఆత్మ అనే పదమునకు ప్రాచీన వాఙ్మయములో కల విస్తారమైన తత్వ వివరణల సంక్లిష్టత మాస్టర్ గారి యోగ మార్గములో అవసరము రాదు. ఉదాహరణకు, ఉపనిషద్ దర్శనములలో, ఆత్మన్ ఒకటే అయినప్పటికీ అందులో అనేక భాగములు కలవని చెప్పినారు. ఈశ్వర ప్రజాపతిలోనూ, జీవ ప్రజాపతిలోనూ ఆత్మలుగా పిలువబడు భాగములను ప్రాచీనులు తత్వపరముగా నిర్వచించినారు. ఈ రెండు ప్రజాపతులకు ఆధారమైనది ఒకటే అత్యున్నతమైన ఆత్మ. దీనినే చిదాత్మ అని పిలచినారు. ఇక ఇతర ఆత్మలుగా చెప్పబడిన వాటిలో మూడింటిని ప్రధానమయినవిగా ప్రాచీనులు చెప్పినారు. ఒక్కొకటి అనేక పేర్లతో వ్రాయబడినవి.

- అమృతాత్మ లేదా క్షేత్రజ్ఞ ఆత్మ లేదా శౌరాత్మ
- బ్రహ్మాత్మ లేదా అంతరాత్మ లేదా జీవాత్మ లేదా చంద్ర మహానాత్మ
- శుక్రాత్మ లేదా భూతాత్మ

చిదాత్మ లేదా అవ్యయాత్మగా చెప్పబడినది ప్రధాన ఆత్మ. దీనినే సర్వవ్యాపకముగా ఉండే నిష్కామాత్మ గా కూడా పిలచినారు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ఇక చంద్ర మహానాత్మలో మూడు భాగములు కలవు.

- ఆకృతి మహాన్. ఇది 84 లక్షల విధములు
- ప్రకృతి మహాన్
- అహంకృతి మహాన్

ఇంకా విజ్ఞానాత్మ, ప్రజ్ఞానాత్మ మెదలయినవి.

మాస్టర్ సి.వి.వి గారు ఇచ్చిన మానవ రూప నిర్మాణ భాగములలో ఆత్మ అని లేకపోవడం చేత ప్రాచీన తత్వ పరిభాష సంక్లిష్టతను తప్పించుకొనుటకు వీలయినది. వారు చెప్పిన భాగములు ఇవి.

- మెమరీ
- స్టెబిలిటీ
- ఆస్ట్రల్
- మెంటల్ అరూప
- మెంటల్ రూప
- కంసైన్స్
- ఈథరిక్
- కుండలిని, ప్రాణ
- భౌతికము

మాస్టర్ సి.వి.వి గారి స్వీయ రచనలను పరిశీలించండి. వారు వాడిన పరిభాషని ఉపయోగించండి.

Human Structure Classification in different streams			
Esoteric Budhism	**Vedantic**	**Traditional Taraka Raja Yoga**	**As understood from Master CVV's literature**
1. Sthula Sareera	Annamaya Kosa	Stulopadhi	Physical
2. Prana	Pranamaya Kosa		Kundalini with Prana
3. Vehicle of Prana			Etheric
4. Kamarupa	Manomaya Kosa	Sukshmopadhi	Conscience
5. Mind a)Volutions & Feelings			Mental Arupa
5. Mind b) Vignaanam	Vignanamaya Kosa		Mental Rupa
6. Spiritual Soul	Anandamaya Kosa	Karanopadhi	Astral
7. Atma	Atma	Atma	Memory + Stability

GIDDINESS

In Memory, Memorandum notes, Master CVV recorded on this topic on 20.12.1920, 23.12.1920, 24.12.1920.
Giddiness is not to be understood as light-headedness. Master used words to the nearest resembling meaning.
Giddiness is caused by a drop in Pure Memory working in Human Memorandum, i.e., human body. The radiation of Memory in human body rotates like a hand in the clock. If we take human form as 360º, then memory radiates from one degree to the next degree. The transit from one degree to next degree causes loss of pure memory radiation. In the absence of memory radiation, Kundalini action causes action in human form. This action is to be understood as Giddiness. Since this action is without involvement of Pure Memory, Master seems to have named it as Giddiness.

Master mentioned 3 types of Giddiness.

1. Vapour Giddiness – This happens in sleep state.
2. Produced Giddiness – In an undisturbed state without any external sounds this happens, when the form is conscious
3. Throwing Giddiness – This causes human form to talk when in conscious state.

Giddiness can also be understood as the inconsistent thought process in human form.
In Master's Line, Pure Memory shall radiate in all the 360º of the human form at the same time, instead of rotating from one degree to another.

24.12.1920

"So pure Memory will not travel but its speed alone acts.
Our line of work is to keep this Memory in center between derection and direction to act without giving giddiness.
By this line this Memory will absorb all the giddiness of the 360º and without showing it, the pure Memory to act will be made."


So Pure Memory will not travel
but its speed alone acts.
Our line of work is to keep this
99


Dec 24th 20 - Dr.
Memory in centre between Deriction and Direction to act without giving giddiness.
By this line this Memory will absorb all the giddiness of the 360° and without showing it the Pure Memory to act will be made.

గిడ్డినెస్

మాస్టర్ సి.వి.వి గారు తమ మెమరీ, మెమొరాండం నోట్స్ నందు 20.12.1920, 23.12.1920, 24.12.1920 తెదీలలొ ఈ విషయముపై వ్రాసినారు.

విషయ వివరణకు మాస్టర్ గారు సాధారణ భాషని వాడినప్పటికీ, వ్యవహారిక అర్థమగు మగత గా భావింపరాదు.

మెమొరాండంలో, అనగా దేహములొ, ప్యూర్ మెమరీ ప్రసరణలో ఏర్పడు అంతరాయము గిడ్డినెస్ నకు కారణము. మానవ దేహములో మెమరీ, గడియారములోని ముల్లు వలె తిరుగుతూ ఉంటుంది. దేహ పరిధిని 360° గా తీసుకొనిన, ఒక డిగ్రీ నుండి మరొక డిగ్రీకి మెమరీ ప్రసరణ మారు సమయములో, ప్రసరణలో అంతరాయము ఏర్పడుతుంది. ఈ అంతరాయ సమయములో కుండలిని వలన దైహిక చర్యలు జరుగును. ఈ చర్యలనే గిడ్డినెస్ గా అర్థము చేసుకొనవచ్చును. యిట్టి చర్యలలో ప్యూర్ మెమరీ ప్రమేయము లేనందువలన, స్వచ్ఛత లోపమునకు గుర్తుగా మాస్టర్ గారు గిడ్డినెస్ అని వాడినట్లున్నది.

వీటిని మూడు విధములుగా చెప్పియున్నారు.

- వేపర్ గిడ్డినెస్ – ఇది నిద్రాసమయములో ఎక్కువగా ఏర్పడేది.
- ప్రొద్యుస్ట్ గిడ్డినెస్ – ప్రశాంత వాతావరణములో, ఎటువంటి శబ్దములు లేనప్పుడు జాగృతావస్థలొ కలిగేది.
- త్రోయింగ్ గిడ్డినెస్ – జాగృతావస్థలొ మనిషి మాట్లాడుటకు కారణమయ్యేది.

గిడ్డినెస్ ను మానవులలోని ఆలోచనాప్రక్రియగా కూడా భావింపవచ్చు.

మాస్టర్ గారి మార్గములో, మానవులలొ ప్యూర్ మెమరీ 360° లలో ఏకకాలములో పనిచెయవలసి ఉన్నది.

24.12.1920 నక్రింది విధముగా వ్రాసినారు.

"ప్యూర్ మెమరీ స్వయముగా ప్రసరించుటలేదు. దాని వేగ ప్రభావము మాత్రమే యున్నది.
మన మార్గములో ఈ మెమరీని కేంద్రస్థానములో ఉంచి గిడ్డినెస్ లేని విధముగా మనిచేయించవలెను.
ఈ మార్గము వలన మెమరీ, 360° లలో ఏర్పడు గిడ్డినెస్ ను ఇముడ్చుకొని, ప్యూర్ మెమరీ మాత్రమే పనిచేయువిధముగా చేయబడుతుంది."

KARMA

Though the meaning of this word is well understood and documented in traditional yoga philosophies as the action and the effect of such action, we can understand clearly from Master CVV's diaries and notes, the precise process.

As every action is preceded by a thought process, the primary source of Karma is the thought force action of the person acting or that of the persons whose actions effect us.

In one explanation M.T.A mentioned as below on 10.2.1912

"So, the real idea of Thought is the experience of matter or molecule for convulsion of giving growth to the spiritual attainment."

Master recorded that quality of Astral body impacts the physical and that the actions of physical state reflect to Astral body via Stability, which resides in heart portion.

The reflection from physical thought actions causes accumulation of foreign matter on Astral Body resulting in increasing or decreasing the quality of Astral Body.

Since quality of Astral body influences the physical state actions, if a person's Astral body has finer quality, then that person's thoughts and actions will be of finer quality.

This accumulation of foreign matter on Astral body due to Thought Force actions can be understood as Karma.

Since physical state has a freewill, by development of WILL POWER and THOUGHT POWER, individuals can attempt to conduct themselves for improving the thought quality and there by the quality of Astral Body. As the thought force of others also influence an individual's thoughts, it is necessary to keep company of people who can radiate positive thoughts.

By practicing Master CVV's name and constantly improving on the quality of thoughts, accumulated foreign matter on Astral body will get cleansed and quality of Astral body improves. This will help us attain spiritual heights.

KARMA IMPACT

Generally practitioners are made aware of the fact that in Master C.V.V's practice line the negative effects of the practitioner's karma get evaporated. How this is in contrast to traditional paths is to be understood.

The very highly learned Sri Sringeri Saradaapeethadhipati Sri Bharatii Theertha Swami clarified that the karma impacts of a the Enlightened (gnani) will get burned in the fire of true knowledge (gnana) and below verse from the Gita was quoted by Sri Swami.

Yathaidhaamsi Samiddhognihi bhasmasaatkuruterjuna
Gnaanaagnihi sarvakarmaani bhasmasaatkurute tadhaa

Sri Swami also mentioned that though the karma impacts cannot influence the Gnani, those impacts do remain and the negative effects in those impacts will get transferred to those who abuse the Gnani and the positive will get transferred to the person who respects the Gnani. Below quote from the sastras was given by Sri Swami.

Tasyaputradaayamupayanthi Suhrudassadhukrutyaam Dwishantaha paapakrutyaam

In Master C.V.V's Line, the negative effects of karma will not get transferred to any one but will be borne by the practitioners themselves. Such affects which were to be experienced in one full life time will be made to be experienced in 4 months and then the affect gets evaporated. Master C.V.V in His diary notings on 29.9.1912 mentioned this while giving instructions for rectification of the mediums.
(Free translation. Original in Tamil)

"For the remaining, i.e., those born in planetary line, tests normally covered by them in one birth are to be covered in 4 months with this source. Thereby they will get rectified and higher source occurs to them. This is a very tough and difficult process."

It is for this reason that temporarily sincere practitioners may experience difficulties in life. In the past, some of the practitioners who left this line used to call this disruptive line. We are all aware that one's mettle is only known when one is put through rigorous processes.

This aspect is one example as to why Master C.V.V mentioned that He is the only Authority for this line. Please refer to Master C.V.V's Original Literature for authentic information.

కర్మ

ప్రాచీన యోగ సంప్రదాయములలో దీనిని, వ్యక్తి యొక్క చర్యలు వాటి ఫలితములుగా వివరింపబడినప్పటికి, మాస్టర్ సి.వి.వి గారి డైరీలు, నోట్స్ లలో కర్మ యొక్క గతి విధానములు స్పష్టముగా చెప్పినారు.

ప్రతి చర్యకు ఆద్యము ఆలోచనలే. కర్మ ఏర్పడుటకు మూలము వ్యక్తి ఆలోచనా శక్తి ప్రభావమే. మన ఆలోచనలే కాకుండా ఎదుటివారి ఆలోచనలు కూడా మన ఆలోచనలపై ప్రభావమును చూపుతాయి.

MTA 10.2.1912 న ఈ విధముగా చెప్పినారు.
"ఆలోచన అనేది, పదార్ధములో ప్రభావాన్ని కలిగించుట ద్వారా ఏర్పడు అనుభవముల ఆధారముగా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించుట కొఱకే."

ఆస్ట్రల్ బాడీ యొక్క ఉన్నతి, భౌతిక దేహ చర్యలపై ప్రభావము చూపునని, అదే విధముగా భౌతిక చర్యల ప్రభావము హృదయమునందలి స్టెబిలిటీ ద్వారా ఆస్ట్రల్ బాడీకి చేరవేయవేయబడునని మాస్టర్ వ్రాసినారు.

స్టెబిలిటీ ద్వారా చేరవేయబడు భౌతిక చర్యల ప్రభావము, అస్వాభిక పదార్ధముగా ఆస్ట్రల్ బాడీ నందు చేరును. ఇది, ఆస్ట్రల్ బాడీ యొక్క లక్షణ నాణ్యతను, ఉన్నతముగా గాని నిమ్నముగా గాని చేయును.

ఆస్ట్రల్ బాడీ, భౌతికముపై ప్రభావము చూపు కనుక, దాని లక్షణము ఉన్నతముగా ఉండిన, వ్యక్తి యొక్క ఆలోచనలు కూడా ఉన్నతముగా ఉండును.

ఈ విధముగా ఆస్ట్రల్ బాడీ నందు కూడికొనిన అస్వాభావిక పదార్ధమే కర్మగా చెప్పబడినది.

భౌతిక స్థితికి గల స్వీయనిర్ణయాత్మక శక్తి వలన, ధృడమైన మనోనిశ్చయము, ఉన్నతమైన ఆలోచనా విధానమును కలిగిఉండుటద్వారా, మానవుడు తన నడవడిక ద్వారా ఆస్ట్రల్ బాడీ యొక్క లక్షణ నాణ్యతను పెంపొందించుకోవలెను. మన ఆలోచనలపై, మన సమీపములోని వారి ఆలోచనలు కూడా ప్రభావము చూపును కనుక, ఉన్నతమైన ఆలోచనలు చేసే వారి సాంగత్యము మనకు ఉపకరిస్తుంది.

మాస్టర్ సి.వి.వి. గారి పేరు మాత్రమే సాధన చేస్తూ, ఉన్నతమైన ఆలోచనా ప్రక్రియను నిరంతరమూ కలిగిఉండుట ద్వారా, ఆస్ట్రల్ బాడీ లోని అస్వాభావిక పదార్ధము (కర్మ) తొలగిపోయి, ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చు.

కర్మఫలం

మాస్టర్ C.V.V. గారి యోగసాధన వలన సాధకుని పూర్వ కర్మ ప్రభావము తొలిగిపోవుననే విషయము ఈ మార్గములోని వారికి విదితమే. అయితే ఈ కర్మప్రభావము లేదా కర్మఫలము, ముఖ్యముగా దుష్కర్మఫలము, యే విధముగా తొలిగిపోవుననే విషయమును అర్ధము చేసికొనవలెను.

కర్మలు తొలిగిపోవుట జ్ఞానాగ్నితో మాత్రమే జరుగునని మహాపండితులైన శృంగేరీ శారదాపీఠాధిపతులు గీతావాక్యాన్ని ఉటంకించినారు.

"యథైధాంసి సమిద్ధోగ్నిః భస్మసాత్కురుతేర్జున |
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా || "

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

అయితే తన కర్మఫలములు జ్ఞానిని ప్రభావితపరచనప్పటికీ, ఆ ఫలములు ఎక్కడికీ పోవని, జ్ఞానియొక్క దుష్కర్మఫలములు అట్టి జ్ఞానిని నిందించువారికి, సత్కర్మఫలములు పూజించువారికి చెందుతాయని ఈ క్రింది శాస్త్రవాక్యాన్ని వారు ఉదహరించినారు.

తస్యపుత్రాదాయముపయంతి సుహృదస్సాధుకృత్యామ్ ద్విషంతః పాపకృత్యామ్

అయితే మాస్టర్ గారి యోగవిధానములో ఈ దుష్కర్మఫలము ఇతరులచేత కాక, సాధకుని చేతనే అనుభవింపబడుతుంది. సాధకుడు ఒక జీవితకాలములో అనుభవించవలసిన దానిని నాలుగు నెలలోనే అనుభవించగలుగుట జరిగి, అట్టి దుష్కర్మఫలము తొలిగింపబడుతుంది. మాస్టర్ గారి 29.9.1912 నాటి డైరీలో మీడియంలను సరిదిద్దే ప్రక్రియను వివరిస్తూ ఇలా చెప్పినారు. (స్వేచ్ఛానువాదము. మూలప్రతి తమిళములో)

"గ్రహ ప్రభావముతో జన్మించిన వారు, ఇప్పుడు ఇవ్వబడిన సాధన ద్వారా ఒక జన్మలో అనుభవింపవలసిన పరీక్షలను నాలుగు నెలలలో పూర్తి చేసుకోగలుగుతారు. దరిమిలా వారు సరిదిద్దబడి, ఉన్నత సాధనలను అందుకోగలుగుతారు. ఇది చాలా కఠినమైన, కష్టముతో కూడిన ప్రక్రియ."

ఇందువలననే తాత్కాలికముగా సాధకులు కష్టములను ఎదుర్కొనవలసి వచ్చుట ఈమార్గములో సాధారణమే. గడచిన కాలములలో ఈ మార్గమును వదలిన కొందరు, దీనిని దగ్ధయోగమని కూడా వ్యాఖ్యానించడము కలదు. పుటం వేస్తే గాని బంగారం రాదన్న సామెత తెలిసినదే. ఈ విషయము, మాస్టర్ C.V.V. గారు ఈ మార్గమునకు తామే అధారటీ చెప్పిన కారణమునకు ఒక ఉదాహరణ. ప్రామాణిక సమాచారము కొరకు మాస్టర్ C.V.V. గారి స్వీయ రచనలనే పరిశీలించండి.



PRANA (LIFE-WAVE)

We can see several details and descriptions on this subject in Master's literature.

3.1.1921

"When the Kundalini was converting the matter into finer & finer in the womb and came to a state of non- analyzation for there is nothing left and that the remaining Vacant space will be of an air filled one."

"If this air is lastly sent in retortion at the time of death, cause the Etheric to part from the body."

2.6.1921

"The Life acts as waves like the lightning."

"To a human form the Life Wave is penetrated at birth time with the stability. To form the deposit in the father the stability standing above the head acts through this Life wave to him for 2 months to accumulate the matter."

"The stability distributes only what it had accumulated the pressures in above earth and in the above astral level, and after it had exhausted the whole accumulation it never cares the Memorandum but will be in attempt to liberate it self.

24.8.1921

"From the birth lagna house the astral working is called Boring work and the stability entering the system when comes out in order to give retortion work is called Breathing."

Very detailed description of Prana (Life Wave) levels, kindling of Prana at those level, actions at various stages were given by Master.

Fundamentally, we need to understand that Life-Wave and Breathe are different. Life Waves have their own Pure Memory as mentioned by Master on 29.1.1921. Life wave reflected by Stability reaches the various parts of human body tagging to 14 kinds of air pressures sent out by lungs. This Life Wave will not come back to Stability as per Master.

In Prasnopanishad, sage Pipplaada answered the questions posed by Kausalya, son of Aasvala. In that, Pipplaada gave five-fold classification of Life-Wave based on its functions – Prana, Apaana, Vyaana, Udaana, Samaana. However, the origin of Life Wave was only mentioned as being attached to the Soul. Additionally, Pipplaada mentions that whoever can know the origin of the Life-Wave will become Immortal.

Utpattimaayatim sthaanam vibhutvam chaiva pajnchadhaa| Adhyaatmam chaiva praanasya vigyaayaamritamashnute vigyaayaamritamashnuta iti |

Only Master is aware of such knowledge of the origin and the functioning of Life Wave to get Physical Immortality to mankind.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ప్రాణ

మాస్టర్ గారి డైరీ నోట్స్ లలో, ఈ విషయ సంబంధముగా అనేక వివరణలను చూడవచ్చు.

3.1.1921

"గర్భమునందు పదార్ధమును దేహరూపభాగ మూలకములుగా మార్చుట పూర్తి అయిన పిదప కుండలినినందు మిగిలిన ఖాళీ ప్రదేశము ప్రాణముతో నింపబడి ఉండును."

"మృత్యు సమయములో చివరిగా ఈ ప్రాణ వాయువును వెలుపలకు పంపుట ద్వారా, ఈథరిక్ భౌతిక దేహమును విడచుట సంభవించును."

2.6.1921

"ప్రాణము మెరుపులోని కాంతి వలె తరంగములుగా ప్రసరించును."

"మానవుని జన్మ సమయములో ప్రాణ తరంగములు స్టెబిలిటీ తో పాటు ప్రవేశించును."

"జన్మమునకు వచ్చిన స్టెబిలిటీ, తండ్రి శిరస్సుపై రెండు నెలల పాటు ఉండి, తను ప్రోది చేసుకున్న ప్రాణ తరంగముల ద్వారా తండ్రి దేహములో శిశు దేహనిర్మాణ మూలకముల కూర్పు చేపట్టును...."

"జన్మము తరువాత, స్టెబిలిటీ తాను భూమి పైన మరియు ఆస్ట్రల్ స్థితి పైన ప్రోది చేసుకున్న ప్రెజర్స్ (ప్రాణ) మాత్రము దేహములో ప్రసరింపజేయును. అట్టి ప్రాణ తరంగముల నిల్వ ఖర్చు అయిన పిదప, స్టెబిలిటీ దేహమునుండి విడివడే ప్రయత్నము చేయునే గాని, దేహములో నిలువ చూడదు."

24.8.1921

"జన్మలగ్న రాశి గృహము నుండి ఆస్ట్రల్ చేపట్టు ప్రక్రియలను బోరింగ్ అని, శిశు జన్మ సమయములో దేహములో ప్రవేశించిన స్టెబిలిటీ, కుండలినిచే చిమ్మబడు ప్రాణతరంగములను పరావర్తనజేయు ప్రక్రియను బ్రీతింగ్ అని పిలువవలెను."

ఇక ప్రాణ లెవెల్స్ గురించి, అందలి ప్రాణ తరంగములు ఉత్ప్రేరకతను పొందుట గురించి, వివిధ ప్రాణ స్థితులలో జరుగు ప్రక్రియల విషయ వివరణలు కూడా ఇచ్చినారు.

ప్రాధమికముగా గమనింపవలసినదేమనగా, ప్రాణ తరంగములు వేరు శ్వాస వేరు. ప్రాణ తరంగములకు తమదైన ప్యూర్ మెమరీ ఉండునని మాస్టర్ గారు 29.1.1921 నాడు వ్రాసినారు. శ్వాస ఆధారముగా ఊపిరితిత్తుల ద్వారా నరములకు ఇవ్వబడు 14 రకములైన ప్రసరణల ఆలంబనగా ప్రాణ తరంగములు దేహ భాగములను చేరునేగాని తిరిగి స్టెబిలిటీని చేరవని వ్రాసినారు.

ఆశ్వలుని కుమారుడైన కౌసల్యునికి ఋషి పిప్పలాదునిచే ఇవ్వబడిన ప్రాణ సంబంధ వివరణలలో, ప్రాణ తరంగములు నిర్వర్తించెడి కార్యముల ఆధారముగా పంచ ప్రాణములుగా – ప్రాణ, అపాన, వ్యాన, ఉడాన, సమాన – వర్గీకరించినారు కానీ, ప్రాణ మూలమును ఆత్మకు జతగా మాత్రమే చూడగలిగినారు. అయితే అట్టి ప్రాణ మూలమును తెలిసి సాధించిన వారు మృత్యుంజయులు కాగలరని ప్రశ్నోపనిషత్తు లో పిప్పలాదునిచే చెప్పబడినది

ఉత్పత్తిమాయతిం స్థానం విభుత్వం చైవ పంచధా | అధ్యాత్మం చైవ ప్రాణస్య విజ్ఞాయామ్రితమాశ్నుతే, విజ్ఞాయామ్రితమాశ్నుత ఇతి |

అట్టి ప్రాణమూలమును, వర్తనను తెలిసిన వారు కావుననే మాస్టర్ గారు మాత్రమే భౌతిక అమరత్వ సాధన చేపట్టగలిగినారు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

MIND

Explanation on this topic was given by MTA in September 1911 and was recorded in tamil. In short, I try to summarize as below.

In the last two yugas, in this creation, two varieties of mind are being created.

- Mind which is also referred as Cosmic Mind or World Mind

- Changed Mind i.e., Intellectual Mind and Astral Mind

Even MTA, i.e., the creation, can neither cause change to the Cosmic Mind nor know the Changed Mind. This is the order in the creation. When Cosmic Mind changes, it will be shown in the creation and will get expressed through 'Changed Mind' as scientific knowledge. This indicates the independence of various minds in the creation.

Intellectual Mind is linked to physical bodies, which are created by MTA.

Astral Mind is related to Astral body.

Like negative, positive and neutral charge in physics, Cosmic Mind, Intellectual Mind and Astral Mind reflections are represented as NO, YES and NOT as mentioned by MTA.

Like any other human form creation, Master CVV's cage, right from the first birth, was also given enough determination. As firm determination is lacking in Cosmic Mind, human formats are created by MTA with only enough determination. This reflects in reduction of one atom part in the Astral as the birth cycles continue. However, though only enough determination was given in each birth, Master CVV's astral grew very strong during birth cycles and there was no deterioration in Astral. Even MTA was not aware of the reason for this.

However, the supreme firm determination and strength of Astral was never allowed to be known to Master's physical in the previous births.

MTA also mentioned that born people practiced so many yoga lines in this creation. Some people are also elaborately experienced and expressed. But the CVV cage has not done anything over these birth cycles. Master's all previous births were like any ordinary person. Some people are propagating that Master CVV is Sage Agasthya in previous birth and so on. Those are all stories spread innocently.

In each birth humans shall have the profound desire to have higher astral quality and determination. Such a determination is very essential prerequisite in Master CVV's Yoga Line.

MIND DEVELOPMENT

This process was completely different in case of Trans-medums. For regular mediums, there was never much need for intervention of Master C.V.V. Regular mediums were asked to improve mind culture themselves.

Since trans mediums were instrumental in receiving and recording the information needed for Master C.V.V., whenever there was a deficiency observed, MTA and Master C.V.V directly handled such tasks. Some of such instances recorded in Master C.V.V's dairy concerning the development of Mrs.C.Venkammal and can be seen in the extracts below.

Dairy 2.8.1918
"5:45 P.M. C.V. has been kept in unconscious state in order to develop her system and further instructions will be given afterwards"

Dairy 3.8.1918
"2:00 P.M. Consulting

C.V. was asked to see the Master in order to have some informations and advising her to act as medium.
The Master informed as she is in slanting lead and 10 minutes duration is necessary to develop her as her mind is much affected and by the health."

(Master C.V.V always referred to Himself as 'Self' in the dairy. However, in the above, the mention of 'The Master' was about another Master. But not same as MTA. For all information received from MTA, Master C.V.V recorded as received from MTA.)

"2:22 P.M. C.V. said she is ready.
The boring given to Planetory to physical lead and the explanation will be given lateron as this subject is very low one.
C.V. is in touch with direct connection and she is fit only to get informations in that connection in guiding and regarding your self physical, advice will go to you when the Planetary leading revealing."

Here, mind means the electromagnetic structure formed due to chemical actions between the neurons in the brain. Source or structure of information to be received necessitates tuning up of the mind of the receiver. It can be compared to loading a new software in the computers. Significant mind development cannot be done in conscious state. Probably, this is the reason for choosing Master's family members and the closest persons as transmediums.

With limited understanding in physics, we can say that information in universe is captured as virtual photons and all this is at quantum level. Adjusting transmedium's mind instantly, to receive data sourced and delivered by several Astral bodies under the name MTA, is the Supreme Level of a Masters like Master C.V.V.

మైండ్

ఈ విషయము పై MTA చెప్పిన విషయములను సెప్టెంబర్ 1911 లో తమిళములో వ్రాసినారు. క్లుప్తముగా ఈ విధముగా ఉన్నవి.
కడచిన రెండు యుగములలో రెండు రకముల మైండ్స్ సృష్టింపబడినవి.

- ఒకటి మైండ్. దీనినే కాస్మిక్ మైండ్ అని, వరల్డ్ మైండ్ అని కూడా పిలచినారు.
- రెండవది మార్చబడిన మైండ్, అనగా ఇంటలెక్ట్యువల్ మైండ్ గానూ, ఆస్ట్రల్ మైండ్ గానూ పరిణామము చెందినవి.

కాస్మిక్ మైండ్ ను మార్చగలుగుట, MTA పరిధిలోనిది కాదు. MTA అనగా ఈ సందర్భములో సృష్టి విధానమునకు ప్రతీక. అదే విధముగా ఇంటలెక్ట్యువల్ మైండ్ గానూ, అస్ట్రల్ మైండ్ గానూ పరిణామము చెందిన వాటిలో మార్పు తెచ్చుట కూడా MTAకు సంభవము కాదు. ఇది సృష్టి విధానము. కాస్మిక్ మైండ్ లో జరుగు మార్పులు, ఇంటలెక్ట్యువల్ మైండ్ ద్వారా శాస్త్రీయ విజ్ఞాన రూపముగా ఆవిష్కృతమగును. వివిధ మైండ్ లకు సృష్టిలో గల స్వతంత్రతను ఇది తెలియజేస్తుంది.

ఇంటలెక్ట్యువల్ మైండ్, MTA చే సృష్టింపబడుచున్న భౌతిక దేహ సంబంధితము.
ఆస్ట్రల్ మైండ్, ఆస్ట్రల్ దేహ సంబంధితము.

భౌతిక శాస్త్రములో చెప్పబడు నెగటివ్, పాజిటివ్ మరియు న్యూట్రల్ ఛార్జ్ ల వలె, కాస్మిక్ మైండ్, ఇంటలెక్ట్యువల్ మైండ్ మరియు ఆస్ట్రల్ మైండ్ ల ప్రతిస్పందనలను కాదు, అవును మరియు కుదరదు అను అర్ధము వచ్చు గుర్తులుగా MTA నిర్వచించినారు.

అన్ని మానవ రూపముల వలెనే, మాస్టర్ సి.వి.వి. గారికి కూడా వారి మొదటి జన్మము నుండి వారి మైండ్ నకు పరిమిత ధృఢత్వము మాత్రమే సృష్టిలో ఇవ్వబడినది. కాస్మిక్ మైండ్ లో అత్యున్నత ధృఢత్వము లేని కారణముగా, సృష్టిలోని రూపములు కూడా పరిమిత ధృఢత్వముతోనే తయారగుచున్నవి. దీని పర్యవసానముగా, మరు జన్మకు పోవునపుడు ఆస్ట్రల్ నందు ఒక పాయింట్ తరుగుదల ఏర్పడుచున్నది. అయితే మాస్టర్ సి.వి.వి. గారి జన్మ పరంపరలో, వారి ఆస్ట్రల్ నందు అట్టి తరుగుదల ఏర్పడలేదు. కారణము MTAకు కూడా తెలియరాలేదు.

జన్మ పరంపరలో వారి ఆస్ట్రల్ నందు తరుగుదల లేని కారణముగా, వారి ఆస్ట్రల్ మహా శక్తివంతముగా అయినది. అయితే వారి ప్రస్తుత సి.వి.వి జన్మ వరకు , ఆస్ట్రల్ యొక్క శక్తి వారి భౌతిక స్పృహకు అందజేయబడలేదు.

సృష్టిలో జన్మము తీసుకున్న మానవులు అనేక యోగ మార్గములను సాధన చేసియున్నారు. కొందరు ఎంతో అనుభవమును సాధించి ఉన్నతిని పొందినారు. కానీ, సి.వి.వి గారు వారి జన్మ పరంపరలో అవి ఏవీ చేయలేదు అని MTA తెల్పినారు. వారి పూర్వ జన్మములు సాధారణ మానవులుగానే సాగినవి. మాస్టర్ సి.వి.వి. గారు పూర్వ జన్మములో అగస్త్య ఋషి అని, ఇతరత్రా అని జరుగు ప్రచారములు, సత్యదూరములు, అమాయకపు నమ్మికలు మాత్రమే.

ప్రతి జన్మములో సుధృఢ చిత్తమును, ఉదాత్తమైన మనో ప్రవృత్తి, తద్వారా ఉన్నతమైన ఆస్ట్రల్ నాణ్యతను కలిగి ఉండవలెనను కోరికను మానవులు బలీయముగా కలిగి ఉండవలెను. ఈ మార్గములో సాధన చేయుగోరు వారికి ఇవి కనీస అర్హతలు అని మనము వారి రచనల ద్వారా గమనింపవచ్చు.

మైండ్ డెవలప్మెంట్

మాస్టర్ C.V.V. గారి మార్గములో, ట్రాన్స్ మీడియంలలో ఈ ప్రక్రియ పూర్తిగా భిన్నము. సాధారణ మీడియంలకు సంబంధించిన అట్టి ప్రక్రియలలో మాస్టర్ C.V.Vగారు ఏనాడూ స్వయముగా కల్పించుకొనిన సందర్భములు లేవు. మీడియంలు ఎవరికీ వారే తమ మైండ్ కల్చర్ వృద్ధి చేసికొనవలెనని తెల్పినారు.

మాస్టర్ C.V.V గారికి కావలసిన సమాచారమును, ట్రాన్స్ మీడియంలు చేరవేయవలసి ఉన్న కారణముగా, అవసరమయిన విధముగా వారి మైండ్ కల్చర్ ను, వారి ప్రమేయము లేకుండగనే MTA మరియు మాస్టర్ C.V.V అభివృద్ధి పరచినారు. శ్రీమతి C.వెంకమ్మాళ్ గారికి సంబంధించిన అట్టి సందర్భములు కొన్ని మాస్టర్ గారి డైరీలో ఈ క్రింది విధముగా ఉన్నవి. (స్వేచ్ఛానువాదము,ఇంగ్లీష్ లో యధాతధముగా)

డైరీ 2.8.1918

సా గం.5:45ని. C.V(శ్రీమతి వెంకమ్మాళ్) యొక్క సిస్టం అభివృద్ధి పరచుట కొఱకు అపస్మారక స్థితిలో ఉంచడమైనది. కొంత సమయము తరువాత తదుపరి నిర్దేశనములు ఇవ్వబడును.

డైరీ 3.8.1918

"సా గం.2:00ని. సంప్రదింపుల ప్రక్రియ
మాస్టర్ ని కలిసి కొంత సమాచారము అందుకొనమని, సంధానకర్తగా వ్యవహరించమని చెప్పడమయినది.
శ్రీమతి వెంకమ్మాళ్ తలవాల్చిన స్థితిలోనే ఉన్నదని, అనారోగ్యము చేత ప్రభావితమయిన ఆమె మైండ్ ను అభివృద్ధి పరచుటకు పది నిమిషములు అవసరమని మాస్టర్ తెలిపినారు."

(మాస్టర్ C.V.V గారు డైరీలో తమ గురించి తాము వ్రాయునపుడు 'సెల్ఫ్' అని వ్రాసి ఉన్నారు. ఇక్కడ మాస్టర్ గా చెప్పబడిన వారిని మరియొక మాస్టర్ గా అర్థము చేసికొనవలెను. అయితే ఈ మాస్టర్ ఆ సమయములో MTA గా వ్యవహరించుచున్న వారు కాజాలరు. MTA చెప్పిన విషయములను, 'MTAతెలిపినారు' అని మాస్టర్ C.V.V గారు వ్రాసెడివారు)

"సా గం.2:22ని C.V(శ్రీమతి వెంకమ్మాళ్) తాను సిద్ధముగా ఉన్నట్లు తెలిపినారు.
ప్లానెటరీలో చేపట్టిన చర్యల ప్రభావము భౌతికదేహముపై (మాస్టర్ C.V.V గారి) ఏవిధముగా ఉన్నదో తరువాత చెప్పవచ్చును, ఇది అంత ప్రాధాన్యత ఉన్న విషయము కాదు కావున.
C.V(శ్రీమతి వెంకమ్మాళ్) డైరెక్ట్ కనెక్షన్ తో అనుసంధానము కలిగి ఉన్నప్పటికీ, అక్కడి నుంచి సమాచారము అందుకొనుటకు ఆమెకు సహకారము అవసరము. మీ (మాస్టర్ C.V.Vగారి) దేహసంబంధ విషయము ప్లానెటరీ చర్య ప్రభావము బహిర్గతమయే సమయములో మీకే (మాస్టర్ C.V.Vగారికే) తెలుపబడుతుంది."

ఇక్కడ మైండ్ అనగా మెదడులోని న్యూరాన్ల మధ్య జరిగెడి రసాయన చర్యల వలన ఏర్పడు విద్యుదయస్కాంత క్షేత్రము.

అందుకొనవలసిన సమాచారమూలము, సమాచారము క్రోడికరించిన పద్ధతికి తగిన విధముగా, అందుకొనే వారి మైండ్ యొక్క నిర్మాణము ఉండవలెను. ఆ విధముగా డెవలప్ చేయుట, ఈనాడు కంప్యూటర్ లో క్రొత్త సాఫ్ట్ వేర్ ఇంస్టాల్ చేయడము వంటిదని భావింపవచ్చు. ప్రదానమయిన అప్ గ్రేడ్ చేయునపుడు యే విధముగా కంప్యూటర్ వాడలేమో, అదే విధముగా అట్టి ప్రధానమయిన మార్పు చేపట్టుటకు శ్రీమతి

వెంకమ్మాళ్ గారిని అపస్మారక స్థితిలో ఉంచినట్లు భావింపవచ్చు. బహుశా ఇందువలననే ట్రాన్స్ మీడియంలుగా తమ కుటుంబ సభ్యులను,అతి సన్నిహితులను ఎంపిక చేసినట్టున్నారు.

భౌతికశాస్త్ర పరిచయముతో,విశ్వములో సృష్టింపబడు సమాచారము వర్చ్యువల్ ఫోటాన్లుగా లభించునని,ఇది అతి సూక్ష్మమయిన క్వాంటమ్ స్థాయిలో ఉండునని గ్రహించవచ్చు. వివిధ ఆస్ట్రల్ రూపములచే కూర్చబడి, MTAద్వారా చేరవేయబడు అట్టి సమాచారము అందుకొనుటకు అనుకూలముగా మైండ్ లో, నిమిషములలో మార్పుచేయగల మహోన్నతులు మాస్టర్ C.V.V గారు. **మాస్టర్** అని పిలువబడే వారి స్థాయి అది.



Aug 2° 18. Fri.

8·45 P.M. Asanas.

Dairy 2.8.1918

Su Sukra's glow only 3/4 has been regulated.

C.V. has been kept in unconscious state in order to develop her system and further instructions will be given afterwards.

2. P.M. Consulting.

Dairy 3.8.1918

C.V. was asked to see the Guardian in order to have some information and assuming her to act as medium.

The Guardian informed as she is in planting lead and 10 minutes duration is necessary to develop here as her mind is much agitated & by the health.

2·22. P.M. C.V. said that she is ready.

The boring given to Planetary & physical lead and the explanations will be given later on as this subject is a very

THOUGHT / BRAIN WAVES

Our brain is network of nerve cells, all interacting with one another. This interaction generates an overall electrical field with overlying electric wave patterns. This we can understand as Intellectual Mind.

This field is detectable with any medical equipment. Our brain waves are simply the superposition of the multitude of electrical states being formed by the nervous system.

Where there is a nerve cell, there's electricity. In that sense not only the brain, but entire body has an electric field. Since most of the nerve cells are in the brain, naturally this electric field is concentrated the greatest around the head.

Equations governing the electromagnetic spectrum, light, particles and everything else in the universe are also applicable to the brain electric field. Similarly rules of quantum mechanics and Schrödinger's wave equations are also applicable to this field. Thoughts are formed in this electric field. The measurable perturbations and disturbances in the brain's overall electric field are the actual thoughts racing through the mind. So, thoughts are energy, the same as everything else.

With limited physical view it appears to us that we are different. But at quantum level everything in creation is entangled including us. Science says that this interconnection is through the zero-point field.

Because of this complex energy field, created as consciousness, humans have the capacity to choose the direction of their behavior and influence the randomness around them. Minds are transceivers, able to receive and send signals into the "quantum soup" of the zero-point field by way of the highly coherent frequencies of our thoughts. The higher the frequency of our thought/brain wave (30 - 100 Hz), the higher our consciousness.

Master C.V.V's initiation process can be understood to involve kindling of this frequency to the levels needed for the Yoga line work carried out in His presence.

ఆలోచన లేదా మస్తిష్క తరంగములు

మానవుని మెదడు న్యూరాన్ల సమాహార వ్యవస్థ. న్యూరాన్లు పరస్పరము అనుసంధానించుకొనుచూ ఒక వ్యవస్థ వలె పనిచేయును. వాటియందు జరిగెడి రసాయన ప్రక్రియ వలన వాటి మధ్య అతి సూక్ష్మస్థాయిలో విద్యుత్ తరంగ ప్రసరణ జరుగుచూ ఒక ఎలక్ట్రిక్ ఫీల్డ్ ఏర్పడియుండును. అట్టి అనేకానేక విద్యుత్ తరంగ సమూహములు తిరిగి ఒక వ్యవస్థ వలె ఏర్పడుచున్నవని అందరకు తెలిసినదే. ఇట్టి సమిష్టి తరంగ వ్యవస్థనే ఇంటలెక్చ్యువల్ మైండ్ అని భావింపవచ్చు.

ఈ విద్యుత్ వ్యవస్థని నేడు సాధారణ వైద్య పరికరములతో గుర్తింపగలుగుచున్నారు. మస్తిష్క తరంగము అనగా న్యూరాన్ల మధ్య ఏర్పడి, నిర్దిష్ట పద్ధతిలో కూర్పు చేయబడిన అనేక విద్యుత్ తరంగముల సమూహము.

న్యూరాన్ ఉంటే విద్యుత్ ఉన్నట్లే. మెదడు భాగములోనే కాక దేహమంతటా ఈ వ్యవస్థ ఉండును. అయితే ఈ న్యూరాన్లు ఎక్కువగా మెదడులోనే ఉండుట చేత ఆ ప్రాంతములోనే బలీయమైన విద్యుత్ క్షేత్రం ఏర్పడి ఉన్నది.

సృష్టిలోని విద్యుదయస్కాంత వర్ణ పటము, కాంతి, సూక్ష్మాణువులు మొదలగు వాటికి యే భౌతిక శాస్త్ర సూత్రములు వర్తించునో, అవి మెదడు యొక్క విద్యుత్ క్షేత్రమునకు కూడా వర్తించును. అదే మాదిరిగా, క్వాంటమ్ మెకానిక్స్, శ్రోడింగర్ యొక్క తరంగ సమీకరణ సిద్ధాంతములు కూడా వర్తింప వలసినదే. ఆలోచన ఏర్పడేది ఈ క్షేత్రములలోనే. వైద్య శాస్త్ర పరముగా పరిశీలింపబడుచున్న ఈ క్షేత్రములోని హెచ్చు తగ్గులే ఆలోచనలు. కావున ఆలోచనలు కూడా ఎనర్జీయే. వాటిని నిర్దిష్టముగా నిర్వచించే స్థితికి వైద్య శాస్త్రము ఇంకా చేరలేదు.

పరిమిత దృష్టితో మనకు అందరం భిన్నముగా కనిపించుతాము. కానీ క్వాంటమ్ లెవెల్ లో సృష్టిలోని ప్రతిదీ ఒకదానికొకటి పెనవేసుకొనే ఉండును. ఇట్టి పరస్పర సంబంధము జీరో పాయింట్ ఫీల్డ్ ద్వారా జరుగునని సైన్సు యొక్క సిద్ధాంతము.

మెదడు యొక్క విద్యుత్ క్షేత్రము వలన కాన్షసనెస్ ఏర్పడుచున్నది. దరిమిలా, పరమాణువుల వలె కాక, మానవులు విచక్షణాపూర్వక ప్రవర్తన ద్వారా పరిసర క్షేత్రములను ప్రభావిత పరచగలుగుతారు. మెదడు ఒక ట్రాన్సీవర్, అనగా సూక్ష్మాణుస్థితి అయిన జీరో పాయింట్ ఫీల్డ్ నుంచి

సిగ్నల్స్ అందుకొనగలుగుట, పంపగలుగుట చేయగలుగుట. ఇది ఒక నిర్దిష్టమైన పౌనఃపున్యంతో కూడిన తరంగ దైర్ఘ్యము (ఫ్రీక్వేన్సి) తో సాధ్యము. ఎంతటి ఉన్నత ఫ్రీక్వేన్సి (30 - 100 Hz) కలిగి వుంటే అంత ఉన్నత స్థాయి గల కాన్షసనెస్ కలిగి ఉన్నట్లు భావించవచ్చు.

మాస్టర్ సి.వి.వి. గారిచే మీడియంలకు ఇవ్వబడిన ఇనీషియేషన్ (ఉపదేశము) ప్రక్రియ, ఒక స్థాయి కలిగిన వ్యక్తి ఫ్రీక్వేన్సిలో ప్రేరేపణ కలిగించుట ద్వారా మరింత ఉన్నత స్థాయిలో మీడియం యొక్క ఫ్రీక్వేన్సి నిలపుటగా భావింపవచ్చు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

PURUSHAS

In Vedic literature, though high level definitions of different metaphysical aspects were given in philosophical terms, precise sequential processes were not described since that required definitive exposure to such processes in conscious state. Since Master C.V.V was aware of such processes, we can find those details in His literature, in modern terms. One such example is the concept of 'Purusha'.

This term has various connotations in the Vedas. Purusha (pure consciousness) and Mulaprakriti (primordial materiality) are not to be misunderstood as representing man and woman forms.

All those initiated on and after 1.2.1922 were placed as a separate group. We see that only Master's Name is advised to be practiced thereon in the literature.

We can only practice Master's Name with utmost faith and wait for The View to reveal itself and to establish physical eternity. Our Practice and Conduct shall help us develop in this Yoga line in stages.

As M.T.A. mentioned on 20.6.1921 - "In course of time each man will be made to understand the three giddiness states that are acting on him."

Giddiness is to be understood as state of drop in pure memory radiation. The three types of giddiness are discussed later in this book.

Practice by Mediums is for 'Development of Physical Master.

Practice by others today is to prepare and align themselves for the time when the view will reveal.

Yoga objective is Physical Eternity and understanding everything in conscious state.

We need not deify Master with photo-shop pictures, garlands etc. Master's Name practice is all what is needed.



1 వ పాయింట్

1. సాధన ఉద్దేశ్యము ఏమిటో తెలిసికొనండి.

మొదలుగా మీడియంల సాధన ఉద్దేశ్యము క్రింది విధముగా అర్థము చేసికొన వచ్చును.

28.11.1912 నాడు M.T.A, ఈ యోగ సొసైటీని ఏ విధముగా మీడియంలు చూడవలెనో చెప్పినారు.
"కొంత మంది సాధకులు, ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు ఒక సంఘముగా ఏర్పడి, భౌతికములో ఉన్న తమ మాస్టర్ గారి మార్గదర్శకములో సాధన చేయుచున్నారు. వారి ఫిజికల్ మాస్టర్ నకు అభివృద్ధి మార్గనిర్దేశం చేసేవారు M.T.A. మీరు ఇటువంటి అవగాహనతో ఉండవలెను."
మీడియంల సాధన ఉద్దేశ్యము మాస్టర్ సి.వి.వి గారి అభివృద్ధి మాత్రమే. మీడియంల ద్వారా చేయించబడిన సాధన, సృష్టిలో మాస్టర్ గారిచే సృష్టించబడిన శక్తులను ప్రేరేపించినది. వాటితో మాస్టర్ తమ భౌతిక దేహము మీద ప్రయోగములు చేసినారు. మానవ దేహమునందు మార్పు చేయుట అనేది అనంత ప్రాణశక్తిని నిరంతరము అందుకొని నిలిచి ఉండే విధముగా వారి దేహము తయారగుట కొరకే. మరేయితర దేహము అట్టి ప్రయోగమునకి అర్హులు కావు కనుక మాస్టర్ తమ దేహమునందే ప్రయోగమును సలిపిరి. అంతేకాక, అట్టి శక్తులతో ఖగోళములో వలయు మార్పులను ప్రోద్బలపరచినారు. ఇవి అన్నియు M.T.A యొక్క మార్గనిర్దేశం ప్రకారము జరిపిరి. అట్టి సాధన కొరకు, మీడియంలను, ట్రాన్స్ మీడియంలు, ప్రాక్టీసు మీడియంలుగా వర్గీకరించిరి. మీడియంలను సొసైటీలో చేర్చుకొనే సమయములోను, తరువాత సాధనాక్రమములోను వారి ఆధ్యాత్మిక ఉన్నతిని, అభివృద్ధిని బేరీజు వేసెడివారు.

కొంత మంది మీడియంలు, సాధన సరిగా చేయని కారణముగా, వారి వలన మిగిలిపోయిన పని కూడా మాస్టర్ గారే చేసినట్లుగా డైరీ లో చూడవచ్చు.

ఈ విధముగా, మాస్టర్ మరియు M.T.A చేపట్టిన యోగ ప్రక్రియ ఫలితము ప్రదర్శితమయ్యే సమయము గురించి M.T.A 20.6.1921 న ఈ విధముగా చెప్పినారు.
"భవిష్యత్తులో జరుగు ప్రక్రియను గమనింపడము నాకు కూడా సాధ్యపడదు. అది తనంతట తానుగానే ప్రకటితమవును. అది ప్రస్తుతము నీ దేహమునందు కేంద్రస్థానము నుండి అన్నివైపులకి ప్రసరించుటకు ప్రయత్నించుచున్నది. 'వన్', 'వన్' ని చూడవలెను."

నేడు సాధకులు చేయు సాధన ఉద్దేశ్యము, మీడియంలు చేసిన సాధన ఉద్దేశ్యము ఒకటి కాదు.

1.2.1922 తరువాత చేరిన వారిని, వేరే **Group** గా ఉంచినారు. వారలకు మాస్టర్ గారి పేరు ఒక్కటే సాధన చేయమని చెప్పినట్లుగా మాస్టర్ గారి డైరీ లో చూడవచ్చు. అందువలన సాధకులు మాస్టర్ గారి పేరు మాత్రమే అత్యంత భక్తి శ్రద్ధలతో సాధన చేయవలెను. కోర్సులు వగైరాలు చేయరాదు. వ్యూ ప్రకటితమగువరకు వేచిఉండవలెను. అట్టి సాధన మాత్రమే సాధకులకు ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగించి, వారి జీవిత కాలములో యోగ ఫలితము ప్రదర్శితమయ్యే యెడల, దానిని అందుకొనుటకు అర్హులుగా చేస్తుంది. కాని పక్షములో వారు ఉన్నతమైన జన్మపరంపర కొనసాగించగలుగుతారు.

M.T.A 20.6.1921 నాడు ఈ విధముగా చెప్పినారు.
"కాలక్రమములో మానవునికి తనపై పనిచేయుచున్నమూడు విధములైన మగతల గురించి తెలియపరచబడుతుంది"

గిడ్డినెస్ లేదా మగత అనగా, మానవునిలో ప్రసరించు ప్యూర్ మెమరీ లో ఆయా సమయములలో ఏర్పడే క్షీణత.

మీడియంల సాధన ఫిజికల్ మాస్టర్ యొక్క అభివృద్ధి కొరకు.

నేటి సాధకుల సాధన తమను తాము అభివృద్ధి పరచుకొని, యోగ ప్రక్రియ ప్రదర్శితమయ్యే నాటికి అర్హులుగా ఉండుట కొఱకు.

యోగ లక్ష్యము - భౌతిక అమరత్వము మరియు స్పృహ లోనే సమస్తము తెలుసుకొనగలుగుట.

మాస్టర్ గారి రూపమును విగ్రహారాధనగా చేయవలసిన పనిలేదు. మాస్టర్ గారి పేరు సాధన మాత్రమే మనము చేయవలసినది.

2nd OF 7 POINTS

2. Know what Yoga is.

Master and M.T.A always advised mediums to understand the new Yoga line.

In this context, the old Yoga school of Patanjali and the highest level of Samadhi in Patanjali Yoga practice are relevant for our understanding.

On 22.6.1920 Master recorded as below.

"There are seven kosams between him & the planetary in 7 stages.

In Samadhi stage he destroys these Kosams & reaches the planetary and becomes a spirit form.

These spirits reaches the longitude level and becomes as pithru's and having no births to take on the earth.

If once raising is formed to this level there is no chance to return to earth.

So there is no jagratha avastha to them.

To destroy these seven kosams they should have the physical on earth and should work in one birth to destroy the 7 kosams and any one of it failed they have to work again from the very beginning on taking another birth."

We can understand from the above that this is treated as salvation. Nowhere else samadhi state actions are described in any literature in this simple manner.

We need to note that Master's Yoga line is not for the destruction of the Physical and not for leaving the Physical world. The Physical will remain as the highest form of creation and The View will reveal to all in course of time bringing eternity to mankind. As all other practices are contrary to this Yoga line, practitioners shall avoid all other practices.

M.T.A. mentioned on 16.2.1912 as below to the members.

"So, please consider this and advise to follow with this: It is my motto that after taking this line nobody should take any line in connection with this."

The word salvation is to be understood accordingly.


2/7 - 14.11.1912

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

2వ పాయింట్

2. యోగము అనగా యేమో తెలిసికొనవలెను

మాస్టర్ మరియు ఏం.టి.ఎ, మీడియంలను ఈ మార్గమును అర్థము చేసుకొననమని చెప్పెడివారు. ఈ సందర్భముగా, పతంజలి యోగమార్గములోని సమాధి స్థితి గురించి తెలుసికొనుట అవసరము.

22.6.1920 నాడు తమ నోట్స్ లో మాస్టర్ C.V.V గారు ఈ విధముగా వ్రాసినారు.

"మానవునకు, నక్షత్ర మండలమునకు నడుమ ఏడు స్థాయిలలో ఏడు కోశములు కలవు. సమాధి స్థితిలో సాధకుడు ఈ ఏడు కోశములను విచ్ఛిన్నం చేసి, స్పిరిట్ రూపముగా నక్షత్ర మండలము చేరుతాడు. అట్టి స్పిరిట్స్, ఉన్నత స్థానమును చేరి 'పితృ'లు గా పిలువబడుతూ భూమిపై జన్మ తీసుకొనే అవసరము లేకుండా ఉంటవి. ఒక పర్యాయము అటువంటి స్థితిని పొందిన స్పిరిట్స్ నకు భూమికి తిరిగివచ్చు అవకాశము ఉండదు. కావున, అట్టి స్పిరిట్స్ నకు జాగృతావస్థ ఉండదు. ఈ విధముగా ఏడు కోశములని చిద్రము చేయుటకు, జీవునికి భౌతిక శరీరములో ఉండుట అవసరము మరియు ఒక జన్మ కాలమునందే ఏడు కోశములను విచ్ఛిన్నం చేయవలెను. ఏ కారణముగా నైనా, ఏ ఒక్క కోశము యొక్క విచ్ఛిన్నం విఫలమయిన, మరల జన్మ తీసుకొని తిరిగి ఏడు కోశముల విచ్ఛిన్నం కొరకు ప్రయత్నించవలెను."

పైన చెప్పిన విషయమునే ప్రాచీనులు ముక్తిగా చెప్పినారు. మరే ఇతర రచనలలోను, సమాధిలో జరుగు ప్రక్రియను ఇంత సులభముగా ఎవ్వరు చెప్పి ఉండలేదు.

గమనింపవలసినది ఏమనగా, మాస్టర్ గారి యోగమార్గ ఉద్దేశ్యము భౌతికదేహమును, దానిని ఆవరించి ఉన్న కోశములను విచ్ఛిన్నం చేసి భౌతికసృష్టిని వదలుట కాదు. భౌతిక దేహము ఉన్నత స్థితిని పొంది, భౌతిక శాశ్వతత్వమును సాధించు విధముగా ఈ యోగ ప్రక్రియ ఫలితము ప్రదర్శితమగును.

అన్ని ఇతర యోగమార్గములూ ఇందులకు విరుద్ధములు కావున, మాస్టర్ యోగ సాధకులు ఇతర మార్గములను పాటించరాదు. 16.2.1912 న M.T.A ఈ విధముగా చెప్పినారు.
"మీరు ఆలోచించి పాటించమని నేను ఇచ్చే సలహా ఏమంటే - ఈ మార్గములో చేరిన పిదప, మీరు ఇతర మార్గములను అనుసరించరాదని."

ఈ మార్గములో ***'యోగ'*** అనగానేమో సాధకులు స్పష్టత కలిగి ఉండవలెను.

3rd OF 7 POINTS

3. Realize the purpose of your birth.

Master's notes under 'Memory, Memorandum' give details about birth process. We need to be at least theoretically aware that our physical identity, formed by our intellect, is not everything that is 'us'.

Creation is a system. Formation of the system itself is an evolution of the Origin. Master mentioned about two Origins. 'One' which is pure and non-evolving and another 'One' which is evolving. Entire creation is part of the evolving 'One'. In creation, to reach this point of human physical form, beginning is the journey of 'Pure Memory'.

1. Pure Memory (not bounded)
2. Pure Memory enters system of Lagna (formation) houses influenced by planetary forces
3. Pure Memory becomes bounded Intelligent memory
4. Dhathu Kala begins in Intelligent memory
5. Kundalini features are given to Memory and continues as figureless form
6. Assumption of figure form and Memorandum

7. Evolving 'One' evolves into Cosmic Kundalinis for Mineral (dhatu), Plant (vruksha), Animal (janthu) and Human (manushya) formats. Figure forms continue evolving into all these formats and finally reach Human form.
8. Intelligence Memory transits all the 12 houses of zodiac. Upon reaching back to the first house, Kundalini features work starts and birth cycle starts. At a rate of 360 births per house, the cycle continues in sequential order of the 10 houses.

Master recorded on March 1, 1920 as below.

"To each house at the rate of 360 births. Of 100 each 10 houses works only are shown in the womb. 11th house in outer working and the 12th to end as gaseous for next birth."

Out of 360 births, only 100 come to womb and to physical form. 200 upto mental and astral. 60 as breathing principles. As mentioned by Master, 11th and 12th houses do not cause births. 12th house will give information about next birth. The next house of the birth Lagna is the conception Lagna of the Mother. This is in one cycle. After a cycle is completed, the next cycle will again start from the first Lagna. Horoscope is to be used to know the completed birth information and the departure timing. Interpretation of planetary positions for worldly matters shall not be given importance.

In this process, due to the 'Free Will' available to the individual in physical state, those who improve their culture will also get their Astral Quality improved. Improved quality of Astral body causes high cultured living.

M.T.A informed on 20.9.1911 that, at the time of change of cage, a point of reduction happens in the determination accumulated in Astral body. To compensate for such reduction we need to attempt improve as much in every birth.

We are all part of this system of creation, transiting the different models and births as parts of the whole evolution. Awareness of this aspect in spiritual experience will make the practitioner understand the process of Master's Line.

Master recorded on 17.12.1920 as below –

"Human body or figure with conscience is a pure memory of Memorandum. So far our line is concerned, this subject is to be viewed now. And we need not touch with cosmos."

Master completed the Yoga for the rectification of Human Body and set in motion the cosmic energies created for the changes to be completed in the Human form and for the changes in planetary systems.

Descriptions given by Master are to be considered at spiritual level and common worldly meanings and logic shall not be applied. Our intellect's learning by experiences from physical world is limited and could not comprehend the spiritual aspects.



3వ పాయింట్

3. మీరు జన్మ ఎందుకు తీసికొన్నారో తెలిసికొనండి.

మాస్టర్ గారు వ్రాసి ఉంచిన మెమరీ, మెమొరాండం అను నోట్స్ నందు సృష్టి పరంపర విధానమును వివరించినారు. బుద్ధి యొక్క అనుభవాలతో ఏర్పరచుకొన్న వ్యక్తిత్వము ఒక్కటే "వ్యక్తి" యొక్క సంపూర్ణ నిర్వచనం కాజాలదని తెలిసికొనవలెను.

సృష్టి ఒక విధానము. అట్టి విధానమేర్పడుట ఆరిజిన్ యొక్క పరిణామమే. మాస్టర్ గారు రెండు ఆరిజిన్ల గురించి చెప్పినారు. ఒకటి మార్పుచెందక శుద్ధముగా ఉండునది. మరియొకటి నిరంతరమూ పరిణామము చెందునది. సమస్త సృష్టి అంతయు ఈ రెండవదానిలో భాగమే (ఆరిజిన్ 2). ఈ సృష్టిలో భౌతిక రూపము వరకు పరిణామములో పయనించిన దానిని "ప్యూర్ మెమరీ" గా మాస్టర్ గారు చెప్పినారు.

1. ప్యూర్ మెమరీ (పరిధి నిర్వచింపబడనిది)
2. ప్యూర్ మెమరీ రాశి మండలము లోని లగ్న గ్రంధులలో ప్రవేశించి గ్రహ ప్రభావమునకు గురియగును.
3. అట్టి ప్యూర్ మెమరీను, పరిధి నిర్దేశింపబడిన, "ఇంటెలిజెంట్ మెమరీ" గా పిలిచినారు.
4. అట్టి ఇంటెలిజెంట్ మెమరీనకు ధాతుకళ ఏర్పరచబడును. అనగా, భూత,భవిష్యత్,వర్తమాన కాల ప్రమాణములు.
5. అట్టి ఇంటెలిజెంట్ మెమరీనకు కుండలిని లక్షణములు ఏర్పరచబడును కాని, నిశ్చయమగు రూపము ఉండదు.
6. పిదప నిశ్చయమగు రూపము, మెమొరాండం యేర్పడును.
7. ఆరిజిన్ 2 పరిణామము చెందుచూ, ధాతు, వృక్ష, జంతు, మనుష్య విశ్వ కుండలినిలుగా పరిణామము చెందుచుండగా, రూప సహిత ఇంటెలిజెంట్ మెమరీ, ఈ విశ్వకుండలినిలలో తదనుగుణముగా పరిణామము చెందుతూ మానవ రూపమును సాధించును.
8. ఇంటలిజెన్స్ మెమరీ 12 రాశి గృహములలో ప్రయాణించును. తిరిగి మెదటి రాశి గృహమునకు చేరిన పిదప, కుండలిని లక్షణ కార్యక్రమము మొదలై జన్మ పరంపర ప్రారంభమగును. ఒక్కో రాశిగృహమునకు 360 జన్మల చొప్పున, వరస క్రమములో 10 రాశులలో జన్మలు తీసుకొనబడును.

1.3.1920 నాడు మాస్టర్ ఈ విధముగా వ్రాసినారు.
"ప్రతి రాశి గృహములో 360 జన్మలు. వాటిలో, పది రాశులలో, రాశికి వంద మాత్రమే గర్భము చేరును. 11 వ రాశి గర్భమునకు బయట జరుగు చర్యల కొఱకు . 12 వ రాశి మరుజన్మకు పోవుటకు వలయు వాయు రూప నిర్దేశనము కొఱకు."

మాస్టర్ వ్రాసిన ప్రకారము, 360 జన్మలలో 100 మాత్రము గర్భమున భౌతిక రూపము పొందును. 200 మెంటల్ మరియు అస్ట్రల్ స్థితి వరకు మాత్రమే. 11 మరియు 12 రాశులు జన్మల కొఱకు కాదు. 12వ రాశి మరుజన్మకు సంబంధించిన లెక్క తెలియజేయును. జన్మ లగ్నమునకు తరువాయి లగ్నము తల్లి యందు జన్మ ప్రారంభమగు లగ్నము. ఈ విధముగా రాశి మండలములో ఒక పర్యాయము జన్మపరంపర పూర్తి అయిన తరువాత తిరిగి మొదటి రాశి నందు ప్రారంభమగును. జాతక చక్రములు, పూర్తి అయిన జన్మలు మరియు మరుజన్మకు పోవు సమాచారము కొరకు మాత్రమే. ప్రాపంచిక విషయముల కొరకు ఉపయోగింపరాదు.

ఈ క్రమములో, మానవునకు భౌతిక స్థితిలో గల మనో స్వేచ్ఛ వలన, ఎవరైతే తమ మనో ప్రవృత్తిని ఉన్నత పరచుకుంటారో, వారు తదనుగుణముగా తమ అస్ట్రల్ నాణ్యతను పెంపొందించుకోగలుగుతారు. అట్టి వారు ఉన్నతమైన జీవనమును కలిగిఉంటారు.

20.9.1911 న M.T.A ఈ విధముగా చెప్పినారు.
"మరు జన్మకు పోవునపుడు, అస్ట్రల్ నందలి నిర్ణయాత్మకతలో ఒక పాలు తరుగుదల ఏర్పడుతుంది."

అట్టి తరుగుదలను అధిగమించుటకు ప్రతి జన్మలో మానవుడు ఉన్నతమయిన మనోప్రవృత్తిని, మనోనిశ్చయమును పెంపొందించుకొనవలెను. మనమందరము, ఈ సృష్టి పరిణామక్రమములో అనేక రూపాలలో, అనేక జన్మలలో కొనసాగుచున్నామనే నిరంతర స్పృహ, మాస్టర్ యోగ మార్గమును అర్థము చేసుకొనడానికి ఉపకరిస్తుంది.

17.12.1920 న మాస్టర్ ఈ విధముగా వ్రాసినారు.
"మానవ దేహము లేదా సజీవ రూపము, ప్రాధమిక రూప నిర్మాణము (మెమొరాండం) ను శుద్ధముగా కలిగి ఉన్నది. మన మార్గమునకు సంబంధించి దీనినే పరిశీలించవలెను. సృష్ట్యాది నిర్మాణములను మార్పు చేయవలసిన పనిలేదు."

మానవ దేహ నిర్మాణములో వలయు మార్పులకొరకు తలపెట్టిన కార్యక్రమమును మాస్టర్ పూర్తిచేసినారు. అట్టి దేహమును నిలుపుటకు ఖగోళ నిర్మాణములో కావలసిన మార్పుల ప్రక్రియను సృష్టిలో ప్రవేశపెట్టినారు.
మాస్టర్ ఇచ్చిన వర్ణనలను ఆధ్యాత్మిక దృష్టితో అర్థం చేసుకొనే ప్రయత్నమూ చేయవలేనే గాని, ప్రాపంచికముగా ఉన్న అర్థములను అన్వయింపరాదు. మానవుని బుద్ధి యొక్క పరిమితి బహు స్వల్పము. స్పృహలో ఆధ్యాత్మిక అనుభవాలను సంపూర్ణముగా అర్థముచేసుకొను శక్తి ఇంకనూ మానవులకు సమకూడలేదని మాస్టర్ వ్రాసినారు.

4th OF 7 POINTS

4. Determine yourself how to work in the Physical line and in the spiritual line.

Physical Line is the way we conduct ourselves in physical form in worldly activities. M.T.A mentioned how mediums shall behave.

Master also recorded on March 2, 1919 as -

"In this Yoga, there is no virakthi margam to follow."

This Yoga Practice is not to be a full time task. It has to be part of life. Worldly desires shall not be kept suppressed, but shall be fulfilled in a healthy and objective manner. We shall also remember that Yoga Practice is not for seeking worldly benefits of any nature.

M.T.A. mentioned on 27.1.1915 as below to the mediums –

"They should not do the practice with the intention of getting land, jewellery and money etc. It is the bounden duty of your Master to set right you and rid of you from your difficulties, if any."

We shall be clear about Physical Line and Spiritual Line workings. The working boundaries of these and the influence of one on the other are to be understood.

Physical Line is the conscious state. In this state we 'think'. Our thoughts cause accumulation of foreign matter in our spiritual bodies. This needs to be cleaned continuously for development. Yoga Practice will ensure such cleanup of foreign matter.

M. advised Master as below on 01.07.1910 –

"As your body being built by the vibration of thought to develop to the unknown One, and as such you are in duty bound to swallow such honey like ideas to adopt."

We can see in Master's literature, that such accumulations not only impact the current and future births but also those of the next generations.

Spiritual Line can be understood as our direction and actions in subconscious, dream and unconscious states. Actions in spiritual line are triggered from conscious physical state. The two aspects which are needed for development into spiritual line are 'WILL POWER' and 'THOUGHT POWER'.

Let's all practice Yoga as instructed by Master, strictly without any deviations –

- Practice Master's Name only. No other religious practices.
- Entertain noble thoughts

- Do Not worship Master in traditional way. No garlands, no arathi, no rituals. As Master mentioned – "Ours is the line of true knowledge'. If needed a small picture of Master can be placed in prayer room.



4వ పాయింట్

4. భౌతిక మరియు ఆధ్యాత్మిక జీవనములలో వర్తించవలసిన విధములను సాధకులు తెలిసికొనవలెను

ప్రాపంచిక విషయములలో మన నడవడికయే భౌతిక జీవనమనవచ్చును. మీడియంలు ఏవిధముగా ప్రవర్తించవలెనో M.T.A తెలిపినారు. మాస్టర్ గారు 2.3.1919 న ఈ విధముగా వ్రాసినారు.
"ఈ యోగములో విరక్తి మార్గమనేది ఉండదు."

ఈ యోగ సాధన, జీవితములో ఒక భాగమే గాని, 24 గంటలు చేసేది కాదు. కోరికలను అణచుకోవలసిన పనిలేదు గాని, వాటిని నైతికమైన, ఆరోగ్యవంతమైన పద్ధతులలో మాత్రమే పొందవలెను. యోగసాధన ప్రాపంచిక విషయాలలో లబ్ధి కొరకు కాదని గమనింపవలెను.

27.1.1915 న, M.T.A మీడియంలకు ఈ క్రింది విధముగా చెప్పినారు.
"ఆస్తులు, నగలు, ధనము మెదలగువాటి కొఱకు ఈ సాధన చేయరాదు. మిమ్ములను సరిదిద్ది, మీ కష్టములను తీర్చుట మీ మాస్టర్ యొక్క బాధ్యత."

భౌతిక, ఆధ్యాత్మిక జీవన ప్రక్రియలపై మనకు అవగాహన ఉండవలెను. వీటి మధ్య గల హద్దులను, ఒక దాని పై మరొకదాని ప్రభావములను తెలుసుకొనవలెను.

భౌతిక జీవనము స్పృహలోని స్థితి. ఈ స్థితిలో చేయు ఆలోచనలు, అస్వాభావిక పదార్థముగా మన పారభౌతిక దేహములో జమకూడును. ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు దీనిని నిరంతరమూ శుభ్రపరచుకొనవలెను. యోగసాధన అట్టి అస్వాభావిక పదార్థమును తొలగించును.

1.7.1910 న మాస్టర్ గారికి, M ఈ విధముగా తెలిపినారు. (M ఎవరో మనకు తెలియదు)
"ఆ తెలియని వన్ ని చేరాలనే ఆలోచనతో నీ దేహము నిర్మితమైనందున, తేనె వంటి ఆలోచనలను కలిగిఉండుట నీ కర్తవ్యము."

అట్టి అస్వాభావిక పదార్థ ప్రభావము, మానవుని ప్రస్తుత జన్మనే కాకుండా భవిష్యత్తు జన్మలను, మరియు ముందు తరముల వారిపై కూడా ఉండునని మాస్టర్ అనేక చోట్ల వ్రాసినారు.

ఆధ్యాత్మిక జీవన మార్గమంటే, మానవుడు, స్పృహ కొరవడిన స్థితిలోను, కలల స్థితిలోను, ప్రకంపింపచేయు ఆలోచనా విధానము. ఈ చర్యలు స్పృహలో ఉన్నప్పుడు చేసిన ఆలోచనల పర్యవసారముగా కొనసాగును. ఆధ్యాత్మిక జీవన మార్గములో పురోగమించుటకు కావలసినవి, ధృడమైన మనో నిశ్చయము, ఉన్నతమైన సంకల్పబలము.

మాస్టర్ నిర్దేశించిన విధముగా మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేయవలెను. ఇతర మతాచారములను పాటింపరాదు. ఉదాత్తమైన ఆలోచనలనే చేయవలెను. మాస్టర్ గారిని సనాతన పద్ధతిలో ఆరాధింపరాదు. దండలు, హారతులు, అభిషేకాలు చేయరాదు. మాస్టర్ చెప్పినట్టుగా ఈ మార్గము సత్యమైన జ్ఞానమును తెలిపే మార్గము. అంతగా కావాలనుకొంటే ఒక చిన్న ఫోటో, ప్రార్థన గదిలో ఉంచవచ్చు.

5th OF 7 POINTS

5. Have clarity between the physical region and the non-physical region.

M.T.A and Master described extensively on Old creation theory and the New line in this Yoga. In these, they have elaborated the journey of Pure Memory to Physical Human Form.

Human Form formation process was also described. In this process, two principles - Evolution and Involution are mentioned to be acting. We cannot take the exact dictionary meaning for these words for understanding. Evolution principles work in Physical Form and are controlled by Involution principles which also exist in physical form.

Physical region can be understood to include Physical Human structure, individual's Intellect, Kundalini and Astral body. Though Astral body construction is not detailed in the available literature, we can understand that it is the initial Figure formation for the Pure Memory in the Planetary.

M.T.A mentioned on 22.1.1912 as below.

"We now suppose that the Astral body lies in the Physical Plane.."

Based on Master's literature we can understand that Physical region consists of the below planes

- Budhic
- Mental
- Astral
- Physical

Astral body is the most powerful. Actions and changes in Astral form directly impact the physical form.

In Physical region we have –

- Stability (resides in heart portion and ensures the life wave from kundalini is stabilized and distributed in the physical. The structure of stability comes from zodiac house in which birth happens)
- Kundalini (with limited life wave)
- Etheric body (formed after birth, due to kundalini action and works inside and outside physical form)
  Physical structure containing all the above
- Astral body
- Mental Rupa and Arupa forms

Spiritual region consists of higher planes in which the physical has no direct action feasible. Higher planes as mentioned in the literature are as below. For ordinary people only Astral has the ability to look up in to higher planes.

- Nirvanic
- Paranirvanic
- Maha paranirvanic

For ordinary people, only their Astral will be able to reach the above planes. We shall understand how thoughts and actions in physical can influence in these regions which will have direct impact in the

present and future births as well as those of the next generations. Our own actions will be responsible for our primary development. Hence, we shall have strong WILL POWER and THOUGHT POWER to improve such mind culture.



5వ పాయింట్

5. భౌతిక, పారభౌతిక పరిధులపై స్పష్టత కలిగి ఉండండి.

యోగసాహిత్యంలో, మాస్టర్ C.V.V మరియు M.T.A, పూర్వ సృష్టి విధానమునకు, ఈ నూతన విధానమునకు గల వ్యత్యాసమును వివరించినారు. ఈ క్రమములో, ప్యూర్ మెమరీ, భౌతిక మానవరూపము వరకు సాగించిన ప్రయాణమును తెలిపినారు.

మానవరూప నిర్మాణ ప్రక్రియలో, ఇవోల్యూషన్ మరియు ఇన్వోల్యూషన్ అను రెండు ప్రక్రియలు జరుగుచున్నట్లుగా చెప్పినారు. ఈ పదములకు, నిఘంటువులోని అర్థములు తీసుకొనరాదు. భౌతికదేహములో పనిచేయుచున్న ఇన్వోల్యూషన్ ప్రక్రియకు అనుగుణముగా ఇవోల్యూషన్ ప్రక్రియలు సాగుచున్నవని వ్రాసినారు.

భౌతిక పరిధిని, మానవ దేహము, బుద్ధి, కుండలిని మరియు ఆస్ట్రల్ దేహముల కూడికగా భావించవచ్చు. ఆస్ట్రల్ యొక్క నిర్మాణ వివరణ అందుబాటులో లేదు. ప్యూర్ మెమరీకి జన్మపరంపరల ప్రారంభమునకు ముందు ఏర్పరచబడిన రూపచిహ్నముగా చెప్పబడినదానినే ఆస్ట్రల్ గా భావింపవచ్చు. 22.1.1912 న M.T.A, ఆస్ట్రల్ బాడీ ఫిజికల్ ప్లేన్ లో ఉండునని కూడా తెల్పినారు.

మాస్టర్ గారి సాహిత్యం ఆధారముగా, భౌతిక పరిధి ఈ క్రింది ప్లేన్(స్థితి) లతో కూడినదిగా, భావించవచ్చు.

- బుద్ధిక్
- మెంటల్
- ఆస్ట్రల్
- ఫిజికల్

ఆస్ట్రల్ బాడీ అన్నిటికన్నా శక్తివంతమైనది. ఆస్ట్రల్ నందు జరుగు చర్యలు భౌతిక స్థితి పై ప్రభావము చూపును.

భౌతిక పరిధిలో గల రూప భాగములు –

- స్టెబిలిటీ (హృదయస్థానంలో ఉండునని వ్రాసినారు. కుండలిని నుండి ప్రసరించు ప్రాణశక్తిని స్థిరముగా దేహ పరిధిలో ప్రవహింపజేయు సాధనము కావున దీనిని స్టెబిలిటీ అని చెప్పి ఉండవచ్చు. దీని లక్షణ స్వరూపము జన్మ తీసుకున్న రాశిచే ఏర్పరచబడును.)
- కుండలిని (పరిమిత ప్రాణ శక్తి తో కూడినది)
- ఈథరిక్ బాడీ (శిశువు జన్మించిన పిదప, కుండలిని చర్యల వలన దేహమునకు లోపల మరియు వెలుపల ఉండునటుల ఏర్పడి పనిచేయు రూపము)
  భౌతిక దేహము పైవాటితో కూడిఉండును
- ఆస్ట్రల్ బాడీ
- మెంటల్ రూప, అరూప దేహములు

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ఆధ్యాత్మిక (స్పిరిట్యుల్) పరిధి అనగా భౌతికరూప చర్యలు ప్రాధమికముగా ఉండని స్థితులు –

- నిర్వానిక్
- పరనిర్వానిక్
- మహా పరనిర్వానిక్

సాధారణ మానవులలో, కేవలం ఆస్ట్రల్ బాడీ మాత్రమే పై స్థితులను చూడగలదు. మానవుని ఆలోచనలు, చర్యలయొక్క ప్రభావము ఆస్ట్రల్ బాడీ మీద ఉండును. ఆస్ట్రల్ బాడీ భౌతిక స్థితిలో ఆధ్యాత్మిక పరిధికి చేరగల శక్తిని ప్రభావితము చేయును. ఆస్ట్రల్ బాడీ జన్మపరంపరలో కొనసాగుచునే ఉండును కనుక, ఇందలి నాణ్యత ప్రస్తుత జన్మకే గాక మరుజన్మలను కూడా ప్రభావితము చేయును. మానవుని దైహిక ఆలోచనలు, చర్యలు మాత్రమే వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక అభివృద్ధిని ప్రభావితము చేయగలుగుతాయి. అట్టి ఉన్నత ఆలోచనలు చేయుటకు, ఉదాత్తమైన మనోప్రవృత్తి, ధృఢమైన మనోనిశ్చయము కలిగిఉండవలెను.

6th OF 7 POINTS

6. When considering how we formed, in that our present state is one and the preceding state of Brahman is another. We are one. Above us is one. That is the difference between these two

More clarity can be gained in understanding we/us mentioned by referring to Master's Notes. In Memory-Memorandum explanation, Master mentioned 'WE' in the context of actions of 'Memory' and 'Stability' for building the physical form in womb. This can be seen from Master C.V.V's Notes on 22.9.1921. From this, it can be understood that 'WE' represents the Intelligence Memory which passes through zodiac houses acquiring Stability features and finally reaches the physical form in womb. Intelligence Memory is Pure Memory before acquiring the linear time scale of Past, Present and Future. The level before the Pure Memory stage can be understood as that of the 'Creator' causing the action of Pure Memory and subsequent processes it undergoes. At the stage of Intelligence Memory, there is no figure formation for it as per Master. Master wanted the mediums to be conscious of this stage of formlessness of the Memory and higher / preceeding stages named as those of 'Creator'. This understanding was expected to note the limits within which this line working was happening.

While theoretical understanding is not the ultimate, Master's literature helps us in understanding the development, experienced in this line of practice. It will also help the practitioner in not getting influenced / tricked by self-glorification originating in individual's intellect.

Since the purpose of practice by present day followers is different from that of the Mediums, we shall Practice only Master's name with the thought to prepare ourselves for the time when the View will be revealing. Ritualistic practices or course practices do not give any benefit.



6వ పాయింట్

6 మనము యేవిధముగా రూపమును సంతరించుకున్నామో గమనించినట్లయితే, బ్రహ్మన్, మనము రెండు విధములుగా యేర్పడినామని తెలుస్తుంది. మనది ఒక స్థితి. మన పైన ఉన్నది ఒకటి. ఈ రెండిటికి గల వ్యత్యాసము అదే.

ఇక్కడ మనము అని చెప్పబడిన విషయమును ఇలా అర్థము చేసికొనవచ్చు. మెమరీ, మెమొరాండం నోట్స్ నందు, మాస్టర్ గారు 'WE' అనే మాటని, గర్భములో దేహనిర్మాణ చర్యలను చేపట్టే 'మెమరీ' మరియు 'స్టెబిలిటీ' ని, ఉద్దేశించి వ్రాసినారు. 22.9.1921 నాటి నోట్స్ లో అట్టి సూచన చూడవచ్చు. అందువలన, 'WE' అనేది రాశి మండలములో ప్రవేశించి, ఇంటలిజెన్స్ మెమరీ గా మారి, ధాతు కళ (కాల నిర్దేశనము) యేర్పరచబడి, రాశి గృహ లక్షణ స్వరూపము (స్టెబిలిటీ) తో భౌతిక స్థితిని చేరిన ప్యూర్ మెమరీగా భావించవచ్చు. అట్టి ప్యూర్ మెమరీ ప్రయాణ ప్రారంభమునకు ముందు, దానికి ఆ చర్యలను నిర్దేశించబడిన స్థితిని, సృష్టికర్తగా భావింపవలెను. మాస్టర్ గారి సాహిత్య ప్రకారము, ప్యూర్ మెమరీ ఇంటలిజెన్స్ మెమరీగా ఉన్నప్పటి స్థితి, రూపసహితము కాదు. సాధకులు అట్టి రూపరహిత స్థితి మరియు దానికి పూర్వముగల సృష్టికర్త స్థితికి గల భేదమును ప్రాథమికముగా గుర్తెరిగి ఉండవలెనని మాస్టర్ గారి భావనగా తోచుచున్నది. అట్టి తేడా యొక్క స్పృహ, మాస్టర్ గారు తలపెట్టిన మార్పుల పరిధిని తెలియజేస్తుంది.

పుస్తక పరిజ్ఞానము యొక్క ఉపయోగము అత్యల్పమయినప్పటికీ, మాస్టర్ గారి యోగ సాహిత్యమును చదవడము ద్వారా, సాధనలో కలుగు ఆధ్యాత్మిక అభివృద్ధి అనుభవాలను పరిశీలించుటకు తగిన ప్రాతిపదికను కలిగిస్తుంది. అంతేకాక, మానవుని బుద్ధినందలి మాయాప్రభావము వలన కలుగు స్వీయ స్తవము (తమకి తాము గొప్పవాళ్లముగా చెప్పుకొనుట) నుంచి తప్పించుకొనే అవకాశం కల్పిస్తుంది.

నేటి సాధనా ప్రయోజనము, మీడియంల సాధనా ప్రయోజనమునకు గల వ్యత్యాసము వలన, నేటి సాధకులు మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేస్తూ, ఉన్నతమైన మనోప్రవృత్తి, ధృడమైన మనోనిశ్చయము నిరంతరమూ పెంపొందించుకోవలెను. కోర్సులు, భజన కార్యక్రమాలు, దండలు, పూజలు, అభిషేకాలు వగైరాలు మాస్టర్ గారి రూపానికి చేయడంవలన వేరిగేదేమీ లేదు.

7th OF 7 POINTS

7. In your family way of life, how your mother, father, children, grand-children are connected and related must be known.

While individual specific relationship can be known by the individuals themselves, we can still try to understand how the process of taking birth works. On 12.3.1920 we can observe the relevant notes made by Master C.V.V. as below.

"If this man loses the figure on the earth, the deposit will try to enter his son or brother or any nearest relations to him and if it is in extinct it will try in female relation"

With this deposit trace, Memory comes back to birth from the planetary

To understand what Master mentioned in Memory, Memorandum descriptions, basic knowledge of astrology is needed.

Pure Memory becomes Intelligence Memory and transits all the 12 houses of zodiac. Upon reaching the first house, Kundalini features work starts and birth cycle starts from the opposite 7th house. At a rate of 360 births per house, the cycle continues in sequential order of the houses.

Master recorded on March 1, 1920 as below.

"To each house at the rate of 360 births. Of 100 each 10 houses works only are shown in the womb. 11th house in outer working and the 12th to end as gaseous for next birth."

Out of 360 births, only 100 come to womb and to physical form. 200 up to mental and astral. 60 as breathing principles. The next house of the birth Lagna is the conception Lagna of the Mother. Horoscope is to be used to know the completed birth information and the departure timing. Interpretation of planetary positions for worldly matters shall not be given importance.

After losing the body, nothing can be done. All efforts shall be made while in physical. There is no carryforward process for the physical development. Having basic understanding of the technicalities will help us observe the development process.



7వ పాయింట్

7 మీ సంసార జీవనములో, మీ తల్లి, తండ్రి, సంతానము, వారి సంతానము యేవిధముగా మీకు సంబంధీకులుగా ఏర్పడినారో తెలిసికొనవలెను.

ఇది ఎవరికీ వారు వ్యక్తిగతముగా తెలుసుకోనవసిన విషయమైనప్పటికి, జన్మ ప్రక్రియ యే విధముగా జరుగుననేది మాస్టర్ C.V.V గారి యోగ సాహిత్యము ద్వారా కొంత తెలుసుకొనవచ్చును. 12.3.1920 నాడు వారు ఈ విధముగా వ్రాసినారు.
"మానవుడు భూమిపై దేహమును విడువవలసి వచ్చినచో ఆ వ్యక్తి తన ఆనవాలును కుమారునిలో లేదా సోదరునిలో లేదా సమీప పురుష బంధువులలో ప్రవేశపెట్టు ప్రయత్నము చేయును. అట్టి వారిలో అవకాశము లేని యెడల మహిళా బంధువులలో ప్రవేశపెట్టు ప్రయత్నము చేయును."

అట్టి ఆనవాలు ఆధారముగనే మెమొరీ తిరిగి రాశి మండలము నుంచి మరుజన్మ స్థానమునకు చేరగలుగును.

మెమరీ, మెమొరాండం నోట్స్ నందు మాస్టర్ గారు చెప్పిన విషయములనను అవగతము చేసుకొనుట కొరకు కొంత ప్రాధమిక జ్యోతిష పరిజ్ఞానము అవసరము. ప్యూర్ మెమరీ, ఇంటలిజెన్స్ మెమొరీగా మారి రాశిమండలములోని 12 గృహములలో ప్రయాణించును. మొదటి గృహమునకు చేరిన పిదప, కుండలిని లక్షణములు యేర్పరచబడి జన్మపరంపర 7వ గృహమునుండి ప్రారంభమవును. ఒక్కో రాశి గృహమునకు 360 జన్మల చొప్పున పరంపర కొనసాగును.

1.3.1920 న మాస్టర్ గారు ఈ విధముగా వ్రాసినారు.
"ప్రతి రాశిగృహములో 360 జన్మలువానిలో ., పది రాశులలో, రాశికి వంద మాత్రమే గర్భము చేరును .11వ రాశి, గర్భమునకు బయట జరుగు చర్యల కొఱకు .12వ రాశి మరుజన్మకు పోవుటకు వలయు వాయు రూప నిర్దేశనము కొఱకు."

360 లో 100 మాత్రమే గర్భమునకు చేరును. 200 మెంటల్ మరియు ఆస్ట్రల్ స్థితి వరకు మాత్రమే. 60 బ్రీతింగ్ ప్రిన్సిపుల్స్ కొరకు అని కూడా తెల్పినారు. జన్మ లగ్నమునకు తదుపరిది మాతృస్థానమును తెలియజేయును. జాతకచక్రములు, పూర్తి అయిన జన్మలు మరియు మరుజన్మమునకు పోవు సమయమును గురించి తెలుసుకోనుటకే గాని ప్రాపంచిక విషయములకు కాదు.

ఎట్టి అభివృద్ధి అయినా దేహమున్నంత వరకే. మరుజన్మకు కొనసాగింపు ఉండదు. జన్మ ప్రక్రియ గురించి మాస్టర్ గారు ఇచ్చిన సాంకేతిక సమాచారము యోగాభివృద్ధిని గమనించుటలో సాధకునికి తోడ్పడుతుంది.

SPIRITUAL KNOWLEDGE

Availability of information all around is making people treat their spiritual journey like a shopping mall visit. Real spiritual knowledge will only come by following a single path.

M.T.A very clearly mentioned as below on 1.3.1919 while discussing development of a medium.

"This will give all branches of knowledge but it depends upon the progress you make. All in sudden could not be grasped by the brain but it will grasp step after step you have developed by the practice. It depends upon your strenuous working like in school examination passing or not."
"Even though there is power to stop a soul from change of cage, it will not be exercised at all but it depends on reason."

In case of Ammani Ammal, Medium no.7, Master's diary dated 4.5.1914 shows that her life was extended.

"Considering her high development during your practice beginning, I am keeping her in life by supplying cova matter else she would have changed to another cage a year back".

It can be seen, that she treated several people by spending her own matter.

In another context on 9.4.1919 M.T.A. instructed as below.

"A special power will be given for utilize to those who show better progress in Mental attitude…"

A practitioner who aspired to acquire higher spiritual knowledge needs to stick to this path and practice regularly and constantly improve his thought culture. If the process is not followed, there is no use.

జ్ఞానము

సమాచారము ఇబ్బడిముబ్బడిగా లభ్యమగుట చేత, ఈనాడు ఆధ్యాత్మిక ప్రయాణము ఒక షాపింగ్ సెంటర్ నకు పోవడమువంటిదిగా తయారయింది. సిసలైన జ్ఞానము ఏదేని ఒక మార్గములో ప్రయాణించుట వలననే సాధ్యము.

యం.టి.ఏ. 1.3.1919 నాడు ఒక సాధకుని అభివృద్ధి గురించి చర్చిస్తూ ఈ విధంగా చెప్పినారు.
"ఈ మార్గము అన్ని రకములైన జ్ఞానమును తెలియజేస్తుంది. కాని, అది నీ అభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఉన్నపళంగా అన్ని విజ్ఞానములను ఆకళింప జేసుకోగల శక్తి మెదడుకు ఉండదు. అంచెలంచెలుగా నీ సాధన మీద ఆధారపడి మాత్రమే అది జరుగుతుంది. విద్యార్థి పరీక్షలలొ ఉత్తీర్ణుడవడానికి శ్రమించినట్టు సాధన చేయాలి."
"మానవుడు ఒక దేహమును వదలి వెళ్లడాన్నినిలువరించే శక్తి ఉన్నప్పటికీ అది ఉపయోగించడం జరగదు, తగిన కారణముంటే తప్ప."

అమ్మణి అమ్మాళ్, మీడియం నెం. 7, గారి గురించి మాస్టర్ గారి 4.5.1914 నాటి డైరీ, వారి జీవిత కాలపు పొడిగింపును తెలియజేస్తుంది.
"యోగసాధన ప్రారంభ కాలములో, ఆమె సాధించిన అభివృద్ధి కారణముగా, సంవత్సరము క్రితమే ఆమె మరో జన్మకు వెళ్ళవలసి ఉన్నప్పటికీ, కోవా పదార్థమును అందించుట ద్వారా నేను ఆమెను సజీవముగా నిలుపుచున్నాను."

తమ శక్తిని ధారపోసి, అమ్మణి గారు అనేకమందికి ట్రీట్మెంట్ ఇచ్చినటుల డైరీ లొ చూడవచ్చు.



she is much cut down by spending her own matter.

No proper blood circulation, abdomen portion is in melting state, & brain portions too.

Considering her high development during your practice beginning & now keeping her in life by supplying Coma matter else she would have changed to another body a year back.

So particular care is to be taken immediately to advise her & to attend to her own development practicing daily Asanas Pranas 4 times in morn & eve @ 5 minutes a course.

While she attends Anni course she must stop here a month to develop her own body.

5. During general calls the feeding arrangement should be made hereafter by the Society. Every attempt is to

7

మరో సందర్భములో 9.4.1919 న యం.టి.ఏ. ఇలా చెప్పినారు.
"ఉన్నతమైన మనోప్రవృత్తి కలవారికి, వారు ఉపయోగించుకొనుట కొరకు ఒక ప్రత్యేకమైన శక్తి ఇవ్వబడుతుంది…"

ఉన్నతమైన ఆధ్యాత్మిక జ్ఞానమును పొందగోరు సాధకులు, తమ మనో ప్రవృత్తిని నిరంతరమూ ఉన్నత పరచుకొనుచూ, క్రమపద్ధతిలో మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేయవలెను. ఇతర మార్గములను అనుసరింపరాదు. ఆ విధముగా పాటించనివారి సాధన నిష్ఫలం.

EXPERIENCES

These can be of three categories.

1. Expected results of a particular practice. We can observe in Master CVV's diary such experiences recorded consequent to the particular practice given to mediums or done by Master Himself. Such experiences are limited to such and such practices and the practitioners who were given those practices. These are describable.

2. Experiences of Knowledge. These are only possible for those who attained higher spiritual development. On 10.2.1912 MTA described such with seed as a parable. This was received and written by trans medium Mr.S.Sundaram.

"The beginning of the plantation is the seed. The growth of that seed is the experience of that seed, as we aim that the seed Formulae is the experience of knowledge."

On the same day, MTA described the basic purpose of thought as below.

"So, the real idea of Thought is the experience matter or molecule for convulsion of giving growth to the spiritual attainment."

It is very difficult for the practitioner to know the evolution process going-on in him/her. Even if it were known, it is indescribable to others.

3. Illusions. Master CVV mentioned many times that these are common. Master also advised that practitioner shall not treat these as truth and shall not tell to anyone even for finding out whether those are true or not. These days we hear a lot of such descriptions from people who want self-glorification or monetary benefits. It has also become a fashion to tell that all these are due to Master's blessing to them. For reading and for listening, such stories may be nice but those will not give any spiritual benefit to anyone.

Practitioners shall not ask others about their experiences. They shall not even describe what they experienced to others. This is as per Master CVV's and MTA's literature. Please refer to original literature and convince yourself.

అనుభవములు

వీటిని మూడు విధములుగా చూడవలెను

1. **సాధన యొక్క నిర్దిష్ట పర్యవసానములు.** మాస్టర్ CVV గారు చేయించిన, చేసిన అనేక సాధనలలో, ఆశించిన ఫలితము వచ్చినదీ, లేదో నిర్దిష్టముగా చూచినట్లుగా వారి డైరీలో చూడవచ్చు. ఇట్టి అనుభవములన్నియూ అట్టి ప్రక్రియలకూ, వాటిని ఇవ్వబడిన వారికి మాత్రమే పరిమితము. వీటిని చెప్పగలుగుట సాధ్యమే.

2. **జ్ఞానానుభవములు.** ఇవి చాలా ఉన్నతమైన స్థాయిని చేరిన తరువాత మాత్రమే సంభవము. వీటి గురించి MTA 10.2.1912 న వివరించిన (ట్రాన్స్ మీడియం శ్రీ ఎస్. సుందరం గారిచే అందుకోబడి, వారిచేతనే వ్రాయబడిన) వాటిలోని భాగము గమనించండి. ఇందులో ఒక విత్తనమును ఉపమానముగా తీసికొని చెప్పినారు. (స్వేచ్ఛానువాదము. ఆంగ్లములో *యధాతధముగా).*

"మొక్క పెంచుటకు విత్తనం అనేది ప్రారంభస్థాయి.
ఆ విత్తనములో వచ్చు పెరుగుదల ఆ విత్తనము యొక్క అనుభవము.
ఆ విత్తనములోని సూత్రము అనగా పెరుగుదల అనే జ్ఞానము యొక్క అనుభవమే."

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

అదే తేదీన ఆలోచన అనేది యేర్పడుట యొక్క ప్రధాన ఉద్దేశ్యము ఇలా చెప్పినారు.
"ఆలోచన అనేది, పదార్థములో ప్రభావాన్ని కలిగించుట ద్వారా ఏర్పడు అనుభవముల ఆధారముగా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించుట కొఱకే."

సాధకుడు తనలో జరుగుచున్న, జరిగిన పరిణామ పురోగతిని తెలుసుకొనుట అనేది చాలా కష్టసాధ్యము. ఒకవేళ తెలిసినప్పటికీ ఇతరులకు వర్ణింప శక్యము కానిది ఇది.

3. భ్రమలు. ఇవి చాలా సాధారణము అని మాస్టర్ CVV గారే అనేక సందర్భములలో చెప్పినారు. వీటిని సత్యములుగా భావించి ఇతరులకు చెప్పరాదని కూడా వారి డైరీలో మీడియంలకు ఉద్దేశించిన సూచనలలో వ్రాసినారు. ఈ రోజుల్లో అనేకమంది తమకు తోచిన రీతిగా చెప్తుంటారు. తెలివిగా తమని తాము గురువులుగా చెప్పుకోవాలనే కీర్తి కండూతితోనో లేదా ధనార్జన కోసమో చేసేవారు కూడా ఉన్నారు. అన్నిటికీ ఇది మాస్టర్ గారి దయ అని ముక్తాయింపు కూడా ఇస్తుంటారు. కథలుగా వినడానికి ఇవి హాయిగా ఉంటాయేమో కానీ, వీటివల్ల చెప్పిన వారికీ, విన్నవారికీ ఆధ్యాత్మికముగా ఒరిగేది యేమీ లేదు.

ఔత్సాహిక సాధకులు మీ అనుభవములు చెప్పండి అని ఇతరులని అడగరాదు. తాము అనుభవించినవి ఇతరులకు చెప్పరాదు. ఇందుకు మాస్టర్ CVV గారు, MTA ఇచ్చిన సమాచారములే ఆధారము. వారి స్వీయ రచనలని పరిశీలించండి.


10-2-12 Kumbakonam
The beginning of the plantation is the seed. The growth of that seed is the experience

of that seed, as we aim that the seed formulae is the experience of knowledge.


So, the real idea of Thought is the experience matter or molecule for compulsion of giving growth to the spiritual attainment.

COURSES- REGULATIONS-PRACTICE LINKS

For the changes to be effected to the Cosmic forces and to the human template, Master C.V.V gave several courses and regulations to be practiced by the eligible Mediums admitted by Master Himself. Pronouncing these names follows the principle of onomatopea. Sound vibrations initiated by the Mediums having certain spiritual height and thought culture impacted the cosmic forces as was needed.

After Master C.V.V left physical, these books remained with some of the Mediums and they started distributing these to their disciples. However, all these are meant for the Mediums only and not for the practice by present day practitioners. From Master C.V.V.'s diaries we can understand as below –

- Not all Mediums are allowed to practice all Course names. Some admitted persons were considred not having the necessary deposit in them and hence were asked to practice only Master C.V.V.'s name
- Some courses are meant for changes to the cosmic forces and human template
- Some courses are meant for individual Medium's development
- Results of all such course practices were measured by Master C.V.V and as required changes to practices were made

Without even knowing eligibility to practice in this line several people are reciting these course names. It is of no use. No courses are needed to be practiced. No instructions to that extent were recorded by Master for practice by present day practitioners.

Some people are also trying to find meanings for the course names. Course names are not text books asking for explanation. Names were asked to be pronounced by certain groups of Mediums (only) by M.T.A and Master CVV for specific purposes for specific duration. None today can know what happens when a course name is pronounced. Only M.T.A and Master C.V.V knew.

On 10.12.1912 M.T.A instructed to Mediums as – "1.Practice names shall not be discussed."

On 16.1.1915 M.T.A instructed as below.

"Instructions to the disciples practicing Master's name for 5 months and above. Regular courses are ordained and given to you as the five months period allotted has expired. The new courses shall be received here only…"

Prospective Mediums admitted by Master C.V.V were asked to practice Master's name for 5 months. It is evident from Master C.V.V's diary that after the 5 months' period, a review was done to check the structural development of Ida, Pingal and Sushumna nadis. They were also checked to see whether haughtiness and revengeful nature is predominating their thought process. Only those who met these criteria were given further practice instructions.

In all the yoga methods using Kundalini force, these kinds of rules can be found. For example, below are some from Hatha Yoga Pradipika.

Shuddhameti yadaa sarvam naadiichakram malaakulam

Tadaiva jaayate yogii praanasamghtahane kshamah

When the whole system of nadis which is full of impurities, is cleaned, then the yogi becomes able to control the prana.

In the descriptions about Khechari Mudra, below verse is mentioned.

Yatpraaleyam prahitashushiram Merumoordhaantarastham

Tasmimsthatwam pravadati sudheesthanmukham nimnagaanaam

Chandraatsaarah sravati vapushasthena mrutyurnaraanaam

Tadbandhaneeyaatsukaranamadho naanayadhaa kaayasiddhih

Yogis with predominating thought of purity will be able to prevent death, due to possible leaking out of the nectar found at the confluence point of the three nadis ida, pingala and sushumna, by practicing khechari posture.

In Master C.V.V's line, such a protection was provided without the need for any such posture practices. However, improving purity of thought is one's own control. (To assume that it will also be taken care of by Master's name practice is mere ignorance.)

Courses are allotted by M.T.A and Master to mediums considering their development and the need for Master's development as on that date. Courses are NOT to be done since allotment is not done by Master for practitioners joining the Yoga line after Master left physical.

Master recorded on 30.11.1920 as below.

"Hereafter there is no practice to distribute to the mediums but let them practice Master's Name morn & eve daily till the Truth motion shows in outer."

Even the initiates after 1.2.1922 were kept in separate group and course practices were not given to them.

Courses are primarily for the development of Master and for developing mediums to make them useful for development of Master.

For Master C.V.V.'s Yoga, His word is final. As per His statement courses are not needed. This shall make it clear that practicing courses today is AGAINST Master's instructions.

Practitioners shall know the severe aspects of the experiments carried out in Master's presence in this line. All those who practice courses and regulations shall refer to Master's diary entry on 14.10.1919 and are requested to stop such practices. No need for such practices now.

"3. Many kinds of affects as to limit even the life period as given by the cosmas will be given."

Meaning, occurrence of death.

PLANETARY REGULATIONS

Master CVV also conducted courses to regulate Planetary so that its influence on individuals can be avoided. This can be understood as two-fold

- To change the nature of Planetary to allow release from its influence

- To develop Mediums to get liberated from Planetary influence and check whether unlimited life wave from cutoff level penetrates through their systems. This depended on the Medium's ability.

As can be seen from literature, practice results appear to be varying among the Mediums. Master asked Mr. C. Radhakrishna Pillai (Medium No.26) to check the impact of the regulation for 26 mediums only.

Only three mediums were able to achieve such penetration till Kundalini.

1. C.V. Venkat Rao (Medium No. 4)
2. V. Ramachandra Iyer (Medium No.11)
3. C. Radhakrishna Pillai (Medium No.26)

Apart of these individuals, the regulatory courses done by Mediums also impacted on Master CVV Himself. We can see that the working on Master was complete and He was free from Planetary influence as can be seen from His writings on 15.5.1921.

5.4.1919
"It is arranged to regulate the 27 constellations from this evening…"

22.6.1920
"The Planetary working is within the cover of the Moon. This works in slanting to the man form on Earth. There are seven kosams between him & the Planetary in 7 stages. In Samadhi stage he destroys these Kosams & reaches the Planetary and becomes a spirit form."

10.7.1920
"The Planetary pressure touches the human forms, in rotation on Earth, keeps in movement temporarily."

15.5.1921
"Hereafter the working of the self system will be by the pressure of this line and not of the Planetary."

Master CVV did not give specific instructions for non-mediums to practice any courses or regulations.

It shall be natural that any practice result shall be measurable. Whoever is practicing these Planetary regulations shall be check as below in my view.

- Whether they have necessary deposit in them which make them eligible to practice

- Whether their practice is intending to re-regulate the Planetary, if so whether they are competent for such task

- How far the practice has penetrated their own system

Master C.V.V's Diary on 28.3.1920, gives us some basic idea of how the practice by the Mediums was contributing to the changes in the Master C.V.V's physical.

Either of the view that development was for Master's Physical only or due to lack of faith in this line, some of the mediums did not complete several practices given to them. MTA informed the same to Master C.V.V and Master recorded that He completed all those Himself.

Please see extract from 28.3.1920 below.

"In the circle there 6 Guru grades and 3 is developed.

Guru, Rahu, Ketu, Mars have taken Life running work to give in the Self system.

The outer most cover of the Self is under guarding by the Mars from destruction."

'Self' means Master C.V.V's physical. All the practice by Mediums was intended for the changes to be experimented on Master C.V.V's physical only. Practice was given based on the development in Master C.V.V's Physical. To practice such courses, regulations in the present day is mere ignorance.

Please refer to Master CVV's literature on above mentioned dates.

RISHI REGULATIONS

We are aware that Master C.V.V conducted Rishi Regulations practice by the Mediums. It is normal for several people to assume that these Rishis are ancient time sages. If any sages with those names existed as human beings and died, then those do not need any regulation as such.

Hence we have to understand that these Rishi Regulations were for the Prajapathis, known as Rishi Pranas. These are not human forms as such. These are the forces instrumental in creation of various physical organisms. Regulation of these Prajapathis was needed as the changes introduced by Master C.V.V are related in to the prana aspects of the creation.

The ten Rishi regulations are related to

– Angiras, Prachetas (Daksha), Vasishta, Athri, Pulasthya, Pulaha, Marichi, Kardama, Bhrigu and Narada.

Even as per vedic explanations, these Prajathis are not humans forms. Fuguratively, stories were told around these concepts and these days only stories are more popular and several people tend to think of them as sages who walked in human form.

Prajapathi concept is very extensive and it is related to pre-physical form creation in the cosmos.

Prajapati is also called Brahman and has three parts Pravivikta, Srusta and Pravista.

Pravivikta Brahman consisting two parts

- Nirvisesa Brahman described as Ekamevadvitiyam Brahman and is limitless and is mainly a concept.
- Paratpara Brahman also called Anirukta Prajapati. Avyaya Purusha, Akshara Purusha, Kshara Purusha have their origin in Paratpara Brahman. Together with these, Paratpara Brahman is called Sodasi Prajapati as well.

From Anirukta Prajapati, Nirukta Prajapati comes into existence.

Nirukta Prajapati categorized as Purusha evolved into three –

- Vyakrata Prajapati, related to material bodies and involves body (moorthi) which belong to matter (vak).
- Nabhya Prajapati. The whole power of Vyakrata Prajapati lies in the center (nabhi) and without coming out, spreads out and exhibits its activity in the surroundings.
- Sarva Prajapati is the combined state of the above two.

The evolution of Nirukta Prajapati classified into four types –

- Ishwara Prajapati
- Pratima Prajapati
- Jiva Prajapati
- Upaskara Prajapati

Ishwara Prajapati gives rise to Swayambhu Prajapati which in turn gives four Pratima Prajapatis –

- Paramesthi
- Surya
- Pruthvi
- Chandra

The state of Swayambhu Prajapati consists of several types of Pranas. One of those types is Rishi Pranas.

The state of Pranas in Swayambhu Prajapati are categorized as –

- Asat Prana / Unmugdha Prana (unmanifest)
- Pitru Pranas / Udbuddhava Prana (manifested)

These Rishi Pranas, when come into manifest state, create many forms. The Regulations given by Master C.V.V were for some of these Rishi Pranas.

Since these practice names are available, several people are practicing these rishi regulations without even knowing what for these are. No one has the capacity to know and to regulate these forces except Master C.V.V and Master did not tell anyone to practice these courses other than the permitted direct mediums.

PRACTICE LINKS

In the practice give to the mediums, Master C.V.V gave different practices with different Link names. Master's Link, T Link, Eclipse Link, Merchery Link, Simple Link, Budha Link, Guru Link, Special Link, Merchary & Olidere Link etc. are some of such links. We need to get clarity on what a 'Link' means. In each link certain words were given to be pronounced by the mediums to release Sound and Thought waves. The destination of such waves and the route was determined to remain open for a certain period by Master C.V.V. Thus Link can be understood as '**a set of words meant to transmit sound and thought waves when pronounced by the mediums to reach certain destination in a certain open route'**.

An indication for this understanding can be found in Master C.V.V's diary dated 15.6.1917

"As already informed that there is change in the working capacity on this day and so the G.C. should be commenced before that change takes place. If it is begin tomorrow the whole will go to another link and so ask all to attend at 3 P.M. & follow as per programe."

This clarifies us that the course practice was conducted by the Master under different Link names to the extent needed and all the needed practices were completed by Master C.V.V. Today's practitioners can only practice M's name given under Master's Link.

By referring to the original writing of Master C.V.V we can get correct information.

కోర్సులు

ఖగోళ శక్తులలోను, మానవ రూప నిర్మాణ విధానములొనూ మార్పుల కొఱకు మాస్టర్ సి.వి.వి గారు కొందరు మీడియంలచే, కొన్ని శబ్ద ప్రయోగములను చేయించినారు. వీటిని కోర్సులు, రేగ్యులషన్లు గా పిలచినారు. ఇవి వేల సంఖ్యలో కలవు. ఆధ్యాత్మిక ఉన్నతి కలిగి, మాస్టర్ గారిచే చేర్చుకొనబడిన కొందరు మీడియంల సాధన వలన అట్టి మార్పులు సృష్టిలో జరుపబడినవి.

మాస్టర్ గారు భౌతికమును వీడిన తరువాత, ఈ పుస్తకములు కలిగి ఉన్న మీడియంలలో ఇద్దరు, వారి శిష్యులకు వీటిని పంచినారు. అయితే, మాస్టర్ గారు వీటిని కేవలము మీడియంల చేత మాత్రమె సాధన చేయించుటకు ఇచ్చినారు. నేటి సాధకుల చేత చేయించుటకు కాదు. మాస్టర్ గారు వీటిని సాధన చేయించిన విధానము వారి డైరీలను బట్టి ఈ విధముగా తెలిసికొనవచ్చును.

- అందరు మీడియంలచే అన్ని కోర్సులు చేయించలేదు. కొంత మందిలో కావలసిన మూలకమేమీ లేదని వారు కేవలము మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేయవలెనని తెల్పినారు.
- కొన్ని కోర్సులు ఖగోళ శక్తులలోను, మానవ రూప నిర్మాణ విధానములొనూ మార్పుల కొఱకు ఉద్దేశించినవి
- కొన్ని కోర్సులు మీడియం యొక్క దేహములో అభివృద్ధి కొఱకు ఉద్దేశించినవి
- వీటి సాధన ఫలితములను మాస్టర్ గారి బేరీజు వేసి కావలసిన విధముగా మార్పులు చేసి ఇచ్చినారు

తమకు అర్హత కలదో లేదో తెలియని స్థితిలో అనేకమంది వీటిని సాధన చేయుచున్నారు. అందువలన ప్రయోజనము శూన్యము. కోర్సులు సాధన అవసరములేదు. మీడియంలు కాని వారిని సాధన చేయమని మాస్టర్ గారు చెప్పలేదు, వ్రాయలేదు.

కొంత మంది కోర్సులను పాఠ్య పుస్తకములకు చెప్పినట్లు వ్యాఖ్యానములు చేయుచున్నారు. ఆ విధముగా చేయరాదు. కోర్సు పదములను నిర్దిష్ట సమయములో, కాలపరిమితిలో ఎంపిక చేసిన కొందరు మీడియంలను గ్రపులు గా ఏర్పరచి, మాస్టర్ గారు మరియు M.T.A మాత్రమే సాధనకు ఆదేశములను ఇచ్చినారు. వేరేవ్వరిని ఆ విధముగా ఆదేశములను ఇవ్వనివ్వలేదు.

10.12.1912 న M.T.A మీడియంలను ఇలా ఆదేశించినారు – **"ప్రాక్టీస్ నేమ్స్ గురించి చర్చించరాదు."**
16.1.1915 న ఏమి చెప్పినారో చూడండి.
"5 నెలల అంతకు మించి మాస్టర్ గారి పేరు సాధన చేయుచున్న మీడియంలకు ఈ ఆదేశాలు ఇవ్వడమైనది. సాధారణ కోర్సులు 5 నెలలు పూర్తి చేసినవారలను ఉద్దేశించి 166ర్పర్చబడినవి. **ఇవి ఇక్కడనే తీసుకొనవలెను**..."

మీడియంలుగా చేర్చుకొనదలచినవారికి కనీసం 5 నెలల పాటు మాస్టర్ సి.వి.వి గారి పేరు మాత్రమే సాధన చేయించి, ఆ తరువాత వారి ఇడ, పింగళ, సుషుమ్నల నిర్మాణ స్థితిని, వారి ఆలోచనలలో రజో తామస గుణస్థాయిలను బేరీజు వేసి తదుపరి ప్రక్రియలు చేయించినారని మాస్టర్ గారి డైరీలో చూడవచ్చు.

కుండలిని శక్తిని ఉపయోగించుకొను అన్ని రకముల యోగ విధానములలో ఇట్టి ప్రక్రియలే చెప్పబడినవి. ఉదాహరణకు హఠయోగ ప్రదీపిక లోని క్రింది సూత్రమును గమనించండి.

శుద్ధమేతి యదా సర్వం నాడీచక్రం మలాకులం
తదైవ జాయతే యోగీ ప్రాణ సంగ్రహణే క్షమః

తన నాడీ వ్యవస్థలోని అమలినములను తొలగించుకోగలిగిన యోగి మాత్రమే ప్రాణమును ఆధీనములోనికి తీసికొనగలడు.
ఇక, ఖేచరీ ముద్ర గురించిన సూత్రములలో ఇలా చెప్పబడినది.

యత్ప్రాలేయం ప్రహితమశిరం మేరుమూర్ధాంతరస్థం

తస్మింస్తత్త్వం ప్రవదతి సుధీస్తన్ముఖం నిమ్నగాణాం
చంద్రాత్సారః స్రవతి వపుషస్తేన మృత్యుర్నరాణాం
తద్బంధనీయాత్సుకరణమధో నాన్యధా కాయసిద్ధిః

సత్వగుణ ప్రధానమైన ఆలోచనా విధానముకలిగిన యోగి యొక్క వెన్నెముక పై చివరి భాగములో, ఇడ, పింగళ, సుషుమ్నల సంగమ ప్రదేశములో, చంద్రని ద్వారా ప్రభవింపబడిన సోమరసము వెలుపలకు వెళ్ళలేని విధముగా ఖేచరీ ముద్ర ద్వారా మాత్రమే, యోగికి మృత్యు స్థితి కలుగకుండా నియంత్రించగలిగేది.

మాస్టర్ గారి యోగ విధానములో అట్టి ముద్రల అవసరము లేకుండా వారి సంకల్పమాత్రముగా, వారి పేరు సాధన అనే ప్రక్రియ ద్వారా అట్టి రక్షణ కల్పించినట్లున్నారు. అయితే సాత్విక గుణ సంపత్తిని పెంపొందించుకొనవలసిన బాధ్యత మీడియంలదే. (అది కూడా మాస్టర్ గారే కల్పిస్తారు అనుకోవటం అమాయకత్వమే.)

ఆయా మీడియంల అభివృద్ధిని బట్టి, అవసరమును బట్టి, M.T.A. మరియు మాస్టర్ మాత్రమే కోర్సులను ఇచ్చినట్లు తెలుస్తుంది. వాటిని కుంభకోణము యోగ స్కూల్ నందు వారి సమక్షములో మాత్రమే తీసుకోవాలని చెప్పినందున, మాస్టర్ గారు భౌతికము వదిలిన పిదప వేరే వారలేవ్వరు ఆ కోర్సులను చేయరాదు.

30.11.1920 న ఇంకా ఇలా తెలిపినారు.
"ఇక ముందు మీడియంలకు ఇవ్వవలసిన ప్రాక్టీసు ఏమీ లేదు, కాని వారు మాస్టర్ పేరు మాత్రమే, రోజూ ఉదయం రెండుసార్లు, Truth Motion బాహ్యములో ప్రదర్సితమగు వరకు జపించాలి."

1.2.1922 నుంచి చేర్చుకున్నవారిని, వేరే Group గా ఉంచినారు. వారికి మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేయమని చెప్పినారు. వారికి ఎటువంటి కోర్సులను చేయమని మాస్టర్ గారు చెప్పలేదు. మాస్టర్ డైరీ లో చూడవచ్చును. కోర్సులు ప్రాధమికముగా, మాస్టర్ గారి అభివృద్ధి కొరకు మరియు మాస్టర్ గారికి ఉపయోగమగు స్థితిలో మీడియంలను ఉంచుటకొరకు మాత్రమే. ప్రస్తుత కాలములో కోర్సులు చేయడం మాస్టర్ గారి ఆదేశాలకు విరుద్ధమే. ఉపయోగమేమీ లేకపోగా, కష్టాల పాలవడమే జరిగేది.

మాస్టర్ గారి యోగమార్గములో వారి సమక్షములో జరిగిన ప్రయోగముల తీవ్రత తెలిసికొనవలెను. కోర్సులు, రేగ్యులేషన్లు చేసేవారు 14.10.1919 నాటి మాస్టర్ గారి డైరీ నందలి విషయమును పరిశీలించి, కోర్సులు, రేగ్యులేషన్ల సాధన విరమించుకొనవలెనని వినతి. వాటి అవసరము ఇప్పుడు లేదు.
"3. కాస్మాస్ ద్వారా ఇవ్వబడిన జీవితకాలము పరిమితము చేయబడునటువంటి దుష్ప్రభావములు సంభవము."
అనగా మృత్యువు సంభవించుట.



Oct 19 Tues

asuien Contd

1. much irritation caused by unconscious state will be produced - this must be controlled.
2. all kinds of rush of very bad and cruel thoughts, in thought form will be kindled by tomorrow's practice - this is given as a warning to controll them
3. many kinds of affects as to limit even the life period as given by the Cosmos will be given
4. While speaking with master such state of unconsciousness will be produced as to cause confusion whether, we are speaking to him in person or in sleep.
5. By this a test is given as to measure the forbearance or controll of forgiving mind to each medium.
6. To avoid misunderstanding between mediums, for it will create hindrence to the progress of Practice, for the ensuing

100

ప్లానేటరి రేగ్యులషన్లు

ప్లానెటరీ యొక్క ప్రభావము నుంచి భూమిని, మానవులను విముక్తి చేయుటకు మాస్టర్ సి.వి.వి గారు, మీడియంలచే రేగ్యులేషన్స్ సాధన చేయించినారు. వీటిని రెండు విధములుగా చూడవచ్చు.

- తన ప్రభావము నుండి ఇతరులు విడివడుటకు అనుకూలమగు విధానమును ప్లానెటరీ కలిగి ఉండునటుల చేయుట
- మీడియంలు తమలో అట్టి ప్లానెటరీ ప్రభావము నుండి తప్పించుకొనిన దరిమిలా కట్ ఆఫ్ లెవెల్ నుంచి ప్రాణ శక్తి ప్రసరింప జేసికొనగలుగుట. ఇది మీడియం యొక్క అభివృద్ధి పై ఆధారపడి ఉండును.

మీడియంలు అందరూ ఒకే విధముగా ఈ అభివృద్ధి సాధింపలేకపోయినారు. ఈ ప్లానెటరీ రేగ్యులేషన్స్ సాధన అనంతరము, 26 మంది మీడియంలలో మాత్రము జరిగిన అభివృద్ధి పరిశీలింపమని శ్రీ సి.రాధాకృష్ణ పిళ్ళై (మీడియం నెం.26) నకు మాస్టర్ గారు తెల్పినారు. ఆ సమాచారమును 15.3.1919 నాటి డైరీ లో వ్రాసినారు. కేవలం ముగ్గురు మీడియంలు మాత్రమే అట్టి ప్రసరణను కుండలిని వరకు పొందగలిగినారు.

సి.వి. వెంకట్ రావు (మీడియం నెం.4)
వి. రామచంద్ర అయ్యర్ (మీడియం నెం.11)
సి.రాధాకృష్ణ పిళ్ళై (మీడియం నెం.26)

మీడియంల సాధన ప్రధాన ఉద్దేశ్యము మాస్టర్ సి.వి.వి గారి అభివృద్ధి కావున, ప్లానెటరీ రేగ్యులేషన్స్ ప్రభావము మాస్టర్ సి.వి.వి గారిలో పూర్తిగా పని చేసి మాస్టర్ గారి పై ప్లానెటరీ ప్రభావము తొలగిపోయినట్లు 15.5.1921 నాటి వారి రచనలో చూడవచ్చు.

5.4.1919
27 నక్షత్ర మండలములను క్రమబద్ధీకరించుటకు ఈ సాయంత్రము నుండి ఏర్పాటు చేయపడినది.
22.6.1920
ప్లానెటరీ ప్రభావ చర్యలు చంద్రని పరిధికి దిగివన జరుగును. భూమిపై మానవుని పై ఇది ఏటవాలుగా ప్రసరించును. మానవునకు ప్లానెటరీకి

మధ్య ఏడు పొరలు కలవు. సమాధి స్థితిలో మానవుని ఆవరించుకొని వున్న ఏడు పొరలను ఏక కాలములో విచ్ఛిన్నం చేయుట ద్వారా ప్లానెటరీకి స్థాయికి చేరి నక్షత్ర స్థితిని పొందగలుగుట కలదు.

10.7.1920

ప్లానెటరీ ప్రభావము భూమితో పాటు తిరుగుతున్న మానవులపై క్షణాల వ్యవధిలో ప్రసరించుచుండును.

15.5.1921

మాస్టర్ సి.వి.వి. గారి దేహముపై ప్లానెటరీ ప్రభావము తొలగిపోయి పూర్తిగా ఈ యోగ మార్గ ప్రభావము మాత్రమే పని చేయసాగెను.

మీడియంలు కాని వారికి కోర్సులు, రేగ్యులేషన్స్ సాధన కొరకు మాస్టర్ సి.వి.వి గారు ఎటువంటి సూచనలూ ఇవ్వలేదను విషయము తెలిసినదే. మాస్టర్ గారి మార్గములో ఎట్టి సాధన ప్రభావమునైనా నిర్దిషముగా తెలిసికొనవలసినదే.

ప్లానెటరీ రేగ్యులేషన్స్ సాధన చేయు వారు, మాస్టర్ గారు వ్రాసిన దానిని బట్టి ఈ క్రింది విషయములను గమనింపవలెనని నా అభిప్రాయము.

- మాస్టర్ గారు చెప్పినటువంటి మూలకము తమలో కలదో లేదో తెలిసికొనుట.
- ప్లానెటరీ రేగ్యులేషన్స్ సాధన వలన మాస్టర్ గారు రేగ్యులేట్ చేసిన ప్లానెటరీ తిరిగి రేగ్యులేట్ చేయబడునా.
- సాధన వలన యే మేరకు సాధకునిలో ప్రసరణ జరిగినది గమనింపగలుగుట

మాస్టర్ C.V.V. గారి 28.3.1920 నాటి డైరీలోని విషయములను బట్టి, ఆనాటి మీడియంలతో చేయించిన సాధన మాస్టర్ గారి భౌతికదేహముపై జరుగుచున్న ప్రయోగాత్మక అభివృద్ధికి దోహదపడుతున్న సూచనలను గమనింపవచ్చు. అభివృద్ధి కలిగేది మాస్టర్ గారికి కదా అనే భావనతోనే లేక విశ్వాసము తగ్గుటచేతనో కొందరు మీడియంలు సాధన సరిగా చేయలేదు. అట్టివి అన్నీ మాస్టర్ C.V.V. గారినే పూర్తి చేయమని MTA చెప్పగా పూర్తిచేసినానని మాస్టర్ C.V.V. గారు వ్రాసినారు కూడా.

28.3.1920 నాటి డైరీలోని భాగము (స్వేచ్ఛానువాదము, ఆంగ్లములో యథాతథముగా)

"దేహపరిధిలో గల ఆరు గురు దశలలో మూడింటి అభివృద్ధి పూర్తి అయినది.
మాస్టర్ దేహ వ్యవస్థలో జీవ ప్రక్రియను నడుపు బాధ్యతను గురు, రాహువు, కేతువు, అంగారక గ్రహప్రభావములు చేపట్టినవి.
మాస్టర్ దేహ బాహ్య పొర విచ్ఛిన్నము కాకుండా అంగారక గ్రహప్రభావము రక్షణగా నిలచుచున్నది."

మాస్టర్ C.V.V. గారి రచనలలో, వారి స్వీయ సంబంధిత విషయమును గురించి వ్రాయునపుడు 'సెల్ఫ్' అని వ్రాసినారు. మీడియంల సాధన ఉద్ధేశ్యము మాస్టర్ C.V.V. గారి అభివృద్ధి మాత్రమే. వారి దేహములో జరిగిన అభివృద్ధి పురోగతికి అనుగుణముగా మీడియంలకు సాధన ఇవ్వబడినదని చూడవచ్చు. అట్టి కోర్సులు, రెగ్యులేషన్లు ఈనాడు సాధన చేయడము అమాయకత్వమే.

పై తేదీలలో మాస్టర్ గారి స్వీయ రచనలను పరిశీలించండి.


7. P.M. Selz.
14.3.1919 There is regulation now attend.
C.R. - To take that ag the town Mahimma who has attended the Planetary Reg. about the "Penetration & the Int-agg."
Thur 15th 19. Sat.
8.30. A.M.
List for Selection.
I. Group.
1. C.V.V. – Penetra. Top & K. gently radiating & Heaven.
2. V.R. – Top & K bosom & radiate.
3. C.R. – Top & K. Vertebra & spinal as tube within tube, aura throughout head & vertebra joints.
4. T.H. – Top & within, feable glow up & astral. Not reached K. own radiation grows P.M.
Thur 15th 19. Sat.
5. R.R. – Penetra, up & lumbar region. & vibrations & K. No aura.
6. B.S.K. – Penetra at Top. a jerk & Divinum intermittent vibration.

ఋషి రెగ్యులేషన్స్

మాస్టర్ సి.వి.వి గారు కొందరు మీడియంలచేత ఈ రెగ్యులేషన్స్ సాధన చేయించిన విషయము తెలిసినదే. ఆయా ప్రాక్టీసు నేమ్స్ ఆధారముగా ఇవి పూర్వకాలములో జీవించిన ఋషులకు సంబంధించినవిగా కొందరు భావించడము కలదు. భౌతిక రూపములో జీవించి, మరణించిన ఆ ఋషులను రేగ్యులేట్ చేయడమేముంటుంది?

కావున. మాస్టర్ సి.వి.వి గారు చేయించిన ఋషి రెగ్యులేషన్స్, ప్రజాపతులుగా పిలువబడే ఋషిప్రాణ స్థితులకు సంబంధించినవిగా అర్థము చేసికొనవలెను. ఇవి మానవరూపములు కావు. భౌతిక స్థితిలో జీవుల ఉద్భవమునకు అవసరమగు ప్రాణవిధానములను నిర్దేశించే స్థితివిధానములే ఇవి. మాస్టర్ సి.వి.వి గారి యోగ ప్రక్రియ సృష్టిలోని ప్రాణ విధానములకు సంబంధించినది కావుననే ఈ ఋషి ప్రజాపతులను రేగ్యులేట్ చేసినారు.

మాస్టర్ సి.వి.వి గారు రేగ్యులేట్ చేసిన ప్రజాపతులు – అంగీరస, ప్రచేతస (దక్ష), వశిష్ట, అత్రి, పులస్త్య, పులహ, మరీచి, కర్దమ, భ్రగు మరియు నారద.

వేదవాఙ్మయము ప్రకారము కూడా ప్రజాపతులు మానవ రూపములు కావు. అలంకారికముగా, కథారూపములుగా చెప్పబడిన ఈ ప్రజాపతుల సిద్ధాంత వివరణలను, అనేక మంది మానవ రూపములుగా భావించడము చూచుచున్నాము. ప్రాచీన ప్రజాపతి సిద్ధాంతము బహు విస్తృతమయినది. సృష్టి, భౌతికస్థితికి పరిణామము చెందుటకు పూర్వపు స్థితులకు సంబంధించినది ఇది.

ప్రజాపతికి మరో పేరే బ్రహ్మన్. ఇందులో మూడు భాగములు కలవు – ప్రవివిక్త, సృష్ట, ప్రవిష్ట.

ప్రవివిక్త బ్రహ్మన్ నందు రెండు భాగములు చెప్పబడినవి.

- నిర్విశేష బ్రహ్మన్. ఏకమేవద్వితీయం బ్రహ్మన్ అని చెప్పబడినది ఇదే. ఇది అనంతంగా చెప్పబడినది కానీ, ఒక సిద్ధాంత ప్రతిపాదనగా మాత్రమే పూర్వీకులు సూత్రీకరించినారు.

- పరాత్పర బ్రహ్మన్. దీనినే అనిరుక్త ప్రజాపతిగా చెప్పినారు. అవ్యయపురుష, అక్షరపురుష, క్షరపురుషల మూలము ఇందులోనే. ఈ పురుషలతో కూడిన పరాత్పర బ్రహ్మన్ స్థితిని షోడశి ప్రజాపతిగా చెప్పినారు.

అనిరుక్త ప్రజాపతి నుంచి ఉద్భవించేదే నిరుక్త ప్రజాపతి.

నిరుక్త ప్రజాపతి మూడు విధములుగా పరిణామము చెందే పురుషగా చెప్పబడినది

- వ్యక్తత ప్రజాపతి. ఇది భౌతికదేహములుగా పరిణామము చెందే పదార్ధ స్థితికి చెందినది.
- నాభ్య ప్రజాపతి. వ్యక్తత ప్రజాపతిలో గల శక్తి అంతయు నాభ్య ప్రజాపతిదే. వ్యక్తత ప్రజాపతి యొక్క కేంద్ర స్థానముగా చెప్పబడిన నాభిలో గుప్తముగానే ఉండి, బాహ్యస్థితిని నిరంతము ప్రభావితపరచే స్థితినే నాభ్య ప్రజాపతిగా చెప్పినారు.
- పై రెండు ప్రజాపతులు ఏర్పడిన స్థితిని సర్వ ప్రజాపతిగా చెప్పినారు.

నిరుక్త ప్రజాపతి యొక్క పరిణామ ప్రక్రియ నాలుగు వర్గీకరణములుగా వేదవాఙ్మయములో చెప్పబడినది.

- ఈశ్వర ప్రజాపతి
- ప్రతిమ ప్రజాపతి
- జీవ ప్రజాపతి
- ఉపాస్కర ప్రజాపతి

ఈశ్వర ప్రజాపతిలో ఉద్భవించే స్వయంభూ ప్రజాపతి నాలుగు ప్రతిమ ప్రజాపతులను ప్రభవింపజేస్తుంది.

- పరమేష్టి
- సూర్య
- పృథ్వి
- చంద్ర

ఈ స్వయంభూ ప్రజాపతిలో అనేక రకములయిన ప్రాణములు ఉద్భవించును. అందులో ఒక రకము ఋషిప్రాణ.
స్వయంభూ ప్రజాపతిలోని ప్రాణములు రెండు విధములయిన స్థితులు పొందును –

- అసత్ ప్రాణ లేదా ఉన్మగ్ద ప్రాణ (అనిర్దిష్టము)
- పితృప్రాణ (నిర్దిష్టము)

నిర్దిష్ట స్థితి అయిన పితృప్రాణములుగా మారిన ఋషిప్రాణ, అనేక జీవుల ఆవిర్భావమునకు దోహదపడును. మాస్టర్ సి.వి.వి గారు చేయించిన ఋషి రెగ్యులేషన్స్ ఇట్టి ఋషిప్రాణములకు సంబంధించినది.

అందుబాటులో ఉన్నవి కదా అని, యే ఉద్దేశ్యముతో మాస్టర్ సి.వి.వి గారు సాధన చేయించినారో నిర్దిష్టముగా తెలియకనే, ఋషి రెగ్యులేషన్స్ కొంత మంది సాధన చేయడం అమాయకత్వపు కాలక్షేపమే. అట్టి స్థితులను నియంత్రించగల శక్తి మాస్టర్ సి.వి.వి గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో సాధన చేసిన డైరెక్ట్ మీడియంల సాధనకు తప్ప అన్యులకు అసంభవము. డైరెక్ట్ మీడియంలు కాని వారికి మాస్టర్ గారు ఎటువంటి సాధనా చేయమని నిర్దేశించలేదు. గమనించండి.

ప్రాక్టీస్ లింక్స్

మాస్టర్ C.V.V. గారు మీడియంలతో చేయించిన సాధన సమయములో అనేక లింకుల పేర్లతో ఆయా సాధనా ప్రక్రియలను చెప్పేవారు. మాస్టర్స్ లింక్, టి లింక్, ఎక్లిప్స్ లింక్, మెర్కురీ లింక్, సింపుల్ లింక్, బుధ లింక్, గురు లింక్, స్పెషల్ లింక్, మెర్కురీ&ఒలిడెరే లింక్ మొదలయినవి ఇచ్చినట్లుగా తెలుస్తూంది. అయితే ఈ లింక్ అనగా ఏమో అర్థం చేసికొనవలసి ఉన్నది. ఒక్కో లింక్ సాధనలో కొన్ని శబ్దములను కోర్సులుగా ఇచ్చి మీడియంల చేత శబ్ద మరియు సంకల్ప తరంగములను ప్రసరింప చేసెడివారు. అటువంటి ప్రసరణ, సృష్టిలో చేరవలసిన స్థానమును మాస్టర్ గారు నిర్దేశించి మాత్రమే సాధన చేయించే వారు. నిర్దిష్ట సమయములలో మాత్రమే యే ప్రసరణ యే గమ్యస్థానం చేరవలేనో నిర్దేశించినారు. కావున లింక్ అనగా ' సాధన ద్వారా ముందుగా ఇవ్వబడిన మార్గములో శబ్ద మరియు ఆలోచనా తరంగముల ప్రసరణ జరుపుటకు ఇవ్వబడిన పదముల పట్టిక' గా అర్థము చేసికొనవచ్చు. ఇందుకు సూచన మాస్టర్ C.V.V. గారి 15.6.1917 నాటి డైరీ మనకు లభ్యమగును. గమనించండి (స్వేచ్ఛానువాదము. ఆంగ్లములో యథాతథముగా)

"వర్కింగ్ కెపాసిటీ లో ఈ రోజు మార్పు జరుగునని ఇప్పటికే తెలియజేయబడినది. కావున జనరల్ కాల్ అట్టి మార్పు ఏర్పడుటకు ముందే ప్రారంభమవవలెను. ఒకవేళ రేపటి రోజున ప్రారంభమయినచో సాధన ఫలితము అంతయూ మరియొక లింక్ నకు జతపడును కనుక అందరికీ సాయంత్రము గం.3 కు హాజరై, ఇవ్వబడిన కార్యక్రమము అనుసరించవలెనని తెలియజేయవలెను."

దీనిని బట్టి, అట్టి లింకులతో చేయించబడిన కోర్సుల సాధన మాస్టర్ గారిచే నిర్దేశింపబడిన సమయములో వారి అనుమతితో అవసరము మేరకు వారే చేయించి పూర్తిచేసినారు. ఈనాడు ఔత్సాకులయిన సాధకులు చేయవలసినది మాస్టర్ లింక్ గా ఇవ్వబడిన వారి పేరు సాధన మాత్రమే.



June 15th 17. 2nd

9. A.M.

Advice – about G.C. 10.

As already informed that there is Change in the working capacity on this day and so the G.C should be commenced before that Change takes place. If it is begin tomorrow the whole will go to another link. and so each all to attend at 3.P.M & follow as per programmes.

OLIDERE, OCCIDERE and OLIDERE REGULATION

Extract from Master CVV's Notes as received from M.T.A

15.1.1912 OLIDERE, OCCIDERE and OLIDERE REGULATION

On 23.12.1921 Master CVV recorded about this. Extract -

"Olidere means –

That figure which is in conscious of the back without the obstruction of the cover.

In a single point, all the sides, the inner, filled up should be focused to come to the conscience.

This kind of conscience should be worked to "1" (self) and also to other forms when tried.

This is a rare thing.

If this is in that state it is called 'Olidere'

The cover of any form should not conceal the other side.

Then it is a Olidere Earth and will work as Occidere Earth in future."

Master defined Olidere as the front and Occidere as the back.

About Olidere Regulation Master recorded on 15.5.1921 as below. Extract –

"Since 6 months, by this regulation given to the Earth, a weight is added to it.

Before this 1º was in raise in its declination.

The weight is much added in the bottom side, and by the increase of this the declination lift will be going on.

The Olidere regulation has come to Thula Lagna up to this Date.

It is in the first division of this Lagna and it could be taken as a 'stood' once.

Owing to this regulation, there was no proper communication to give advices.

After it has reached the Kanya, the astral leading was given to the bones and it has begun to work.

After reaching the 3º of the Thula, the direct communication will act in proper.

Hereafter the working of the self system will be by the pressure of this line and not of the Planetary."

From the above, we can understand that Olidere regulation was given for the changes to Earth and change in axis of Earth.

We need to remember that all the practice by mediums was for the Development of Physical Master CVV. All the experiments were carried out in Master's system.

It can also be seen in Master's Diary that Olidere regulation was only asked to be done by Kumbakonam town mediums only.

Diary 5.1.1922

9.00 pm Advice – To Town Mediums

To begin practice from tomorrow 6. A.M Olidere 3rd Name and to continue it until further orders.

Diary 7.1.1922

10.30 AM Advice – Permit the new initiates to the Olidere Link up to Jan.31st '22. After that to admit as a separate set, to practice in Master's Link.

All the instructions were for mediums only. Without knowing the purpose, the need and the result of a practice, if anyone practice Olidere names as advised by mis-informed people, there will be unforeseen adverse reactions.

Nobody shall practice any courses or regulations. All the work given to Master CVV by MTA was completed by Master CVV.

OLIDERE & PITUITARY REGULATION

These days many people practice Olidere 3rd Name as a daily practice. However as per Master C.V.V's diary dated 5.1.1922, this was supposed to be practiced by town mediums only. Town means, Kumbakonam town and not for anyone else. Additionally, on 7.1.1922 Master mentioned that Olidere link is for the new intiatiates admitted upto 31.1.1922 only and for that joining after that, Master's Link to be given. Extracts as below.

5.1.1922

"9 P.M. advice – To Town mediums

To begin practice from tomorrow 6 AM Olidere 3. Name and to continue it until further orders."

7.1.1922

"10.30 AM advice

Permit the new initiates to the Olidere link up to Jan 31st 22. After that to admit as a separate set, to practice in Master's Link."

Some info about this regulation is thus.

Initial Olidere regulation started some time in Nov / Dec 1920 and was meant for the purpose of changing earth's declination and for making changes to the bones in Master's physical. This can be seen in Master's Notes dated 15.5.1921. Regulation's impact proceeded in the ascendence chain (lagnas) and from the diary dated 14.7.1921, we can understand that the intended purpose was achived.

Thereafter, a new regulation was started on 8.8.1921 and it was called Olidere & Pituitary regulation. On 29.8.1921 Master also recorded that Olidere regulation increased the working capacity of earth.

Olidere 3rd name was practiced by 1stgroup mediums till 30.4.1922. No practice recorded thereafter by Master. Diary page for 1.5.1922 was kept blank. This name practice was causing a lot of body heat in mediums and was practiced only in physical proximity to the Master. This was understood to be for sustaining the damaged physical of the Master before He left physical.

As per Master C.V.V's diary it is incorrect to practice Olidere 3 names in the present day. And no explanation of the Olidere 3 name shall be attempted since interpreting practice names is against Master C.V.V's instructions.


9.0 P.M. Advice – To Town Students.

5.1.1922 To begin practice from tomorrow 6-0 A.M. Oliders 3 Rams and 6 continue it until further orders.

10.30.A.M. Advice,

7.1.1922 Permit the new initiates to the Oliders link up to Jan 31st 22. After that ~~let them~~ to admit ~~be taken~~ as a seperate set, to practice in Masters Link.

ఒలిడియర్, ఒక్సిడియర్ మరియు ఒలిడియర్ రేగ్యులషన్

23.12.1921 న మాస్టర్ సి.వి.వి. గారు ఈ విషయములపై వ్రాసినారు.

ఒలిడియర్ అనగా –

ముందు వెనకల స్పృహ ఒకే సమయంలో కలిగి ఉన్నటువంటి రూపములని, అట్టి లక్షణము మాస్టర్ గారిలో కలదని, ప్రయత్నించిన మీదట కొన్ని ఇతర రూపములలో కూడా కలిగినదని, ఇది అరుదైన విషయమని వ్రాసినారు. అట్టి స్థితిని ఒలిడియర్ గా చెప్పినారు. రూపము తనకు తానే ప్రతిబంధకముగా కాకుండా ఉండవలెనని చెప్పినారు. అట్టి లక్షణము గల భూమిని ఒలిడియర్ ఎర్త్ అని ఇకముందు అది ఒక్సిడియర్ ఎర్త్ గా పనిచేయునని చెప్పినారు. ఇది మానవ రూపములకు మాత్రమే అని చెప్పి ఉండలేదు. సృష్టి నందలి లక్షణముగా చెప్పినారు.

ఒలిడియర్ ను ముందు వైపు స్పృహ గాను, ఒక్సిడియర్ ను వెనుకవైపు స్పృహగాను చెప్పినారు.

ఇట్టి లక్షణము కలుగజేయుటకు ఒలిడియర్ రెగ్యులేషన్ ఇచ్చినారు. 15.5.1921 న వ్రాసిన ప్రకారము, భూమికి దిగువభాగములో, అనగా దక్షిణ ధ్రువము కావచ్చు, బరువు కలుగజేయబడినదనియు, భూమి ఏటవాలు అక్షములో 1° మార్పు వచ్చినదనియు వ్రాసినారు. తులా లగ్నములో మొదటి భాగములో జరుగుచున్న ప్రక్రియ వలన మాస్టర్ గారికి వచ్చు సందేశములలో అంతరాయము ఏర్పడినదనియు, తుల 3° చేరునప్పటికి డైరెక్ట్ లైన్ మాస్టర్ గారి సిస్టం లొ పనిచేయునని వ్రాసినారు. ఒలిడియర్ రేగ్యులషన్ ప్రభావము కన్యాలగ్నము చేరిన పిదప ఆస్ట్రల్ ప్రభ మాస్టర్ గారి ఎముకలయందు పనిచేయుట ప్రారంభించినదని వ్రాసినారు.

ఆనాటి నుంచి మాస్టర్ గారి సిస్టం డైరెక్ట్ లైన్ ప్రభావముతో మాత్రమే నడచునని, గ్రహప్రభావము వారి సిస్టం పై లేదని వ్రాసినారు.
మీడియంల సాధన మాస్టర్ గారి దేహములో జరపపడుచున్న ప్రయోగములు మరియు అభివృద్ధి కొరకు మాత్రమే. అందులకు అవసరమైన విధముగా మీడియంలకు లిఫ్ట్ ఇచ్చినారు.

5.1.1922 మరియు 7.1.1922 తేదిలలో, ఒలిడియర్ రేగ్యులషన్ కుంభకోణం టౌన్ మీడియంలను మాత్రమే సాధన చేయవలెనని చెప్పినారు. కొత్తగా చేరిన మీడియంలను ఒలిడియర్ 3వ పేరు జనవరి 31, 1922 వరకు మాత్రమే సాధన చేయమని చెప్పినారు. అటు తరువాత మాస్టర్ లింక్ తో సాధన చేయమని చెప్పినారు.

మాస్టర్ గారు ఇచ్చిన కోర్సులు, రేగ్యులేషన్లు మీడియంలకు మాత్రమే. ఒక సాధన యొక్క పర్యవసానములు, అవసరము, ప్రభావము, ఎంతకలుగునో ఏమీ తెలియక, ఎవరో చెప్పారని అట్టి రేగ్యులేషన్లు సాధన చేస్తే ఊహించని విపరీత పరిణామములు ఎదుర్కొన వలసి రావచ్చు. యం.టి.ఏ. ఇచ్చిన నేమ్స్ ప్రాక్టీసు పూర్తిచేసినానని మాస్టర్ గారు వ్రాసినారు.

ఒలిడియర్ & పిట్యూటరీ రెగ్యులేషన్

ప్రతి రోజూ చేసే ప్రేయర్ లో, ఒలిడియర్ 3వ నేమ్ అనేకమంది సాధన చేయడం చూచుచున్నాము. అయితే, మాస్టర్ C.V.V గారి 5.1.1922 నాటి డైరీ ప్రకారము ఈ సాధన కేవలము కుంభకోణం టౌన్ మీడియంలకు మాత్రమే ఇవ్వబడినది. ఇక 7.1.1922 నాటి డైరీలో ఒలిడియర్ లింక్ 31.1.1922 వరకు చేర్చుకొనే మీడియంలకు మాత్రమే అని, ఆ తరువాత వారికి మాస్టర్ లింక్ మాత్రమే అని వ్రాసినారు. అట్టి డైరీ భాగములు (స్వేచ్ఛానువాదము, ఆంగ్లములో యథాతథముగా)

5.1.1922

"సా. గం. 9 సూచన – టౌన్ మీడియంలకు

రేపు ఉదయము 6 గంటల నుండి ఒలిడియర్ 3 వ నేమ్ సాధన ప్రారంభించి, తదుపరి ఆదేశము వరకూ కొనసాగించవలెను."

7.1.1922

"ఉ.గం.10:30 సూచన

జనవరి 31, 1922 వరకు క్రొత్తగా ఇనీషియేషన్ పొందిన వారికి ఒలిడియర్ లింక్ నకు అనుమతి ఇవ్వడమయినది. ఆ తరువాత చేరగోరు వారిని వేరే Group గా ఉంచి మాస్టర్ లింక్ లో సాధనకు అనుమతించవలెను."

ఇక ఈ రెగ్యులేషన్ గురించి కొన్ని వివరములు గమనించండి.

మొదలుగా ఒలిడియర్ రెగ్యులేషన్ నవంబర్ / డిసెంబర్ 1920 లో ప్రారంభించినట్లున్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యము భూమికి బలమును చేకూర్చి, ఏటవాలు అక్షమును తగ్గించి, మాస్టర్ గారి దేహమునందలి ఎముకలలో మార్పును తెచ్చుట. 15.5.1921 నాటి మాస్టర్ గారి నోట్స్ లో ఈ విషయము చూడవచ్చు. రెగ్యులేషన్ యొక్క ప్రభావప్రసరణ లగ్నములలో వరుసగా జరుగుతూ ఆశించిన ఫలితము వచ్చినట్లు మాస్టర్ C.V.V గారు 14.7.1921 నాటి డైరీలో వ్రాసికొన్నారు.

తదనంతరము 8.8.1921 న క్రొత్త ఒలిడియర్ రెగ్యులేషన్ ప్రారంభించి దీనిని ఒలిడియర్ & పిట్యూటరీ రెగ్యులేషన్ గా పిలచినారు. ఈ రెగ్యులేషన్, భూమి యొక్క పనిచేయు శక్తికి బలమును చేకూర్చినదని 29.8.1921 నాటి నోట్స్ లో మాస్టర్ గారు వ్రాసినారు.

ఒలిడియర్ 3వ నేమ్ ఫస్ట్ Group మీడియంలచే 30.4.1922 వరకు సాధన చేయించినట్లు మాస్టర్ గారి డైరీ లో చూడవచ్చు. ఆ పిమ్మట ఎటువంటి సాధనా ఇవ్వలేదు. 1.5.1922 నాటి డైరీ పేజ్ ఖాళీగా ఉంచినారు. ఈ రెగ్యులేషన్ సాధన తనకు భౌతికముగా సమీపములో ఉండు వారిచే మాత్రమే చేయించినారు. ఈ సాధనలో మీడియంల దేహములలో తీవ్ర ఉష్ణత ఏర్పడేది. ఆనాటికి తీవ్రముగా దెబ్బతినిన మాస్టర్ గారి భౌతికదేహమును చక్కదిద్దుటకు ఈ సాధన చేయించినట్లు తెలిసికొనవచ్చు.

మాస్టర్ గారు వ్రాసిన దానిని బట్టి ఒలిడియర్ 3 వ నేమ్ సాధన ఇప్పుడు చేయరాదు. ఇకప్రాక్టీస్ నేమ్స్ కి అర్ధములు ఉండవని, అన్వయములు చేయరాదని మాస్టర్ గారు వ్రాసినారు కావున అట్టి ప్రయత్నము కూడా చేయరాదు.

OTHER GODS, RELIGIOUS & OTHER PRACTICES

For all those who are not clear whether to continue praying other Gods and follow other religious practices, while practicing in this line, below information will be useful.

On 14.11.1912 M.T.A instructed as below in tamil.

> "In this new line any connection should not be given to Brahma, Siva and Vishnu.
> If anyone discusses or compares with the above trinity they will be permanently banished."

On 29.1.1913 M.T.A instructed as below. (Original in tamil)

> "The religious practices should not be clubbed with. You should not utter other mantras. If you are in the dilemma thinking you have given a promise to someone, you have received mantropadesam and if you are going to join in this Society and practice the Society's practice, it will be contradictory."
> "After joining this society, you have firm determination in your heart that you will never practice other than this."

On 27.4.1913 M.T.A mentioned as below.

> "The chief thing you will have to observe during your daily course of practice is what is going on in your system without any concentration and to leave out any other thing of upadistams made to any one of you as all these things are inferior to One and dependent only to the triple."

Master obtained written declarations from mediums that they will abide by the above rules. Practitioners shall consider the above and decide for themselves, whether to continue in this line without following other lines or leave this line. Following both will have consequences. Literature has enough references to that extent.

To address the question of whether we can carry on other practices, we need to remind ourselves of some important aspects of vedic religion and yoga lines. It is well documented in the vedic texts Devas / Gods are the energies formed by reciting of sacred texts called manthras. Manthra reciting is nothing but onomatopoeic process of invoking cosmic forces. Old creation theory is under the influence of these Gods or Cosmic energies / forces. Human form being the highest level reached in creation, it has the ability to form new forces by sound and vibration of thoughts.

Master's Yoga is New Creation theory which is very different from the old creation theory. During this experimentation of the New Creation theory, Master was constantly guarded by M.T.A. This can be seen from Master's Diary on 20.6.1921 as mentioned by M.T.A.

"I will be attending to guard you only and will not be revealing all the moments that is affecting you, caused by the tremendous waves in its course of developments by the introduction of our line to the Earth."

The force that will be working in our bodies when practicing Master's Yoga is different from the old creation theory forces. Practitioners have to make clear choice as to which line is to be followed. Following other religious practices while practicing Master's Name could result in cross-currents.

M.T.A. mentioned as below on 7.11.1910

"It is not wise for the votary of modern science to ridicule or despise either the learning of old time or the strange and fanciful symbols in which it was expressed, for many of these ancient symbols are pregnant with meaning often, with meaning showing deeper knowledge, than the outer now possess. All my sounds strange and weird and incomprehensible because it deals with conditions which are utterly unknown on the physical plane, but the mediums of this sect will find, that in course of his progress, they have to face many things, which cannot, by men at all, be expressed or to be written down here."

Whatever is there in the old system need not be criticized or compared with. It is not relevant in this Yoga line and shall not followed.

M.T.A. mentioned 16.2.1912 as below.
"..It is my motto that after taking this line nobody should take any line in connection with this.."

With the above we shall be clear that practitioners shall not do any other practices if they continue in this Yoga Line. Circumstances could become tricky if practices are combined.

In Master CVV's Yoga, physical is ultimate. Those who believe in Master CVV shall be clear in themselves that they will not follow any other path or practice which treats the physical as not important and to be discarded.

Sri Sachithananda Saraswathi, whose name before taking sanyasa ashrama was Sri R. Radhakrishnaiah (Medium no.91 admitted on 17.7.1913) was asked to use his original name instead of the sanayasa ashrama name. Reason was mentioned as his new name was indicative of aversion to physical. Please see Master CVV's diary on 8.8.1913 below.

Further, On 2.3.1919 while admitting Mr. A.V. Jagga Rao, medium no.636, MTA informed that Master is a Yogi in Gruhasta (family man) and that in this line aversion attitude is not needed. Reasons for the practitioner to be a family man can be understood as below.

- Mediums were expected to develop as Yogis.
- As Master detailed on 14.11.1912, Mediums shall be able to observe the birth process.
- Mediums were expected to be able to observe the birth process of their childres.
- In the present state of reproduction process in creation, sexual relation between men and women is enough and they need not be husband and wife. But, to observe the construction progress of a child in mother's womb, the consent of mother's Astral is essential. Only such couple having co-operation filled with affection and love, desire to know the One Point, firm belief in the practice ways of this Yoga line can attain the development to observe the human birth process. In the present society such an arrangement is only possible for those in a familial relationship.
- On 5.1.1911, MTA informed that for those in this line, it is possible sometimes to visualize mooladhaara position as seven petal lotus due to kindling of the base of Ida nerve during intercourse and that further development will enable the medium to see the Sahasraara portion.

Probably, for these reasons, mediums in this line were needed to be in familial relationship without any aversion attitude.

This aspect needs to be understood with the multiplication process of human species in mind but not as a social aspect of relationships.

Another advise from M.T.A was recorded at the time of admitting Mr. A.V.Jagga Rao, Vizag, Medium No.636. that NO PRANAYAMA PRACTICE shall be done.

Reasons for prohibition of Pranaayaama in this line can be understood as below.

In Pranaayaama of Patanjalo Yoga, there are three aspects.

1. Rechaka – Exhaling
2. Pooraka – Inhaling
3. kumbhaka – Internal suspension of breathing, i.e. Life wave.

This life wave circulating in the human body covers 101 arteries (nadis) with a duration of one hour (=2.5 ghatikas) in each artery. This circulation was described to be like revolving water wheel with buckets. Master recorded on 20.12.1920, 23.12.1920, 24.12.1920 that the radiation of Memory in human body rotates like a hand in the clock from one degree to next degree. In this process 21,600 breathings are carried out.

In traditional mystic practices, those who could transmit power of mantras, treated this breathing process as Ajapamatra, meaning a non-muttering process since the sound of the breath itself is like 'So ham'. They used to control the breathing process to survive with lesser life wave volume and used to dedicate the volume of breathings to different forces as below.

600 – Ganapathi, 6000 – Self existent Brahman, 6000 – Vishnu, 6000 – Shiva, 1000 – Bruhaspati, 1000- Supreme Soul, 1000 – Soul.

In this process their bodies used to survive with less life wave volume. This kind of breath control process is in Pranayama.

This is against the principles of Master's line. In this Yoga line, live wave must be fully utilized in the human system itself. This probably is the reason why Pranayama is prohibited in this line, as per my understanding. However, this restriction is only for those who practice pranayama with full dedication, but not for those who do some breathing exercises for health benefits.

Several people have this doubt whether it is allowed to practice in Master C.V.V's line while continuing with practices involving Beejaksharas, Omkaram, Gayatri mantra etc.

Historically In Bharatha Varsha (India) there was no religion. We had only 16 Darshanas (Schools of spriritual thought) as per our elders. 1. Charvaka 2. Bouddha 3. Jaina 4. Ramanuja 5. Purna-prajna 6. Nakulisa-Pashupatha 7. Shaiva 7. Pratyabhijna 8. Raseswara 9. Vaiseshika or Aulukya 11. Akshapada or Nayaya 12. Jaimniya 13. Paniniya 14. Sankhya 15. Vedantha – Sankaracharya's 16.Yoga – Patajali's. All these systems have different theories and practices. For example, cenrtain ritualistic practices of Jaiminiya school's nithya, naimitthika and kaamya practices are not done by others. This does not mean one practice is good and the other is bad. Depending on one's thought alignment to an darshana, the practices are carried out.

From this context we can say that Master C.V.V's line is a new darshana. Though it is named as Yoga, it is completely different from the practices of Patanjali Yoga and from the forces that control the present creation model. It was for this reason Master C.V.V advised not to to other practices. Master never said that other forces do not exist nor he said those are bad. Those were mentioned as irrelevant in this line of practice. There were references to Rishis, Munis, Gods, horoscopic details in Master C.V.V's writings.

Practicing with focus on a particular deity or force means, having complete faith and obedience to that and having clear understanding of the consequences of such practice. One can do such dedicated practice with only one such force or deity. If we can take Upasanas linked to worldly desires and Vaidika upasanas of Upanishads as examples, we can know that those are different. No one can do all types of upasanas at same time. It depends on the choice of the practitioner which path to choose. Forces invoked in each process are different from one another and if a practitioner mixes up different practices it affects the practitioner only.

Some people quote Master C.V.V's diary dated 5.8.1914 as an evidence to practice Gayatri Mantra while continuing with practice in this line. Please see the relevant extract below.

"Note - Owing to sravanam and gayathri japam there is no course tomorrow morn."

We need to consider the fact that several family members of not only the mediums admitted by Master, but also some from Master C.V.V's family used to continue with oriental practices. 5.8.1914 was Shravana Shukla Pournami (full moon) as per panchangam. In Tamilnadu there is a practice called Upakarma which mandates to carryout the practices of Kamokarsheetha Japam, Mahasankalpam, Yajnopaveetha dhaaranam, Kandharishi tarpanam on that full moon day. And the on the next day morning Gayatri recitation is carried out. It was the suggestion of Master that the mediums should not appear different from others in the conservative society of those days and attract negativity. As some of the mediums might have to take care of or attend to those practices in their families, Master mentioned that no course was given for that particular day.

By going through the ORIGINAL literature of Master C.V.V and by understanding the concepts, practices and the nature of forces invoked in this line, today's enthusiasts can come to their own conculsion and get clarity as to why other practices are to be avoided. Please refer to Master C.V.V's Own Literature only as those are the only authentic source.

అన్య దేవతారాధన, ఇతర సంప్రదాయములు

దీని గురించి **M.T.A.** ఈ క్రింది విధముగా తమిళములో చెప్పిఉన్నారు. గమనించగలరు.

14.11.1912 – "ఈ నూతన మార్గములో బ్రహ్మ, శివ మరియు విష్ణువు లనే భావనలతో ఎటువంటి చర్చా చేయరాదు. ఎవరేని అట్లు చేసిన యెడల వారు శాశ్వతముగా బహిష్కరింపబడుతారు."



29.1.1913 – "మతాచారములను కలుపరాదు. ఇతర మంత్రములని ఉచ్చరించరాదు. ఒకవేళ వేరే వాళ్లకి మాట ఇచ్చామనో మంత్రోపదేశం పొందామనో ఈ సొసైటీలో చేరి ఆ సాధనకూడా చేదామనే సంశయంలో మీరు గనుక ఉండి ఉంటే అది పరస్పర విరుద్ధమవుతుంది.....ఈ సొసైటీలొ చేరిన తరువాత మీ హృదయంలో మరే ఇతర సాధన చేయము అనే కృతనిశ్చయం మీకు ఉండాలి." (తమిళంలో వ్రాసినారు)

27.4.1913 – "సాధన సమయంలో మీరు చేయవలసిన అతి ముఖ్యమైన పరిశీలన ఏమంటే మీ దేహములో జరుగు చర్యలను ఏకాగ్రత లేకుండా గమనించుట మరియు మీకు మరేవిధముగానైనా ఇవ్వబడిన ఉపదిష్టములను వదిలివేయుట, ఎందువలనంటే అవి అన్నియు వన్ పాయింట్ నకు చాలా తక్కువ స్థాయికి చెందినవి మరియు **triple** కు లోబడినవి మాత్రమే అగుటవలన."

మాస్టర్ మరియు **M.T.A.**, పైన చెప్పినవి అనుసరించునటుల మీడియంల వద్ద లిఖితపూర్వకముగా అంగీకారము తీసుకొని ఉన్నారు. మాస్టర్ గారి డైరీలు మరియు నోట్స్ మాత్రమే ప్రామాణికమైనవి. పైన పేర్కొన్న తేదీలలో మాస్టర్ గారి నోట్స్ లో సాధకులు ఈ విషయములను గమనించవలెను. అత్యంత నిష్టతో సనాతన పద్ధతులను, మరియు మాస్టర్ గారి యోగ సాధనను చేదామనుకొనే వారికి పర్యవసానములు క్లిష్టముగా ఉండవచ్చును. అందుకు అనేక ఉదాహరణలు మాస్టర్ గారి డైరీలలో, నోట్స్ లలో ఉన్నవి. యోగ సాధన సృష్టిలోని శక్తుల ఆవాహనకు సంబంధించిన విషయము. పద్ధతి ఏదైనా, తూ తూ మంత్రముగా అన్నీ చేసి వారికి ఎటు వంటి ప్రయోజనము ఒనగూడదు. కాలక్షేపము తప్ప.

ఈ సందర్భములో, వేదశాస్త్రములలో మంత్ర వాచ్యార్థః దేవతాः అని చెప్పబడిన విషయం గమనింపవలెను. మంత్ర చైతన్యమే దేవతా స్వరూపము. అర్హతగలిగిన వారి ఉచ్చారణ ద్వారా దేవతా స్వరూపములు యేర్పడును. ఇది ఒక రకముగా శబ్దమును ఉపయోగించుట ద్వారా సృష్టి లోని శక్తులను ప్రేరేపించుటయే. పూర్వ సృష్టి విధానమంతయు ఈ శక్తుల ప్రభావములో జరుగుచుండెను. సృష్టిలో మానవుని పరిణామమే ఉన్నత స్థితి కనుక, శబ్ద ఉచ్చారణ ద్వారా, సంకల్పబలము ద్వారా మానవునకు నూతన విధముగా శక్తులను ప్రేరేపించుట సంభవము.

మాస్టర్ గారి నూతన సృష్టి విధానము, పూర్వ సృష్టి విధానమునకు పూర్తిగా భిన్నమైన ప్రక్రియ. ఈ ప్రక్రియను ఏర్పాటు చేయు సమయములో మాస్టర్ గారికి M.T.A నిరంతరమూ రక్షణగా నిలచెను.

20.6.1921 న మాస్టర్ గారి డైరీ లో M.T.A ఈ విధముగా చెప్పినటుల వ్రాసినారు.
"ఈ భూమినందు మన మార్గముద్వారా జరుపబడుచున్న అభివృద్ధి వలన ఏర్పడుచున్న విపరీత పరిణామముల నుంచి నీకు రక్షణగా ఉంటాను గాని, నీకు ప్రతికూలముగా జరుగు చర్యలన్నింటిని నీకు తెలియజేయలేను."

మాస్టర్ గారి పేరు సాధన ద్వారా మన దేహములలో జరుగు చర్యలు పూర్వ సృష్టి పద్ధతులకు భిన్నమైనవి. అందుచేత, సాధకులు యే మార్గములో ప్రయాణించవలెనో నిర్ణయించుకొనవలెను. పూర్వ పద్ధతులు, మాస్టర్ గారి మార్గము భిన్నమైన శక్తులను ప్రవహింప చేయును గాన, రెండింటిలోను సాధన చేయువారలకు సంక్లిష్ట స్థితులు సంభవించును.

అయితే, మార్గమేదైనా పూర్తి నిష్టతో చేసేవారికి మాత్రమే ఈ సంక్లిష్టత.

ఏదో కాలక్షేపానికి, పూర్తి విశ్వాసము యే మార్గముపైనా లేక, ఏదో మేమూ చేస్తున్నామని చెప్పుకోవడానికి చేసేవారికి యే బాధాలేదు, ఉపయోగమూ లేదు.

7.11.1910 న M.T.A. ఇంకా ఇలా తెలిపినారు.
"ప్రాచీన పద్ధతులలో, చిత్ర విచిత్రమైన చిహ్నాలుగా చెప్పబడిన వాటిని, ఆధునిక శాస్త్రవేత్తలుగా చెప్పుకొనేవారు తులనాడటం తగదు. ఎందువలననంటే, అవి బాహ్యస్థితికి అందనటువంటి లోతైన విజ్ఞానాన్ని కలిగి ఉండును కనుక. నేను ఇచ్చే శబ్దములన్ని చిత్రముగానూ, అసహజముగానూ, అర్థముకాని విధముగానూ ఉండుటకు కారణము, అవి ఇంతవరకు భౌతిక స్థితికి తెలియని విషయములకు సంబంధించినవి అగుటయే. కాని, ఈ మార్గములోని మీడియంలు, వారి అభివృధిలో భాగముగా. మాటలలో చెప్పలేని, వ్రాయలేని పలు విషయములను అనుభవములో తెలిసికొంటారు."

కావున, ప్రాచీన సంప్రదాయములను విమర్శించుట గాని, వాటితో పోల్చుటగాని, ఈ మార్గములో చేయవలసిన అవసరములేదు. ప్రాచీన సంప్రదాయములకు ఈ మార్గమునకు సంబంధము లేదు, వాటిని పాటించరాదు.

ఇంకా 16.2.1912 న M.T.A ఇలా తెలిపినారు.
"...నేను మీ నుంచి ఆశించే లక్ష్యమేమంటే ఈ మార్గములో ప్రవేశించిన పిదప ఎవ్వరూ వేరే మార్గముతో దీనిని కలుపరాదని..."

పలు సమయములలో పైన ఉదహరించిన మాస్టర్ గారి మరియు M.T.A ఇచ్చిన ఆదేశముల ప్రకారము, ఈ మార్గములో సాధన చేయువారలు ఇతర మార్గములను అనుసరింపరాదు. కాని యెడల, కష్టతరమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది.

మాస్టర్ గారి యోగ మార్గములో భౌతికమే అత్యున్నతము. మాస్టర్ సి.వి.వి. గారి మార్గమును విశ్వసించు సాధకులు, భౌతికము నశ్వరమని, అశాశ్వతమని, భౌతిక జన్మమునకు రాకుండుటయే ఉత్తమమని చెప్పు మార్గములను, సంప్రదాయములను పాటించుట సరి కాజాలదు.
సన్యాసాశ్రమము స్వీకరించి, సచ్చిదానంద సరస్వతిగా పిలువబడుచూ, ఈ మార్గములో చేరిన శ్రీ R. రాధాకృష్ణయ్య (మీడియం నెం. 91, 17.7.1913) గారి గురించి మాస్టర్ సి.వి.వి. గారి 8.8.1913 నాటి డైరిలో వ్రాసిన దానిని పరిశీలించండి. దేహమునకు విలువ ఇవ్వని సన్యాసాశ్రమనామమును వదలివేసి పూర్వ నామముతో ఉండవలసినదిగా మాస్టర్ సి.వి.వి. గారు వారికి చెప్పినారు.


Aug 8th 13. Friday.

about

Sachitananda Sarswatti,

To remain in his former name as his present one is goes with aversion to the physical.

Original Name

R. Radhakrishnaiah

మాస్టర్ గారి యోగ ప్రక్రియలో విరక్తి మార్గము పాటింపరాదు. గృహస్థులుగా ఉండవలెను. శ్రీ ఎ.వి.జగ్గా రావు, మీడియం నెం.636 ను చేర్చుకొనే సందర్భములో M.T.A ఆ విధముగా 2.3.1919 నాడు చెప్పినారు. మాస్టర్ గారి డైరీ, నోట్స్ లను బట్టి దీనికి కారణములు క్రిందివిధముగా అర్థముజేసికొనవచ్చు.

- ఈ మార్గములో సాధనచేయు మీడియం, ఒక యోగిగా అభివృద్ధి చెందవలెను.
- మాస్టర్ గారు 14.11.1912 నాడు చెప్పినటులుగా మానవ జనన ప్రక్రియను తెలికొని ఉండవలెను.
- తమకు కలిగే సంతానము యొక్క జనన ప్రక్రియను పరిశీలించగల శక్తి కలిగియుండవలెను.
- ప్రస్తుత మానవ పునరుత్పతి ప్రక్రియకు స్త్రీ పురుష సంయోగము మాత్రము చాలు, భార్యాభర్తలు అయి ఉండవలసిన అవసరములేదు. కాని, మాతృ గర్భములో మెమరీచే జరపబడుచున్న శిశువు రూప నిర్మాణ పరిశీలనకు, స్త్రీ యొక్క ఆస్ట్రల్ యొక్క అనుమతి తప్పనిసరి. ప్రేమపూర్వక సహకారము, జిజ్ఞాస, యోగమార్గ ఆచరణ యందు విశ్వాసము కలిగి అభివృద్ధి చెందుచున్న స్త్రీ పురుషులకు మాత్రమే అట్టి మానవ జనన ప్రక్రియా పరిశీలన సాధ్యమవుతుంది. నేటి సామాజిక వ్యవస్థలో గృహస్తులకు మాత్రమే ఇది సాధ్యము.
- అంతే కాక, ఈ మార్గములోని స్త్రీ పురుషులకు సంయోగ సమయములో, మూలాధార స్థానమునందుగల ఇడ నాడి వలన ఆ స్థానము ఏడు దళముల పద్మమువలె దృష్టికి గోచరింపగల అవకాశము కలదని, తదనంతర అభివృద్ధి, సహస్రార స్థానమును తెలిసికొనుటకు ఉపయోగపడునని 5.1.1911 న M.T.A తెలిపినారు.

బహుశా ఇందువలననే, ఈ మార్గములో మీడియం లు గృహస్తులుగా ఉండవలెనని మాస్టర్ గారి చెప్పినారని నా భావన. ఈ విషయమును ఒక సాధారణ లౌకిక దృష్టితో కాక, సృష్టిలో నిరంతరమూ యాంత్రిక విధానముగా జరుగుచున్న మానవ జీవ పునరుత్పత్తి ప్రక్రియా దృష్టితో పరిశీలింపవలెను.

అదే సందర్భములో, ప్రాణాయామము చేయరాదు అని కూడా తెలిపినారు.



ఇందులకు కారణము ఈ విధముగా అర్థము చేసికొనవచ్చును. పతంజలి యోగమార్గమునందలి ప్రాణాయామములో మూడు విధములు కలవు.

1. రేచక – అనగా నిశ్వాసము.
2. పూరక – అనగా ఉచ్ఛ్వాసము.
3. కుంభక – అనగా శ్వాసను దేహము లోపలనే నిలుపుట. అనగా ప్రాణశక్తి దేహములో స్థలింపజేయుట.

ఈ విధముగా దేహములో వాయు ఆధారముగా ప్రసరించు ప్రాణశక్తి, 101 నాడులలో, ప్రతి నాడినందు రెండున్నర ఘటికల (=ఒక గంట) చొప్పున, ప్రసరిస్తూ ఉంటుంది. ఈ ప్రసరణ తొట్టిలో నుంచి బకెట్లతో నీళ్ళు తోడు చక్రమువలె ఉండునని ప్రాచీనులు వ్రాసినారు. దేహమునందు మెమరీ యొక్క ప్రసరణను గడియారములోని ముల్లుతో పోలుస్తూ 20.12.1920, 23.12.1920, 24.12.1920 తేదిలలో మాస్టర్ గారు చెప్పినారు. ఈ ప్రక్రియలో 21,600 ఉచ్ఛ్వాస, నిశ్వాసములు ప్రతిదినము జరుగును.

ప్రాచీన గుప్త మార్గములలో, మంత్ర చైతన్యమును ప్రసరింపజేయగలిగినవారు, అసంకల్పిత శ్వాస ప్రక్రియా శబ్దమును "సో హం" అను అజపమంత్ర సాధనగా పేర్కొనినారు. ఈ ప్రక్రియలో ఒక దినములో జరుపబడు ప్రాణ ప్రసరణలను వివిధ శక్తులకు అర్పించెడివారు.
600 – గణపతికి, 6000 – స్వస్వరూప స్థితియైన బ్రహ్మమునకు, 6000 – విష్ణువుకు, 6000 – శివునకు, 1000 – బృహస్పతికి, 1000 – పరమాత్మకు, 1000 – ఆత్మకు, అర్పణము చేయవలెను. అనగా మానవ దేహమునందలి ప్రాణశక్తి దేహావసరములకు సంపూర్ణముగా వినియోగించెడివారు కాదు. తక్కువ ప్రాణశక్తితో దేహచలనమును సాధ్యము చేసికొనెడివారు. ఈ విధమైన శ్వాస నియంత్రణా ప్రక్రియ ప్రాణాయామములో కలదు.ఇది మాస్టర్ గారి యోగ విధానమునకు పూర్తిగా విరుద్ధము. ఈ యోగమార్గములో ప్రాణశక్తి సంపూర్ణముగా దేహములోనే ప్రసరింపవలెను. ఈ కారణముగనే, ప్రాణాయామము చేయరాదని చెప్పినారని నా భావన. అయితే ఇది, ఎంతో నిబద్ధతతో ప్రాణాయామము చేసేవారికేగాని, ఆరోగ్యము కొరకు బ్రీతింగ్ ఎక్సరసైజులు చేసే వారికి కాదు. పరిశీలించండి.

మాస్టర్ C.V.V. గారి యోగసాధన చేస్తూ ఇతర దేవతలను కూడా పూజించవచ్చునా, బీజాక్షరములు, ఓంకారము ఉచ్చరించవచ్చునా, గాయత్రి జపము చేయవచ్చునా అనే సందేహము అనేకమందిలో కలదు.

భారతదేశములో ప్రాచీనముగా మతములేదు. ఉన్నవి దర్శనములు మాత్రమే. మాస్టర్ గారికి పూర్వం, 16 దర్శనములు ప్రధానమయినవిగా పూర్వీకుల ద్వారా తెలుస్తూంది. అవి - 1. చార్వాక 2. బౌద్ధ 3. జైన 4. రామానుజ5. పూర్ణ ప్రజ్ఞ 6. నౌకులిస – పాశుపత 7. శైవ 8. ప్రత్యాభిజ్ఞ 9. రశేశ్వర 10. వైశేషిక లేదా ఔలుక్య11. అక్షపాద లేదా న్యాయ 12. జైమిన్య13. పాణిణ్య 14. సాంఖ్య 15. వేదాంత – శంకరాచార్య 16. పతంజలి యోగ. ఇవి అన్నీ వేరు వేరు సిద్ధాంతములు,ప్రక్రియలు కలిగినవి. జైమిన్య దర్శనభాగముగా ప్రచారములో గల కర్మలు (నిత్య, నైమిత్తిక మరియు కామ్య) ఆచరించు విధానములలో భాగమైన కొన్ని పూజాదికములను ఇతర దర్శనముల వారు ఆచరింపరు. దీని అర్థము ఒకటి మంచి ఒకటి చెడు అని కాక, వారు విశ్వసించిన సిద్ధాంతానుగుణముగా ఆచరణ ఉండేది.

మాస్టర్ C.V.V. గారి మార్గమును నూతన దర్శనముగా భావింపవలెను. ఇది యోగమార్గమయినప్పటికి, పతంజలి యోగమార్గమునకు, సృష్టివిధానములను శాసించుచున్న శక్తుల విధానములకు భిన్నమయినది. కనుకనే మాస్టర్ గారు ఇతర పద్ధతులు పాటించరాదని

చెప్పినారు. దేవతా శక్తులు లేవని కానీ, అవి సరియగునవి కావు అని కానీ మాస్టర్ గారు చెప్పలేదు, వ్రాయలేదు. వాటిని యీ మార్గమునకు అప్రస్తుతములుగా మాత్రమే చెప్పినారు. ఋషులు, మునులు, దేవతలు, దేవుళ్ళు, జాతకచక్ర ప్రభావముల ప్రస్తావన కూడా మాస్టర్ గారి రచనలలో కలదు.

ఏదైనా దేవతాశక్తిని పూజించుట అనగా, అట్టి శక్తి యెడల సంపూర్ణ విశ్వాసము, విధేయత, పర్యవసానముల యెడల అవగాహన కలిగి ఉండి ఆరాధించుట. అట్టి ప్రక్రియలలో ఒకటికి మించిన శక్తులను యే మార్గములోనూ ఆరాధించరు. ఉదాహరణకు, కోరికలకు సంబంధించిన లౌకిక ఉపాసనలు, ఉపనిషత్తులలోని వైదిక ఉపాసనలు వేరు వేరు. ఎవరి అవసరమును బట్టి వారు ఆచరించెదరుకానీ, అన్నీ ఒకేసారి ఎవరూ చేయరు, చేయలేరు. దీని అర్థము తాము చేయనిది మంచిది కాదని కాదు. ఆవాహన చేయబడు శక్తుల విధివిధానములు,పర్యవసానములు వేరు వేరు. అన్నీ కనుక కలిపితే నష్టము సాధకునికే.

గాయత్రి జపమునకు మాస్టర్ గారు అనుమతించినారని, 5.8.1914 నాటి వారి డైరీని ఉదహరించుట జరుగుచున్నది. ఆ నాటి డైరీ లో ఈ విధముగా వ్రాయబడి ఉన్నది. (స్వేచ్ఛానువాదము, చిత్రములో ఆంగ్లములో యథాతథముగా)

"గమనిక – శ్రావణము మరియు గాయత్రి జపము కారణముగా రేపు ఉదయము కోర్సు ఇచ్చుటలేదు"

"Note - Owing to sravanam and gayathri japam there is no course tomorrow morn."

మాస్టర్ గారి కుటుంబములోను, మీడియంల కుటుంబములలోనూ కొందరు సనాతన సంప్రదాయ పద్ధతులు పాటించేవారు. కుటుంబములలో మీడియంలు కాని వారి పద్ధతులు యధావిధిగా సాగేవి. 5.8.1914 శ్రావణ శుక్ల పౌర్ణమి. తమిళనాట గల ఉపకర్మ సంప్రదాయములో, శ్రావణ శుక్ల పౌర్ణమినాడు కామోకర్షీత జపం, మహాసంకల్పం, యజ్ఞోపవీతధారణం, కందరుషి తర్పణం అనే కార్యక్రమములు, పౌర్ణమి మరునాడు గాయత్రి జపము చేసెదరు. నాటి వారి ఆచార వ్యవహారములకు ఇబ్బంది లేని విధముగా మాస్టర్ గారు 6.8.1914 నాటి ఉదయము కోర్సు ఇవ్వనట్టుగా భావింపవచ్చు. మీడియంలు ఎవరూ ప్రత్యేకముగా,ఇతరులు ఆక్షేపించే విధముగా ఉండరాదని చెప్పినారు కదా.

మాస్టర్ C.V.V. గారి మార్గము యొక్క లక్ష్యము, అందలి సిద్ధాంతములు, యీ మార్గములో అనుసంధానము కలుగు శక్తి యొక్క విధివిధానములపై ***మాస్టర్ గారు స్వయముగా వ్రాసి ఉంచిన రచనలను పరిశీలించడము ద్వారా ఔత్సాహికులకు ఎవరికి వారికే అవగాహన కలిగి సందేహనివృత్తి కాగలదు.*** మాస్టర్ గారి స్వీయ రచనలే ప్రామాణికములు.



Aug 6th 14. Wed.

Standing posture.

Attended. 7 - 30 P.M.

All — To day asked to enquiry their experiences & doubtful to note who is in each places selected in Quarters house.

1 C.R. - fair. First Chance.

2 Ram. - do.

Rest - bad.

Second chance.

All except C.R. bad.

No seperation to C.R.S. + V.R.

Note - during to Pranayam & Gayathri japam there is no course tomorrow morn.

T.H. } Permitted to do all the
B.Sh. } Tamp asgmt. given during
C.V.V. } their absence.

139

MOST IMPORTANT

Most IMPORTANT – Final steps taken by Master and M.T.A.

1. In January 1921, Master's Etheric stood with Pure Memory & Prana mixed form. At this time, Master's physical did not have Kundalini, Etheric and Stability. Master's Etheric (As Gaseous form inside the body and as Etheric for outer cover) attempted to vibrate to Master's physical, radiating in 360º and tried 4 dead occurrences for testing whether physical stands or not. Due to Prana availability, physical is expected to withstand and recoup itself from decay happening to human bodies every day.

2. Result of the test was negative. Physical could not recoup from decay due to lack of inner pressure, and evaporation in the outer. By a different method, for that time, Master's physical was recouped temporarily. This test indicated that Earth was also not ready to recoup itself from the pressure of this line. M.T.A and Master recorded the reasons and continued working.

3. For the changed working, a period of 14 months was set. And this was mentioned as 'End Period'. Only part of the new working was revealed through Trans Medium C.Venkamma. Inspite of pressure from Her, M.T.A did not reveal some aspects and kept those as secret.

4. It was clear that Master's physical presence would be for 14 more months only. Reason for discarding the physical was its failure to recoup the earlier test pressure. Mediums could not grasp this. M.T.A recorded on 9.7.1921 as below
   ---
   "As the self system could not bear the outer pressure and finding its inability, the working is going on slowly. Hence is the delay in every thing."
   ---

5. MASTER MENTIONED IN HIS DIARY ON 6.12.1921 AS BELOW.

   "RE. SELF: AS PER THE ORIGINAL VIEW, TO PREPARE THE OTHER HOUSE IS GOING ON AND IT HAS NOT YET COMPLETED, AND HENCE IS THE DELAY."

   MASTER USED THE WORD 'HOUSE' FOR HUMAN BODY. THIS CAN BE EVIDENCED FROM MASTER'S NOTES ON 8.12.1921.

   AS PER THE PROGRAM MASTER LEFT THE PHYSICAL AFTER 14 MONTHS OF THE FIRST TEST.

   IN THESE 14 MONTHS, MASTER RECORDED THE HAPPENINGS PRIOR TO 1910 IN HIS NOTES, THEREBY LEAVING THE INFORMATION IN PHYSICAL WORLD.

   From this, we can understand that to continue the working, another human form in another womb was being built. Physical body was needed for Master and M.T.A. for experimentation of the results of this line.

All the above information is from Master's Diaries and Notes. Practitioners can read and confirm for themselves. Be clear on the below.

- Considering the advise of M.T.A that this is a line of True Knowledge, we shall NOT worship Master's physical form in tradition way. Master's figure is not important.

- Master's Name practice is only important.

- Master's Name practice will prepare ourselves to receive the benefits when the View reveals.

- Since M.T.A. mentioned that – *"THE FUTURE WORKING MORE COULD NOT BE TRACED EVEN BY ME"*, no one will be able to know the progress. M.T.A is the whole creation.

- Thoughts about progress of this line, coming to the practitioners could be due to Trick, to deflect them from development. This is the reason why Master advised all to improve WILL Power and THOUGHT power. With due respects, I think we shall not predict on the progress of this Line.

This Line is the Only way for Humanity. Have absolute faith this line. Understand the new creation theory.

అతి ముఖ్యమైన విషయములు

మాస్టర్ C.V.V మరియు M.T.A. చివరగా చేపట్టిన అతి ముఖ్య చర్యలు.

1. జనవరి 1921 లో మాస్టర్ గారి యాథరిక్ దేహము, ప్యూర్ మెమరీ మరియు అనంత ప్రాణశక్తి తో కలిసిన రూపముగా నిలచెను. ఆ సమయములో మాస్టర్ గారి భౌతిక దేహములో కుండలిని, యాథరిక్ మరియు స్టెబిలిటీ లేవు. మాస్టర్ గారి యాథరిక్ దేహము భౌతిక దేహముతో అనుసంధానము కొరకు ప్రయత్నించెను. ఈ ప్రక్రియలో ప్యూర్ మెమరీ 360° ప్రసరించుచూ, భౌతికములో నాలుగు పర్యాయములు మృత్యుస్థితి కల్పించి భౌతిక దేహము నిలుచునా అని ప్రయోగము సల్పిరి. ప్రయోగ లక్ష్యము - ప్రాణము లభ్యముగా ఉన్నందువలన భౌతిక దేహములో నిరంతము సంభవించు క్షీణత నిలువరించబడి దేహము పునఃచైతన్యమవవలెనని.

2. ప్రయోగము సఫలము కాలేదు. అంతర్లీనముగా తగినంత పీడనము లేకపోవుట చేత, బాహ్యస్థితి నిలువరింప లేకపోవుట చేత భౌతికము పునఃచైతన్యమవలేదని మాస్టర్ వ్రాసినారు. మరియొక విధముగా దేహమును తాత్కాలికముగా నిలిపినారని కూడా వ్రాసినారు. ఈ ప్రయోగము వలన, భౌతికము అనంత ప్రాణ శక్తితో పునఃచైతన్యమగుటకు భూమి స్థితి ఆశించిమేర చైతన్యమవలేదని వ్రాసినారు. ఇందులకు కారణములను నిర్ధారించి ప్రయోగమును కొనసాగించినారు.

3. మార్పు చేయబడిన ప్రక్రియకు 14 నెలల కాలమును నిర్దేశించుకొనినారు. దీనిని చివరి సమయముగా వ్రాసినారు. ట్రాన్స్ మీడియం అగు మాస్టర్ గారి భార్య శ్రీమతి వెంకమ్మాళ్ ఎంత వత్తిడి చేసిననూ ఈ నూతన ప్రక్రియ వివరములను ఆమెకు తెలియనివ్వలేదు. పాక్షికముగానే తెలిపినట్లు వ్రాసినారు. వివరములను రహస్యముగా ఉంచినారు.

4. పై విషయములను బట్టి మాస్టర్ గారు మరియొక 14 నెలలు మాత్రమే భౌతికములో ఉందురని ముందుగానే నిర్ధారణ చేసికొన్నట్లు తెలుస్తూంది. ఆ దేహమును వదిలివేయుటకు కారణము అది ప్రయోగమునకు తట్టుకొని పునఃచైతన్యమవలేక దెబ్బతినుటయే. కొందరు మీడియంలు ఇది అర్ధము చేసికొనలేకపోయినట్లున్నారు.
   9.7.1921 న M.T.A ఈ విధములా తెలిపినారు.
   "మాస్టర్ గారి దేహము వత్తిడిని తట్టుకొని పునఃచైతన్యమవలేకపోవుటవలన, యోగ ప్రక్రియ మందగించుచున్నది. ఇది అన్ని విషయములలోనూ ఆలస్యమగుటకు కారణమగుచున్నది."

5. 6.12.1921 న మాస్టర్ గారు తమ డైరీలో ఇలా వ్రాసినారు.
   "స్వవిషయము – మొదటగా అనుకొన్నట్లుగా మరియొక గృహ నిర్మాణము జరుగుచున్నది, ఇంకనూ పూర్తి అవలేదు. కాబట్టి ఆలస్యమవుతున్నది."
   గృహము అన్న మాటని మాస్టర్ గారు మానవ దేహమునకు గుర్తుగా అనేక చోట్ల ప్రస్తావించినారు. ఉదాహరణకు 8.12.1921 నాటి రచనలో చూడవచ్చు.
   ముందుగా నిర్దేశించుకొనినట్లుగా, మొదటి ప్రయోగ సమయము నుంచి 14 నెలల తరువాత మాస్టర్ గారు భౌతికమును వదిలివేసినారు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ఈ 14 నెలల కాలములోనే 1910 కి ముందు జరిగిన విషయములన్నింటిని మాస్టర్ గారు వ్రాసి ఉంచినారు. తద్వారా భౌతిక ప్రపంచములో ఆ సమాచారమును వదలి వెళ్లినారు.
పై విషయములను బట్టి, ప్రయోగములను కొనసాగించుట కొరకు, మాస్టర్ గారు మరియొక గర్భములో దేహనిర్మాణము కావించుకొని ఉండవచ్చు. మాస్టర్ గారి మరియు M.T.A ల ప్రయోగము కొరకు భౌతిక దేహము ఆవశ్యకము.

పైన చెప్పబడిన వన్నియు మాస్టర్ గారి డైరీ, నోట్స్ ల ఆధారముగా చెప్పబడినవి. సాధకులు వాటిని పరిశీలించి నిర్ధారణ చేసికొనగలరు. ప్రస్ఫుటముగా తెలిసే విషయములు ఏవనగా –

- ఈ మార్గమును నిజమైన జ్ఞాన మార్గముగా తెలిపినారు గాన, మాస్టర్ గారి రూపమును సనాతన సంప్రదాయ పద్ధతులలో ఆరాధింపరాదు. వారి రూపము ప్రధానము కాదు.
- మాస్టర్ గారి పేరు సాధన మాత్రమే చేయవలసినది.
- మాస్టర్ గారి పేరు సాధన వలన, యోగ ఫలము ప్రదర్శితమయే సమయములో దానిని పొందుటకు సాధకులు సంసిద్ధముగా ఉండగలుగుతారు.
- M.T.A, "భవిష్యత్తు లో జరుగు ప్రక్రియను గమనించుట, నాకు కూడా సాధ్యపడదు" అని చెప్పినారు గాన, వేరెవ్వరు ఈ యోగ మార్గ పురోగతిని తెలిసికొనలేరు. M.T.A, సమస్త సృష్టిక్రమమునకు ప్రతీక.
- యోగ పురోగతి, ఇంత అంత అని సాధకులు చెప్పుమాటలన్నియు, ట్రిక్ అనగా మోసగించే శక్తి ప్రభావములే. ఇది సాధకుని అభివృద్ధిని నిరోధించుట కొరకే. అందువలననే మాస్టర్ గారు, అందరూ విల్ పవర్, థాట్ పవర్ పెంచుకోవలేనని తెలిపినారు. కావున, ఈ యోగ పురోగతి గురించి వ్యాఖ్యానింపరాదు.

మానవాళికి ఇంతకన్నా మరో మార్గములేదు. అచంచల విశ్వాసముతో నూతన సృష్టి విధానమును అర్థము చేసుకొనే ప్రయత్నమూ చేస్తూ సాధనతో ఎవరిని వారే బాగుపరచుకొనవలెను.

TEST ON Mr. V. PRABHAKARA SASTRY

The one most important document which makes us understand this Line better, is the Test Report of Sri Veturi Prabhakara Sastry (VPS) Medium no: 330.

As many of us know, VPS went to Master CVV for relief from his illness. When he went to Master, Master asked Sri C.Radhakrishna Pillai,(CR) Medium no: 26, to take test of VPS. VPS sat before CR and CR dictated the Test Report. At the request of VPS, a copy was given to him. Below is the test report.

By C.R. 23-6-1916 9.17 AM
Boring No. 2. Breathing No. 31. From 11.9.13. By Planet Sukra in its Rey during its breathing 41.

The figure appears in own natural color and with a little healthy constitution in erect sitting posture with smiling face. His pineal gland is greenish and is marked by 2 diagonally passing yellow lines. It is often suppressed by a strong vapor emanating from Hithu portion with green mixed yellow tint and rose border with such a force as to cause sudden shaking to the penial gland and this occurs occasionally. A Rainbow colored light with a candle flame like light in the middle which is internally pierced by white sparks which emanate upwards to come from his Para Nirvanic center. His Hithu is not yet formed. His whole skeleton is not yet condensed and is yet white in color and flexible.

Two sets of wasted nerves of sympathetic chains with fever Ganglia at the neck portion unevenly distributed and the whole spinal with such growths as to appear to be temporarily wasted from natural condition. The Ganglia at mental and astral are also very unevenly distributed and very small in size. The chief center of the nervous system at the Medulla has some of its Epithelial cells at the Motor Generating Centre, by the radiation of the above mentioned vapour from Hithu, has semi-paralyzed and displaced from their original position. Hence it has lost all its sensory and motor control over the whole body, which has more of sensory portion in actual work than of motor by the above wastage and has become very sensible to all kinds of vibrations and when affected by any sort of mental anxiety of thought working, it upsets the whole system causing a melting at the chief nervous center which causes a shaking throughout the main system producing temporary giddiness, semi-unconscious state, fear and failure of auditory and optic nerves and he losses all control of thought and becomes as if a new man. During such hours which continues for a short period only but occurs very often. It makes him unfit for any work and even for taking his meals and thus a feeling apprehension pre-fails and he thinks his life is a burden and is in a position not knowing how to acts By this nervous debility, heaviness at chest, and hard breathing, improper circulation and hence weakness and indigestion even in ordinary meals caused. By the failure of motor nerves on the muscular walls of the stomach, bile is produced in large quantity and constipation is caused.

Urine too will be uneven in quantity and number varying from a larger number even to less than minimum.

This effect will also cause pain and swelling in the seed nerves also causing much, anxiety and unbearable condition.

The interior of his spinal Column is filled with yellow tinged semi liquid mucus.

This soul is an ordinary type of the first sort and has passed 1731 births and is in the ladder of acquiring Gnana with Bhakti and though studied much in this birth and able to argue in bits in Philosophy, he has no practical knowledge of any theories nor does he like to go in for any. He was a prey to his present disease for the last 3 years which has grown up very gradually, and he was seeking relief for his complaint at this stage being informed of the existence and curative power of this society, he was advised to seek help here which only can give him remedy and with this idea he was brought up here. From this first idea the second thought extended that after being relieved from his ailments and seeing the result to request afterwards if there is any way for salvation. With this idea, he joined the society and if he finds any relief even minutely, he will work with faith and will follow instructions.

The astral is obedient and promises to obey commands. About 1/8 horse power is less at present, to horse power and the rate of vibrations is 50 per minute. Temperature of the body under normal condition is 98.6. Corresponding chillness is 79.

He must be advised to continue practice for one month as per Master's personal instructions and after seeing the result to get advice either to continue practice or to undergo treatment. Let him be advised after he reaches his place to use Conjee prepared with rice, and green gram mixed with milk and sugar after taking early bath before 6 A..M and then to commence practice.

At evenings if he finds it convenient to bathe, let him bathe and do the practice. Let him try to avoid coffee and substitute Roa conjee or any other drink for tiffin.

Let him take more quantity of ghee & curd and milk food at night. About vegetables and other diets, let him adhere according to his desire and taste.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి (VPS) గారి పోస్ట్ రిపోర్ట్

మాస్టర్ CVV గారి యోగవిధానము యొక్క స్థాయిని కొంతైనా అవగాహన చేసికొనుటకు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి (మీడియం నెం.330) గారి పోస్ట్ రిపోర్ట్ కొంత ఉపయోగపడుతుంది.

అనారోగ్య కారణముగా ఉపశమనము కొరకు శ్రీ శాస్త్రిగారు మాస్టర్ గారి వద్దకు వెళ్ళినారను విషయము తెలిసినదే. ఆ సమయములో మాస్టర్ గారు శ్రీ C. రాధాకృష్ణ పిళ్లై (CR మీడియం నెం.26) గారిని, శాస్త్రి గారి పోస్ట్ తీయమని చెప్పగా వారు శాస్త్రి గారి ఎదురుగా కూర్చొని వారు దర్శించిన విషయములను రిపోర్ట్ గా మాస్టర్ గారికి ఇచ్చినారు. ఆంగ్లములోని ఆ రిపోర్ట్ యొక్క స్వేచ్ఛానువాదము గమనింపగలరు.

23.6.1916 ఉ. 9:17

బోరింగ్ నెం.2 బ్రీథింగ్ నెం. 31. 11.9.13 నుంచి శుక్రగ్రహ ప్రభావములో, 41 వ బ్రీథింగ్ నందు

రూపము సహజసిద్ధమైన రంగులో, ఒకింత ఆరోగ్యవంతమైన నిర్మాణమునే కలిగి నిటారుగా కూర్చొని, మందహాస వదనముతో ఉన్నది. వీరి పినియల్ గ్రంధి ఆకుపచ్చ రంగులో ఉండి, పసుపుపచ్చ రంగులో వికర్షముగా రెండు గీతలు కలిగి ఉన్నది. ఆకుపచ్చ, పసుపుపచ్చ మిశ్రమ రంగులో ఉండి, అంచులలో గులాబీ రంగు గల ఆవిరి మాదిరి పదార్థము హితు ప్రదేశమునుంచి వెలువడుచూ, పీనియల్ గ్రంధికి తరచుగా వత్తిడి కలిగించుటచేత, ఆ గ్రంధి కంపించుచున్నది. పరనిర్వాణిక్ కేంద్ర స్థానము నుంచి, మధ్యలో తెల్లని మెరుపులవలే చీలికలు కలిగించుచున్నట్లుగా, కొవ్వొత్తి మంట వలె ఉండి, ఇంద్రధనస్సు వంటి కాంతి పైకి పైకి ప్రసరిస్తూ ఉన్నది. హితు ఇంకనూ యేర్పడలేదు. అస్తిపంజరం ఇంకనూ చిక్కపడలేదు, తెల్లని రంగులోనే ఉన్నది, వంపుదల లక్షణము కలిగి ఉన్నది.

మెడ భాగములోని రెండు నరముల సమూహములలో మెడ నుంచి వెన్నుపూస చివరి వరకు ఉండు సింపథిటిక్ చైన్స్ లో గాంగ్లియాలు (నరములపై ఉండు ఉబ్బిన ప్రదేశము) తాత్కాలికముగా ఉపయోగపడని విధముగా వెన్నుపూస అంతటా ఉన్నవి. మెంటల్ మరియు ఆస్ట్రల్ స్థానములలో కూడా అట్టి గాంగ్లియాలు చిన్నవిగా కలవు. హితు స్థానము నుంచి వెలువడుచున్న ఆవిరి ప్రభావము వలన, మెదడు నందలి మెడుల్లాలో దేహవ్యవస్థలను యాంత్రికముగా నియంత్రించు స్థానములోని బాహ్యాపార కణములు (ఎపిథెలియల్ సెల్స్) సరిగా పనిచేయు స్థితిని కోల్పోయి వాటి స్వస్థానమునుంచి ప్రక్కలకి జరిగినవి. దరిమిలా, దేహ యాంత్రిక వ్యవస్థను నిర్దేశించే ప్రక్రియలలోని సిగ్నల్ వ్యవస్థ సరిగా పనిచేయక, మానసిక ఆందోళన కలిగించు ఆలోచనా ప్రక్రియల చేత ప్రభావితమై దేహమంతటికి కేంద్రముగా పనిచేయు నాడీ వ్యవస్థను అస్థిరమయి, తాత్కాలికముగా మగతనూ, స్పృహలో ఉన్నట్లు లేనట్లు తెలియని స్థితిని కలిగించుటచేత భయోత్పాతము కలిగి చూపును, వినికిడి శక్తిని కోల్పోతూ, ఆలోచన మీద అదుపులేక కొత్త మనిషి వలె ప్రవర్తించుట జరుగుచున్నది. ఈ పరిస్థితి కొద్దిసేపు మాత్రమే ఉంటున్నప్పటికీ, తరచుగా జరుగుచున్నది. యేదైనా పని చేయుటకే కాక ఆహారము తీసికొనుటకు కూడా అశక్తుని చేయుచున్నది. ఇట్టి స్థితిలో జీవితం ఒక భారముగా తోచుచూ, దిక్కుతోచని స్థితి కలుగుచున్నది. ఇట్టి నరముల రుగ్మత వలన, గుండెలో బరువు, ఊపిరి అందక పోవుట కలిగి సాధారణ ఆహారమునకు కూడా అజీర్తి కలిగి బలహీనత యేర్పడుచున్నది. ఉదర భాగములోని కండరములలో యాంత్రిక ప్రక్రియలలో విఫలత వలన పైత్యరసం ఎక్కువగా ఉండి, మలబద్దకం ఏర్పడుచున్నది.

మూత్రము కూడా అసంబద్ద పరిమాణములో ఒకసారి ఎక్కువ మోతాదులో, మరోసారి అతి తక్కువగానూ ఉంటున్నది. దీనివలన అంతర్గతముగా ప్రసరణలో మర్మాంగ స్థానములలోని నరములలో ఒత్తిడి ఏర్పడి విపరీతమైన నొప్పి, ఆందోళన కలుగుచూ బాధ భరించలేనంతగా ఉంటున్నది.
వెన్నుపూస అంతా పసుపుపచ్చని ద్రవముగాని ఘనముగాని పదార్ధముతో నిండి ఉన్నది.

ఈ జీవుడు సాధారణమైన మరియు మొదటి విధానమునకు చెందినది. 1731 జన్మలు పూర్తి చేసికొని భక్తి మార్గముతో జ్ఞానమును పొందు స్థితిలో ఉన్నది. ఈ జన్మలో బాగా చదువుకొని ఉన్న కారణముగా కొంత తత్వ విచారణ చేయగలిగినప్పటికీ, వాటి గురించిన అనుభవపూర్వక జ్ఞానము పొందలేదు, పొందవలననే ఆలోచన కూడా లేదు. మూడు సంవత్సరములుగా ఈ అనారోగ్యము పెరుగుతూ వచ్చిన కారణముగా బాధపడుచూ, ఈ సొసైటి యొక్క నివారణా శక్తి తెలిసికొని ఇది ఒకటే మార్గమని ఇవ్వబడిన సలహా మేరకు ఉపశమనము కొరకు వచ్చెను. స్వస్థత చేకూరినచో మోక్షమునకు దారి అడుగవలెనను కోరిక కలిగి ఉండేను. ఇట్టి ఆలోచనతో ఈ సొసైటిలో చేరెను. యే కొద్ది ఉపశమనము కలిగిననూ, నిబద్దతతో, ఆజ్ఞాబద్ధముగా పనిచేయగలుగును.

ఆస్ట్రల్ సౌమ్యత కలిగి, ఆదేశములను అందుకొను లక్షణము కలిగి ఉన్నది. ప్రస్తుతము 1 కి 1/8 హార్స్ పవర్ శక్తి తక్కువగా ఉన్నది. నిమిషమునకు 50 స్పందనలను చూపుచున్నది. సాధారణ దేహ ఉష్ణోగ్రత 98.6 మరియు సంబంధిత శీతలత 79. మాస్టర్ గారు వ్యక్తిగతముగా ఇచ్చిన సూచనల ప్రకారము నెలరోజులపాటు సాధన చేసిన తరువాత ఫలితమును బట్టి సాధన కొనసాగించవలెనో లేక ఇతర వైద్యము చేయించుకొనవలెనో సూచన తీసికొనవలెను. తన ప్రదేశమునకు వెళ్ళిన తరువాత ఉదయము ఆరు గంటలకు పూర్వమే స్నానము చేసి, బియ్యముతో చేసిన గంజి, పాలు పంచదార కలిపిన పెసలు తీసికొని సాధన ప్రారంభింపవలెను.

సాయంకాలములందు అనుకూలముగా ఉన్నచో స్నానము చేసి సాధన చేసికోవచ్చు. కాఫి పదలివేసి రాగి జావ కానీ ఇతర ద్రవపదార్ధములు కానీ తీసికొనవలెను.

రాత్రి సమయములో నెయ్యి, పెరుగు, పాలతో చేసిన ఆహారము ఎక్కువ గా తీసికోవలెను. కూరగాయలు మొదలగు వాటిలో నచ్చినవి తీసికొనవచ్చు.

TREATMENT PROCESS

As part of development process of the mediums, Master CVV allowed some of the mediums to treat others. For this purpose, elaborate instructions were given. On 19.11.1915, 20.11.1915 and several other dates detailed process of treatment was described.

Some aspects of treatment process are –

- To note the Breathing number of the operator first
- Then take the Breathing number of the patient and the date of its beginning
- No remuneration shall be taken
- For sure relief it is necessary that the operator and patient both are sympathetic and the operator is not weak.
- Operator must examine patient's system with sight and details about the soul shall not be revealed to anyone.
- In some cases, Astral consent of the patient to be obtained.
- Treatments could fail as well.

Please go through the diaries for understanding the treatment process in this line. Master CVV's practice methods are very structured and reasons for success and failure are recorded in detail.

Many practitioners say, that they will pray to Master and patient will be cured. Not sure whether they follow treatment process as instructed by Master is followed or not. When Master was in physical, treatments were done under His watch. Now it is not possible. Randomly due to an individual's spiritual development, patients sometimes may get cure. Unless the process suggested by Master is followed, we cannot say cure is due to this line activity. Healing process is not new in evolution.

Even Master mentioned in Pillar test that it was not his promise to cure diseases of everyone. If anyone says that they will cure patients as per this line, it shall not be blindly believed. Practitioners shall be aware of treatment process in this line.

చికిత్సా విధానము

మీడియం లను అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగముగా కొంతమంది మీడియం లకు ఇతరుల రోగములను చికిత్స చేయుటకు మాస్టర్ సి.వి.వి గారు అనుమతి ఇచ్చినారు. 19.11.1915, 20.11.1915 మఱియు ఇతర తేదీలలో చికిత్సా విధానము గురించి మాస్టర్ సి.వి.వి. గారు నిర్దిష్టమయిన ఆదేశములను ఇచ్చినారు. అట్టి వాటిలో కొన్ని ఈ విధముగా వున్నవి.

- చికిత్స చేయు వారు (ఆపరేటర్ అని పిలచినారు) తమ బ్రీతింగ్ నెంబరు ముందుగా తెలిసికొనవలెను.
- తరువాత రోగి యొక్క బ్రీతింగ్ నెంబరు, అది ప్రారంభమయిన తేది తెలిసికొనవలెను
- ఎటువంటి ప్రతిఫలము తీసికొనరాదు
- చికిత్స సఫలమగుటకు, ఆపరేటర్ మరియు రోగి చికిత్సనందు నమ్మకము కలిగిన వారి ఉండవలెను. ఆపరేటర్ బలహీనుడు కారాదు.
- ఆపరేటర్, రోగి యొక్క దేహ ప్రకృతిని పూర్తిగా తన దృష్టి ద్వారా పరీక్షించవలెను. ఆ సందర్భముగా రోగి యొక్క సోల్ గురించి తెలిసికొన్న విషయములను రహస్యముగా ఉంచవలెను.
- కొన్ని పరిస్థితులలో చికిత్సకు ముందు, రోగి యొక్క ఆస్ట్రల్ అనుమతి తప్పనిసరి.
- చికిత్స కొన్ని సందర్భములలో విఫలమవవచ్చును

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

చికిత్సా విధానమును గురించి మాస్టర్ గారి డైరీ పరిశీలించండి. మాస్టర్ గారి మార్గములో, అన్ని విషయములు క్రమపద్ధతిలో జరుపబడుచూ, సఫలమునకు లేదా వైఫల్యములకు కారణములు నమోదు చేయవలసి వున్నది.

కొంత మంది సాధకులు, రోగులకు మాస్టర్ గారికి నమస్కారం చేసికొనండి తగ్గిపోతుంది అని చెప్పడము కలదు. వారు మాస్టర్ గారు చెప్పిన పద్ధతి ప్రకారము చేయుచున్నారో లేదో తెలియదు. ఆ విధముగా పాటించుచున్నటుల ఎప్పుడూ వినలేదు. మాస్టర్ గారు భౌతికములో ఉన్న సమయములో, ట్రీట్మెంట్ వారి పర్యవేక్షణలో జరిగినది. నేడు అది సంభవము కాదు. చికిత్స చేయు వారి ఔన్నత్యము వలన రోగులకు స్వస్థత చేకూరుట సృష్టిలో ఎప్పటినించో కలదు కానీ, చికిత్స ప్రక్రియ మాస్టర్ గారు చెప్పిన విధానము ప్రకారము లేనంతవరకు, చికిత్స ప్రభావము ఈ మార్గము ప్రకారము జరిగినదని చెప్పలేము.

అందరికి రోగాలు నయంచేస్తానని తామే చెప్పలేదని మాస్టర్ గారు పిల్లర్ టెస్ట్ నందు తెలిపినారు. తెలిసో తెలియకో మేము ఈ మార్గములో చికిత్స చేసి రోగాలు నయం చేస్తామని ఎవరైనా చెప్పినట్లయితే, గ్రడ్డిగా నమ్మరాదు. సాధకులు మాస్టర్ గారు చెప్పిన విధానము గురించి అవగాహన కలిగివుండవలెను.

20.11.1915 Page 31

Dec 20° 16. Sat.

The General advice for Treatment:

1. Only the selected mediums are empowered to treat the diseases.
2. It is permitted to treat for the present the diseases caused by Bro. No 1 to 10 and 26 to 30.
3. The operator will have to note at first his own Breathing No at the Commencement and should treat the cases that falls within his Bro. No.

20.11.1915 Page 32

6. a. If the operator and the patient are sympathetic the effect is sure.
   b. If the patient is unsympathetic the delay in cure will ensue.
   c. If the operator is weak and the patient is unsympathetic the result is nil.

20.11.1915 Page 34

16 Remuneration of any kind or no account should be accepted. If offered voluntarily the fact should be reported to the Master.

1921 NOTES

Certain notes by Master CVV in His diary in 1921 hint us the progress of working of this line.

1.4.1921

The Reaching day could be known to all by sudden action and change to the Earth. The time could not be fixed by the present state. This may take at least 14 months. This being the ending period the worst kind of temperament will be shown. Many will be in this test. Yourself and C.V. is an example to it. This is a symbol of high working speed. It has not placed you in such a state to keep S.S. with you. The level acted in him will not go in vain.

Only on the Reaching moment the body will be as promised and not before that.

20.6.1921

The future working more could not be traced even by me. The View must reveal by its own action. It is still trying how to act from center to radiate on all sides to the Self figure. 'One' should see the 'One'.

20.11.1921

As there are some works to be finished re-Earth body and after that finish only, the Reaching should be given. If not, some collapse will cause the human forms as well as the Earth. Already may have shown. There are many secrets which could not be revealed to the public.

We need not satisfy by sounds but to show in action as a living proof.

6.12.1921

"Re. Self: As per the original view, to prepare the other House is going on and it has not yet completed, and hence is the delay."

We need to understand that all the practice done by mediums in Master CVV's physical presence is for the 'Development of Physical Master CVV' and the for the changes in cosmos. For this purpose, mediums needed to have attained certain spiritual height. Master CVV and M.T.A. developed the mediums person by person, as needed for this purpose.

Practice for Development of Physical Master was complete. Unless the result appears in Master CVV's body it will not appear in any other person. As Master discarded the physical since it was damaged as mentioned on 9.7.1921, whichever other body He might have taken will attain physical immortality first in the creation. At that time, evidence and guidance will come for the rest of the humanity.

Unfortunately, some mediums who joined in 1920 propagated this line and appear to have suggested their followers to practice the courses, regulations etc. This is clear violation of Master CVV's and M.T.A's instructions.

There is no use in practicing all those courses and regulations. Nothing will happen to anyone. Since Master CVV advised the very late joiners of this line, in 1922, to practice only Master CVV's name, only that can benefit us today, giving spiritual development.

Even for practicing Master CVV's name, we shall attempt to have higher purity of thought in all aspects of life.

Please see what M.T.A told mediums idiomatically on 24.8.1911 while pointing out their deficiencies.

"..you all should wash you're your feet in the blood of your heart and then only you can develop the building process"

Such is the kind of self improvement we all need to aim at while practicing.

As there are any number of misguiding people, always please ask for reference in Master CVV's Own Diaries or Notes.

1921 నోట్స్

1921 లొ మాస్టర్ సి.వి.వి గారు డైరీలో వ్రాసిన కొన్ని ముఖ్యమైన విషయములు ఈ యోగాభివృద్ధి గురించి తెలియచేస్తాయి

1.4.1921

ఫలించే రోజు ఆకస్మికముగా భూమిపై మార్పులు జరుగుటద్వారా అందరకు తెలియును. ఇప్పటి స్థితిలో ఆ సమయమును నిర్ణయించుట కుదరదు. కనీసం 14 నెలల సమయము పట్టవచ్చును. ఇది చివరి దశ అగుటవలన విపరీత ప్రవర్తనలు కనిపించును. అనేకమందికి ఈ పరీక్ష ఎదురగును. నీవు, సి.వి దీనికి ఒక ఉదాహరణ. చర్య వేగముగా జరుగుతున్నదనుటకు ఇది నిదర్శనం. ఇది సుందరంను నీతో కలిసి ఉండుటకు అవకాశము కల్పింపలేదు. అతనిలో పనిచేసిన స్థితి వృధా అవదు.
ఫలించే సమయములో మాత్రమే దేహములో అనుకున్న విధముగా అగును. ముందుగా అది జరుగదు.

20.6.1921

భవిష్యత్తులొ జరుగు చర్యను గమనించుట నాకు కూడా సాధ్యపడదు. వ్యూ తన చర్యల ద్వారా వ్యక్తమగును. అది మాస్టర్ దేహములో కేంద్రము నుండి అన్నివైపులకు ప్రసరించుటకు ప్రయత్నించుచున్నది.

20.11.1921

ఇంకను భూమికి సంబంధించి కొన్ని పనులు పూర్తి కావలసి ఉన్నందున, అవి పూర్తి అయిన తరువాత మాత్రమే రీచింగ్ జరుగవలెను. ఆ విధముగా కాని పక్షంలో మానవులకు, భూమికి ప్రమాదము జరుగవచ్చును. కొంత ఇప్పటికే జరిగి ఉండవచ్చు. అనేకమైన రహస్య విషయములు సామాన్యులకు తెలుపరాదు.
శబ్దములచే సంతృప్తి పొందనవసరములేదు. ఫలితములు అందరకు తెలిసే విధముగా ప్రక్రియ జరుగవలెను.

6.12.1921

స్వవిషయము: మొదట అనుకున్న విధముగా, వేరొక దేహనిర్మాణము జరుచున్నది, అది ఇంకనూ పూర్తి అవలేదు. అదే ఆలస్యమునకు కారణము.

సాధకులు గమనింపవలసినదేమంటే, మీడియంల సాధన మాస్టర్ సి.వి.వి. గారి దేహములో జరిగిన ప్రయోగములు, అభివృద్ధి మరియు సృష్టినందలి మార్పుల కొరకు మాత్రమే. అందులకు మీడియంలు తగిన ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగినవారై ఉండవలెను. అవసరమైన విధముగా మాస్టర్ సి.వి.వి మరియు యం.టి.ఏ., ఏ మీడియంనకు ఏమి అవసరమో అట్టి సాధనా కార్యక్రమును, అభివృద్ధిని ఇచ్చినారు.
మాస్టర్ గారి దేహములో మార్పుల కొరకు చేసిన సాధన పూర్తి అయినదని మాస్టర్ వ్రాసినారు. దాని ఫలితము మాస్టర్ గారి దేహములో ప్రదర్శితమయిన తరువాయి మాత్రమే ఇతరులకు అది సంభవమగును. మాస్టర్ గారు డైరీ తేది 9.7.1921 లొ తమ దేహము ప్రయోగము వలన దెబ్బతిన్నదని వ్రాసినారు. అందువలననే ఆలస్యము జరుగుచున్నదని వ్రాసినారు. అందువలన వారు తీసుకొనేడి ఇతర దేహములో యోగ ప్రభావము సృష్టిలో ప్రధమముగా ప్రదర్శితమగును. ఆ సమయముననే మానవులకు అవసరమగు దిశానిర్దేశము కలుగజేయబడును, విశ్వాసము కలుగును. జాగృతావస్థ భౌతికదేహములకు మాత్రమేనని మాస్టర్ చెప్పినారు గాన, యోగ ఫలితము కొరకు, మాస్టర్ గారు భౌతికములో ఉండవలెను.

దురదృష్టవశాత్తు, 1919, 1920 లలొ చేరిన కొందరు మీడియంలు ఈ మార్గమునకు ప్రచారము కల్పించి, వారి అనుచరులను కోర్సులు, రేగులేషన్లు సాధన చేయమని చెప్పినట్లున్నారు. ఇది మాస్టర్ సి.వి.వి. గారి ఆదేశములకు విరుద్ధమే. అట్టి సాధనవలన ఉపయోగమేమీ ఉండదు. మాస్టర్ గారు చివరగా 1922 లొ చేరిన వారికి, మాస్టర్ గారి పేరు మాత్రమే సాధన చేయమని డైరీలొ వ్రాసినారుగాన, అట్టి సాధన మాత్రమే మనకు ఆధ్యాత్మిక అభివృద్ధిని కలుగజేయగలదు.

సాధనతో పాటు, ఉన్నతమైన ఉదాత్తమైన మనోప్రవృత్తిని కలిగి ఉండుటకు అందరమూ నిరంతరము ప్రయత్నించాలి. 24.8.1911 న ఏం.టి.ఏ., మీడియంలలో గల లోపాలను దిద్దుకోనడానికి, ఇలా చెప్పినారు.
"..మీ గుండెల్లోని రక్తంతో మీ పాదాలను శుభ్రపరచుకొని చేసే సాధనతో మాత్రమే మీరు అభివృద్ధిని పొందగలరు."

అంతటి నిబద్ధత, క్రమశిక్షణ గల వారి సాధనకు మాత్రమే ఫలితము.

మాస్టర్ గారి యోగమార్గము గురించి పలువిధములుగా చెప్పేవారిని, వారి రచనలను గ్రడ్డిగా నమ్మరాదు. ప్రతి విషయమును మాస్టర్ సి.వి.వి గారి డైరీలు, నోట్స్ లతో సరిచూచుకోనవలెను.

LINKS

The mechanical working in this line was explained by MTA. Below extract will be useful in understanding what exactly happened when a medium was praying for development of his system.

3-2-1912

"Such links are newly attached for the guidance of New formations:-

Physical	12 Links
Astral	7 Links
Mental	10 Links
Buddhic	1 Link
Nirvanic	8 Links
P.Nirvanic	8 Links
Mahapara Nirvanic	2 Links
One aid	1 Links

How these links work in different parts of the physical was also detailed. 'One Aid' refers to the Reservoir Force at the disposal of this line given by 'One Point'. It was mentioned that 'One aid follows with each link reputation'. Depending on the working of a link in a medium, additional support from 'One aid' link was provided.

5-2-1912

"For each plane the creation of new links are going on adjusting until the reach of the Building process. In such form with low degree of the physical body, and with the aid of internal function it extracts all impurities by and by until it finished the Building process. With the effect of this process the attachments have to begin to drive out such unequal Diversions. So, men may feel such adjustments when it needs for proposals. Then we see the expansion of the body with Higher Development."

We need to be clear that all these workings were given to mediums who were given additional spiritual height by MTA for the 'Development of physical master'.

లింక్స్

సాధన సమయములో మీడియం లలో జరుగు యాంత్రిక చర్యలను యం.టి.ఏ. వివరించినారు. మీడియం తన దేహ ప్రకృతిని స్వస్థత పరచి ఉద్ధరింపమని ప్రార్థించినపుడు జరుగు చర్యను ఈ క్రింద ఇవ్వబడిన నోట్స్ భాగము కొంత తెలియజేస్తుంది.

3-2-1912

"నూతన నిర్మాణము కొరకు కొత్తగా ఈ లింకులను యేర్పరచడమైనది.

ఫిసికల్	12 లింక్స్
ఆస్ట్రల్	7 లింక్స్
మెంటల్	10 లింక్స్
బుద్ధిక్	1 లింక్
నిర్వాణిక్	8 లింక్స్
పరనిర్వాణిక్	8 లింక్స్
మహాపర నిర్వాణిక్	2 లింక్స్
వన్ ఎయిడ్	1 లింక్

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ఈ లింక్స్ దేహములో ఏయే భాగములలో ఏవిధముగా పనిచేయునో కూడా కొంత వివరించినారు. 'వన్ ఎయిడ్' అనేది, ఈ మార్గముకొరకు వన్ పాయింట్ చే ఏర్పరచబడిన ఒక శక్తిని తెలియజేస్తుంది. మీడియంలలో ఒక్కో లింక్ యొక్క పని విధానమును బట్టి తదనుగుణంగా వారికి ఈ శక్తి ఇవ్వబడినట్లు తెలుస్తూంది.

5-2-1912 నాడు యం.టి.ఏ. ఈ లింకుల పని విధానమును తెలియజేస్తూ, నిర్మాణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకూ, తక్కువ స్థాయిలో ఉన్న దేహములలో గల అసమానతలను, వారిలో కూడుకున్న మలినములను వీటి ద్వారా తొలగించడం జరుగునని వ్రాసినారు. అట్టి ప్రక్రియ జరుగునప్పుడు దేహములొ కలుగు సంచలనములు మీడియంలు గమనించగలరని చెప్పినారు. ఆ విధముగా ఉన్నతమైన అభివృద్ధి కలుగునని వ్రాసినారు.

మాస్టర్ గారు వ్రాసిన విషయములన్నియు మీడియంలను ఉద్దేశించినవే. మీడియంల అభివృద్ధి వలన వారు తమ యోగ సాధన ద్వారా సృష్టిలోనూ, మాస్టర్ గారి దేహములోనూ జరుగు అభివృద్ధికి దోహదపడినారు.

JARGON

Definitions give by Master CVV for some of the jargon in this Yoga line are thus. Below texts are quotes as is in English and a free translation provided in telugu below.

COSMAS (10.1.1921)

"Cosmas means the cause for whole creation, including the Memorandum and by it formed Earth and Human forms."

EARTH OR COSMIC MEMORANDUM (10.1.1921 & 24.8.1921)

"Earth Memorandum means that which is formed in side ways to equator that is Zodiac belt, 12 Houses."
"Cosmic Memorandum – Zodiac belt."

WORLD MEMORANDUM (24.8.1921)

"World Memorandum – Top to bottom to the Earth is formed and it has greater Capacity than the Cosmic Memorandum."

WORLD PITUITARY / WORLD MEMORY (24.8.1921, 5.12.1918)

"Two quills are formed from the world Memorandum towards the Earth Poles bottom side and at that point a Pituitary is formed within the quills. It is called the World Pituitary and it is a World Memory also."
"The World Pituitary is divided into 13 and it is described by our line only and it is not described by any."

PILLAR
"These 13 names are acted in keeping the Globe on a Pillar. This stood up Pillar is called the World Pituitary"
"This pillar acts in all sides conscience and all sides radiating (as Pituitary)."

RANDUM (6.6.1921)

"There are two kinds of works as 'Randum' and as Memorandum. 'Randum' could apply to the Earth, Human form and to the Zodiac belt."

"To form a figure in Rupa Principle, that which is in store many parts in prepared form is called Randum.

DUST (6.6.1921)

"A state between these two is called 'Dust'."

In preceding sentences Master discussed about Randum and Memorandum. Hence these can be understood as the two referred.

MAN MEMORANDUM STAGES (9.1.1921)

"Then the SS Stability began to bore ten times rotation of the 12 Houses. By this he is able to reach the cause of the Memorandum i.e. 12 Houses formation cause. By this the pure memory and the cause for forming Memorandum was known. Now he is in a stage known as –

1. Physical Memorandum
2. Moulding Memorandum

3. Birth Memorandum.

SPECIFIC

This is a very familiar word, which was translated by many practitioners in whichever way they wanted.

The meaning of this word was written by Master C.V.V in Planetary Leading Notes dt. 16.10.1918 at 5-15 p.m. as below.

"Specific means. Having no centre but acting as centre grade giving part is called specific."

While reading Master C.V.V's original literature this definition to be remembered in context.

సాంకేతిక పదములు
మాస్టర్ సి.వి.వి గారు వ్రాసిన నిర్వచనములు క్రొన్ని ఈ విధముగా కలవు. ఇంగ్లీష్ లో యధాతధముగానూ, తెలుగులోనిది స్వేచ్ఛానువాదముగా గమనింపగలరు.

కాస్మాస్ (10.1.1921)
కాస్మాస్ అనగా మెమొరాండం మరియు దానిచే నిర్మింపబడిన భూమి మరియు మానవ రూపములతో సహా సమస్త సృష్టికి కారణమయిన స్థితి.

భూమి / కాస్మిక్ మెమొరాండం (10.1.1921, 24.8.1921)
భూ మెమొరాండం అనగా భూమధ్యరేఖకు సమాంతరముగా ఏర్పడి ఉన్న 12 గృహములతో కూడిన రాశి మండలము. కాస్మిక్ మెమొరాండం అనగా కూడా రాశి మండలమే.

వరల్డ్ మెమొరాండం (24.8.1921)
భూమి పై నుంచి క్రిందవరకు నిట్టనిలువుగా ఆవరించుకొని ఉన్న పరిధి. ఇది కాస్మిక్ మెమొరాండం కంటే శక్తివంతమైనది.

వరల్డ్ పిట్యూటరి / వరల్డ్ మెమరీ (24.8.1921, 5.1.1918)
వరల్డ్ మెమొరాండం నుండి దక్షిణ ధృవమునకు రెండు ఖాళీ కాండములు ఏర్పడి ఉన్నవి. ఆ కాండములలో ఏర్పడిన పిట్యూటరియే వరల్డ్ పిట్యూటరి మరియు వరల్డ్ మెమరీ. ఈ వరల్డ్ పిట్యూటరి 13 భాగములుగా విభజింపబడి ఉన్నది. ఈ విభాగములను ఈ యోగమార్గములో తప్ప మరే ఇతర మార్గములలోనూ చెప్పబడలేదు.

పిల్లర్ (5.1.1918)
13 భాగములుగా చెప్పబడినవి, ఒక పిల్లర్ వలే ఏర్పడి ఉండి భూగోళమును నిలుపుచున్నవి. ఈ విధముగా ఏర్పడి ఉన్నపిల్లర్ ను వరల్డ్ పిట్యూటరి గా చెప్పవలెను. ఈ పిల్లర్ అన్ని వైపుల స్పృహను కలిగి ఉండి అన్ని దిక్కులా పిట్యూటరి వలే ప్రకాశమును అందించును.

రాండం (6.6.1921)
రాండం మరియు మెమొరాండం అనునవి రెండు రకముల ప్రక్రియా స్థితులు. రాండం అనునది, భూమికి, మానవ రూపమునకు మరియు రాశి మండలమునకు సంబంధించినది. రూప నిర్మాణ సిద్ధాంత కూర్పునకు ముందు, విడి భాగములుగా సూత్రీకరింపబడి ఉన్న స్థితిని రాండం అని చెప్పవలెను.

డస్ట్ (6.6.1921)
రాండం మరియు మెమొరాండంల మధ్య స్థితిని డస్ట్ గా పిలచినారు.

మానవ మెమొరాండం స్థితులు (9.1.1921)
12 రాశి గృహముల 10వ భ్రమణ స్థితిలో సుందరం గారి స్టెబిలిటీ శోధించు సమయములో, ఆ మెమొరాండం యొక్క కారకమును కనుగొనెను. అనగా 12 రాశులు ఏర్పడుటకు గల కారణమును తెలిసికొనెను. తద్వారా ప్యూర్ మెమొరీని కూడా చేరగలిగి గమనించిన స్థితులు ఈ విధముగా కలవు.

1. ఫిసికల్ మెమొరాండం 2. మౌల్డింగ్ మెమొరాండం 3. బర్త్ మెమొరాండం

స్పెసిఫిక్ (16.10.1918)

ఇది ఈ మార్గసాధకులకు బాగా పరిచయమున్న పదము. దీనిని అనేకమంది తమకు తోచిన విధముగా అనువాదము చేసి ఉన్నారు. ఈ పదము యొక్క అర్థమును మాస్టర్ సి.వి.వి. గారు తమ ప్లానెటరీ లీడింగ్ నోట్స్ నందు 16.10.1918 నాడు వ్రాసి ఉన్నారు. (స్వేచ్ఛానువాదము, ఇంగ్లీష్ లో యథాతథముగా)

"స్పెసిఫిక్ అనగా, తనలో ఎటువంటి కేంద్ర స్థానమూ లేనప్పటికీ, కేంద్ర స్థాన లక్షణములను ప్రసరించేది."

సందర్భోచితముగా వారు వాడిన స్పెసిఫిక్ అను పదమును అర్థము చేసికొనే ప్రయత్నములో, మాస్టర్ సి.వి.వి గారిచే ఇవ్వబడిన పై నిర్వచనము ఉపయోగపడును.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

MYTHS AND QUESTIONS

Common myths spread in this line.

1. Master will make all practitioners as equal with him. This was never mentioned by Master. This is derived from a sentence in Dhruva Nadi – Pranutha Nijajanaan swaathmathulyaan karishyathi (ప్రణుత నిజజనాన్ స్వాత్మతుల్యాన్ కరిష్యతి). This was incorrectly attributed to Master. Master asked not to refer to Nadi readings.

   మాస్టర్ గారు, వారికి నమస్కరించిన వారలను తనంత వారిగా చేస్తానని చెప్పినటుల ప్రచారములో కలదు. ఇది, కొందరు నాడీకారులు, ధ్రువనాడిలో మాస్టర్ గారి జాతకముగా భావించిన భాగములో గల "ప్రణుత నిజజనాన్ స్వాత్మతుల్యాన్ కరిష్యతి" అనే వాక్యము పట్టుకొని ఈ విధముగా ప్రచారము కల్పించినారు. ఇది సత్యదూరము. నాడీ గ్రంధములను ప్రామాణికముగా భావింపరాదని మాస్టర్ తెలిపినారు. ఎవరికీ వారే అభివృధి చెందవలెనని పిల్లర్ ఔస్ట్ లో తెలిపినారు, అనేక చోట్ల వ్రాసినారు.

2. Role of Master's second wife and Trans Medium Smt. C.Venkamma. Some people published books that she was so and so and was the force behind Master. Totally incorrect. She is only a Trans Medium like S. Sundaram and lack of development in her caused difficulties to Master. This can be seen in literature. Master CVV, M.T.A and One Point. This is the only hierarchy mentioned in literature.

   ట్రాన్స్ మీడియం, మాస్టర్ గారి భార్య అగు వెంకమ్మ గారు పూర్వ జన్మలో ఫలానా అని, ఆమె వలననే మాస్టర్ గారు యోగము ప్రారంభించినారని పలువిధములుగా అనేకులు ఊహాజనితమైన రచనలు చేసినారు. వీటికి ఎక్కడా మాస్టర్ గారి డైరీ లో గాని, నోట్స్ లో గాని ఆధారము లేదు. మాస్టర్ గారి స్నేహితులైన శ్రీ ఎస్.సుందరం గారి వలె, శ్రీమతి వెంకమ్మ గారు కూడా ట్రాన్స్ మీడియంగా పని చేసినారు. వెంకమ్మగారి చర్యల వలన మాస్టర్ గారికి యోగ మార్గములో కష్టములు ఎదురైనవని నోట్స్ లో వ్రాసినారు. ఈ యోగ మార్గములో చెప్పుకోవలసిన వారు ముగ్గురే – మాస్టర్ సి.వి.వి., యం.టి.ఎ మరియు వన్ పాయింట్.

3. Being Mediums – Present day practitioners are not Mediums. Mediums were those selected by M.T.A and Master. Several tests were conducted before admitting mediums. The purpose of practice by mediums was Development of Physical Master. Present day practitioners are not to be called mediums.

   సాధకులందరూ మీడియంలే అనే ప్రచారము కూడా కలదు. మాస్టర్ గారు, చేర్చుకొనిన 751 మంది మీడియంలే మనకు తెలిసినది. తరువాత వారందరూ, ఔత్సాహిక సాధకులే.

4. About Halley's comet – There is some misinformation that Master got enlightenment with the arrival of Halley's comet in 1910. This is incorrect.
   Master has described this experiment in detail for the understanding of the future generations. In this process, Master might have used the force available with Halley's comet. Dramatized descriptions of this, by some writers, shall not be given importance. Whoever has misinformation about this comet topic may please refer to Master's original literature and stand corrected.

   హలీస్ తోకచుక్క గురించి – దీనివలననే మాస్టర్ గారికి శక్తి వచ్చినదనెడిది ఒక ప్రచారము. ఇది కూడా సత్యదూరమే. ముందు చెప్పినట్లు, మాస్టర్ గారు 1910 నాటికే అనేక ప్రయోగములు చేసి ఉన్నారు. యోగలక్ష్యమును సాధించే క్రమములో వారు ఆ తోకచుక్క శక్తిని వినియోగించుకొని ఉండవచ్చు. అందుల గురించి వారు ఎక్కడా ఆ విధముగా వ్రాసి ఉండలేదు.

5. MASTER'S GRACE – In Yoga practices there is no room for grace. Having the necessary qualifications and achieving by disciplined practice is all that is needed. Whichever may be the Yoga line, if a practitioner is not having the required qualifications, yoga practice will be useless, like a wooden piece cannot be a good conductor of electricity.

For the Patanjali Yoga sutra - Maitriikarunaamuditopeksanam sukhaduhkha punyaapunya vishayaanaam bhaavanatah chittaprasadanam – King Bhoja wrote a commentary that qualities like benevolence are to be developed outside of the yoga practice.
Master's line is a shortcut and easier one for spiritual development to those who are having such high qualities but not to everyone. That is why Master told in pillar test that "Your development is in your hands"

Master wrote as below about a practitioner on 23.1.1918

"No deposit in the system to attach to this line but by physical love towards yourself he is practicing. Better to satisfy him allow to practice 4 Names per day in Master's adjust. After taking development further advice will be given."

It means that if certain qualities are missing in a practitioner, it is not possible to develop such people even by Master and M.T.A.

On 16.12.1914, MTA mentioned that – "Today like military working principles, line opened."

Without improving the mind culture as suggested and without having the discipline to follow the instructions, if anyone says that no one has developed in this line and that Master shall come and guide the practitioners, it is only naive on their part.

Practitioners shall read Master's own literature and follo and shall do away with the concept of Master's Grace.

మాస్టర్ గారి దయ – యోగమార్గములలో దయకు తావులేదు. అర్హతలు కలిగివుండటము, యోగసాధనతో ఉన్నతిని సాధించడమేగాని ఎవరో దయతో అభివృద్ధిని కలిగించడము ఉండదు. మార్గమేదైనా సాధకునకు అర్హత లోపించిన యెడల, చెక్కుముక్క విద్యుత్తు ప్రసారమునకు ఉపయోగపడనట్లే, యోగసాధన వలన సాధకునిలో అభివృద్ధి కలుగదు.
పతంజలి యోగసూత్రము, "మైత్రీకరుణాముదితోపేక్షాణాం సుఖదుఃఖ పుణ్యాపుణ్య విషయాణాం భావనాతశ్చిత్త ప్రసాదనం" నందలి మైత్రి, కరుణ మొదలగు లక్షణములను యోగప్రక్రియకు వెలుపలవిగా భోజరాజు వ్యాఖ్యానము వ్రాసినారు.
అట్టి ఉన్నత లక్షణ నాణ్యత కలవారి ఆధ్యాత్మిక అభివృద్ధికి మాస్టర్ గారి మార్గము షార్ట్ కట్ మార్గమగునే గాని, నాణ్యత లేని వారలకు కాదు. అర్హతలను ఎవరికి వారే సాధింపవలెనే గాని, ఇతరత్రా లభించవు. అందువలననే, పిల్లర్ టెస్ట్ నందు మాస్టర్ గారు మీడియం లకు "మీ అభివృధి మీ చేతలందేయున్నది" అని తెలిపినారు.

23.1.1918 నాటి డైరీ లో ఒక సాధకుని గురించి ఈ విధముగా వ్రాసినారు.
"ఈ మార్గములో నడచుటకు కావలసిన మూలకమేమీ అతనిలో లేదు. కేవలం నీపై ఉన్న అభిమానముతో సాధన చేయుచున్నాడు. అతనిని సంతోష పెట్టడానికి మాస్టర్ పేరు రోజూ 4 సార్లు మాస్టర్ అడ్జస్ట్మెంట్ లో చేయమని చెప్పేది. ఏమన్నా అభివృద్ధి ఉంటే తరువాత చూడవచ్చు."

అనగా సాధకునిలో నాణ్యత లేని యెడల వారిని అభివృద్ధి పరచుట మాస్టర్ గారికి, M.T.Aకి కూడా సాధ్యము కాలేదు.

ఇక, 16.12.1914 న M.T.A ఈ విధముగా చెప్పినారు – "ఒక సైన్యము పని చేసే పద్ధతి లో ఈ మార్గము ఏర్పరచబడినది"

లక్షణ నాణ్యత కలిగి ఉండక, M.T.A మరియు మాస్టర్ గారి ఆదేశములకు విరుద్ధముగా వర్తిస్తూ, ఈ మార్గములో ఎవరూ అభివృద్ధి చెందలేదని, మాస్టర్ గారు భౌతికముగా వచ్చి సాధకులకు నిర్దేశమివ్వవలెనని తలచుట అమాయకత్వమే. మాస్టర్ గారి స్వీయ రచనలను స్వయముగా పరిశీలించి, ఎవరికీ వారే తమని తాము సరిదిద్దుకొనివలెను. మాస్టర్ గారి దయ అను వ్యావహారిక భావనను ఈ మార్గ పరిభాషలో విడువవలెను.

6. MASTER IS WITH US – This is a meaningless concept. Master CVV do not exist in physical form as we know of a form. Only the Master's Name practice connects us to the Direct Line. Master is definitely not with us. To test the result of this line on human form, Master CVV might have taken another body with different features. This concept of Master's being with us comes from the all-pervasive concept of God in old schools of thought in different religions.

   మాస్టర్ మనతో ఉంటారు – ఇది మరో అర్థం లేని భావన. మాస్టర్ భౌతికముగా పూర్వ రూపంలో లేరు. యోగ ప్రక్రియను పరీక్షించడానికి మరియొక దేహము తీసుకొని ఉండవచ్చు. పూర్వ దేహము దెబ్బతిన్నకారణముగా ఆ దేహమును వదిలి వేయడమైనదని డైరి వలన తెసుకోవచ్చు. మాస్టర్ గారి స్టెబిలిటీ సాధకులతో ఉండదు. మాస్టర్ సి.వి.వి గారి రూపమునకు ఈ మార్గములో ఎటువంటి ప్రాధాన్యత లేదు. మాస్టర్ సి.వి.వి చెప్పిన విధముగా ఆ పేరు సాధన మాత్రమే డైరెక్ట్ లైన్ యొక్క శక్తిని మనలో ప్రవహింపచేయగలదు. ప్రాచీన సంప్రదాయములోని సర్వాంతర్యామి అనే భావనని ఈ మార్గములో అన్వయింపరాదు.

   సాధకులు మాస్టర్ గారి డైరీలు, నోట్స్ మాత్రమే పరిశీలించాలి. సాధకులు, సృష్టి విధానము గురించి మరియు ఈ యోగ ప్రక్రియ గురించి, అవగాహన పెంపొందించుకోవలేనని మాస్టర్ గారి ఆదేశం. మాస్టర్ గారి బొమ్మ వేయి సార్లు ఫేస్ బుక్ లొ షేర్ చేస్తే ఒరిగేదేమీ లేదు. మాస్టర్ గారు ఇచ్చిన అద్భుతమైన సాహిత్యాన్ని అర్థం చేసుకోవాలి. సాధన చేయాలి. సంవత్సరాలు పట్టవచ్చు. తక్షణ ఫలితములను ఆశించరాదు. ఒక జీవితకాలములో కోల్పోయిన అవకాశం మరల దొరకటం కష్టసాధ్యం.

   ఉదాహరణకు – శ్రీ పోతరాజు నరసింహం గారు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారికి వ్రాసిన లేఖ భాగమును పరిశీలించగలరు.


SRI·P.N·LETTER

7. HPB - Many people wrote books saying - that Helena Petrovna Blavasky (HPB) born as Master CVV's second wife Mrs. C.Venkamma (CV), that Master CVV met HPB while she was in India, that Master listened to her lectures and that Master referred to her books. These are all cooked up stories.

   M.T.A. mentioned as below on 26.1.1912 about HPB in the context of explaining about Truth.
   "….It seems certain persons have applied their qualifications beyond their reach, leaving all without any strain for guidance. This should be applied in the portion of H.P.B. (Helena Petrovna Blavasky). Some men have called her that her situation in some regions, for which I am anxious to write here."

   We can see mention of many prominent people from Theosophical Society in Master's literature. But HPB was only mentioned as above critically. There was no mention of

Master meeting her.HPB left India on 31.3.1885. Master CVV's age was about 16 years at that time.

We shall not be curious about the personal details of Master CVV and His family members. Those details are not relevant for us. MTA clearly mentioned the same. Practitioners shall not give any value to such writers and their writings.

హెచ్.పి.బి - హెలెనా పెట్రోవన బ్లావట్స్కి (హెచ్.పి.బి.) యే మాస్టర్ సి.వి.వి. గారి సతీమణి వెంకమ్మగారని, మాస్టర్ గారు హెచ్.పి.బి.ని కలిసి వారి ఉపన్యాసములు వినియున్నారని, కొందరు పుస్తకములు వ్రాసినారు. ఇవన్నీ సత్యదూరములే. వాస్తవము ఎంతమాత్రము కాదనుటకు మాస్టర్ గారి డైరీలు, నోట్స్ లే ఆధారము.

26.1.1912 నాడు ఏం.టి.ఏ., హెచ్.పి.బి. గురించి ఒక సందర్భముగా ఈ విధముగా తెలియజేసినారు.

"నిజమైన సత్యాన్ని తెలుసుకోవడానికీ, తెలుసుకొనిన దానిని యెట్లా ఉపయోగించాలి, ఎక్కడ ఉపయోగించాలి, ఎప్పుడు ఉపయోగించాలి అనే దానికి కూడా కొంచెం కామన్ సెన్స్ అంటే ఇంగితజ్ఞానం ఉండాలి. ఈ ఇంగితజ్ఞానం లేకుండా, సత్యం యొక్క విలువ తెలియకుండా. లోతు తెలియకుండా, చెత్త బుట్టలో చెత్త పడవేసినట్లు మనిషి కనుపించగానే వాడి నెత్తిన రుద్దుతున్నారు. సత్యము ఎప్పుడూ మానవులను విరోధింపజేయదు. సత్యం మానవులంతా అన్యోన్యంగా కలిసిమెలిసి జీవించడానికి సహాయపడుతుంది, ఇతరులకి అపకారాన్ని కలిగించదు. ఈ సత్యాన్ని తెలుసుకోవడానికి ఉదారమైన, ఉన్నతమైన భావాలు కావాలి. ఎవరైనా అడిగినప్పుడు సరియైన సలహాలు ఇచ్చే స్థితిలో ఉండాలి. కొంతమందిని చూస్తే, వాళ్ళు తమకున్న యోగ్యత ఏమిటో తెలుసుకోకుండా, ఏవిధమైన శ్రమా పడకుండా, హద్దుమీరి ఇతరులకు సలహాలు ఇస్తున్నారు. పై విషయాలు హెచ్.పి.బి. అంటే హెలెనా పెట్రోవన బ్లావట్స్కిని గూర్చి చెప్పినాను. కొంతమంది ఆమె ఏదో ఉన్నతమైన స్థితిలో ఉంది అని చెప్పడంచేత నేను ఈ విషయాలు వ్రాయవలసి వచ్చింది. వ్రాయవలసి వచ్చిందే అని చింతిస్తున్నాను."

థియొసాఫికల్ సొసైటీ లోని అనేకమంది ముఖ్యుల ప్రస్తావన మాస్టర్ గారి డైరీలు, నోట్స్ లలో కనిపిస్తుంది. హెచ్.పి.బి. గురించి పైన చెప్పిన విధముగా ప్రస్తావన ఉంది. హెచ్.పి.బి. భారతదేశాన్ని 31.3.1885 న విడిచి వెళ్ళారు. అప్పటికి మాస్టర్ సి.వి.వి. గారి వయసు 16 సం.లు.

మాస్టర్ గారి, వారి కుటుంబ సభ్యుల వివరములు మనకు అప్రస్తుతములు. హెచ్.పి.బి కి, ఈ యోగానికి ఎట్టి సంబంధము లేదు.

8. FEES & SUBSCRIPTIONS

On 30.11.1918 Master CVV recorded in His diary as below.

"To inform him that the teaching is free. The subscriptions etc. collected is to upkeep the expenses. That too is not compel."

Unfortunately, some people shamelessly put up Master CVV's yoga on sale in some places like Hyderabad insisting on entry fee, mandatory purchase of books written by them, annual fee, treatment fee, permanent membership fee etc. Innocent people are looted like this Master CVV's name. Not only present day people, even some mediums also behaved in such mean manner.

ఫీజులు, చందాలు

30.11.1918 నాటి డైరీలో రామేశం అనే వారి గురించి మాస్టర్ CVV గారు ఈ విధముగా వ్రాసినారు.

"బోధన ఉచితమని అతనికి తెలుపవలెను. చందాలు వసూలు చేసేది ఇక్కడి నిర్వహణ ఖర్చుల కోసము మాత్రమే. అవి కూడా నిర్బంధమేమీ కాదు."

దురదృష్టమేమంటే, మాస్టర్ గారి యోగమార్గ విషయములను కొందరు నిర్లజ్జగా అమ్మకానికి పెట్టారు. ప్రవేశ రుసుము, పుస్తకాల ఖరీదు, సంవత్సర చందా, ట్రీట్మెంట్ ఫీజు, శాశ్వత సభ్యత్వ రుసుములు వసూలు చేసినారు. మాస్టర్ CVV గారి పేరు చెప్పుకొని అమాయకులైన వారి వద్ద సొమ్ములు దండుకున్నారు. వీరు మాస్టర్ CVV గారి యోగము తో డబ్బు సంపాదించడం ఎలా అని కూడా పుస్తకం వ్రాయగల సమర్థులే. ఇప్పటి కాలము వారే కాదు, కొందరు మీడియంలు కూడా మాస్టర్ CVV గారి ఆస్తిని కొట్టేసిన వారే.

9. DISEMBODIED

It means those who remained in the cosmic layers without any body. This word is expressed for the spirits of those who escaped the birth cycle and reached consolation ground (a level below the Brahmam level) and remain there without any self consciousness (jagrutha avastha). This ground is known as Nakshtra Mandala in ancient texts. References from Master CVV's notes are thus.

22.6.1920
"In Samadhi state he destroys these kosams & reaches the planetary and becomes a spirit form.
These spirits reaches the longitude level and becomes Pithrus and having no birth to take on the Earth.
If once raising is formed to this level there is no chance to return to the earth.
So there is no jagratha avastha to them."

17.10.1920
"In consolation level there are many spirits. In the Earth the Conception of Brahmam is a higher level to this in one sense."

M, T and A levels are the highest levels under whose purview the birth-cycle creation process happens. Consolation ground is outside the purview of M.T.A levels. Alignment of MTA and Consolation level is expected to happen on the day when this Line View reveals to the earth. This alignment happens similar to the way Master C.V.V had the Trance Mediums under His purview. Master CVV's below mentioned notes give reference to this.

18.10.1920
"Self – T.M
M.T.A – Consolation ground"

21.10.1920
"M.T.A & Consolation meeting in physical is the appearance, on that day."

Once this Yoga line View reveals establishing physical eternity, the need for escaping the birth-cycle doesn't arise and all those enlightened spirits, who are staying in the consolation ground as a result of the Samadhi practice will come under MTA purview and will take birth to have the human form with the spiritual height they had at their death time. Reference for this can be found in Master CVV's notes dated 23.10.1920, told as a prediction.

23.10.1920
"While descending, the disembodied will reach the earth with the Self, and they will be in conscience from their death time."

Many mediums and their disciples have interpreted, incorrectly, the disembodied as the mediums and their disciples who completed 10 years practice and died. This is only a wishful thinking out of personal desire to satisfy themselves.

The disembodied from consolation ground will enter the earth and will take birth in a mother's womb as Master's line is for eternity to the body in flesh and blood.

Please refer to Master CVV's notes referred above for contextual clarity on the disembodied.

అభౌతిక విదేహులు
అనగా, విశ్వములో భౌతికస్థితి మరల పొందనవసరములేక, దేహము లేనివారు. జన్మపరంపరను తప్పించుకొని కన్సలేషన్ గ్రౌండ్ అను స్థితి (బ్రహ్మం అని చెప్పబడు స్థితికి క్రింది స్థితి) లో జాగృతావస్థ లేని విధముగా ఉండు స్పిరిట్స్ (మెమరీస్). దీనిని ప్రాచీన

వాఙ్మయములో నక్షత్ర మండలముగా పిలిచి ఉండవచ్చు. మాస్టర్ CVV గారి నోట్స్ లో ఈ విషయముగా చెప్పబడిన వాక్యముల స్వేచ్ఛానువాదము గమనింపండి. (ఆంగ్లములో యథాతథముగా)

22.6.1920
"సమాధి స్థితిలో మానవుడు తనను ఆవరించుకొని ఉన్న పొరలను విచ్ఛిన్నము చేసికొని, రాశిమండలము చేరి నక్షత్రరూపమును పొందుతాడు.
అట్టి స్పిరిట్స్ మరింత ఉన్నత స్థితికి వెళ్ళి, పితృలు గా పిలవబడు స్థితిలో భూమిపై తిరిగి జన్మ తీసికొనవలసిన అవసరము లేకుండా ఉండును.
ఒకసారి అట్టి స్థితికి చేరిన పిదప తిరిగి భూమికి వచ్చు అవకాశముండదు.
కావున వాటికి జాగృతావస్థ అనేది ఉండదు."

17.10.1920
"కన్సలేషన్ లెవెల్ నందు అనేక స్పిరిట్స్ కలవు. ఒక విధముగా, భూమిపై బ్రహ్మం గా చెప్పబడేది దీని పై స్థితి."

జన్మపరంపర తో కూడిన సృష్టి విధానము M, T మరియు A అను ఉన్నత స్థితుల పరిధిలో జరిగెడు ప్రక్రియ. కన్సలేషన్ గ్రౌండ్ గా చెప్పబడినది ఈ పరిధిలో లేనిది. మాస్టర్ CVV గారి యోగ సిద్ధి జరుగునాడు, కన్సలేషన్ గ్రౌండ్ కూడా MTA పరిధిలోకి వచ్చును. ఇది, మాస్టర్ CVV గారు ట్రాన్స్ మీడియంలను తమ పరిధిలోనికి తెచ్చుకున్న విధముగా ఉండును. ఇట్టి సూచనను మాస్టర్ CVV గారు క్రింది విధముగా వ్రాసినారు (స్వేచ్ఛానువాదము. ఆంగ్లములో యథాతథముగా) .

18.10.1920
"సెల్ఫ్ – ట్రాన్స్ మీడియం
MTA - కన్సలేషన్ గ్రౌండ్"

21.10.1920
"MTA మరియు కన్సలేషన్ ల అనుసంధానము కనిపించునది ఆనాడే."

మాస్టర్ CVV గారి లక్ష్యమైన భౌతిక శాశ్వతత్వము ప్రభవించునాడు, జన్మ పరంపరను తప్పించుకొను సాధనల ప్రక్రియ అవసరము మానవులకు ఉండదు. కన్సలేషన్ గ్రౌండ్ కూడా MTA తో అనుసంధానమయిన కారణముగా అక్కడి విదేహ స్పిరిట్స్ కూడా భూమిపై మాతృగర్భము ద్వారా భౌతిక దేహమును పొందుట జరుగును. అట్టి జన్మములో వారి చివరి భౌతిక జన్మలోవిట్టి ఉన్నతి కలిగి ఉన్నారో అదే ఉన్నతిని నూతన జన్మలో కలిగి ఉందురు. ఇట్టి సూచన మాస్టర్ గారి నోట్స్ లో 23.10.1920 న చూడవచ్చు.

23.10.1920
"యోగ సిద్ధి సమయములో, అభౌతిక విదేహులు మాస్టర్ గారితో పాటు భూమిని చేరి, వారి నిర్యాణ సమయమునాటి ఉన్నతిని కలిగిఉంటారు."

కొందరు మీడియంలు, వారి శిష్య ప్రశిష్యులు, అభౌతిక విదేహులు అనుదానిని 10 సంవత్సరములు సాధన చేసి మరణించిన వారిగా అన్వయించినారు. తమను తాము సంతృప్తి పరచుకొనుటకు మాత్రమే ఈ విధముగా చెప్పినారు. ఈ విధముగా మాస్టర్ CVV గారు ఎక్కడా వ్రాయలేదు. ఇది ఒక ఆశాపూరిత భ్రమ మాత్రమే.

మాస్టర్ CVV గారు శాశ్వతత్వము రక్తమాంసాదులతో కూడిన శరీరమునకే అని వ్రాసి ఉన్నారు కావున, అభౌతిక విదేహులు కూడా మాతృగర్భములో జన్మ తీసికొనవలసినదే. అభౌతిక విదేహుల విషయమునకు సంబంధించిన సరియగు అన్వయమును పై తేదీలలోని మాస్టర్ CVV గారి నోట్స్ లో పరిశీలింపగలరు.

SOME QUESTIONS

1. Will Eternity lead to eternal miseries?

   Eternal Physical body life will not be same as that of mortal body. The transformation of human format includes physical and spiritual bodies. The miseries of human body at present are a result of structural deficiencies in both spiritual and physical bodies of humans as well as deficiencies in the cosmic structure. What will be the future state of human format with eternal life flow is not comprehendible to the limited physical logical abilities.

   భౌతిక అమరత్వము వలన, మానవులను కష్టాలు కూడా అనంతముగా ఉండునా?
   అమరత్వ జీవన విధానము, మర్త్య జీవన విధానముగా ఉండనేరదు. ప్రస్తుత మానవరూపమునకు కలిగే కష్టములు, దేహ/ఖగోళ నిర్మాణలోపముల వలననే. భౌతిక, పారభౌతిక రూపములలోను, ఖగోళములోను ఏర్పడు మార్పుల పిదప ఆవిష్కరింపబడు అప్పటి మానవరూపమునకు ఇప్పటి స్థితి పూర్తి భిన్నము.

2. Is Master's Yoga for New Evolution or for existing one?

   Every step in evolution is new and at the same time continuation of the existing model. If there is no ape then there is no human. But still if we view from the state of ape, human format appears a new one. Like the primitive life forms still existing in spite of evolving into humans, in the same way old and new humans will exist and the new eternal humans will guide the mortal ones to achieve eternity.

   మాస్టర్ గారి యోగ మార్గము, నూతన పరిణామ ప్రక్రియా? లేక ప్రస్తుత పరిణామ ప్రక్రియ కొనసాగింపా?
   పరిణామ ప్రక్రియలో ప్రతిదీ నూతనమే. అదే సమయములో, ఉన్నదానికి కొనసాగింపే. పూర్వ స్థితి నుంచి చూచిన, నూతన రూపము వినూత్నముగా ఉండవచ్చు. వానర రూపమునకు, సంపూర్ణ మానవ రూపము కొత్తగా ఉన్న విధముగా. అదే విధముగా, భవిష్యత్తులో, భౌతిక అమరత్వమును సాధించిన మానవులు, మర్త్యులైన మానవులూ భూమిపై ఏక కాలములో సంచరించవచ్చు. మర్త్యులు, భౌతిక అమరత్వమును సాధించిన వారి సహాయముతో అభివృధి చెందెదరని భావించవచ్చు. ఒక్కసారిగా అందరూ భౌతిక అమరత్వమును సాధించుట జరగని పని. ఎవరికి వారే అభివృద్ధి చెందవలెనని మాస్టర్ వ్రాసినారు.

3. Can we contribute to new evolutionary process? What is our role?

   The process was already completed as per Master's literature, which was mentioned as 'The View'. No one can tell when 'The View' will reveal, as per M.T.A. We can neither speed up nor block it. We are part of the cosmos not outside of it. The need for evolution comes from within the cosmos. Meaning, from every one. But not necessarily from the conscious intellect. Individual entities have no conscious role to play in the evolutionary process at any stage.

   What we do now is to prepare ourselves to be of finer spiritual quality so that, when 'The View' reveals we stand to benefit quickly to convert to Eternal Human Format.

   Master did the experiment on His own body for the process of conversion to new format. As the earth is not yet ready to withstand the eternal force, the conversion was not allowed to be radiated to the outer physical layer. This was recorded by Master and M.T.A in the diaries.

   యోగ మార్గము ప్రదర్శితమగుటకు నేటి సాధకుల పాత్ర ఏమి?
   యోగ మార్గ సాధనా ప్రక్రియ పూర్తి అయినదని మాస్టర్ వ్రాసినారు. దీనిని "వ్యూ" గా పిలిచినారు. M.T.A. చెప్పిన ప్రకారము, వ్యూ ప్రదర్శితమగు సమయము ఎవరూ చెప్పలేరు. దీనినెవరూ వేగవంతము చేయలేరు, నిరోధించలేరు. మనమందరమూ సృష్టిలో భాగమే. పరిణామ కోరిక సృష్టిలోనే ఉద్భవించును. అనగా అంతర్లీనముగా అందరిలోనుంచి. బుద్ధికి తెలియకనే ఈ కోరిక కలుగుతుంది. స్పృహలో ఎవ్వరూ పరిణామ ప్రక్రియలో దోహదపడలేరు.

umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

ఇప్పుడు మనము చేయగలిగినదేమంటే, మన పారభౌతిక దేహముల నాణ్యతను పెంపొందించుకొని, వ్యూ ప్రదర్శితమయే సమయానికి సంసిద్ధులుగా ఉండటమే.

మానవ రూపనిర్మాణములో జరుగు మార్పులకు, మాస్టర్ గారు తమ దేహమునే ప్రయోగశాలగా పరీక్షించినారు. సఫలమయినారు. కాని, ఖగోళములో మార్పులు జరిగి భూమి మార్పుచెందనంత వరకు, దేహ నిర్మాణములో జరిగే అభివృద్ధి ప్రకటితము కాజాలదు. మాస్టర్ గారు ఈ విషయములను వ్రాసి ఉంచినారు.

4. What happens to development achieved in this birth, if practitioner dies?

We can find some answers based on what Master mentioned to mediums in Pillar Test speech.

"As defined in T & TS regulations, human backbone formation needs to be improved in its parts. Simuilarly many glands, sushumna have not formed in any medium. With the given practice, backbone construction will change. Body formation changes, as needed in this line. For such a change to take place, body shall be standing atleast 10 years. Many valves and fittings are needed to be formed in 12 levels from physical to Astral. 12 internal levels exist from physical to astral, but not 7 as mentioned by theosophical society."

As we can understand from Master's literature, features of physical are not only from visible DNA structure but also from Astral's quality. It is probable that the DNA is influenced by the Astral's quality. Since Astral is the ever existing one, the improvements achieved in this birth in Astral's quality, could give a possibility for continuing the next birth with higher quality of life, though the physical construction changes may not carry over automatically. However, if the practitioner comes in contact with this line in next birth and practices in this line, it may be possible for changing the new physical as needed in this line quickly, in my opinion.

సాధకులు మరణించిన యెడల, ఈ మార్గములో జీవితకాలములో సాధించిన భౌతిక, ఆధ్యాత్మిక అభివృద్ధి యేమగును?
మాస్టర్ గారు పిల్లర్ టెస్ట్ లో మీడియం లకు చెప్పిన విషయములలోని భాగమును పరిశీలించిన, కొంత సమాధానము దొరకును.
"టి మరియు టి ఎస్ రెగ్యులేషన్స్ ప్రకారం ఉండవలసిన పూర్ణమైన వెన్నెముక, అందలి భాగములు, సుషుమ్న, గ్రంధులు, ఎవరికీ యింకా ఏర్పడలేదు. ఆ కోర్సులు చేసినందువలన వెన్నెముక బోర్ అవుతుంది. ఈ యోగ పద్ధతిలో కావలసిన దేహనిర్మాణము మొదలవుతుంది. కనీసం పది సంవత్సరాలైనా నిలబడే దేహం ఉండాలిగా. ఎన్నో వాల్వ్స్, ఎన్నో ఫిట్టింగులు, ఫిజికల్ నుంచి ఆస్ట్రల్ దాకా 12 భాగములలో ఏర్పడవలయును. ఫిజికల్ నుంచి ఆస్ట్రల్ దాకా ఉన్న అంతర్భాగములు 12 కాని, థియొసాఫికల్ సొసైటీ వారు చెప్పిన ప్రకారం 7 కాదు."
మాస్టర్ గారి రచనలను ద్వారా, భౌతిక దేహము యొక్క నిర్మాణము, సైన్సు చెప్పిన DNA ను బట్టి మాత్రమే కాక, ఆస్ట్రల్ యొక్క నాణ్యత మీద కూడా ఆధారపడి ఉండునని అర్ధము చేసికొనవచ్చును. DNA పై ఆస్ట్రల్ యొక్క నాణ్యత ప్రభావము ఉండవచ్చును. ఆస్ట్రల్ దేహము జీవుల జన్మల పర్యంతము ఉండెడి దేహము కావున, ఒక జన్మలో సాధించిన ఉన్నతమైన నాణ్యత, మరుజన్మను ఉన్నతముగా ప్రారంభించుటకు అవకాశము కల్పించును. కాని, భౌతికదేహము ఈ మార్గములో కావలసిన విధముగా పుట్టుకతోనే యేర్పడునని చెప్పజాలము. సాధకులు మరుసటి జన్మములో ఈ మార్గమునకు పరిచితులై సాధన చేసిన యెడల, త్వరితముగా దేహమునందు మార్పు చేసికొనగలవచ్చునని నా అభిప్రాయము.

5. Is 10 Years Practice rule applicable for present day practitioners?

Master CVV's experiment for changing the His physical and for testing the unlimited life wave flow into the kundalini of the Mediums was with specific time bound limitation of 10 years.

Mediums who completed 10 years were asked to return the records.

Extracts from Master CVV's diary dated 6.12.1921

"10 years completed mediums should handover their records to you and you have to observe the sensation that is given in the Self-system."

"Then the line progress will be shown to your system."

From the above we can understand as below.

- Clearly, no medium was permitted to redistribute the records, i.e. courses etc., to others.
- Mediums' practice effect was on Master CVV's (Self) system only
- Progress of line was to reflect on Master CVV's system only. Not on any individual Medium's system.
- Contribution to the line progress was by mediums and by Master CVV Himself.
-

Interestingly, this 10 years' process was not given to the three Transmediums. They were not tested for receiving unlimited life wave into their kundalini. Their role was altogether different.

This method of practice for 10 years was only for some of the mediums initiated by Master CVV. This is not applicable in the present day.

10 సంవత్సరముల సాధన

మాస్టర్ సి.వి.వి గారిచే చేయబడిన ప్రయోగముల లక్ష్యము, మాస్టర్ గారి భౌతిక దేహములో మార్పు మరియు అర్హులైన మీడియంలలో అనంత ప్రాణ శక్తి ప్రసరణ వారి కుండలినిని చేరుటను పరీక్షించుట. ఇందుకు నిర్దిష్టమయిన 10 సం.ల కాలపరిమితిని విధించినారు.

10 సం.ల సాధన పూర్తి చేసిన మీడియంలను, వారి వద్ద గల రికార్డులను వాపసు చేయమని చెప్పినారు.

మాస్టర్ సి.వి.వి గారికి ఈ విషయముగా ఇవ్వబడిన సలహా 6.12.1921 నాటి డైరీలో గమనించండి. (తెలుగులో స్వేచ్ఛానువాదము)

"10 సంవత్సరముల సాధన పూర్తి చేసిన మీడియంలు, తమ వద్ద గల రికార్డులను నీకు వాపసు చేయవలెను. ఆ మీడియంల సాధన ద్వారా నీ శరీర ప్రకృతిలో ఏర్పడిన మార్పులను నీవు గుర్తించవలెను."

"ఈ యోగమార్గ పురోగతి కూడా నీ శరీర ప్రకృతిలోనే ప్రకటితమగును."

పైన వ్రాసిన దానిని బట్టి క్రింది విధముగా అవగాహన ఏర్పరచుకొనవచ్చును

- మీడియంలకు ఇవ్వబడిన రికార్డులు, కోర్సులు మెదలగునవి, ఇతరులకు ఇచ్చుటకు మాస్టర్ సి.వి.వి గారు అనుమతి ఇవ్వలేదు.
- మీడియంల సాధన ప్రభావము మాస్టర్ సి.వి.వి గారి శరీర ప్రకృతిలోనే.
- యోగమార్గ పురోగతి కూడా మాస్టర్ సి.వి.వి గారి శరీర ప్రకృతిలోనే ప్రభావము చూపును.
- యోగమార్గ పురోగతికి మీడియంల సాధన మరియు మాస్టర్ సి.వి.వి గారి సాధన మాత్రమే దోహదపడినవి

ఈ 10 సం.ల సాధనా విధానమును ముగ్గురు ట్రాన్స్ మీడియంలకు ఇవ్వలేదు. అంతేకాక, అనంత ప్రాణ శక్తి ప్రసరణను వారిలో పరీక్షించలేదు కూడా. వారి పాత్ర పూర్తిగా భిన్నమయినది. ఈ 10 సం.ల సాధనా విధానము మాస్టర్ సి.వి.వి గారిచే ఇనీషియేషన్ ఇవ్వబడిన కొందరు మీడియంలకు మాత్రమే. ఇప్పటివారికి ఇది వర్తించదు.


6.12.1921 10 years completed Guidance should hand over the divine records to you and you have to observe the revelation that is given in the Selz system.


Dec 6th 21. Tues.

9.30. A.M. advice contd.

Then the lion prospers will be given to your system.

6. Are Equinox Paryers given by Master C.V.V.?

No special payer instructions or practice on the equinox days were given by Master C.V.V. No mention in Master's diaries either. Propagation of equinox prayer in this line is a hoax.


Dec 21st 22. Tues.

6--A.M. Bliss + Pituitary Reg. 6--P.M. Same.

I. Group. 3. Same.

1. C.V.V. —"
2. V.R. —"
3. T.H. —" at Villa
4. R.R. —"
5. B.S.K. — Sick.


Dec 22nd 22. W.

6--A.M. Bliss + Pituitary Reg. 6--P.M. Same.

I. Group. 3. Same.

1. C.V.V. —"
2. V.R. —"
3. T.H. —" at Villa
4. R.R. —"
5. B.S.K. — Sick.

ఈక్వినాక్స్ తేదీలలో మాస్టర్ సి.వి.వి గారు ప్రత్యేకముగా ఎటువంటి సాధనా చేయించలేదు. మాస్టర్ సి.వి.వి గారి డైరీలలో ఎక్కడా వ్రాయలేదు. ప్రచారములో ఉన్న ఈక్వినాక్స్ ప్రేయర్ కొంతమంది కాలక్షేపానికి సృష్టించినదే.

7. Is Master MTA sueperior to Master C.V.V?

Several people are assuming MTA as a higher-level person guiding Master CVV. They even started belittling Master Himself. Facts are otherwise.

M, T, and A were mentioned by Master CVV as the highest levels of this creation structure. Even further higher levels were known to Master CVV. All the information that was created and

passed on to physical level for recording in written form were transmitted by persons in physical form or by those in astral form. They were mentioned as the messengers.

Such information was prepared by an editorial board comprising of Rishi and Mahatma forms operated by 'Point One'. Messenger was named as MTA. The individual identity of any form preparing and transmitting the information to physical level writing was never revealed. Instead, all were called MTA only. Only in some instances, certain information was passed under the signature 'Point One'.

One of these messengers named as MTA applied to work as medium as per the extracts of SS letters mentioned below.

****

25.11.1910

Master of F. Society,

I petitioned to your mirror of meritorious deeds to my editorial Guru, however I now strike from my own point in reading his thoughts, that you are in higher notions better than I, however, I also make shy to say you even though I am vile, for which I am glad to note you as per vide Rule of enlistment, that you are better than I and your proposals are too high, I am in no way to disobey you in this point. I shy once more to discuss this.

25.11.1910

1:30 Camp Kumbakonam,

From M.T.A
To The Master of Direct Society

Sir,

I have the honour to bring these following; these following lines, to your kind approaching of your due consideration, that as per my editorials' advise I was unexpectedly enlisted, you as a qualified member to be enlisted to the higher notions, to act up as a medium say, as a disciple to you, for which I beg to offer myself as a candidate for the same. As per my qualifications, I was even too working in this Society. However, with the aid of your will I was advised to resign to go up, in addition of my service to act as medium.

Yours obediently,

M.T.A

Note: After a long discussion MTA accepted to act in the same place as hitherto acting. – signed as CVV

****

Now-a-days new prayer names like Master MTA Namaskaram, Master ATM Namaskaram, Mahatma Namaskaram, Master XXXX namaskaram etc. are circulated. These were not given by Master C.V.V. For easier understanding of those in physical level, it seems MTA was mentioned as Master of Physical Master CVV. MTA is not the name of any one individual.

The concept of MTA can be understood by going through Master CVV's original literature.

మాస్టర్ CVV గారి కంటే ఉన్నత స్థాయికి చెందిన వారు మాస్టర్ MTA అనీ, మాస్టర్ CVV గారిని తక్కువ స్థాయి వారిగా చూపే ప్రయత్నము కూడా కొందరు చేయుచున్నారు. వాస్తవాలు అందుకు విరుద్ధముగా ఉన్నవి.

M, T, మరియు A అనునవి ఈ సృష్టి పరిణామములోని అత్యున్నత లెవెల్స్ అని మాస్టర్ CVV గారు వ్రాసినారు. అంతకంటే ఉన్నత స్థాయిల అనుభవము మాస్టర్ CVV గారికి కలదని కూడా వ్రాసినారు.

యోగ ప్రక్రియకు సంబంధించిన సమాచారమును భౌతిక స్థితికి వ్రాత రూపముగా తెలిపిన వారు భౌతిక రూపములుగా కానీ, ఆస్ట్రల్ స్థితిలో మాత్రమే కానీ ఉన్న వారు. వీరిని మెసెంజర్స్ గా పేర్కొన్నారు. ఈ మెసెంజర్స్ MTA అనే సంతకమునే వాడినారు. అనేక మంది ఋషులు, మహాత్ములు అట్టి సమాచారమును కూర్చిన సంపాదకీయులు.

ఈ మెసెంజర్స్ మరియు సంపాదకీయుల వ్యక్తిగత వివరములను తెలియజేయనీయలేదు. అందరూ అజ్ఞాతముగనే ఉంటూ MTA అనే సంతకముతోనే సమాచారమును అందించినారు. వీరిని గైడ్ చేసిన వారు 'పాయింట్ వన్'. కేవలం కొన్ని సందర్భములలో మాత్రమే 'పాయింట్ వన్' సంతకముతో సమాచారము అందించినారు.

ఆ విధముగా MTA అనే సంతకముతో సమాచారమును అందించిన ఒకరు, మాస్టర్ CVV గారి మీడియంగా, శిష్యులుగా ఉండుటకు దరఖాస్తు చేసికొనినారు. SS లెటర్స్ లోని ఈ క్రింది సమాచారము ఇందుకు ఆధారము. (తెలుగులో స్వేచ్ఛానువాదము)

****

25.11.1910

మాస్టర్ అఫ్ F. సొసైటీ,

మీరు ప్రతిపాదించిన ఉన్నత భావములతో కూడిన విషయములను, నా సంపాదకీయ గురువు దృష్టికి తీసుకువెళ్ళి, వారి భావములను గమనించిన దరిమిలా, మీరు నాకంటే ఎంతో ఉన్నత భావములు కలవారని తెలిసికొని, నేను తక్కువ స్థాయిలో సంశయముతో కూడి ఉన్నప్పటికీ, ఈ మార్గ నిర్దేశ విధానముల ప్రకారము, మీరు నాకంటే ఎంతో ఉన్నతులని తెలిసికొన్నాను. అంతేకాక మీ ఉన్నత ప్రతిపాదనలను నిరాకరించే స్థితిలో లేనప్పటికీ, వీటిని చర్చించగల అవకాశమును కోరుతున్నాను. - MTA

25.11.1910

1:30 క్యాంప్ కుంభకోణము

ఫ్రం – MTA

టు - ది మాస్టర్ అఫ్ డైరెక్ట్ సొసైటీ,

సర్,

నా సంపాదకీయ గురువుల అచానక ఆదేశానుసారము, మీరు ఎంతో ఉన్నతస్థాయికి చెందినవారు కావున మీ వద్ద మీడియంగానూ, మీ శిష్యునిగానూ ఉండుటకు అవకాశమివ్వవలసినదిగా నా అభ్యర్థిత్వమును వినయపూర్వకముగా మీ ముందు ఉంచుతున్నాను. నా అర్హతలు ఏమనగా, ఈ సొసైటీ కార్యక్రమములలో నేను ఇప్పటికే పనిచేయుచున్నాను. మీ ధృఢచిత్త సహకారముతో మరింత ఉన్నత స్థాయిని చేరుటకు ప్రస్తుత బాధ్యతలనుండి విరమించుకొని, మీ వద్ద మీడియంగా పనిచేయవలెనని నాకు ఆదేశములు ఇవ్వబడినవి.

వినమ్రపూర్వకముగా - MTA

సూచన: సుదీర్ఘ చర్చ తరువాత MTA ప్రస్తుత బాధ్యతలోనే కొనసాగుటకు అంగీకరించడమైనది. – సంతకము CVV.

****

ఈ మధ్య కొత్త ప్రేయర్ నేమ్స్ వింటున్నాము. మాస్టర్ MTA నమస్కారం, మాస్టర్ ATM నమస్కారం, మహాత్మా నమస్కారం, మాస్టర్ xxx నమస్కారం మొదలయినవి. ఇవేమీ మాస్టర్ CVV గారిచే ఇవ్వబడలేదు. కేవలం భౌతిక స్థితిలోని వారికి సులభముగాఅర్థమగుటకు మాత్రమే MTA ను మాస్టర్ CVV గారి గురువుగా చెప్పినారు కాని, MTA అనేది ఒక వ్యక్తి పేరు కాదు.

MTA అనే భావనని మాస్టర్ CVV గారి రచనలని పరిశీలించడము ద్వారా తెలిసికొనవచ్చు.

8. Do we need to follow vegetarianism?

While it was not specifically mentioned any where in Master C.V.V's literature about this, a mention of ill-effects of causing death to animals was mentioned as causing karmic affect.

Extract from Master C.V.V' diary dated 18.3.1921

"Re: N.M.Ramaiah Brothers

As per karmic law –

In their previous birth the affect of murder has the turn to show.

Their wives also caused some death to animals by starvation."

If causing death to animals by starvation is unacceptable, certainly causing death to eat them is also unacceptable. Hence, practitioner shall be compassionate and be a vegetarian.

శాఖాహారము

ఈ విషయముపై ప్రత్యేకమయిన ప్రస్తావన మాస్టర్ C.V.V గారి రచనలలో కనిపించనప్పటికీ, ఒక సందర్భములో జంతువులను చంపుట ద్వారా ఏర్పడు కర్మ ప్రభావము దుష్ఫలితములను కలిగించునని వ్రాసినారు.

18.3.1921 నాటి మాస్టర్ గారి డైరీ భాగము
"N.M.రామయ్య సోదరుల గురించి
కర్మ విధాన ప్రకారముగా –
వారు పూర్వ జన్మలలో చేసిన హత్యల ప్రభావము కనుపించే సమయము ఇది.
వారి భార్యలు కూడా ఆహారము ఇవ్వకుండా జంతువులు చనిపోవుటకు కారణమయినారు."

జంతువులకు ఆహారము ఇవ్వకుండా అవి చనిపోవుటకు కారణమగుట వలన కర్మ దుష్ఫలితము ఏర్పడినప్పుడు, ఆహారము కోసం వాటిని చంపుట సరికానేరదు. కావున సాధకులు కారుణ్య స్వభావము కలిగి ఉండి, శాఖాహారులుగా ఉండవలెను.


18.3.1921
Re – R. Rs. Ramaiah Brothers.
as per karmic law –
in their previous birth the agent –
of murder has the turn to show.
50
Rec 18th 21. Dr.
7.45 P.M. Contd.
their wives also caused some deaths
to animals by starvation.

9. Was this Line mentioned in traditional texts and ws this endorsed by other Gurus?

Some practitioners of Master CVV's Yoga frequently refer to the other gurus who lived during the time Master CVV (1868-1922) was in physical. In this context, we shall refer to Master's diary noting on 10-12-1912. (Free translation, original in Tamil)

"Direct line endra baavattai innadendru niingal vivarittu, pira gurutham ungal saadagattil sambadapaditti swayatatparyam kudukka vendaam."

"Avoid own conclusions about 'Direct Line' concept, linking your practice to the explanations of other Gurus."

"Saadagattil en taatparyam vendume odiya ungal taatparyam enakku vendiyadillai."

"In this practice line, my opinion is final. Your opinion is not needed."

Master's words in another context recorded by Sri Veturi Prabhakara Sastri in Pragna Prabhakaram also indicate the same.(Free translation, original in telugu)

"Naa maatalu swatah pramaanamulu kaanii, paratah pramaanamulu kaavu."

"My words are authentic by themselves but not to be authenticated by anything else."

Neither these Gurus nor their followers ever referred to Master CVV anywhere in their writings or preachings.

Ramalinga Swamy (1823-1874), Blavatsky (1831-1891), Leadbeater (1854-1934), Yukteswar (1855-1936), Tallapragada Subbarow (1856-1890), Aurobindo (1872-1950), Annie Beasant (1874-1933), Vashishta Ganapathi Muni (1878-1936), Ramana Maharshi (1879-1950), Yogananda (1893-1952), Chandrasekharendra Saaraswati Swamy (1894-1994).

It is not correct for the believers of Master CVV's Yoga Line to try to explain this Line referring the writings of others or other philosophies to give authenticity to Master's system.

ప్రాచీన శాస్త్రములలో ఈ మార్గము గురించి చెప్పబడినదా? ఇతర గురువులు ఈ మార్గము గురించి ఏమి చెప్పినారు?

మాస్టర్ CVV గారి యోగసాధకులుగా చెప్పుకొనే వారు కొందరు మాస్టర్ CVV గారు భౌతికముగా ఉన్న కాలమునకు (1868-1922) సమకాలీనులుగా ఉన్న ఇతర ప్రముఖులను తరచుగా ఉదహరించుట చూస్తున్నాము. 10-12-1912 నాటి డైరీలో మాస్టర్ గారు ఈ చెప్పినది గమనార్హం. (స్వేచ్ఛానువాదము, మూలము తమిళములో)

"Direct line endra baavattai innadendru niingal vivarittu, pira gurutham ungal saadagattil sambadapaditti swayatatparyam kudukka vendaam."

"ఇతర గురువుల బోధనలతో ముడిపెట్టి, 'డైరెక్ట్ లైన్' అనగా ఇది అని మీ సొంత వివరణ ఇచ్చే ప్రయత్నము చేయరాదు."

"Saadagattil en taatparyam vendume odiya ungal taatparyam enakku vendiyadillai."

"ఈ సాధన మార్గములో నేను చెప్పేదే తప్ప, మీ అన్వయములు అవసరము లేదు."

ఇదే విషయమును మాస్టర్ CVV గారు చెప్పినట్లుగా శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు తమ ప్రజ్ఞాప్రభాకరం రచనలో ఇలా వ్రాసుకున్నారు

"నా మాటలు స్వతఃప్రమాణములు కానీ పరతఃప్రమాణములు కావు."

ఆనాటి ఈ ప్రముఖులు కానీ, వారి శిష్యులు కానీ, ఎక్కడ కూడా మాస్టర్ CVV గారి ప్రస్తావన చేయలేదు, చేయరు.

రామలింగస్వామి (1823-1874), బ్లావట్స్కీ (1831-1891), లెడ్ బీటర్ (1854-1934), యుక్తేశ్వర్ (1855-1936), తల్లాప్రగడ సుబ్బారావు (1856-1890), అరవిందులు (1872-1950), అన్నీబిసెంట్ (1874-1933), వాశిష్ట గణపతి ముని (1878-1936), రమణ మహర్షి (1879-1950), యోగానంద (1893-1952), చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి (1894-1994).

మాస్టర్ CVV గారు చెప్పినది విశ్వసించే వారు, ఇతర గురువులు చెప్పిన వాటి ప్రకారమో, ఇతర సిద్ధాంత సంప్రదాయములకు అనుగుణముగానో మాస్టర్ గారి యోగ పద్ధతి ఉన్నదని చెప్పుట సరికాజాలదు. అట్టి ప్రస్తావనలే అవసరములేదు.

TARAKA RAJA YOGA (Old)

Till Mr. Tallapragada Subba Rao mentioned during 1880s, no one was aware of this Taraka Raja Yoga. There are no texts available detailing the process of this ancient Taraka Raja Yoga. References can be found in Advaya Taraka Upanishad, Nrusimha Uttara Tapaniya Upanishad and in Sri Rama Hrudayam part of Adhyaathma Ramayana. More references can be found in an authentic work known as Sri Sita Ramaanjaneya Samvaadam by Mr. Parasuramapantula Lingamurthy of Dattatreya cult (Dattatreya-Janardhana-Ekojanardhana-Naraharimahesha-Nagojirama-Koneruguru-Mahadevaguru).

In Taraka Raja Yoga, there is no concept of anthropomorphism of viewing the divine in human form. Instead, the processes are entirely based on Will Power of the individual. Only people with very very high noble qualities and traits can do this yoga which is also known to be dangerous, if not properly done.

The reason for Taraka Raja Yoga literature not being available today, is traced to its origin being in the pre-vedic time. During the time of Swayambhu Manu, known as Sabhya Yuga, period of early civilized societies, initially three groups of people known as – Truptimantas, Tushimantas and Vrajakulas – thrived. After they became extinct, four groups of people were formed, knowns as – Sadhyaas, Maharaajikas, Aabhaaswaraas and Tushitaas. The philosophical thought streams propagated by these Sadhyaas can be found in Nasadiya Sukta. These are called Dasavadas, ten streams. The very enlightened person who proposed and coined the very concept of Brahman is a Sadhya and was known as Parameshi Brahma in Nasadiya Sukta, as per the learned. He is the same person mentioned in Mundaka Upanishad as Brahma. Traditional Taraka Raja Yoga may have roots in secrecy in pre-vedic times.

Without the dangerous aspects of Taraka Raja Yoga, Master CVV and MTA gave uplift to eligible Mediums and raised up their Kundalini so that kundalini energy can move upwards and under their own supervision conducted this Yoga Line making the mediums practice courses as per the need of the day.

Without knowing all these, many are practicing courses on their own or under the supervision of so called self-appointed gurus who do not know a thing about the way Master CVV conducted this Yoga line. It is either their height of innocence or their inability to understand how Master CVV conducted this line. It could also be an arrogance that Master CVV's instructions are irrelevant.

ప్రాచీన తారక రాజయోగ

ఈ ప్రాచీన యోగము గురించి 1880వ దశకములో శ్రీ తల్లాప్రగడ సుబ్బారావు ప్రస్తావించే వరకు ఎవరికీ తెలియదు. దీని ప్రక్రియల గురించి ఎటువంటి గ్రంధములు లేవు. చూచాయగా అద్వయ తారకోపనిషత్తులోను, నృసింహ ఉత్తర తపనీయోపనిషత్తులోను, ఆధ్యాత్మ రామాయణమునందలి శ్రీ రామహృదయంలోను ఈ గుప్త యోగ భాగముల ప్రస్తావన కలదు. దత్తాత్రేయ పరంపరకు (దత్తాత్రేయ-జనార్ధన-ఏకోజనార్ధన-నరహరిమహేశ-నాగోజిరామ-కోనేరుగురు-మహాదేవగురు) చెందిన శ్రీ పరశురామపంతుల లింగమూర్తి రచించిన సీతారామాంజనేయ సంవాదము అనే ప్రామాణిక గ్రంధములో కొన్ని వివరణలు కలవు. అందలి పద్యము ఒకటి గమనించండి.

తారకంబు మనశ్శుద్ధికారకంబు
సాంఖ్య మాత్మస్వరూప విచారకంబు
అనుభవజ్ఞాన మమనస్క మట్లుగాన
నాద్య మెరిగింతు మొదల నీ వవధరింపు

ఈ ప్రాచీన తారక రాజయోగ మార్గములో, భగవంతుని మానవ రూపముతో ఆరాధించుట ఉండదు. కేవలం సంకల్ప శక్తితో కూడిన ప్రక్రియలు మాత్రమే. అత్యంత ఉన్నతమైన అర్హతలు కలవారు మాత్రమే చేయదగిన ప్రమాదకరమైన యోగమిది.

తారక రాజయోగ వివరణలు లభ్యము కాకపోవుటకు కారణము, ఇది వేదకాలమునకు ముందటి కాలమునకు చెందిన మార్గమని పూర్వీకులు చెప్పుదురు. స్వయంభూ మను కాలములోని సభ్యయుగములో, తృప్తిమంతులు, తుషిమంతులు మరియు వ్రజకులులు అనే మానవ సమూహాలు అంతరించిన తరువాత, సాధ్యులు, మహారాజికలు, ఆభాస్వరులు మరియు తుశితులు అనే సమూహాలు ఏర్పడినవి. పురుష

సూక్తములో చెప్పబడిన ఈ సాధ్యులచే ప్రతిపాదింపబడిన దశవాదముల ప్రస్తావన నాసదీయ సూక్తములో కనిపించును. బ్రహ్మం అనే సిద్ధాంత ప్రతిపాదన చేసిన మహోన్నతుడైన ఈ సాధ్యునినే పరమేశి బ్రహ్మగా నాసదీయ సూక్తములో చెప్పినారని పూర్వీకులు వ్రాసినారు. ముండకోపనిషత్తులో చెప్పబడిన బ్రహ్మ కూడా ఈయనే. వేదకాలమునకు ముందటి కాలములో ప్రతిపాదింపబడిన అట్టి గుప్త మార్గములలో తారక రాజయోగము ఒకటి కావచ్చు.

ప్రాచీన తారక రాజయోగములోని ప్రమాదకర పద్ధతులు లేని విధముగా, కుండలిని శక్తిని ఊర్ధ్వముగా పయనింపజేయుట ద్వారా నియంత్రణతో కూడిన తక్షణ అభివృద్ధిని కల్పించి, స్వీయ పర్యవేక్షణలో మాస్టర్ CVV గారు మరియు MTA, అర్హులైన వారిచే చేయించిన కోర్సులతో కూడినది మాస్టర్ CVV గారి యోగ సాధనా విధానము. కాగా, ఈనాడు అందరూ ఎవరికీ వారే కోర్సులు చేయడము, మేము గురువులమంటూ కొందరు కోర్సులు చేయించడము వారి అమాయకత్వానికీ, మాస్టర్ CVV గారి యోగ విధానమును అర్థము చేసికొనలేకపోవడానికి ఉదాహరణే. లేదా మాస్టర్ CVV గారు చెప్పినది పాటించవలసిన అవసరములేదనే దురహంకారపూరిత ప్రవర్తనే.

AN OPINION

Five mediums practiced with Master CVV till the last.

1. C.V. Venkat Rao (Medium No. 4)
2. V. Ramachandra Iyer (Medium No.11)
3. T. Habiliah (Not found in mediums' list)
4. R. Raja rao (Medium No.8)
5. B.S. Krishna Murthy (Medium No.19)

These are the First group mediums who rendered several important tasks for the Master. We can see in Master CVV's diary that Master gave practice to these five mediums lastly on 30.4.1922. Surprisingly, page was opened for 1.5.1922 but it was left empty. Diary was not maintained thereafter. Master CVV left physical on 12.5.1922.

We can conclude with this information that from 1.5.1922 onwards, the practice for building this Yoga line was ended.

Master CVV did not give any instructions for the mediums of that time or for the future generations.

Reasons are obvious.

- The changes to be carried out in human format construction were successfully tested in Master CVV's physical. Since Master CVV was leaving the physical, there was no need to continue the practices related to this experiment.

- Practices for effecting the changes in the cosmos were written as completed by Master CVV. However, when these will come into effect was not known to anyone including Master CVV and MTA.

Master recorded that the practice by Mediums is intended for the development of physical Master C.V.V.

After successful reflection of cosmic structure changes initiated by this line, Master CVV may take birth in any mother's womb and demonstrate to the mankind the realization of physical immortality in that body. Witnessing such a demonstration will cause humanity to have absolute faith in this line. Since, no other ordinary human form is at the level of development as that of Master CVV, subsequent practice information was not needed yet to go public. I believe this is the background for Master CVV not giving instructions for practice by later generations. This line was expected to remain hidden from public view. However, after Master CVV left physical 3 of the 751 mediums propagated this line without any authority. No medium from the most enlightened first group mediums revealed this line to non-mediums.

Subsequently, some of the disciples of these mediums and some others, started propagating distorted version of Master CVV's Yoga line by misinterpreting the theory with the traditional theories and with those of theosophical society's. It was a pity that they seemed to gain personal benefits of fame and wealth from such an act.

One example - In yoga hierarchy, Sri Krishna is considered as the greatest yogi. However, based on the state of the creation at that time, it was stated by Sri Krishna that death is inevitable for the physical form of humans. Master CVV started this line for attaining physical immortality to mankind. Hence these two propositions are naturally contradictory. These new gurus, as they were unable to discard their believes in traditional practices, started to distort this yoga line saying that what Master CVV promised is not for this physical, but immortality to another body and that the real immortality is in attaining supreme bliss. Master CVV's form is combined with idol form of worship for other deities. And these age gurus started to call themselves as masters!

Another example is the propagation of concocted lies that that Master CVV's second wife and trans-medium Mrs. Venkammal was in fact a rebirth of HPB of theosophical society, that Master CVV got enlightenment after marrying her and that MTA means Maitreya and so on. MTA wrote that HPB's writing were of no value. The original member of Theosophical society, Mr. T. Subba Row, whom HPB herself asked for opinion on her writing, also opined the same way.

Whatever may be the reason, the most profound Yoga Line supposed to remain under wraps for some time, is now out in open. At least by reading Master CVV's original writings, we can improve our understanding of this line and my practicing Master's name we can strive to reduce the ill effects of karma and planetary influences on us and gradually progress to achieve some spiritual height, beginning with acquiring the needed eligibilities.

Below information, recorded by Master CVV and MTA, is the basis of my above understanding.

24.08.1911 You all should wash you're your feet in the blood of your heart and then only you can develop the building process"

14.11.1912 In this new line any connection should not be given to Brahma, Siva and Vishnu. If anyone discusses or compares with the above trinity they will be permanently banished.

29.01.1913 The religious practices should not be clubbed with. You should not utter other mantras. If you are in the dilemma thinking you have given a promise to someone, you have received mantropadesam and if you are going to join in this Society and practice the Society's practice, it will be contradictory. After joining this society, you have firm determination in your heart that you will never practice other than this.

27.04.1913 The chief thing you will have to observe during your daily course of practice is what is going on in your system without any concentration and to leave out any other thing of upadistams made to any one of you as all these things are inferior to One and dependent only to the triple.

16.12.1914 Today like military working principles, line opened.

30.11.1920 Hereafter there is no practice to distribute to the mediums but let them practice Master's Name morn two daily till the Truth motion shows in outer.

01.04.1921 The Reaching day could be known to all by sudden action and change to the Earth. The time could not be fixed by the present state. This may take at least 14 months. This being the ending period the worst kind of temperament will be shown.

20.06.1921 The rest was kept secret even now. To the many queries which are not necessary has not been answered even pressed by T.M.

20.06.1921 The future working more could not be traced even by me. The View must reveal by its own action. It is still trying how to act from center to radiate on all sides to the Self figure. 'One' should see the 'One'.

20.11.1921 As there are some works to be finished re-Earth body and after that finish only, the Reaching should be given.

06.12.1921 Re. Self: As per the original view, to prepare the other House is going on and it has not yet completed, and hence is the delay.

ఒక అభిప్రాయము

మాస్టర్ సి.వి.వి గారితో చివరి వరకు కలిసి సాధన చేసిన వారు ఐదుగురు.

1. సి.వి. వెంకట్ రావు (మీడియం నెం.4)
2. వి. రామచంద్ర అయ్యర్ (మీడియం నెం.11)
3. టి.హబిలయ్య (మీడియంల లిస్ట్ లో పేరు లేదు)
4. ఆర్. రాజా రావు (మీడియం నెం.8)
5. బి.ఎస్.కృష్ణ మూర్తి (మీడియం నెం.19)

వీరు మొదటినించి మాస్టర్ గారితో అతి ముఖ్యమైన సాధన చేసిన ఫస్ట్ Group సభ్యులు. చివరగా వీరితో 30.4.1922 న సాధన చేయించినటుల మాస్టర్ గారి డైరీలో చూడవచ్చు. అయితే, ఆశ్చర్యకరముగా, డైరీలో 1.5.1922 నాటి తేది వేసినారు కానీ, ఖాళీగా వదలినారు. తదుపరి ఇక డైరీ వ్రాయలేదు. మాస్టర్ గారు 12.5.1922 న భౌతికము వీడినారు.

పై విషయములను బట్టి, 1.5.1922 నాటితో యోగ విధాన నిర్మాణ ప్రక్రియ సాధన సమాప్తమయినది.

తదుపరి, అప్పటి వారికి గాని, ఇప్పటి వారికి గాని యోగ సాధన చేయమని మాస్టర్ గారు చెప్పలేదు, వ్రాయలేదు.

కారణములు స్పష్టము.
- మానవ దేహ నిర్మాణములో చేయవలసిన మార్పునకు సంబంధించి మాస్టర్ గారి దేహములో చేసిన ప్రయోగము సఫలమయినది. వారు దేహమును వీడుచున్న కారణముగా వారి దేహమునందు మార్పులకు ఉద్దేశించిన సాధన ఆవశ్యకత లేదు.
- ఖగోళములో జరుగవలయు మార్పులకు కావలసిన ప్రక్రియను మాస్టర్ గారు పూర్తి చేసినారు. అయితే ఫలితము ప్రదర్శితమయే సమయము వారికి కూడా తెలియరాలేదు. చేయవలసినదేమీ లేదని వ్రాసినారు.

మీడియంల సాధన ఉద్దేశ్యము ఫిజికల్ మాస్టర్ సి.వి.వి గారి అభివృద్ధి కొఱకు అని వారు వ్రాసిన విషయము గమనింపవలెను.

యోగ సిద్ధి జరిగిన తరువాత, మాస్టర్ సి.వి.వి గారు ఏదేని మాతృ గర్భములో జన్మ తీసుకొని ఆ దేహమును అమర్త్య దేహముగా నిలబెట్టుట ద్వారా యోగ విధానము మానవాళికి తెలియవచ్చి సంపూర్ణ విశ్వాసము కలుగును. అప్పటి వరకు, మాస్టర్ గారితో సమానముగా అభివృద్ధి చెందగల మహోన్నత స్థితి మరే ఇతర సాధారణ మానవులలో లేదు కనుక, ఈ మార్గ తదుపరి విధానమును మాస్టర్ గారు బహిర్గత పరచలేదని నా అభిప్రాయము. అప్పటివరకు ఈ మార్గము గోప్యముగనే ఉండవలసినది. కానీ, కేవలం ముగ్గురు మీడియంల ద్వారా ఈ మార్గము బహిర్గతమయినది. ఫస్ట్ Group లో ఎంతో అభివృద్ధి చెంది, మాస్టర్ సి.వి.వి గారికి సన్నిహితులైన వారితో సహా మిగిలిన మీడియంలు యెవ్వరూ ఈ మార్గమును బయట పెట్టలేదు.

తదనంతరము, ఈ ముగ్గురి శిష్యులలో కొందరు, మరియు ఇతరులు, మాస్టర్ గారి అద్భుత యోగమార్గాన్ని వక్రీకరించి ప్రాచీన సంప్రదాయములతోనూ, థియొసాఫికల్ సొసైటీ వారి సిద్ధాంతములతోనూ కలగాపులగం చేసి మాస్టర్ గారి పేరును, రచనలను, వారి రూపమును ఒక గుప్తవిషయము తెలియపరుస్తున్నట్లుగా ప్రచారము చేసికొనియున్నారు. యే స్వప్రయోజనమును ఆశించి ఇటువంటి అసత్య ప్రచారములు చేసినారో వారికే తెలియాలి.

యోగపరముగా శ్రీ కృష్ణుడు మహా యోగి. కానీ, అప్పటి సృష్టి స్థితిని బట్టి, పుట్టినవారు మరణించక తప్పదని చెప్పినారు. మాస్టర్ గారు, మానవులు మరణమును జయించుటకు యోగము ప్రారంభించినారు. ఈ రెండూ పరస్పర విరుద్ధము కావున, ఈ క్రొత్త గురువులు, తమ ప్రాచీన సంప్రదాయ విశ్వాసములను విడువలేక, మాస్టర్ గారు చెప్పిన రక్త మాంసాదులతో కూడిన దేహ అమరత్వమును వక్రీకరించి, అది భావనాత్మకమని, బ్రహ్మత్వమును అనుభవించడమని, అమరత్వము వేరే దేహానికని అసత్య ప్రచారము చేసినారు. అందరు దేవి, దేవతల బొమ్మలతో పాటు, మాస్టర్ సి.వి.వి గారి ఫోటోకి కూడా ఒక దండ, అరడజను అరటి పండ్లు పెడుతున్నారు. తమని తాము మాస్టర్లు గా పిలిపించుకునుచున్నారు.

ఇక మాస్టర్ గారి ద్వితీయ కళత్రము, ట్రాన్స్ మీడియం శ్రీమతి వెంకమ్మాళ్ గారే, థియొసాఫికల్ సొసైటీ కి చెందిన HPB అని, HPB వలన మాస్టర్ సి.వి.వి గారిలో చైతన్యము ప్రారంభమయినదని, MTA అనగా మైత్రేయ అని కాకమ్మ కథల ప్రచారము చేసినారు. HPB రచనలు చెత్తబుట్టకి అర్హమైనవిగా MTA చెప్పినారు. థియొసాఫికల్ సొసైటీకే చెందిన శ్రీ తల్లాప్రగడ సుబ్బారావు ఇటువంటి అభిప్రాయమును HPB కే తెలిపినారు కూడా.

కారణమేదైనా గోప్యముగా ఉండవలసిన అద్భుత యోగం బహిర్గత పరచబడినది కావున, కనీసం మాస్టర్ గారి రచనలను పరిశీలించుట ద్వారా సరియగు అవగాహన ఎవరికి వారే పెంపొందించుకొని, వారి పేరు సాధన ద్వారా, కర్మ ప్రభావము, గ్రహ ప్రభావములను తగ్గించుకొని ఉన్నత అభివృద్ధి వైపు కొద్దిగానైనా ప్రయాణింపగలుగుతాము. అందుకు కావలసిన అర్హతలను మొదటగా సాధించుకొనే ప్రయత్నం అందరూ చేయవలెను.

వివిధ తేదీలలో మాస్టర్ సి.వి.వి గారు మరియు MTA ద్వారా మీడియంలకు ఇవ్వబడిన ఈ క్రింది సమాచారములే పై చర్చకు ఆధారములు.

24.08.1911 మీ గుండెల్లోని రక్తంతో మీ పాదాలను శుభ్రపరచుకొని చేసే సాధనతో మాత్రమే మీరు అభివృద్ధిని పొందగలరు.

14.11.1912 ఈ నూతన మార్గములో బ్రహ్మ, శివ మరియు విష్ణువు లనే భావనలతో ఎటువంటి చర్చా చేయరాదు. ఎవరేని అట్లు చేసిన యెడల వారు శాశ్వతముగా బహిష్కరింపబడుతారు

29.01.1913 మతాచారములను కలుపరాదు. ఇతర మంత్రములని ఉచ్చరించరాదు. ఒకవేళ వేరే వాళ్లకి మాట ఇచ్చామనో మంత్రోపదేశం పొందామనో ఈ సొసైటీలో చేరి ఆ సాధనకూడా చేదామనే సంశయంలో మీరు గనుక ఉండి ఉంటే అది పరస్పర విరుద్ధమవుతుంది.....ఈ సొసైటీలొ చేరిన తరువాత మీ హృదయంలో మరే ఇతర సాధన చేయము అనే కృతనిశ్చయం మీకు ఉండాలి. (తమిళంలొ వ్రాసినారు)

27.04.1913 సాధన సమయంలో మీరు చేయవలసిన అతి ముఖ్యమైన పరిశీలన ఏమంటే మీ దేహములో జరుగు చర్యలను ఏకాగ్రత లేకుండా గమనించుట మరియు మీకు మరేవిధముగానైనా ఇవ్వబడిన ఉపదిష్టములను వదిలివేయుట, ఎందువలనంటే అవి అన్నియు వన్ పాయింట్ నకు చాలా తక్కువ స్థాయికి చెందినవి మరియు త్రిమూర్తులకు లోబడినవి మాత్రమే అగుటవలన.

16.12.1914 ఒక సైన్యము పని చేసే పద్ధతి లో ఈ మార్గము ఏర్పరచబడినది

30.11.1920 ఇక ముందు మీడియంలకు ఇవ్వవలసిన ప్రాక్టీసు ఏమీ లేదు, కాని వారు మాస్టర్ పేరు మాత్రమే, రోజూ ఉదయం రెండుసార్లు, Truth Motion బాహ్యములో ప్రదర్శితమగు వరకు జపించాలి.

01.04.1921 ఫలించే రోజు ఆకస్మికముగా భూమిపై మార్పులు జరుగుటద్వారా అందరకు తెలియును. ఇప్పటి స్థితిలో ఆ సమయమును నిర్ణయించుట కుదరదు. కనీసం 14 నెలల సమయము పట్టవచ్చును. ఇది చివరి దశ అగుటవలన విపరీత ప్రవర్తనలు కనిపించును.

20.06.1921 మిగిలిన విషయములు ఇప్పటికీ రహస్యముగనే ఉంచబడినవి. ట్రాన్స్ మీడియం ఎంత ఒత్తిడి చేసిననూ, అవసరము లేని ప్రశ్నలకు సమాధానములు ఇవ్వబడలేదు.

20.06.1921 భవిష్యత్తులో జరుగు చర్యను గమనించుట నాకు కూడా సాధ్యపడదు. వ్యూ తన చర్యల ద్వారా వ్యక్తమగును. అది మాస్టర్ దేహములో కేంద్రము నుండి అన్నివైపులకు ప్రసరించుటకు ప్రయత్నించుచున్నది.

20.11.1921 ఇంకను భూమికి సంబంధించి కొన్ని పనులు పూర్తి కావలసి ఉన్నందున, అవి పూర్తి అయిన తరువాత మాత్రమే రీచింగ్ జరుగవలెను.

06.12.1921 స్వవిషయము: మొదట అనుకున్న విధముగా, వేరొక దేహనిర్మాణము జరుచున్నది, అది ఇంకనూ పూర్తి అవలేదు. అదే ఆలస్యమునకు కారణము.



umakant.akkiraju@yahoo.com
For Private Circulation Only

It is my opinion that, we shall only consider Master CVV's own diaries and notes and MTA Letters as authentic and shall only practice Master's name.

Namaskaram

మాస్టర్ CVV గారి డైరీ, నోట్స్ MTA లెటర్స్ లను మాత్రమే ప్రామాణికముగా పరిగణించి, పరిశీలించి, వారి పేరు మాత్రమే సాధన చేయవలెనని నా అభిప్రాయము.

నమస్కారం.